సంపుటము–XIX
సమావేశము–X - 14వ శాసన సభ
నంబరు. 1

వెల : రూ. 19–00
22 నవంబరు, 2017
బుధవారము (7వ రోజు)
(శక సంవత్సరము–1939
మార్గశిర – 4.)

ఆంధ్రప్రదేశ్ శాసన సభ కార్యకలాపాలు
ANDHRA PRADESH
LEGISLATIVE ASSEMBLY DEBATES

అధికార నివేదిక
OFFICIAL REPORT

విషయ సూచిక

క్రమ సంఖ్య	విషయం		పుట సంఖ్య
1.	సభ ప్రారంభం (ఉ. గం. 9.00 లకు)	.....	01–01
2.	వాగ్రూప ప్రశ్నలు – సమాధానాలు	.....	01–55
3.	స్వల్ప వ్యవధి ప్రశ్నలు – సమాధానాలు	.....	56–58
4.	నిబంధన 74 ప్రకారం తూర్పు గోదావరి జిల్లాలోని నర్సరీ యూనిట్ల సమస్యలపై విద్యుత్ శాఖా మంత్రి ప్రకటన మరియు చర్చ	.....	58–61
5.	నిబంధన 344 ప్రకారం రెండెంకల వృద్ధిపై చర్చ మరియు ఆర్థిక శాఖా మంత్రిగారి సమాధానం	....	61–79
6.	ప్రభుత్వ బిల్లులు ప్రవేశం 1. Andhra Pradesh Advocate Welfare Fund (Amendment) Bill, 2017” 2. Andhra Pradesh Residential and Non-Residential Tenancy Bill, 2017” 3. Andhra Pradesh Public Service Commission (Entrustment of Additional Functions with respect to the service of Universities) Bill, 2017”.	....	79–80
7.	శూన్య గంట (జీరో అవర్)	.....	81–87
8.	పోలవరం ప్రాజెక్టుపై స్వల్ప కాలిక చర్చ మరియు గౌ. ముఖ్యమంత్రిగారి సమాధానం	.....	88–146
9.	గౌ. సభాపతిచే ప్రకటన (23-11-2017, 24-11-2017 మరియు 25-11-2017 తేదీల్లో జరగాల్సిన శాసనసభ సమావేశాలను సెలవు దినాలుగా ప్రకటిస్తూ, మరలా 27వ తేదీ సోమవారము నుండి సమావేశాలు తిరిగి ప్రారంభించుట గురించి)	.....	146–146
10.	సభ వాయిదా (సాయంత్రం గం. 3.45 ని.లకు)	.....	146–146

ఆంధ్రప్రదేశ్ శాసన సభ

ప్రధాన అధికారులు

సభాపతి	ః	డా. కోడెల శివప్రసాదరావు
ఉప సభాపతి	ః	శ్రీ మండలి బుద్ధప్రసాద్
కార్యదర్శి(ఇంచార్జ్)	ః	శ్రీ ఎం. విజయరాజు
ఉప కార్యదర్శులు	ః	శ్రీ పి.బాలకృష్ణమాచార్యులు
సహాయ కార్యదర్శులు	ః	శ్రీ పి.వి.సుబ్బారెడ్డి
		శ్రీ కె.రాజకుమార్
		శ్రీమతి ఆర్.వనితారాణి
		శ్రీమతి డా.వై.కామేశ్వరి
		శ్రీ ఇ. సంజీవరావు
		శ్రీ కె.వెంకటేశ్వరరావు
		శ్రీ డి.జగన్‌మోహన్‌రావు
		శ్రీ బి.ప్రభాకర్‌రావు
చీఫ్ రిపోర్టర్	ః	శ్రీ శ్రీనివాస్ అల్లాడి

ఆంధ్రప్రదేశ్ శాసనసభ

14వ శాసనసభ 10వ సమావేశం

బుధవారం 22వ తేది, నవంబరు 2017

(సభ ఉదయం గం. 9.00ని.లకు ప్రారంభమైనది. గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)

* * *

MR.SPEAKER: Now, Question Hour. Question No.3447 Minister for Municipal Administration.

చిన్న పట్టణాలను నగరాలుగా అభివృద్ధి పరచుట

ప్రశ్న నెం.3447(61) శ్రీ మోదుగుల వేణు గోపాల రెడ్డి – ఎం.ఎల్.ఏ,

గౌరవనీయులైన పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) అన్ని ఆధునిక సదుపాయాలతో చిన్న పట్టణాలను నగరాలుగా స్థిరంగా అభివృద్ధి పరచడానికి ఏదేని విధానాన్ని మరియు కార్యాచరణ ప్రణాళికను ప్రభుత్వం రూపొందించిందా;

ఆ) అయితే, గత మూడు సంవత్సరాలలో మరియు ప్రస్తుత సంవత్సరంలో ఇందుకోసం కేటాయించిన నిధులతో పాటు ఆ వివరాలు ఏమిటి;

ఇ) ఈ విషయంలో ప్రణాళికాబద్ధమైన అభివృద్ధి కోసం చేర్చబడిన పట్టణాల వివరాలు ఏమిటి;

ఈ) రాష్ట్రంలోని ప్రధాన మెట్రోల చుట్టూ శాటిలైట్ నగరాలలో నిరంతరం పెరుగుతున్న జనాభా సమస్యను పరిష్కరించడానికి ఏదేని నిర్దిష్ట పథకాన్ని రూపొందించారా;

ఉ) అయితే, ఆ వివరాలు ఏమిటి?

పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (డా.పి.నారాయణ) గారి సమాధానం

అ) అవునండీ.

ఆ) అమృత్ క్రింద కేటాయించిన నిధి 2015–16 ఆర్థిక సంవత్సరం నుండి 2019–20 ఆర్థిక సంవత్సరం వరకు రూ.2844.18 కోట్లు.

కేంద్ర స్మార్ట్ సిటీల పథకం క్రింద కేటాయించిన నిధి 2014-15 ఆర్థిక సంవత్సరం నుండి ఇప్పటి వరకు రూ.1060 కోట్లు

రాష్ట్ర స్మార్ట్ సిటీల పథకం క్రింద కేటాయించిన నిధి 2016-17 సంవత్సరం నుండి 6 సిటీలలో ప్రతిదానికి 3 సంవత్సరాలకు సంవత్సరానికి రూ.33 కోట్లు.

2018-19 ఆర్థిక సంవత్సరం నుండి ఎఐఐబి సహాయంతో 42 యుఎల్‌బిలలో పట్టణ నీటి సరఫరా ప్రాజెక్టుల కోసం ప్రతిపాదించిన నిధి -3,723.30 కోట్లు.

2018-19 ఆర్థిక సంవత్సరం నుండి సిఐఐపి క్రింద మౌలిక సదుపాయాల అభివృద్ధి కోసం ప్రతిపాదించిన నిది -రూ.11379 కోట్లు.

ఇ) వివరాలను సభా సమక్షంలో ఉంచడమయింది.

ఈ)లేదండీ.

ఉ) ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు.

ప్రశ్న నెం. 3447లోని (సి) ఖండానికి సమాధానం వివరాలు

అమృత్ సిటీల జాబితా (32)

జిల్లా		యు.ఎల్.బి
1. శ్రీకాకుళం	1	శ్రీకాకుళం
2. విజయనగరం	2	విజయనగరం
3. విశాఖపట్టణం	3	విశాఖపట్టణం
4. తూర్పు గోదావరి	4	రాజమండ్రి
	5	కాకినాడ
5. పశ్చిమ గోదావరి	6	తాడేపల్లిగూడెం
	7	భీమవరం
	8	ఏలూరు
6. కృష్ణా	9	విజయవాడ
	10	మచిలీపట్నం
	11	గుడివాడ
7. గుంటూరు	12	తెనాలి
	13	గుంటూరు
	14	నరసారావుపేట
	15	చిలకలూరిపేట
8.చిత్తూరు	16	తిరుపతి
	17	శ్రీకాళహస్తి
	18	చిత్తూరు
	19	మదనపల్లి
9.ప్రకాశం	20	ఒంగోలు
10.నెల్లూరు	21	కావలి
	22	నెల్లూరు
11.కడప	23	కడప
	24	ప్రొద్దుటూరు
12.అనంతపురము	25	తాడిపత్రి
	26	అనంతపురము
	27	ధర్మవరం
	28	హిందుపురము
	29	గుంతకల్
13.కర్నూలు	30	నంద్యాల
	31	ఆదోని
	32	కర్నూలు

కేంద్ర స్మార్ట్ సిటీల జాబితా (3)

జిల్లా	యు.ఎల్.బి
1. విశాఖపట్టణం	- గ్రేటర్ విశాఖపట్టణం మునిసిపల్ కార్పొరేషన్
2. తూర్పు గోదావరి	- కాకినాడ
3. చిత్తూరు	- తిరుపతి

రాష్ట్ర స్మార్ట్ సిటీల జాబితా (6)

జిల్లా	యు.ఎల్.బి
1. శ్రీకాకుళం	- శ్రీకాకుళం
2. పశ్చిమగోదావరి	- ఏలూరు
3. ప్రకాశం	- ఒంగోలు
4. నెల్లూరు	- నెల్లూరు
5. అనంతపురము	-అనంతపురము
6. కర్నూలు	- కర్నూలు

ఎఐఐబి ఫండెడ్ సిటీల జాబితా (42)

శ్రీకాకుళం	1	ఆముదాలవలస	గుంటూరు	21	మాచెర్ల
	2	ఇచ్ఛాపురం		22	పిడుగురాళ్ల
	3	పాలకొండ		23	వినుకొండ
	4	పాలస-కాశిబుగ్గ	ప్రకాశం	24	అద్దంకి
విజయనగరం	5	బొబ్బిలి		25	చీమకుర్తి
	6	నెల్లిమర్ల		26	గిద్దలూరు
	7	పార్వతీపురం		27	కనిగిరి
	8	సాలూరు	నెల్లూరు	28	సూళ్ళూరుపేట
విశాఖపట్టణం	9	నర్సీపట్నం		29	నాయుడుపేట
	10	ఎలమంచిలి	చిత్తూరు	30	పుత్తూరు
తూర్పుగోదావరి	11	గొల్లప్రోలు	కడప	31	మైదుకూరు
	12	ముమ్మిడివరం		32	యర్రగుంట్ల
	13	ఏలేశ్వరం	అనంతపురము	33	గుత్తి
పశ్చిమగోదావరి	14	జంగారెడ్డిగూడెం		34	కళ్యాణదుర్గం
	15	తణుకు		35	మడకసిర
కృష్ణా	16	జగ్గయ్యపేట		36	పామిడి
	17	నందిగామ		37	పుట్టపర్తి
	18	పెడన	కర్నూలు	38	ఆళ్లగడ్డ
	19	తిరువూరు		39	ఆత్మకూరు - కెఎస్ఎల్
	20	ఉయ్యూరు		40	గూడూరు- కెఎస్ఎల్
				41	నందికొట్కూరు
				42	ఎమ్మిగనూరు

సిఐఐపి యు.ఎల్.బిలు – సిఐఐపి క్రింద అన్ని 110 యు.ఎల్.బిలను పరిశీలించడమయింది.

శ్రీ మోదుగుల వేణు గోపాల్ రెడ్డి (గుంటూరు పశ్చిమం): అధ్యక్షా, there is no clear definition between the Town and a City. U.S. లో సిటీ అంటే ఒక అటానమస్ బాడీ. They can independently take a decision without intervention of the State and Central Governments. అయితే ఇక్కడ పట్టణాలను నగరాలుగా మార్చడానికి బేసిక్ ఎమినిటీస్ కోసం మొదటి నుంచి కేంద్రం అనేక రకాలుగా రాష్ట్ర ప్రభుత్వాలకు సహాయం చేస్తూ వస్తున్నది. ముఖ్యంగా JNNURM తరువాత UIDSSMT, తదుపరి ఇప్పుడు అమృత్ పథకం వచ్చింది. ఈరోజున చిన్న చిన్న పట్టణాలను తీసుకుంటే బేసిక్ ఎమినిటీస్ లేకుండా పెద్ద పెద్ద నగరాలకు తరలి వస్తున్నారు. దాని వలన డీసెంట్రలైజేషన్ తగ్గిపోయి ఒకేచోట అభివృద్ధి కేంద్రీకృతం కావడం వలన ఈరోజు మీకు తెలుసు, పల్నాడు, మాచెర్ల, మార్కాపురంలలో కనీసం బేసిక్ ఎమినిటీస్ దొరకక గుంటూరు, విజయవాడ, హైదరాబాద్ నగరాలకు వస్తున్న సంఘటనలు మనం చూస్తున్నాం. అందువలన నేను మంత్రి గారిని క్లియర్‌గా అడుగుతున్నదేమంటే ఒక అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ..... ఎందుకంటే నారా లోకేష్ గారు పంచాయతీరాజ్ మినిస్టర్‌గా, really I am congratulating him Sir, మేజర్ పంచాయతీకి అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ కొరకు సాలిడ్ వేస్ట్ మేనేజిమెంటు అనే స్టెప్ తీసుకుని గుంటూరు జిల్లాలో 15 మేజర్ పంచాయతీలకు అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయడానికి సిద్ధంగా ఉన్నారు. అదే పరిస్థితిలో ఈరోజు మంత్రి గారు గుంటూరులో దాదాపు అన్ని నగరాల్లో అమృత్ పథకం గానీ, UIDSSMT గానీ ఎక్కడ చూసినా అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ లేక పోటబుల్ వాటర్ సప్లై స్కీములు ఇంకా రూపు చెందక చాలా ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా గుంటూరు పట్టణానికి జె.టి.ఎఫ్. జిందాల్ వాళ్లకు 1200 మెట్రిక్ టన్నుల సాలిడ్ వేస్ట్ మేనేజిమెంటు ప్రాజెక్టు ఇస్తే 18 నెలలైనా ఇంత వరకూ పూర్తి కాలేదు. ఎందుకంటే 550 మెట్రిక్ టన్నుల సాలిడ్ వేస్ట్ మేనేజిమెంటును వి.ఎం.సి. నుంచి, జి.ఎం.సి. దగ్గరి నుంచి 350 మెట్రిక్ టన్నులు సత్తెనపల్లి, చిలకలూరిపేట, నర్సరావుపేట అన్నీ కలుపుకుని 1200 మెట్రిక్ టన్నులు తీసుకుంటే ఇంత వరకూ ఆ ప్రాజెక్టు టేకప్ కాలేదు. అందుకని బేసిక్ ఎమినిటీస్ ప్రొవైడ్ చేయడానికి అనేక పథకాల ద్వారా ఏమి చేయబోతున్నారు, శాటిలైట్ టౌన్స్ ముఖ్యంగా in and around of the Amaravathi ముఖ్యంగా నందిగామ గానీ, నూజివీడు గానీ, తెనాలి గానీ, తాడేపల్లి, మంగళగిరి, గుంటూరు సత్తెనపల్లి గానీ ఈ నగరాలన్నీ ఏ విధంగా మీరు అమరావతితో అనుసంధానిస్తారనేది మంత్రి గారు ఎక్కడా బహిర్గతపరచలేదు. Asian Infrastructure and Investment Bank దాదాపుగా ఈ ప్రాజెక్టులో యుఎల్‌బి వాటా ఎంత, రాష్ట్ర ప్రభుత్వం వాటా ఎంత, what is the burden that is going to be borne by the ULBs అనేది కూడా మంత్రి గారు తెలియచేయాలని కోరుతున్నాను. (బెల్) మంత్రి గారిని నేను కోరేదేమంటే చిన్న నగరాలకు ముఖ్యంగా basic amenities ఇవ్వాల్సిన బాధ్యత మంత్రి గారి మీద ఉంది. ఇవన్నీ టైమ్ బౌండ్ ప్రాజెక్టులు. ఎందుకంటే ఒక్కొక్క ప్రాజెక్టుకు ఐదు సంవత్సరాలు, ఆరు సంవత్సరాలు పడుతోంది. అందువలన పట్టణాలను నగరాలుగా రూపొందించే ముందు ఈ పట్టణాలకు ఇవ్వాల్సిన ప్రాథమిక సౌకర్యాల పథకం కింద త్వరితగతిన పూర్తి చేయాల్సిన

బాధ్యత ఉంది. ముఖ్యంగా గుంటూరు మునిసిపల్ సాలిడ్ వేస్ట్ అనే దానిమీద స్పష్టమైన స్టేట్‌మెంటు ఈ సభ ముందుంచాలని నేను మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ (పొన్నూరు): స్పీకర్ సార్, మంత్రి గారు తమ సమాధానంలో సభకు తెలియచేశారు. చిన్న పట్టణాల అభివృద్ధికి సంబంధించిన యాక్షన్ ప్లాను ప్రభుత్వం వద్ద ఉందా అనే విషయంలో ఒక స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని కోరుతున్నాను. ఎందుకంటే 10 లక్షల పైబడిన జనాభాకు గత ప్రభుత్వ హయాంలో జెఎన్ఎన్‌యుఆర్ఎమ్ స్కీము వచ్చింది. ఈ ప్రభుత్వం, కేంద్రంలో ఎన్.డి.ఎ. ప్రభుత్వం వచ్చిన తరువాత లక్షకు పైబడిన జనాభాకు అమృత్ పథకం వచ్చింది. కానీ గ్రేడ్.2, గ్రేడ్.3 కింద మా దగ్గరున్న మునిసిపాలిటీలు ఏవైతే ఉన్నాయో ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నాయి. ఎందుకంటే వచ్చే ఆదాయం ఏదైతే ఉందో శానిటేషన్ వరకే వచ్చే జనరల్ ఫండ్స్ గానీ ఆదాయం గానీ సరిపోతుంది గానీ అంతకు మించి చిన్న మునిసిపాలిటీల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి ఏ ఆస్కారం లేని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. మంత్రి గారు ఒక మాట చెప్పారు. “అమృత్” పథకం కింద లక్షకు పైగా జనాభా ఉన్న మునిసిపాలిటీలు వస్తాయి. కేంద్ర ప్రభుత్వం కొన్ని స్మార్ట్ సిటీలు తీసుకున్నది. అటువంటి వాటిల్లో రాష్ట్రంలో మూడో, నాలుగో వైజాగ్, తిరుపతి లాంటివి వచ్చాయి. రాష్ట్ర ప్రభుత్వం కర్నూలు లాంటి నగరాలను కొన్ని స్మార్ట్ సిటీలుగా తీసుకున్నది. కానీ చిన్న మునిసిపాలిటీలను SIP Programme కింద ప్రపోజ్ చేసినట్లు చెప్పారు. ఇప్పటికే మూడు సంవత్సరాల కాలమై పోయింది. చిన్న మునిసిపాలిటీల మీద దృష్టి పెట్టాల్సిన అవసరం, ఆవశ్యకత ఉంది. ఎందుకంటే అభివృద్ధిలో చాలా వెనుకబడి ఉన్నాయి. మౌలిక వసతులు కల్పించలేని పరిస్థితిలో ఉన్నాం. ఆదాయం తక్కువగా ఉంది. అటువంటి పరిస్థితుల్లో, ప్రత్యేకించి, మునిసిపాలిటీల మీద దృష్టి పెట్టి వాటికి కావలసిన అభివృద్ధి పనులు చేపట్టడానికి నిధులు కేటాయించాల్సిన అవసరాన్ని నేను మంత్రి గారి దృష్టికి తీసుకు వస్తున్నాను. ఎందుకంటే నేను మంత్రి గారిని కోరేది, మనం పెద్ద నగరాలను ఎలా అభివృద్ధి చేస్తున్నామో, చిన్న నగరాల్లో కూడా కావలసిన మౌలిక సదుపాయాలన్నీ కల్పింప చేస్తే పెద్ద పెద్ద నగరాలకు ప్రజలు వెళ్లే అవసరం లేకుండా, చిన్న పట్టణాల్లో ఇవన్నీ లభ్యమవుతున్న పరిస్థితుల్లో ప్రజలు అక్కడే ఉండే పరిస్థితి ఉంటుంది. మైగ్రేషన్ కూడా తగ్గుతుంది. చిన్న పట్టణాల్లో కావలసిన సదుపాయాలన్నీ కల్పిస్తే, సిప్ ప్రోగ్రామ్ కూడా తీసుకున్నారు. మొన్ననే మంత్రి గారికి మా పొన్నూరు మునిసిపాలిటీకి సంబంధించిన రూ.39 కోట్ల ప్రతిపాదనను అందజేశాం. కాబట్టి నేను ప్రభుత్వాన్ని, మంత్రి గారిని కోరుతున్నాను. డబ్బులున్న మునిసిపాలిటీలకు ఇబ్బంది లేదు. మావి అటూ, ఇటూ కాని చిన్న మునిసిపాలిటీలు. చాలా తీవ్రమైన ఇబ్బందులను మేము ఎదుర్కొంటున్నాం కాబట్టి అటువంటి మునిసిపాలిటీల మీద ఏ విధంగా నిధులు కేటాయింపు చేస్తారు, ఏ విధంగా సిప్ ప్రోగ్రామ్ మీరు చెప్పారో దానిని మీరు ఎప్పటి నుంచి అమలు చేయాలనుకుంటున్నారు, ఏ విధంగా నిధులు కేటాయిస్తారో మరింత స్పష్టత ఇవ్వాల్సిందిగా నేను కోరుతున్నాను. ఆ ప్రోగ్రామ్ కింద మా

మునిసిపాలిటీ కూడా ఉంది. దానిని పరిగణనలోకి తీసుకోవలసిందిగా నేను మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు): ధన్యవాదాలు అధ్యక్ష. ఇవాళ గ్రామాలను చిన్న పట్టణాలుగా, చిన్న పట్టణాలను నగరాలుగా మార్చే ఈ సందర్భంలో బహుశా ఇవాళ మండల హెడ్ క్వార్టర్స్‌లో ఉన్న గ్రామాల్లో జనాభా 30,000, 35,000, 40,000 దాటి ఉన్నాయి. వీటిని కూడా చిన్న నగరాలుగా గుర్తించవలసిన అవసరముంది. ఎందుకంటే ఈరోజు ప్రతీ గ్రామాన్ని చాలా అందమైన గ్రామాలుగా తీర్చిదిద్దుతున్నాం. అటు గ్రామాల్లో ఉన్న ఆర్ అండ్ బి రోడ్లు గానీ, గ్రామాల్లో ఉన్న పంచాయతీ రోడ్లు గానీ, గ్రామాలను ఆనుకుని ఉన్న ఇరిగేషన్‌కు సంబంధించిన అభివృద్ధి గానీ, ఇవన్నీ త్వరితగతిన అభివృద్ధిలోకి నడిచేలా చేస్తున్నాం. ఈ సందర్భంలో కనీసం మండల హెడ్ క్వార్టర్స్‌లో ఉన్న గ్రామాలు ఉదాహరణకు మా మండల హెడ్ క్వార్టర్స్‌లో సఖినేటిపల్లి ఉంది. సుమారు 35,000 జనాభా ఆ గ్రామంలో ఉన్నారు. రాజోలు నియోజకవర్గంలో మల్కీపురం అతి పురాతనమైన గ్రామం. ఇలాంటి గ్రామాలన్నింటినీ చిన్న నగరాలుగా తీర్చిదిద్దవలసిన అవసరముంది. ఇప్పటికే ప్రయోగాత్మకంగా గ్రామాలకు మౌలిక వసతులను కల్పించడమే కాకుండా గ్రామాల యొక్క నైసర్గిక స్వరూపాలు, చుట్టూ కాలువలున్నా, పంట బోదెలున్నా, లేదా ఇతరత్రా ఏమున్నా అభివృద్ధి చేయాలనే ప్రదేశాలుంటే వాటన్నింటినీ ప్రత్యేకమైన దృష్టి పెట్టి చేస్తున్న ఈ తరుణంలో మన రాష్ట్రమే చిన్న రాష్ట్రం. 13 జిల్లాలున్నాయి. గ్రామాలు కూడా... అందమైన స్వరూపంతో గ్రామాలున్నట్లైతే రాబోయే కాలంలో ఇది ఒక అందమైన గ్రామీణ ప్రాంతం నుంచి రాష్ట్ర స్థాయి వరకు అందమైన ప్రాంతాలుగా ఉండే అవకాశం ఉన్నాయి కనుక ప్రత్యేకంగా ఈ మండలాల పరిధిలో ఉన్న లేదా మండల హెడ్‌క్వార్టర్‌లో ఏదైతే గ్రామాలుగా ఉన్నాయో వాటిని చిన్న నగరాలుగా తీర్చిదిద్దే ఆలోచన ప్రభుత్వం వద్ద ఉందా అని అడుగుతున్నాను.

9.10 AM

శ్రీ వనమాడి వెంకటేశ్వర రావు (కాకినాడ నగరం): అధ్యక్షా ఈరోజు మన రాష్ట్రంలో ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెత్త సేకరణ పైన ప్రజల్లో చాలా చైతన్యాన్ని తీసుకురావడం జరిగింది. ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాల మేరకు ప్రజలు తడి చెత్త, పొడి చెత్తగా ఇంట్లోనే విభజించి శానిటేషన్ వాళ్లు వచ్చి తీసుకువెళ్లే వరకు అక్కడే ఉంచుతున్నారు. చాలా అవేర్‌నెస్ వచ్చింది. ఆ చెత్త అంతా కూడా శానిటేషన్ వాళ్లు వచ్చి సేకరించి డంపింగ్ యార్డుకు తరలించే విధంగా మనం తయారు చేసుకున్నాము. ఈ రోజు మన ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత Solid Waste Management ప్లాంటును పెడతామని మొట్టమొదటి సంవత్సరమే చెప్పడం జరిగింది.

MR.SPEAKER: Please confine to your supplementary.. మీరు మాట్లాడే దానికి supplementary కి సంబంధం లేదు.

శ్రీ వనమాడి వెంకటేశ్వర రావు : అధ్యక్షా, కాకినాడలో ఏర్పాటు చేస్తామని చెప్పి ఇప్పటికి మూడు సంవత్సరాలు అయ్యింది. ఇప్పటికే కాకినాడలో చాలా పెద్ద సమస్య ఉంది. మా కాకినాడలో స్థలం లేక పక్క నియోజకవర్గంలో ఉన్న 10 ఎకరాల స్థలాన్ని తీసుకున్నాము. నేను ఏమంటానంటే, ఇప్పటికైనా ఆ 10 ఎకరాల స్థలాన్ని తీసుకొని అక్కడికి మేము డంపింగ్ చేస్తున్నాము కాబట్టి, అక్కడైనా Solid Waste Management ప్లాంటును ఏర్పాటు చేస్తే ఉపయోగంలోకి వస్తుంది. కాబట్టి దానిని తొందరగా ఎంత సమయంలోపు ప్రభుత్వం ఏర్పాటుచేస్తుందో తెలియజేయాల్సిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

డా.పి.నారాయణ (పురపాలక శాఖా మంత్రి): అధ్యక్షా ఈ రాష్ట్రంలో మొత్తం 110 మునిసిపాలిటీలు ఉన్నాయి. వాటిల్లో లక్ష పాపులేషన్ దాటిన మునిసిపాలిటీలు 32 ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం లక్ష కంటే ఎక్కువ పాపులేషన్ ఉన్న వాటిని అమృత్ స్కీము క్రింద తీసుకున్నది. అంటే మన రాష్ట్రంలో ఉన్న 32 మునిసిపాలిటీలను అమృత్ స్కీము క్రింద తీసుకుని 2020 వరకు ఖర్చు చేసుకునే విధంగా కేంద్ర ప్రభుత్వం రూ.1053 కోట్లను కేటాయించింది. 2015-16కి రూ.295 కోట్లను, 2016-20 మధ్య రూ.758 కోట్లను ఖర్చు చేసుకునే విధంగా కేటాయించడం జరిగింది. అదేవిధంగా గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ రూ.435 కోట్లు, అలాగే యుఎల్‌బీస్ రూ.2048 కోట్లు, కొంత పిపిపి మోడ్‌లో, అదర్స్ ఒక రూ.216కోట్లు, ఆ విధంగా మొత్తం రూ.3754 కోట్లతో, 32 సిటీస్‌లో వాటర్ వర్క్స్, డ్రైనేజీ వర్క్స్, సీవరేజీ వర్క్స్‌ని టేకప్ చేయడం జరిగింది. అయితే, చిన్న చిన్న టౌన్స్ ఒక 42 ఉన్నాయి. ఆ చిన్న టౌన్స్‌ని డెవలప్ చేసేందుకు ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు ద్వారా రూ.3723 కోట్లు శాంక్షన్ అయ్యింది. ఈ మధ్యే ఆ యొక్క ఏషియన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ బ్యాంకు యొక్క వైస్ ఛైర్మన్ రావడం, ముఖ్యమంత్రి గారిని కలవడం, వారు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం కూడా జరిగింది. వెంటనే మీరు వర్క్ స్టార్ట్ చేసుకోండి ఇబ్బంది లేదు ఫండ్స్ కూడా రిలీజ్ చేస్తామని వారు చెప్పడం జరిగింది. దానికి టెండర్లను త్వరలో పిలవబోతున్నాము. Probably, పనులన్నీ కూడా జనవరి నుండి టేకప్ అవుతాయి. దాని వల్ల 42 సిటీస్ కవర్ అవుతాయి. ఇవి కాకుండా ఎన్నో సిటీస్, టౌన్లు ఎక్స్‌టెన్షన్ అయ్యాయి. లేఅవుట్లు వేశారు. ఆ లేఅవుట్లలో బిల్డింగులను కట్టడం జరిగింది. అయితే అక్కడ రోడ్లు గానీ, డ్రైనేజీ గానీ, సీవరేజీ గానీ, వాటర్ గానీ ఎటువంటి సౌకర్యాలు లేవు. ఈ మధ్య చేపట్టిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు ఇంటింటికీ తిరిగినప్పుడు, ఎక్కువగా ప్రభుత్వానికి ప్రజలు తెలియజేసిన సమస్యలు ఏమంటే, ఎక్కడైతే ఎక్స్టెండెడ్ ఏరియా ఉందో, ఆ ఏరియాలో వాటర్ లేదు, రోడ్డు లేదు, సీవరేజ్ లేదని తెలియజేశారు. దానికి వెంటనే ముఖ్యమంత్రి గారు స్పందించి ఎస్టిమేషన్స్‌ను తయారు చేయమని డిపార్ట్‌మెంటుకు ఆదేశాలిచ్చారు.

దానికి రూ.11,379 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశాము. అయితే ఇది 110 మునిసిపాలిటీస్‌లో బేసిక్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ని శాట్యురేషన్‌కి తీసుకురావాలంటే అయ్యే ఖర్చు ఇది. దీని మీద ముఖ్యమంత్రి గారితో చర్చించడం జరిగింది. ముఖ్యమంత్రి గారు కూడా రాష్ట్ర ప్రభుత్వం గ్యారంటీ ఇస్తుంది, హడ్కో లోను గానీ మరేదైనా తీసుకొని ఈ పనులను పూర్తి చేయమన్నారు. త్వరలో కేబినెట్ దృష్టికి తీసుకెళ్లి కేబినెట్ అప్రూవల్ తీసుకొని దానిని కంప్లీట్ చేయడం జరుగుతుంది.

అదే విధంగా వేస్ట్ ఎనర్జీ ప్లాంట్స్ అనేవి భారతదేశంలో ఫస్ట్ టైమ్ మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 10 వేస్ట్ ఎనర్జీ ప్లాంట్స్‌కి టెండర్లను పిలిచాము. ఆ ప్రాజెక్టు పూర్తి కావాలంటే రెండు సంవత్సరాలు పడుతుంది. ఎందుకంటే వాళ్లకు ఎక్విప్‌మెంట్ అంతా చైనా, జపాన్, జర్మనీ నుండి రావాలి. ఆల్‌రెడీ ఆ ప్రాసెస్ జరుగుతోంది. గుంటూరులో జిందాల్ వాళ్లకు ఇచ్చారు. నేను ఈ మధ్య ఒక 20 రోజుల క్రితం జిందాల్ ఛైర్మన్ గారి అపాయింట్‌మెంటు తీసుకొని, అధికారులందరినీ ఢిల్లీకి తీసుకెళ్లి ఆయనతో డీటెయిల్డ్‌గా డిస్కస్ చేసి వచ్చాను. ఎందుకంటే ఎట్‌లీస్ట్ సీరియస్‌నెస్ ఉంటుందనే ఉద్దేశంతో నేను కూడా వెళ్లి వారితో డిస్కస్ చేయడం జరిగింది. వాళ్లు దానిని యాక్టివేట్ చేయడం కూడా జరిగింది. అదే విధంగా కాకినాడలో కూడా టెండర్ పిలిచి ఉన్నాము. అది లాస్ట్ డేటు, నిన్న 21కి ముగిసింది. అయితే దానిని మరో 10 రోజులు పొడిగించడం జరిగింది. ఆ ప్రాసెస్ పూర్తయితే అక్కడ కూడా Solid Waste Management ప్లాంటు అందుబాటులోకి వస్తుంది.

అదే విధంగా ఏవైతే కొన్ని గ్రామాలను నగర పంచాయితీలుగా మార్చమని అడుగుతున్నారో, ఆల్‌రెడీ ముఖ్యమంత్రి గారు దానికి ఆదేశించి ఉన్నారు. ఆల్‌రెడీ అక్కడ లోకల్ బాడీస్ ఉన్నాయి. లోకల్ బాడీస్ పీరియడ్ పూర్తయ్యేంతవరకు మనం వాటిని నగర పంచాయితీలుగా మార్చడానికి వీల్లేదు, 2019కి వాటి పీరియడ్ పూర్తవుతుంది. ఆ తర్వాత వాటిని నగర పంచాయితీలుగా మార్చి మౌలిక సదుపాయాలను పెంచడం జరుగుతుంది.

ప్రశ్న నెం.3324 (62) **నిరుద్యోగులకు భృతి**

సర్వశ్రీ /శ్రీమతి
కాకాని గోవర్ధన్‌రెడ్డి,
పీడికి రాజన్నదొర,
ఆర్.కె.రోజా,
చిర్ల జగ్గిరెడ్డి – ఎం.ఎల్.ఏలు.

గౌరవనీయులైన న్యాయ, యువజన, క్రీడల శాఖామంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా?

అ) 2014-15, 2015-16, 2016-17 మరియు 2017-18 సంవత్సరంలో నిరుద్యోగ భృతిని కల్పించేందుకు ప్రత్యేకించిన నిధుల మొత్తం ఎంత?

ఆ) అందుకు సంబంధించి ఖర్చు చేసిన నిధుల మొత్తం ఎంత?

గౌరవనీయులైన న్యాయ, యువజన, క్రీడల శాఖామంత్రి (శ్రీ కొల్లు రవీంద్ర) గారి సమాధానం.

అ)

సంవత్సరం	ప్రత్యేకించిన మొత్తం
2014-15, 2015-16, 2016-17	ఏమీ లేదు
2017-18	రూ.500 కోట్లు

ఆ) ఏమీ లేదు.

శ్రీ పెందుర్తి వెంకటేశ్ (రాజానగరం): అధ్యక్షా, ఈ నిరుద్యోగభృతి అనేది భారతదేశంలోనే మొట్టమొదటిగా మన రాష్ట్రంలో అమలు చేయడానికి మనం సిద్ధంగా ఉన్నాము. ఎందుకంటే ఇప్పటివరకు ఏ రాష్ట్రంలో కూడా నిరుద్యోగులకు భృతిని ఇస్తామని ఎక్కడా ప్రకటన చేయడానికి కూడా సాహసించలేదు. మన ముఖ్యమంత్రిగారు ఈ నిరుద్యోగులకు భృతిని ఇస్తానని ప్రకటించడం జరిగింది. అయితే ఈ నిరుద్యోగభృతినిచ్చే సమయంలో వారి చదువులను ప్రామాణికంగా తీసుకుని కాకుండా, ఎవరైతే ఉద్యోగాల కోసం ప్రయత్నించారో వారిని పరిగణనలోకి తీసుకొని నిరుద్యోగభృతిని ఇవ్వాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. ఎందుకంటే చాలా మంది చదువుకుంటారు. కానీ ఎప్పుడూ ఏ ఉద్యోగానికి ప్రయత్నం చేయరు. అదే విధంగా వారి యొక్క అర్హతలు, వారి యొక్క సామాజిక అర్హతలు, వారికున్న పూర్తి భూమి వివరాలు, వారికి ఉన్న ఆస్థుల వివరాలు, ఈ విధంగా అన్ని వివరాలను సేకరించిన అనంతరం నిరుపేదలకు నిరుద్యోగభృతినిస్తే, దాని వల్ల వాళ్లు ఉద్యోగ ప్రయత్నం చేసుకొని

ఉద్యోగాల్లో స్థిరపడే అవకాశం ఉంటుంది. తూర్పు గోదావరి జిల్లాను తీసుకుంటే కలెక్టర్‌గారి ఆధ్వర్యంలో నిరుద్యోగుల కొరకు అనేక కార్యక్రమాలను చేస్తున్నారు. అటువంటి చోట్ల రిజిష్టర్ చేసుకున్న వ్యక్తులను, అదేవిధంగా ప్రైవేటు సంస్థల్లో కూడా ఎక్కడైతే అప్లై చేశారో, ఇంటర్వ్యూలకు ఎక్కడెక్కడ అటెండ్ అయ్యారో, వాటన్నింటినీ పరిగణనలోనికి తీసుకొని నిరుద్యోగభృతినిస్తే బాగుంటుందని తమరి ద్వారా ప్రభుత్వానికి సూచన చేస్తున్నాను.

శ్రీ కొల్లు రవీంద్ర (మచిలీపట్నం): అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం నిరుద్యోగ యువతకి చేయూతనిచ్చేందుకు మరియు నిరుద్యోగ యువతులకు సరైన ఆర్థిక సహాయాన్ని అందించేందుకు ఈ నిరుద్యోగభృతి అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. ముఖ్యంగా ఈరోజు వృత్తి నైపుణ్యాలను వెలికితీసి ప్రస్తుత పరిశ్రమలకు అవసరమైన విధంగా వాళ్లందరికీ శిక్షణనిచ్చే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగింది. అదేవిధంగా 2017-18 బడ్జెట్లో కూడా రూ.500 కోట్లను కేటాయించడం జరిగింది. దీనిని అమలు చేయడం కోసం మంత్రివర్గంతో కూడుకున్న ఒక బృందాన్ని కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ బృందం అనేక సార్లు సమావేశమై ఏ విధంగా విధివిధానాలను నిర్వహించాలో అందుకు ఒక ప్రణాళికను తయారు చేసుకోవడం జరిగింది. అదేవిధంగా ఇతర రాష్ట్రాల్లో, ఇతర దేశాల్లో కూడా ఈ నిరుద్యోగభృతి అమలు జరుగుతున్న విధానాన్ని అధ్యయనం చేయడం జరుగుతుంది. అక్కడ ఉన్న లోటుపాట్లను పరిశీలించి, తప్పకుండా ఒక మంచి ప్రణాళికతో ముందుకు వెళ్లేందుకు ఒక పథకం ప్రకారం ముందుకెళ్లడం జరుగుతోంది. అదేవిధంగా కొంత డేటాను కూడా మనం తయారు చేసుకోవాలి. దాని కోసం ఎంప్లాయిమెంటు ఎక్సేంజ్‌లో నమోదు చేసుకున్న వివరాలు, ప్రజా సాధికార సర్వేలో నమోదైన వివరాలను, అలాగే అనుబంధ విభాగాలైన విద్యా, కార్మిక శాఖల్లో కూడా నమోదైన వివరాలను తీసుకొని ముందుకెళ్లడం జరుగుతోంది. అదేవిధంగా వాళ్లకు మనం ఏ విధంగా శిక్షణనివ్వాలి? వారి విద్యార్హతలేమిటి? వారి నైపుణ్యాన్ని ఏ విధంగా అభివృద్ధి చేసుకోవాలనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం కూడా జరుగుతుంది. ఇది కాకుండా గౌరవ ముఖ్యమంత్రి గారు మంత్రివర్గ ఉప సంఘంతోనూ, అధికారులతోనూ, నిష్ణాతులతో కూడా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి దీని మీద చర్చించడం జరిగింది. ఎవరైతే నిరుద్యోగులు ఉన్నారో వాళ్లకి భృతిని కల్పిస్తూ వారిని సోషల్ యాక్టివిటీస్‌లో కూడా భాగస్వాములను చేయాలి. అదే రకంగా వారికి స్వయం ఉపాధిని కల్పించేందుకు అందుబాటులో ఉన్న ప్రభుత్వ పథకాల వివరాలను కూడా వారికి తెలియజేసి, వాళ్లను అన్ని విధాలుగా integrate చేసి, ఆ విషయంలో ప్రణాళికా బోర్డు సహకారాన్ని కూడా తీసుకోవడం జరుగుతుంది. వాటన్నింటినీ తీసుకొని ఒక చక్కటి విధానం, భారతదేశంలో కొన్ని రాష్ట్రాల్లో అమలు జరుగుతోంది గానీ,

అక్కడ సరైన విధానంలో అమలు జరగడం లేదు. ఒక చక్కటి విధానాన్ని, ఎందుకంటే గౌరవ ఐటీ శాఖామంత్రి శ్రీ నారా లోకేష్ గారు కూడా ఇప్పటికే రెండు మూడు సార్లు అధికారులను కూర్చోబెట్టి డేటా తయారు చేయడం కోసం, విద్యార్హత ఏమి ఉండాలి, ఏజ్ లిమిట్ ఎంత ఉండాలి, ఎంత మంది నిరుద్యోగులున్నారనే డేటాను కూడా తయారు చేసుకున్నాము. అంతేకాకుండా బడ్జెట్‌లో రూ.500 కోట్లే కాకుండా ఇంకా అవసరమైతే అనుబంధ శాఖల నుంచి కొంత మోటివేట్ చేసుకొని వాటిని వీటిని కలిపి పక్కా ప్రణాళికతో దీనిని అమలు చేసి గౌరవ ముఖ్యమంత్రి గారు భారతదేశంలో ఏ రాష్ట్రంలో కూడా అమలు జరగని విధంగా ఈ నిరుద్యోగభృతి కార్యక్రమాన్ని అమలుచేయడానికి అన్ని చర్యలను తీసుకోవడం జరుగుతుంది.

9.20 AM

MR. SPEAKER: Question No. 3377 (63) Minister for Irrigation.

ప్రశ్న నెంబర్: 3377 (63) **ఉత్తరాంధ్ర ప్రాంతంలోని సాగునీటి ప్రాజెక్టులు**

సర్వశ్రీ/శ్రీమతి
అశోక్‌బెండలం,
గుండా లక్ష్మీదేవి – ఎమ్మెల్యేలు.

గౌరవనీయులైన జల వనరుల నిర్వహణ శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ఉత్తరాంధ్ర ప్రాంతంలోని సాగునీటి ప్రాజెక్టు పనుల పురోగతికి సంబంధించి ప్రాజెక్టు వారీ వివరాలేమిటి;

ఆ) 2014 నుండి ఇప్పటి వరకు సదరు ప్రాజెక్టులపై ఖర్చు చేసిన నిధుల మొత్తం ఎంత;

ఇ) సదరు ప్రాజెక్టులను ఎప్పటిలోగా పూర్తిచేసి వినియోగంలోకి తీసుకురావడమవుతుంది?

గౌరవ జల వనరుల నిర్వహణ శాఖ మంత్రి (శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు) గారి సమాధానం:

అ) విశాఖపట్టణం, ఉత్తరతీరం, చీఫ్ ఇంజనీర్ పరిధిలోని ఉత్తరాంధ్ర ప్రాంతంలోగల సాగునీటి ప్రాజెక్టు పనుల పురోగతికి సంబంధించి ప్రాజెక్టు వారీ వివరాలు క్రింది విధంగా ఉన్నాయి.

వరుస సంఖ్య	ప్రాజెక్టు పేరు	పని పురోగతి (శాతం)
1.	ఎస్‌జిఎల్ తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్టు	87.74
2.	బి.ఆర్.ఆర్ వంశధార 2వ దశలో2వ ఫేజ్	65.00
3.	మద్దువలస రిజర్వాయరు 2వ దశ	78.36
4.	జంఝావతి రిజర్వాయరు ప్రాజెక్టు	98.785
5.	తారకరామ తీర్థ సాగరం రిజర్వాయరు ప్రాజెక్టు	41.00
6.	మహేంద్రతనయా నదిపై తీరప్రాంత రిజర్వాయరు	22.86

ఆ) ఉత్తర తీరప్రాంత జిల్లాల పరిధిలో 2014 నుండి ఇప్పటి వరకు సదరు ప్రాజెక్టులపై ఖర్చు చేసిన నిధుల మొత్తం క్రింది విధంగా ఉన్నాయి.

వరుస సంఖ్య	ప్రాజెక్టు పేరు	02-06-2014 నుండి 31-10-2017 వరకు (కోట్లలో)
1.	ఎస్‌జిఎల్ తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్టు	246.75
2.	బి.ఆర్.ఆర్ వంశధార 2వ దశలో2వ ఫేజ్	528.515
3.	మద్దువలస రిజర్వాయరు 2వ దశ	10.48
4.	జంఝావతి రిజర్వాయరు ప్రాజెక్టు	1.401
5.	తారకరామ తీర్థసాగరం రిజర్వాయరు ప్రాజెక్టు	85.00
6.	మహేంద్రతనయా నదిపై తీరప్రాంత రిజర్వాయరు	62.27

ఇ) ఉత్తర కోస్తా జిల్లాల పరిధిలోని సదరు ప్రాజెక్టులను పూర్తిచేసి, వినియోగంలోకి తీసుకువచ్చే తేదీని క్రింద తెలపడమయింది.

వరుస సంఖ్య	ప్రాజెక్టు పేరు	ప్రాజెక్టును పూర్తిచేసే తేది
1.	ఎస్‌జిఎల్ తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్టు	30 -06-2018
2.	బి.ఆర్.ఆర్ వంశధార 2వ దశలో2వ ఫేజ్	30 -06-2018
3.	మద్దువలస రిజర్వాయరు 2వ దశ	30 -06-2018
4.	జంఝావతి రిజర్వాయరు ప్రాజెక్టు	23-11-2018
5.	తారకరామ తీర్థసాగరం రిజర్వాయరు ప్రాజెక్టు	30-06-2019
6.	మహేంద్రతనయా నదిపై తీరప్రాంత రిజర్వాయరు	31-07-2018

శ్రీ అశోక్ బెండలం (ఇచ్ఛాపురం): ధన్యవాదాలు అధ్యక్షా, ఈరోజు ఏదైతే ఉత్తరాంధ్రలో ఉన్నటువంటి నీటి ప్రాజెక్టుల నిర్మాణాల పనులపై తాము అడిగిన ప్రశ్నకు సంబంధించి, ఈరోజు ఉత్తరాంధ్రలో ముఖ్యంగా శ్రీకాకుళం జిల్లాలో వంశధార, నాగావళి రెండు జీవనదులు ఉన్నటువంటి సంగతి మనకందరికీ తెలిసిన విషయమే. అయినప్పటికీ కూడా ఇప్పుడేదైతే ఈ నాగావళి నదిపై తోటపల్లి రిజర్వాయర్ ఉందో అది 64 వేల ఎకరాల ఆయకట్టుకు ఇంచుమించు నీరు అందించినటువంటి ప్రాజెక్టు అది. ఆ రిజర్వాయర్‌ను గతంలో శ్రీ కె. రోశయ్య గారు ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో దాదాపు రూ. 136.00 కోట్లతో అడ్మినిస్ట్రేటివ్ శాంక్షన్ వచ్చినప్పటికి కూడా ఆనాడు పనులు జరగలేదు. అయితే, ఇప్పుడు గౌరవ మంత్రి గారు చాలా తొందరగా ఈ కార్యక్రమాన్ని చేసినప్పటికి కూడా Re modernization works ఏవైతే జరగట్లేదో ఈ డిస్ట్రిబ్యూటరీ ఛానల్ సరిగా లేకపోవడం వల్ల టెయిల్ ఎండ్‌కు నీరు అందుతున్న పరిస్థితులు ఎక్కడ కూడా లేవు.

రెండవది, వంశధార ప్రాజెక్టు స్టేజ్ I ఫేజ్ II కార్యక్రమం క్రింద ఏవైతే పనులు చేస్తున్నారో అందులో దాదాపు 65% పనులు పూర్తి అయినాయని గౌరవ మంత్రివర్యులు సమాధానం చెప్పిన సందర్భం. అయితే, ఈ 65% పనులు పూర్తిఅయినప్పటికీ కూడా ఇది Right Main Canal కు సంబంధించిన పనులా, లేక రిజర్వాయర్‌కు సంబంధించిన పనులా అనే విషయంలో కొంచెం క్లారిటీ ఇవ్వాల్సిన అవసరముంది. అలాగే ఏదైతే నేరడి బ్యారేజికి సంబంధించిన అనుమతులు మొన్ననే రావడం జరిగింది, అది చాలా ఇంపార్టెంట్. ఎందుకంటే, జిల్లాకు చివరన ఉన్నటువంటి ఇచ్ఛాపురం నియోజకవర్గానికి నీటిని తీసుకువెళ్లడానికి గాను మొన్ననే గౌరవ ముఖ్యమంత్రి గారు దాదాపుగా రూ. 2.50 కోట్లు మేర డి.పి.ఆర్.లు తయారు చేయడం కోసం నిధులిచ్చినటువంటి సందర్భం. కనుక మీ అందరి ద్వారా, సభ ద్వారా గౌరవ మంత్రివర్యులు ఎప్పటికి ఈ వంశధార ద్వారా నీటిని ఇచ్ఛాపురం నియోజకవర్గానికి తీసుకువస్తారో సభకు తెలియజేయాల్సిందిగా కోరుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: లక్ష్మీదేవమ్మ గారూ ....

శ్రీమతి గుండా లక్ష్మీదేవి (శ్రీకాకుళం): ధన్యవాదాలు అధ్యక్షా, నాగావళి నది పైన నారాయణపురం ఆనకట్ట అనేది అతి ప్రాచీనమైనది. చాలా కాలం నుంచి ఆనకట్ట పనులను పూర్తిచేయకపోవడం వలన ఆనకట్టతో పాటు నీటి కాలువలు కూడా పూర్తి స్థాయిలో దెబ్బతిని ఆయకట్టు రైతులకు సకాలంలో సక్రమంగా నీరు రాకపోవడం వల్ల రైతులు ఆందోళన చెందడం జరుగుతోంది. అందువల్ల Japan Integrated Cooperative Society ఏజెన్సీ ద్వారా ఆధునీకరణ పనులు చేయడానికి గానూ నిధులను సమకూర్చుకోవడం, ప్రస్తుతం ఏ స్థాయిలో పనులను చేయడానికి నిధులు సమకూర్చుకోవడమనేది జరిగిందో తెలియజేయాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. తొందరగా ఆ పనులను ప్రారంభించాలని కూడా నేను వారిని కోరుతున్నాను.

అదే విధంగా మద్దువలస రిజర్వాయర్ రెండవ దశ పనులను కూడా తొందరలో పూర్తి చేయాలని గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రి గారి కృషి వల్ల వంశధార ప్రాజెక్టు నిర్మాణం విషయంలో ఒడిశా రాష్ట్రంతో ఉన్న వివాదంలో ట్రైబ్యునల్ మన రాష్ట్రానికి అనుకూలంగా తీర్పు ఇచ్చిన సందర్భంలో వంశధార మరియు నాగావళి నదులను అనుసంధానం చేస్తూ శ్రీకాకుళం నియోజకవర్గానికి అదే విధంగా శ్రీకాకుళం జిల్లా మొత్తాన్ని కూడా వ్యవసాయ జిల్లాగా మార్చాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: శివాజి గారూ............

శ్రీ గౌతు శ్యాంసుందర్ శివాజి (పలాస): అధ్యక్షా, ఈ మంత్రి గారిచ్చిన వివరంలో ఆరవ అంశానికి సంబంధించిన విషయమై నేను మీద్వారా అడుగుతున్నాను. ఈ ఆరవ అంశం విషయం మీదృష్టికి కూడా వచ్చే ఉంటుంది. మహేంద్రతనయా నదిపై తీరప్రాంత రిజర్వాయర్ గురించి తెలియజేయదలిచాను. ఆ రిజర్వాయర్‌ను గత ప్రభుత్వం ఏ విధంగా పనులకు శ్రీకారం చుట్టి మధ్యలో పనులను చేయకుండా వదిలివేసిందనే వివరాల్లోకి నేను వెళ్లదలచుకోలేదు. అయితే, రూ **123.00** కోట్ల అంచనా వ్యయంతో పూర్తిచేయాల్సిన రిజర్వాయర్ పనులను ఆపివేసిన సందర్భంలో మళ్లీ కొత్తగా రూ. **464.00** కోట్లు భారీగా నాలుగింతలు అంచనా వ్యయాన్ని పెంచి ఆ మొత్తాన్ని గౌరవ ముఖ్యమంత్రి గారు మంజూరు చేయడం జరిగింది. అందుకు గానూ మీద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి మరియు గౌరవ మంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. వారి దృష్టిని ఆకర్షించడానికి గాను ఒక చిన్న దీక్షను కూడా నేను చేయడం జరిగింది. మొత్తం మీద సత్ఫలితాన్ని ఇచ్చింది.

అయితే, ఈ మహేంద్రతనయా నదిపై తీరప్రాంత రిజర్వాయర్ ఏదైతే **31.07.2018** వ తేది నాటికి నిర్మాణ పనులు పూర్తి అవుతాయనే విషయాన్ని గౌరవ మంత్రి గారు చెబుతున్నారో ఆ వివరాలను, అధికారులు ఇచ్చిన వివరాలను దృష్టిలో ఉంచుకుని వివరించారు. కానీ వాస్తవంగా ఇప్పుడున్న పరిస్థితుల్లో అది జరగదు. అసెంబ్లీ సాక్షిగా నేను ఆ విషయాన్ని తెలియజేస్తున్నాను. కానీ, ఇప్పుడున్న పరిస్థితుల్లో అది జరగదంటే జరగదు. ఎందుకు అలా అంటున్నానంటే ఆ రిజర్వాయర్ నిర్మాణానికి సంబంధించిన అంచనా వ్యయాన్ని ఏదైతే రూ. **464.00** కోట్లకు పెంచారో అసలు **bund** కు ఎస్టిమేషన్ వేయలేదు. బహుశా అది మంత్రి గారి దృష్టికి వచ్చి ఉండదు. అధికారులేదో వివరాలను తయారు చేశారు, మంత్రి గారు ఆ వివరాలను గౌరవ ముఖ్యమంత్రి గారికి పంపారు, దానికి మంజూరు లభించి ఉండొచ్చు గానీ అసలైన, అవసరమైన రిజర్వాయర్‌కు సంబంధించిన **bund sanction** ఇందులో లేదు. ఈ రూ. **464.00** కోట్లలో **bund** కు సంబంధించిన పనుల తాలూకు మొత్తం ఎంత కేటాయించడం జరుగుతుందోననే వివరాలు ఇందులో లేవు. అలాంటప్పుడు రిజర్వాయర్ పనులు అనుకున్న కాలానికి ఎలా పూర్తి అవుతాయి**?** అందుకే, మీద్వారా గౌరవ మంత్రి గారిని అడిగేదేమిటంటే, మీరు చెప్పే వివరాలు వాస్తవమా? వాస్తవమని తెలిసి ఉంటే తెలుసునని చెప్పండి, తెలియకుంటే

తెలుసుకుని దాన్ని సరిచేయాలి. మీరు సరిచేస్తారా, లేదా అని మీద్వారా గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను.

మిస్టర్ స్పీకర్: రమణమూర్తి గారూ.

శ్రీ బగ్గు రమణమూర్తి (నర్సన్నపేట): ధన్యవాదాలు అధ్యక్షా, మాది వెనుకబడిన ప్రాంతం. ముఖ్యంగాశ్రీకాకుళం జిల్లా, ఉత్తరాంధ్ర ప్రాంతంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతం. అక్కడ 80% మంది వ్యవసాయంపైన ఆధారపడి జీవనం సాగిస్తున్నారు. జిల్లాలో మంచి జీవ నదులున్నాయి. కానీ, గత పాలకులు చేసిన కారణాల వలన ప్రాజెక్టుల నిర్మాణ పనులు సకాలంలో పూర్తికాకపోవడం వల్ల ప్రజానీకం పొట్ట చేత పట్టుకుని వలసలపై వెళ్లే పరిస్థితులు ఇవాళ మా జిల్లాలో ఉన్నాయి. అయితే, గౌరవ ముఖ్యమంత్రి గారు prestigious గా అధికార బాధ్యతలు స్వీకరించిన వెంటనే తోటపల్లి ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిచేసి ప్రజలకు అంకితం చేశారు. అలాగే, ఎప్పటి నుంచో శ్రీకాకుళం జిల్లా ప్రజానీకం కల అయిన వంశధార ప్రాజెక్టు ఏదైతే ఉందో, ఆ రిజర్వాయర్ నిర్మాణ పనులు పూర్తిచేయడానికి కావల్సిన నిధులను అదనంగా కేటాయించి, ఎవరైతే నిర్వాసితులున్నారో వాళ్లకు అదనంగా ప్యాకేజి కింద పరిహారాన్ని ఇచ్చి వాళ్ల సమస్యలను గౌరవ ముఖ్యమంత్రి గారు పరిష్కరించారు. అదేమీ చిన్న విషయం కాదు. జిల్లాకు సంబంధించిన ప్రజాప్రతినిధులు, ముఖ్యంగా మంత్రి గారు కావచ్చు, లేకపోతే జిల్లా కలెక్టర్ గారు కావచ్చు, జిల్లా ఎస్పీ గారు కావచ్చు, మొత్తం జిల్లా యంత్రాంగం కలిసి గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశాలను తూ.చ. తప్పకుండా ఆ రిజర్వాయర్ పనులు సకాలంలో కంప్లీట్ కావడానికి అవసరమైన పనులను చేపడుతూ, నిర్వాసితుల యొక్క సమస్యలను పరిష్కరించిన కారణంగా ఇవాళ క్షేత్రస్థాయిలో ప్రాజెక్టు పనులు వేగవంతంగా ప్రారంభమయినాయి. అయితే, ఇవాళ అక్కడున్న పరిస్థితుల్లో ఈ వేగంతో ప్రాజెక్టు నిర్మాణ పనులు జరిగినట్లైతే ఏదైతే 2018, జూన్ మాసాంతానికి పనులు పూర్తవుతాయని అంచనా వేస్తున్నామో, చెబుతున్నామో, అది సాధ్యం కాదు. అందు నిమిత్తం ఇంకా యంత్రాగం డ్రైవ్ చేయాల్సిన అవసరముంది. ప్రాజెక్టు నిర్మాణం త్వరగా కంప్లీట్ కావాలనేదే మా అందరి కల. ఇవాళ శ్రీకాకుళం జిల్లా వెనుకబడిన ప్రాంతం. పొట్ట చేత పట్టుకుని ఉపాధి నిమిత్తం వలసలపై ప్రజానీకం ఇవాళ జిల్లాను విడిచి బయటి ప్రాంతానికి వెళ్లే పరిస్థితి ఉంది కాబట్టి మా జిల్లాను ఆదుకోవాల్సిన అవసరం ప్రభుత్వానికి ఉంది. అందువల్ల గౌరవ మంత్రి గారు ఆ ప్రాజెక్టు పైన మరి కొంత డ్రైవ్ చేయవల్సిన అవసరముందనే విషయాన్ని తెలియజేస్తూ, ప్రాజెక్టు నిర్మాణ పనులను పూర్తిచేసుకున్నప్పటికీ కూడా 40 సంవత్సరాల క్రితం నిర్మాణం చేసిన కాలువలు ప్రస్తుతం ఉన్నాయి. ఆ కాలువలపైన ఉన్న కట్టడాలు గానీ, దానిపైన ఉండే స్ట్రక్చర్స్ గానీ అన్నీ కూడా ప్రస్తుతం శిథిలావస్థకు చేరాయి. రిజర్వాయర్ పనులు పూర్తి అయి, జిల్లా చివరన ఉన్న పలాస ప్రాంతంలోని చివరి భూములకు ఆ రిజర్వాయర్ ద్వారా నీళ్లు వెళ్లాలన్నా ఆ కాలువలను ఇవాళ ఆధునీకరించాల్సిన అవసరముంది. అలాగే ఎప్పటినుంచో రావణకాష్టం కింద ఉంది. షట్టర్స్ ఉన్నాయి. షట్టర్స్ పాడైనందున వచ్చిన నీళ్లు నిల్వ ఉండకుండా ప్రక్కకు డైవర్ట్ అయి నదిలోకి వెళ్లి కలిసిపోయే పరిస్థితి ప్రస్తుతం ఉంది.

ఆ షట్టర్స్ సమస్యను కూడా త్వరితగతిన పరిష్కరించి శ్రీకాకుళం జిల్లాకు తాగునీరు, సాగునీరును అందించాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

9.30 AM

మిస్టర్ స్పీకర్ ః కూన రవికుమార్ .

శ్రీ కూన రవికుమార్ (ఆముదాలవలస)ః గౌరవ మంత్రి గారు ఇచ్చిన సమాధానంలో తోటపల్లి బ్యారేజ్ ప్రాజెక్ట్ 87.74 శాతం పూర్తయిందని చెప్పారు. తోటపల్లి బ్యారేజ్ నిర్మాణానికి ముందు రెగ్యులేటర్ వుండేది. 67వేల ఎకరాలు సాగులో ఉంది. రెగ్యులేటర్‌కు వంద సంవత్సరాలు పూర్తయిన సందర్భంలో రెగ్యులేటర్ క్షీణ దశకు చేరుకుంది. అనుమతులు రావడం ప్రాజెక్టు నిర్మాణం తీసుకోవడం జరిగింది. ప్రాజెక్టు అయితే పూర్తవుతుంది కాని 67 వేల ఎకరాలకు ఈరోజు నీరు అందే పరిస్థితి లేదు. దాని ఆధునికీకరణకు గత ప్రభుత్వం శ్రీ కె.రోశయ్య గారు ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో రూ.135 కోట్ల రూపాయలతో పరిపాలనా అనుమతులు ఇచ్చినప్పటికీ పనులు ప్రారంభించలేదు. నేను తమ ద్వారా గౌరవ మంత్రి గారికి సభద్వారా తెలియజేసేది ఏమంటే, మీరు మరలా ఆధునికీకరణ పనుల నిమిత్తం 67 వేల ఎకరాల ఆయకట్టుకు పరిపాలనా అనుమతులు ఎప్పుడు ఇస్తారు. అందుకు గాను ఎంత అంచనాలను రూపొందించారో ఆ వివరాలను తెలియజేయాల్సిందిగా కోరుతున్నాను. ఎందుకంటే మా నియోజకవర్గంలో ఆయకట్టు శివారు ప్రాంతంలో ఉంది.

వంశధార ప్రాజెక్టు రెండవ దశలో రెండవ ఫేజ్ అన్నారు. వంశధార ఒక టిపికల్ ప్రాజెక్టు. ఇక్కడ సభలో ఉన్న గౌరవ సభ్యులందర కీ, రాష్ట్ర ప్రజానీకానికి కూడా తెలియాలి. ఇప్పటికే మాకు హీర మండలం, బ్యారేజ్ ద్వారా 2.40 లక్షల ఎకరాలు సాగులో ఉంది. ఈరోజు ఈ రిజర్వాయర్ నిర్మాణం ద్వారా అదనంగా మరో 70 వేల ఎకరాలకు నీరు ఇస్తే రెండవ పంటకు అవకాశం ఉంటుంది. గౌరవ సభ్యులు రమణ మూర్తి గారు చెప్పినట్లుగా మాకు కాలువల నిర్మాణం గత 40 సంవత్సరాలు నుండి ఉంది. వాటి నిర్మాణం పూర్తి చేసినప్పటికీ ఆధునికీకరణ చేయకపోతే, పూడిగించకపోతే ఏదైతే ఆయకట్టు అనుకుంటున్నారో ఆ ఆయకట్టుకు నీరు చేరే పరిస్థితి లేదు.

మూడవది అధ్యక్షా.. మద్దువలస రిజర్వాయర్ రెండో దశ నిర్మాణం అనేది రూ.42 కోట్లు అంచనాలు, ఇప్పటికీ ఏడు సంవత్సరాలు అయింది. ఏడు సంవత్సరాలు అయినప్పటికీ ఖర్చు కానటువంటి పరిస్థితి ఉంది. అలాగే వంశధారలో స్టేజ్–1 ఆఫ్ ఫేజ్ –2 ఆర్ఎల్‌సి కెనాల్ కూడా రూ.237 కోట్లు రూపాయలతో పరిపాలనా అనుమతులు ఇచ్చి ఇప్పటికీ 12 సంవత్సరాలు అయింది.

ఇంతవరకు దానిపై రూ.168 కోట్లు మాత్రమే ఖర్చు పెట్టారు. ఇంకా పూర్తిగా ఆయకట్టు పరిధిలోకి రాలేదు. ఈ పనులన్నీ ఎప్పటిలోగా పూర్తిచేస్తారో గౌరవ మంత్రి వర్యులు చెప్పాలని తమద్వారా వారిని కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు (మైలవరం): అధ్యక్షా.. గౌరవ సభ్యురాలు శ్రీమతి లక్ష్మీదేవమ్మ గారు, సభ్యులు అశోక్ గారు, శివాజీ గారు, రమణమూర్తి గారు, రవికుమార్ గారు తెలియజేసినట్లుగా ఈ రోజు సర్దార్ గౌతులచ్చన్న తోటపల్లి ప్రాజెక్టు ఆ ప్రాంత ముఖ చిత్రాన్నే మార్చి వేసింది. ఈ రోజు పెద్ద ఎత్తున పాత ఆయకట్టు కానీ, కొత్త ఆయకట్టు కానీ, 2.5 లక్షల ఎకరాల వరకు సుమారు 777 చెరువుల్లో నీరు చూసిన తరువాత రైతాంగానికి ఒక ధైర్యం, నమ్మకం వచ్చింది. ఏదైతే బ్యాలెన్సింగ్ చివర డిస్ట్రిబ్యూటరీ పనులున్నాయో ఆ పనులన్నీ ఈ సంవత్సరంలోనే పూర్తి చేయడం జరుగుతుంది. అదేవిధంగా సభ్యులు రవికుమార్ గారు చెప్పిన పనులు ఏవైతే బ్రిటీష్ హయాం నాటి పనులున్నాయో ఆ పనులన్నీ కూడా ప్రాసెస్‌లో ఉన్నాయి. ఆధునీకరణ పనులు, నవరించాల్సిన పనులన్నింటినీ ప్రాసెస్ చేస్తున్నాం. అలాగే మహేంద్ర తనయ ప్రాజెక్టుకు కూడా శివాజీ గారు ముఖ్యమంత్రి గారిని ఒప్పించి, మెప్పించి సుమారు రూ.466 కోట్లు ఆ ప్రాజెక్టుకు నిధులు కేటాయించడం వలన మహేంద్ర తనయ ప్రాజెక్టు పరిధిలోని ప్రాంతమంతా సస్యశ్యామలం కాబోతుంది. అచ్చెన్నాయుడుగారు, శివాజీగారు, రమణ గారు గానీ.. ఆప్రాంతాల్లో మహేంద్ర తనయ ఆ మండలాల్లో రూపు రేకలు మార్చబోతుంది. గౌరవ సభ్యులు చెప్పినట్లుగా సంబంధిత కట్ట నిర్మాణం, రిజర్వాయర్ విషయంలో కానీ, ఈరోజు కూడా వాటిపై రెవ్యూ సమావేశం ఏర్పాటు చేసుకుని పనులన్నీ త్వరితగతంగా... ఏవైతే మనం లక్ష్యాలు నిర్ధేశించుకున్నామో ఆ లక్ష్యాలన్నింటిపై ప్రతి సోమవారం-పోలవరం రెవ్యూలో పెండింగ్ ప్రాజెక్టులన్నింటిపై ముఖ్యమంత్రి గారు రెవ్యూచేసి పెండింగ్ ప్రాజెక్టులకు సంబంధించిన నిధులు విడుదల చేయడంలో కాని, పనులు పరుగుపెట్టించడం, ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ సుమారు 47 వేల కోట్లు జలవనరుల శాఖపై ఖర్చుపెట్టారు.

అంతే కాకుండా ఉత్తరాంధ్రకు గుండెకాయలాంటి సుజలస్రవంతి పథకానికి కూడా రూ.2,022 కోట్లతో అనుమతులు ఇచ్చాం. దానిద్వారా విశాఖపట్నం జిల్లాలో సుమారు రెండు లక్షల ఎకరాల భూమి సాగులోనికి రానున్నది. పురుషోత్తమపట్నం లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా పెద్దాపురం, తుని, తూర్పుగోదావరి జిల్లాలోని ఏలేరు రిజర్వాయర్ ఆయకట్టుకు నీరు తీసుకువెళుతున్నాం. అక్కడ నుండి పోలవరం ఎడమ కాలువ 58 కి.మీల మేర నీరు పంపించాం. ఆ నీరు రేపు జూన్ 18 నాటికి విశాఖపట్నం వరకు పంపించేందుకు కాలువ నిర్మాణం జరుగబోతుంది. దానితోపాటుగా బాబూ జగజ్జీవన్‌రాం ఉత్తరాంధ్ర

సుజల స్రవంతి కింద రూ.2,022 కోట్లతో పెదపూడి రిజర్వాయర్ ఫేజ్ –1 కింద సుమారు రూ.285 కోట్లతో టెండర్లు కూడా పిలిచాం. దానికి సంబంధించిన లిఫ్ట్ నిర్మాణం పనులను కూడా చేయబోతున్నాం. అలాగే వంశధార హై లెవల్ కెనాల్ విషయం గురించి అడిగారు, నేరేడి బ్యారేజ్... ఇటీవల వచ్చిన ట్రైబ్యునల్ కూడా మనకు అనుకూలంగా వచ్చింది. త్వరితగతంగా అక్కడ ఒక అక్విడెట్ నిర్మాణం కాని, అక్కడ నుండి సోంపేట, ఇచ్చాపురం వరకు నీరు నడిపించాలనేది ముఖ్యమంత్రి గారి లక్ష్యాలు. అందుకు అనుగుణంగా డీటైల్డ్ ప్రాజెక్టు రిపోర్టు కూడా తయారు అవుతోంది. గౌరవ సభ్యురాలు లక్ష్మీదేవమ్మ గారు చెప్పిన కరకట్ట నిర్మాణం విషయంలో కాని, తారకరామ తీర్థ సాగర ప్రాజెక్టు , మద్దువలస, జంజావతి , వంశధార స్టేజ్ టు ఆఫ్ ఫేస్ –1 గాని, అక్కడ జరుగుతున్న ప్యాకేజెస్ 87, 88, రిజర్వాయర్ ప్రాజెక్టు పనులన్నీ కూడా త్వరితగతిన చేస్తాం. రూ.530 కోట్లుతో మద్దువలస రిజర్వాయర్ ఎడమ కాలువ ప్రతిపాదనలు ప్రాసెస్‌లో ఉన్నాయి. అలాగే నారాయణపురం ఆనకట్టకు జైకా లో రూ.120 కోట్లతో ప్రాసెస్‌లో ఉన్నాయి. ముఖ్యమంత్రి గారి లక్ష్యం కూడా సుమారు 1060 మి.మీ వర్షం పడుతుంది. అక్కడ మంచి వర్షపాతం నమోదు అవుతున్నప్పటికీ దశాబ్దపు కాలంగా ప్రాజెక్టుల నిర్మాణం పూర్తి కాలేదు. చాలా మంది మంత్రులు ఆ ప్రాంతం నుండి పనిచేసినప్పటికీ పూర్తి కాలేదు. కానీ ఈ నాటి ముఖ్యమంత్రి గారు కృతనిశ్చయంతో ఉన్నారు. ఆనాటి స్వాతంత్ర్య సమర యోధుడు సర్దార్ గౌతులచ్చన్న గారు.. ఆ మహాను భావుడు పేరును ఆ ప్రాజెక్టుకు పెట్టి శ్రీకాకుళం, విజయనగరం, విశాఖట్నాలకు నీరు ఇవ్వడం వల్ల ధైర్యం, నమ్మకం వచ్చింది. డిసెంబర్ 2018 నాటికి ప్రాజెక్టు పూర్తి చేస్తాం.

మిస్టర్ స్పీకర్ : క్వశ్చన్ నం.3402 (64) మినిష్టర్ ఫర్ హ్యాండ్ లూమ్స్ అండ్ టెక్స్‌టైల్..

ప్రశ్న నం. 3402 (64) చేనేత కార్మికులకు మగ్గం షెడ్డులతో కూడిన గృహాల మంజూరు

సభ్యులు

శ్రీ వై. విశ్వేశ్వర రెడ్డి – ఎమ్మెల్యే.

గౌరవ నీయులైన రవాణా, బి.సీ సంక్షేమం మరియు సాధికారిత , చేనేత మరియు జౌళి శాఖ మంత్రి గారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా:

ఎ) చేనేతకారులకు మగ్గం షెడ్లతో గృహాల మంజూరుకు ప్రభుత్వం వద్ద ఏదైనా ప్రతిపాదన ఉందా, అయితే ఆ వివరాలేమిటి ?

బి) చేనేత కారుల ముడి సిల్క్ మరియు దారం కొనుగోలుపై సబ్సిడీని పెంచేందుకు ఏదైనా (ప్రతిపాదన ఉందా, అ యితే ఆ వివరాలు ఏమిటి ?

రవాణా, బి.సీ సంక్షేమం మరియు సాధికారిత చేనేత మరియు జౌళి శాఖ మం(త్రి
(శ్రీ కె.అచ్చెన్నాయుడు) గారి సమాధానం.

ఎ) లేదండి, అయితే చేనేత కారులకు (ప్రతి యూనిట్‌కు రూ.75000/- యూనిట్ వ్యయంతో 2017-18 సంవత్సరంలో మంజూరు చేసేందుకు 4000 వర్క్ షెడ్లను (ప్రతిపాదించడమయింది.

బి) లేదండి

మిస్టర్ స్పీకర్ : సూర్యనారాయణ గారు..

శ్రీ జి.సూర్యనారాయణ (ధర్మవరం): అధ్యక్షా, మా ధర్మవరం పట్టణంలో దాదాపు 25000 చేనేత కుటుంబాలు ఉన్నాయి. వారికి గౌరవ ముఖ్యమం(త్రి గారు, మాజీ కేం(ద మం(త్రి వర్యులు మరియు (ప్రస్తుత ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడు గారి సహకారంతో జి ప్లస్ (త్రీ అపార్ట్‌మెంట్స్ శాంక్షన్ చేశారు. అపార్ట్‌మెంట్స్‌లో మగ్గం నేసేందుకు చాలా ఇబ్బందికరంగా ఉంటుంది. దాదాపు 18000 కుటుంబాలు దనీలు దగ్గర మగ్గాలు నేస్తున్నారు. 10/10 షెడ్లులో పనిచేసుకుంటూ భార్యా, భర్త, అమ్మ, నాన్న, పిల్లలు కూడా అక్కడే భోజనం చేసుకునే పరిస్థితిని మన ముఖ్యమం(త్రి, వెంకయ్య నాయుడు గారికి విశదీకరించి చెప్పకోగా సుమారు 18000 ఇళ్లు శాంక్షన్ చేశారు. కాకపోతే జి ప్లస్ (త్రీ ఉంది. అందులో మగ్గం నేసేందుకు ఇబ్బందికరంగా ఉంది. గౌరవ మం(త్రి వర్యులకు తెలియజేయడం ఏమనగా వారికి దగ్గరలోనే వర్క్‌షెడ్స్‌ను ఏర్పాటు చేయవలసిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : జయనాగేశ్వర రెడ్డి గారు..

శ్రీ జి. సూర్యనారాయణ: ఒక్క నిమిషం సార్... సిల్క్ యార్న్స్ వచ్చి... గౌరవ ముఖ్యమం(త్రి గారు గత సంవత్సరం రూ.600/- నుండి రూ.1000/- చేశారు. అందుకు (ప్రత్యేకంగా గౌరవ ముఖ్యమం(త్రి గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. కాకపోతే మా ధర్మవరంలో ఇప్పటికి 13 వేల మందికి మా(త్రమే బుక్స్ ఇవ్వగలిగాం. గత మూడు సంవత్సరాలుగా 8వేల అప్లికేషన్స్ పెండింగ్ ఉన్నాయి. వాటిని పరిశీలించి ఆ 8వేల అప్లికేషన్స్ శాంక్షన్స్ చేయవల్సిందిగా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : జయనాగేశ్వర రెడ్డి గారు..

శ్రీ బి.జయనాగేశ్వర రెడ్డి (ఎమ్మిగనూరు): ధన్యవాదాలు అధ్యక్షా, మా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో అత్యధిక సంఖ్యాకులు చేనేత కార్మికులు ఉన్నారు. గౌరవ ముఖ్యమంత్రి గారి చొరవతో స్థలం ఉన్నవారికి, లేని వారికి కూడా ఇళ్లు ఇవ్వడం జరిగింది. గౌరవ మంత్రి గారు సమాధానం చెబుతూ ప్రతిపాదనలు పంపించామని అన్నారు. చేనేత కార్మికుల వర్క్‌షెడ్స్ అనేది వారి ఇంటినుండే పనిచేసుకుంటూ ఉంటారు. గంటలు, రోజులు తరబడి వారు చేతి పని కొనసాగిస్తుంటారు. వర్క్‌షెడ్ విషయంలో కూడా వారికి ఇంటిదగ్గరే స్థలం ఇవ్వమని కోరుతున్నారు. వారి ఇంటి మీద వర్క్‌షెడ్ వేసుకునే విధంగా సూచించాలని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. నేత కార్మికుల ఆర్థిక స్వావలంభన, ఆర్థిక పరిపుష్టి కలిగేందుకు వారికొక చేనేత కార్పోరేషన్ ఏర్పాటు చేసినట్లైతే తెలుగుదేశం ప్రభుత్వానికి వెన్నుదన్నుగా ఉంటున్న చేనేత కార్మికులకు ఆర్థిక పరిపుష్టి చేకుర్చినట్లౌతుందని తమద్వారా మంత్రి వర్యులను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : వర్మా ...

9.40 AM

శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ (పిఠాపురం): మా పిఠాపురం నియోజకవర్గంలో చేనేత కార్మికులు ఎక్కువ అధ్యక్షా. అదేవిధంగా జామ్‌దానీ నేతకు ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన కుటుంబాలు ఉన్నాయి. వీళ్లకి ఇంట్లో వర్క్‌షెడ్ ఏదైతే ఉందో అది ఇదివరకు అన్న ఎన్.టి. రామారావుగారు ఉన్నప్పుడు హౌసింగ్ లోన్ ఇచ్చినప్పుడు దానితోపాటు ఇచ్చేవారు. ఆవిధంగా ఆలోచన చేయాలని మీద్వారా గౌరవ మంత్రిగారిని అడుగుతున్నాను. అంతేకాకుండా, ఈ జామ్‌దానీ నేత అనేది చిన్న పిల్లలతో నేయించాలి. ఎందుచేతంటే పిల్లల వేళ్లు సన్నంగా ఉంటే గానీ ఆ నేత రాదు. అటువంటి సమయాల్లో ఈ లేబర్ డిపార్ట్‌మెంట్ వాళ్లు harassment చేసి వేలకు వేలు కేసులు పెట్టడం జరుగుతోంది. ఆ పిల్లలు స్కూలుకు సాధారణంగా వచ్చేవిధంగా Labour Actను avoid చేసేందుకు ఆలోచించమని కోరుతున్నాను.

అదేవిధంగా మా ఏరియాలో మగ్గాల్లోకి నీళ్లు ఊరి వస్తాయి. వర్షాకాలంలో మగ్గాలన్నింటిలోకీ నూతిలో నీరు వచ్చినట్టు వచ్చేస్తుంది. ఆ రెండు నెలలూ వాళ్లకి పని ఉండదు. అదేవిధంగా బయట పడుగులు ఆరబెట్టడానికి కూడా ఈ వర్షాకాలం రెండు నెలలూ కూడా ఇబ్బందికర పరిస్థితి. ఈ 60 రోజుల్లో వాళ్ల జీవనోపాధి కూడా చాలా కష్టంగా ఉంటుంది. ఇప్పుడు మత్స్యకారులకు ఏవిధంగానైతే మనం ఆర్థికంగా సపోర్ట్ చేస్తున్నామో, అదేవిధంగా చేనేత కార్మికులకు కూడా కొద్దిగా ఏదైనా సపోర్టు

చేస్తే, వాళ్లకు కూడా ఇబ్బందికర పరిస్థితి ఉండదని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. అదేవిధంగా వాళ్లకు మార్కెటింగ్ ఇబ్బంది కూడా ఉంది. మార్కెటింగ్ సౌకర్యం కూడా చేనేత కార్మికులకు కల్పించాలని మీద్వారా కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ః మినిష్టరుగారు.

శ్రీ కె. అచ్చెన్నాయుడు (టెక్కలి)ః అధ్యక్షా, చేనేత కార్మికులకు ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత చాలా కార్యక్రమాలు చేశాము. రూ.100 కోట్లతో రుణమాఫీ చేపట్టడం జరిగింది. నూటికి నూరు శాతం, ఇంకా ఎవరైనా సరే రుణమాఫీ కాకుండా ఉంటే అప్లికేషన్స్ తీసుకుని, 100 శాతం రుణమాఫీ చేయాలని చెప్పి నిర్ణయించాము.

అదేవిధంగా, చేనేత కార్మికులకు 50 సంవత్సరాలకే పింఛను ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాము. ఈమధ్య కాలంలో ఇంకా పింఛన్లు కావాలని చాలామంది దరఖాస్తు చేసుకుంటే మొన్ననే ముఖ్యమంత్రిగారు అదనంగా 25,000 పింఛన్లు చేనేత కార్మికులకు ప్రత్యేకంగా మంజూరు చేశారు. ఇప్పటికే అవన్నీ పంపిణీ కూడా ప్రారంభించాము. ఇంకా ఎవరైనా సరే, గౌరవ సభ్యులందరికీ, చేనేత కార్మికులకు కూడా ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాము. రాష్ట్రంలో ఎవరైనా సరే 50 సంవత్సరాలు నిండి ఉండి పింఛను రాకపోతే మీరు మా ADs కు దరఖాస్తు చేసుకుంటే అవి కూడా ఇవ్వడానికి నిర్ణయించామని మీద్వారా సభ్యులకు తెలియజేస్తున్నాను.

ఇప్పుడు House cum work shed. ఈరోజు మనం ఎన్‌టిఆర్ గృహ నిర్మాణంలో రూ.1.50 లక్షతో ఇల్లు అయితే ఇస్తున్నాము. ముఖ్యమంత్రిగారి ఆలోచన ఏమంటే ఏదైతే ఎన్‌టిఆర్ గృహ నిర్మాణంలో ఇల్లు మంజూరు అయ్యిందో వారికి అదనంగా రూ.75,000లు ఇచ్చి, వారికి స్థలం లేకపోయినా, కింద ఇల్లు కట్టుకుని పైన వర్క్‌షెడ్ కట్టుకునే విధంగా వెసులుబాటు కూడా ఇచ్చాము. సంవత్సరానికి రూ.4,000 లు చొప్పున ఇవ్వాలని చెప్పి నిర్ణయించాము. ఆదేశాలు కూడా జారీ చేస్తాము. ఎవరైనా మీదగ్గర ఉంటే వారి వివరాలు కూడా ఇవ్వమని చెబుతున్నాము.

రెండవది, exclusive గా 100% subsidy తో రూ.3 లక్షలు ఖర్చుపెట్టి ఒక హౌస్, వర్క్‌షెడ్ కట్టాలని ముఖ్యమంత్రిగారి ఆలోచన. అది కూడా ప్రతిపాదించాము. ముఖ్యమంత్రిగారి దృష్టిలో ఉంది. రేపో, ఎల్లుండో రెవ్యూ కూడా ఉంది. మళ్లీ ఆ రెవ్యూలో పెట్టి తప్పనిసరిగా, ఎందుకంటే పాత ఇండ్లలో నేయటం వల్ల వర్షాలు పడి ఆ మగ్గంలోకి నీరు రావడం వల్ల చాలా అవస్థలు పడుతున్నారు. ఇవన్నీ మా దృష్టిలో ఉన్నాయి. తప్పనిసరిగా House cum work shed కార్యక్రమం ఈ రాష్ట్రంలో చేస్తున్నాము.

సంవత్సరానికి రూ.4,000లు చొప్పున మొత్తం అందరికీ ఇచ్చే కార్యక్రమం చేపడుతున్నామని చెప్పి మీద్వారా సభ్యులందరికీ తెలియజేస్తున్నాను.

MR. SPEAKER: Question No.3494, Minister for Roads & Buildings.

ప్రశ్న నెం.3494 (65)

నర్సాపురం నియోజకవర్గంలోని ఆర్ అండ్ బి ప్రధాన రోడ్లను మెరుగుపరచుట

సర్వశ్రీ

శ్రీ బండారు మాధవనాయుడు – ఎమ్మెల్యే.

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా,

ఎ) నర్సాపురం నియోజకవర్గంలోని అన్ని ఆర్ అండ్ బి ప్రధాన రోడ్లు అధ్వాన్న స్థితిలో ఉన్నాయన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా,

బి) సదరు రోడ్లపై ప్రయాణిస్తున్న ప్రజలు తరచుగా ప్రమాదాలకు గురవుతున్నారన్న విషయం వాస్తవమేనా,

సి) అయితే, కోస్తా ప్రాంతాలలోని ఆర్ అండ్ బి రోడ్లను మెరుగుపర్చేందుకు ప్రభుత్వం తీసుకున్న, తీసుకుంటున్న చర్యలేమిటి?

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు) గారి సమాధానం

ఎ) అవునండీ.

బి) లేదండీ.

సి) సిఆర్ఎఫ్, ఆర్డిఎఫ్ మున్నగువంటి పథకాల క్రింద రూ.28.15 కోట్ల మేరకు పనులు పురోగతిలో ఉన్నాయి. అంతేగాక, ఎండిఆర్ (ప్రణాళిక) పథకం కింద రూ.37.80 కోట్ల మేరకు ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి.

మిస్టర్ స్పీకర్: మాధవనాయుడుగారు.

శ్రీ బండారు మాధవనాయుడు (నరసాపురం): ధన్యవాదాలు అధ్యక్షా, గౌరవ మంత్రివర్యులు మా నర్సాపురం నియోజకవర్గంలోని రోడ్ల పరిస్థితి బాగోలేదని గుర్తించినందుకు చాలా సంతోషం. అయితే ఈ మధ్య కాలంలో ఒక మంచి inspiring quote ఒకటి చూశాను. అదేమిటంటే American roads are not good, because America is rich. But, America is rich, because America has good roads అనే inspiring quote చూడటం జరిగింది. ఇది అక్షరాలా మన గౌరవ ముఖ్యమంత్రిగారు దీనిని మన రాష్ట్రంలో అవలంభిస్తున్నారు. మన రాష్ట్రం విడిపోయి ఆర్థిక లోటు ఉన్న పరిస్థితిలో, మనమంతా కూడా రోడ్డుమీద పడిపోయిన పరిస్థితిలో, కేవలం మన ముఖ్యమంత్రిగారికి ఉన్న అనుభవంతో, ఏదైతే బస్సులో ప్రారంభించిన పరిపాలన ఇవాళ అతి తక్కువ సమయంలో మౌలిక సదుపాయాలన్నీ కూడా చాలా బ్రహ్మాండంగా రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి చేస్తున్నారు.

అయితే మా నర్సాపురం నియోజకవర్గానికి ఆనుకుని తూర్పు వైపున గోదావరి, దక్షిణం వైపున సముద్రం ఉంది. మధ్యలో అంతా కూడా ప్రధానమైన కాలువలు, వాటి ఉప కాలువలు, అదేవిధంగా బోదులు అన్నీ కూడా ఎక్కువ ఉన్న పరిస్థితి. అంతేగాకుండా సాయిల్ స్వభావం కూడా నల్లరేగడి మట్టితో ఉన్నటువంటి స్వభావం. డెల్టా ప్రాంతంలో ఉన్న నల్లరేగడి మట్టితో ఉన్న స్వభావం. ఈ కాలువల మధ్యన ఉండటం వలన తరచు రోడ్లన్నీ కూడా డ్యామేజ్ అయిపోతూ ఉన్నాయి. మాకు ఎప్పుడూ కూడా భారీ వర్షాలు, అదేవిధంగా తుపాన్లు కూడా ఎక్కువగా మా ప్రాంతంలోనే వస్తూ ఉంటాయి. సాయిల్ కండిషన్ అంతా కూడా తడితో ఉండటం, అదేవిధంగా నల్లరేగడి మట్టితో ఉండటం వల్ల తరచూ రోడ్లు పాడైపోతూ ఉంటాయి. (బెల్) మా నర్సాపురం నియోజకవర్గంలో దాదాపు 108 కిలోమీటర్ల రోడ్డు ఉన్న పరిస్థితి. మొత్తం రోడ్లు చాలా అధ్వాన్నంగా ఉన్నాయి. ఇవాళ పైన రాళ్లన్నీ లేచిపోయాయి. ఈమధ్య యాక్సిడెంట్లు తరచు జరిగి చాలామంది చనిపోవటం కూడా జరిగింది. (బెల్స్) దయచేసి గౌరవ మంత్రివర్యులను ఆ 108 కిలోమీటర్ల రోడ్డును మంచి స్రెంథనింగ్‌తో వేయాలని కోరుతున్నాను.

అదేవిధంగా, మా ఏరియాలో ఇప్పటివరకూ 10 టన్నులకు సంబంధించిన కెపాసిటి గల రోడ్లు వేశారు. అయితే మా ప్రాంతంలో దాదాపు ఫిషరీస్‌కు, ప్రాన్స్‌కు, ఫీల్డ్స్‌కు సంబంధించి దాదాపు 25 టన్నుల ఉత్పత్తులు మా ప్రాంతం నుంచి వెళ్తూ ఉంటాయి. రద్దీ కూడా బాగా పెరిగిపోయింది. గతంలో గంటకు 20 బండ్లు వెలితే, ఇవాళ గంటకు 40 నుంచి 50 బండ్లు హెవీ వెహికల్స్, ట్రక్స్ వెళ్తున్నాయి. దానివల్ల తరచు రోడ్లన్నీ కూడా బాగా డ్యామేజ్ అయిపోతున్నాయి. కాబట్టి అక్కడున్న సాయిల్

స్వభావాన్ని దృష్టిలో పెట్టుకుని, అదేవిధంగా అక్కడున్న కాల్వలను దృష్టిలో పెట్టుకుని, అక్కడ మంచి స్రెంథనింగ్‌తో రోడ్లు వేయాలని కోరుతున్నాను. (బెల్స్) (మైకు కట్ చేయబడింది).

(ఈ సందర్భంలో కొంతమంది గౌరవ సభ్యులు మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతిని కోరసాగారు)

MR.SPEAKER: Please be seated. ఈ ప్రశ్న ఒక నియోజకవర్గానికి సంబంధించినది. అందుకని I am not able to give opportunity to others. మినిష్టరుగారు.

శ్రీ సి.హెచ్. అయ్యన్నపాత్రుడు (నర్సీపట్నం): అధ్యక్షా, సభ్యులు మాధవనాయుడుగారు నర్సాపురం నియోజవర్గంలో ఉన్న రోడ్ల పరిస్థితి గురించి ఒక మంచి ప్రశ్న వేశారు. అది వాస్తవమే. ఈ మధ్యన విపరీతంగా వర్షాలు కురవటం వలన నర్సాపురం నియోజకవర్గంలో రోడ్లన్నీ కూడా డ్యామేజ్ అయ్యాయి. ఈ రోడ్లు వెంటనే రిపేరు చేయడం కోసం పార్ట్ వర్క్స్ ఫిలప్ చేయడం కోసం ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవడం జరిగింది. ముఖ్యంగా మనకు ఉన్న 13 జిల్లాల్లో మొత్తం 3,371 కిలోమీటర్లు వర్షాకాలంలో డ్యామేజ్ అయింది. 3,371 కిలోమీటర్లు కూడా ఇమ్మీడియట్‌గా పార్ట్ వర్క్స్ ఫిలప్ చేయడం కోసమని, ప్రభుత్వం వెంటనే దానికి కావలసిన వివరాలు జిల్లాల వారీగా తెప్పించుకున్నాము. మొత్తం 3,371 కిలోమీటర్లు డ్యామేజ్ అయింది. వీటిని వెంటనే రిపేర్లు చేసేందుకు గాను ఇప్పటికే రూ.124.62 లక్షలు విడుదల చేయడం జరిగింది. మొత్తం జిల్లాల వారీగా విడుదల చేసి, జిల్లాల నుంచి వారు ప్రభుత్వం వరకూ రాకుండా జిల్లా హెడ్ క్వార్టర్‌లో ఎస్.ఇ.ల వద్దే అమౌంట్ పెట్టడం జరిగింది. ఆయా జిల్లాల్లో ఎక్కడ డ్యామేజ్ అయినా ఆ ఎస్.ఇ.ల దగ్గరే ఆ అమౌంట్ ఉంది. కాబట్టి అక్కడే ఇమ్మీడియట్‌గా చర్యలు తీసుకోవడం కోసం ఏర్పాటు చేయడం జరిగింది. మొన్న నవంబరు 1వ తేదీ నుంచి ఈ కార్యక్రమం ప్రారంభించాము. వర్షాలు తగ్గాయి, ఈ సీజన్‌లో వర్షాలు రావు కాబట్టి ఈ సీజన్‌లో చేసేందుకు ఆల్‌రెడీ అమౌంట్లు కూడా విడుదల చేయడం జరిగింది.

అదేవిధంగా పశ్చిమ గోదావరి జిల్లా తీసుకుంటే, రోడ్లన్నీ కలిపి మొత్తం 3,433 కిలోమీటర్లు. దాంట్లో డ్యామేజ్ అయింది 396 కిలోమీటర్లు. 396 కిలోమీటర్లకు గాను రూ.14 కోట్లు విడుదల చేయడం జరిగిందని తమరికి తెలియజేస్తున్నాను. అదేకాకుండా నర్సాపురం నియోజకవర్గంలో ఇప్పటివరకూ CRF, MDR, RDS Teams కింద రూ.28 కోట్లతో కొన్ని వర్క్స్ శాంక్షన్ చేశాము. దాంట్లో ముఖ్యమైనవి పశ్చిమ గోదావరి జిల్లాలోని శీతారాంపురం, పెరుపాలెం రోడ్డు 0 – 12 కిలోమీటర్ల వరకు రూ.1000 లక్షలు మంజూరు చేయడం జరిగింది, పనులు కూడా కంటిన్యూ అవుతున్నాయి. అలాగే

లక్ష్మణేశ్వరం, సీ షోర్ రోడ్డు మీదుగా బ్రిడ్జికి కిలోమీటరుకు 10/4 కిలోమీటరు నుంచి 10/6, 10/8, 11/2-4 వరకు రూ.570 లక్షలు RDS grant కింద రిలీజ్ చేయడం జరిగింది, పనులు కూడా ప్రారంభం అయ్యాయి. అలాగే నర్సాపూర్ తూర్పు తట్లు రోడ్డు 0- 12 కిలోమీటర్లు వరకు CRF grant కింద రూ.1200 లక్షలు విడుదల చేయడం జరిగింది, ఇది కూడా పని ప్రారంభం అయింది. అలాగే నర్సాపురం సబ్ డివిజన్‌లో రోడ్ల మరమ్మతులకు లిఖితపూడి, మల్లవరం, మొగల్తూరు, బేతపూడి రోడ్డుకు రూ.45 లక్షలు MDR grant కింద విడుదల చేయడం జరిగింది.

9.50 AM

మొత్తం రూ.28 కోట్లు ఇచ్చాం. అది కాకుండా మరలా రూ.37 కోట్లతో ఆరు రహదారి పనులు మంజూరు చేయడానికి ప్రిపేర్ చేస్తున్నాం. ఎస్టిమేట్లు కూడా తయారుచేస్తున్నాం. త్వరలో ఈ రోడ్లు కూడా ఇవ్వడం జరుగుతుంది. దానికి సుమారు రూ.37 కోట్లు మంజూరు చేయడం జరిగిందని ఈ సందర్భంలో మీ ద్వారా తెలియచేస్తున్నాను.

నర్సాపురం నియోజకవర్గంలో స్టేట్ హైవేస్ 48.370 కిలోమీటర్లు ఉంది, మేజర్ డిస్ట్రిక్ట్ రోడ్లు 153.375 కిలోమీటర్లు ఉన్నాయి. ఈమధ్యన పంచాయతీరాజ్ నుంచి ఆర్ అండ్ బి తీసుకున్న రోడ్లు 51.350 కిలోమీటర్ల వరకు ఉన్నాయి. నర్సాపురం నియోజకవర్గంలో ఆర్ అండ్ బి రోడ్లు మొత్తం 2,253 కిలోమీటర్లు ఉన్నాయి. డ్యామేజ్ అయిన 253 కిలోమీటర్ల రోడ్లను టేక్‌అప్ చేశాం. ఇంకా ఏమైనా ఉంటే వచ్చే బడ్జెట్‌లో పెట్టి ఆ కార్యక్రమాన్ని కూడా పూర్తి చేస్తామని తమ ద్వారా గౌరవ సభ్యులకు తెలియజేస్తున్నాను.

MR.SPEAKER : Question No.3297 Minister for Panchayat Raj & Rural Development.

ప్రశ్ననెం. 3297(66) ఎన్.టి.ఆర్. సుజల స్రవంతి పథకం

సర్వశ్రీ

గడికోట శ్రీకాంత్ రెడ్డి,

నారాయణస్వామి,

కాకాని గోవర్ధన్ రెడ్డి,

రాచమల్లు శివ ప్రసాద్ రెడ్డి –ఎమ్మెల్యేలు

గౌరవనీయులైన పంచాయతిరాజ్ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా,

అ) రాష్ట్రంలో తీవ్రమైన త్రాగునీటి సమస్య ఉన్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చిందా;

ఆ) అయితే, ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి;

ఇ) ఎన్‌టిఆర్ సుజల స్రవంతి పథకం ద్వారా ఇప్పటివరకు త్రాగునీరు సమకూర్చిన గ్రామాల సంఖ్య ఎంత;

ఈ) ఆ వివరాలేమిటి;

<u>గౌరవనీయులైన పంచాయతీరాజ్ శాఖ మంత్రి (శ్రీ నారా లోకేష్) గారి సమాధానం</u>

అ) లేదండీ.

ఆ) 6649 జనావాసాలకు త్రాగునీటి సదుపాయాలను వర్తింప చేయడానికి 01-04-2014 నుండి రూ.1854.42 కోట్ల మొత్తాన్ని ఖర్చు చేయడమయింది. ఇందుకు అదనంగా, సామాజిక నీటి శుద్ధి ప్లాంట్ల ద్వారా తాత్కాలిక ప్రాతిపదికపై 325 ఫ్లోరైడ్ ప్రభావిత జనావాసాలను వర్తింపులోకి తేవడమయింది. ప్రస్తుతం 237 జనావాసాలకు మాత్రమే ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా జరుగుతున్నది.

కొనసాగుతున్న పథకాల వివరాలను 1వ అనుబంధంగా సభా సమక్షంలో ఉంచడమయింది.

ఇ) వ్యక్తిగత సామాజిక నీటి శుద్ధి ప్లాంట్లతో ఎన్‌టిఆర్ సుజల స్రవంతి పథకం క్రింద 1213 జనావాసాలను వర్తింపులోకి తేవడమయింది. నాలుగు క్లస్టర్లతో ఎన్‌టిఆర్ సుజల హబ్ & స్పోక్ మోడల్ క్రింద 99 జనావాసాలను వర్తింపులోకి తేవడమయింది.

ఈ) వివరాలను అనుబంధం –II గా సభా సమక్షంలో ఉంచడమయింది.

అనుబంధం - I

శాసనసభ ప్రశ్న నెం. 3297 లోని (బి) ఖండానికి సమాధానం

(రూ. కోట్లలో)

వరుస సంఖ్య	కార్యక్రమం	కొనసాగుతున్న పనులు			2017-18 కాలానికి సాధించినది		
		పనులు	జనావాసాలు	వ్యయం	పనులు	జనావాసాలు	వ్యయం
1	ఎస్.ఆర్.డి.డబ్ల్యు.పి – ఎం.వి.ఎస్.	47	1243	628.64	11	169	107.44
2	ఎస్.ఆర్.డి.డబ్ల్యు.పి – ఎస్.వి.ఎస్.	136	229	76.01	57	87	26.48
3	నాబార్డు	35	418	198.20	4	92	3.75
4	ఎస్.డి.ఎస్	64	173	135.08	12	12	1.51
5	ఎస్.డి.పి.-సికెడి & కుప్పం	11	850	45.87	6	92	4.05
6	ఐటిడిఏ – సిఎం ఫండ్	699	699	104.99	ఇటీవల మంజూరు చేయడమయింది, పురోగతిలో ఉంది.		
		992	3612	1188.80	90	452	143.23

అనుబంధం -II

శాసనసభ ప్రశ్న నెం. 3297 లోని (డి) ఖండానికి సమాధానం

ఎస్.టి.ఆర్. సుజల పథకం క్రింద వర్తింపులోకి తేబడిన జనావాసాలు

వరుస సంఖ్య	జిల్లా పేరు	ఏర్పాటు చేయబడిన యూనిట్ల సంఖ్య
1	శ్రీకాకుళం	28
2	విజయనగరం	10
3	విశాఖపట్నం	57
4	తూర్పు గోదావరి	242
5	పశ్చిమ గోదావరి	189
6	కృష్ణా	40
7	గుంటూరు	53
8	ప్రకాశం	112
9	ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు	85
10	చిత్తూరు	112
11	వై.ఎస్.ఆర్. కడప	67
12	అనంతపురము	164
13	కర్నూలు	54
	మొత్తం	**1213**

ఎస్.టి.ఆర్ సుజల హబ్ & స్పోక్ మోడల్ క్రింద వర్తింపులోకి తేబడిన జనావాసాలు :

వరుస సంఖ్య	జిల్లా	మండలాల సంఖ్య	గ్రామ పంచాయతీల సంఖ్య	జనావాసాల సంఖ్య	క్లస్టర్ల సంఖ్య	ఆర్.డి.యుల సంఖ్య
1	చిత్తూరు	1	7	51	1	12
2	శ్రీకాకుళం	3	29	48	3	57
	మొత్తం :	4	36	99	4	69

(ఈ సమయంలో సభ్యులు డా. నిమ్మల రామానాయుడు తాను మాట్లాడడానికి అవకాశం ఇవ్వాలని గౌరవ సభాపతి గారిని కోరారు)

ఇందాక నేను అటు ఇటు చూస్తున్నప్పుడు మాట్లాడతానని టైంలో చెప్పాలి కదండీ. Yes please.

డా. నిమ్మల రామానాయుడు (పాలకొల్లు): ధన్యవాదాలు అధ్యక్షా, ఏదైతే ఇవాళ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అందరూ ఆరోగ్యకరంగా ఉండాలనే ఉద్దేశంతో, ఒక ఆరోగ్య ఆంధ్రప్రదేశ్‌ను సృష్టించాలనే ఉద్దేశంతో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు 'ఎన్‌టిఆర్ సుజల స్రవంతి' పథకాన్ని తీసుకురావడం జరిగింది. అయితే 'ఎన్‌టిఆర్ సుజల స్రవంతి' పథకంలో, నీరు స్వచ్ఛంగా ఉండాలనే ఆలోచనతో ప్రతి గ్రామంలో 'ఎన్‌టిఆర్ సుజల స్రవంతి' ప్లాంట్లను నిర్మాణం చేస్తున్నాం. ఎవరైతే దాతలు ఉన్నారో వారు ముందుకొచ్చి భవనాలు కడుతున్నారు. కొన్ని ఫౌండేషన్స్, దాతలు దానికి కావలసిన మిషనరీని కూడా అందజేస్తున్నారు. ఇక్కడి దాకా 'ఎన్‌టిఆర్ సుజల స్రవంతి' బాగానే ఉంది. తరువాత మెయింటెనెన్స్‌లో వచ్చేటప్పటికి ఇబ్బందులు వస్తున్నాయి. ఎందుకంటే 20 లీటర్ల నీరు రూ.2 కు ఇస్తున్నారు, చాలా సంతోషం. మేము ఒక లీటర్ నీరు రూ.20 లకు కొంటున్నాం. దాని ప్రకారం 20 లీటర్ల నీరుకు రూ.400 లు అవుతోంది. రూ.400 లు ఖరీదు చేసే నీరును రూ.2 లకే ఈరోజు 'ఎన్‌టిఆర్ సుజల స్రవంతి' ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఇస్తున్నాం. ప్రత్యేకంగా గ్రామాలలో మేము గమనించింది ఏమంటే 'ఎన్‌టిఆర్ సుజల స్రవంతి' నుంచి 60 నుంచి 100 మంది దాకా నీటిని తీసుకుంటున్నారు. రోజుకు రూ.200 లు మాత్రమే ఆదాయం వస్తుంది. అంటే నెలకు రూ.5,000 నుండి రూ.6,000 మాత్రమే ఆదాయం వస్తుంది. కానీ మెయింటెనెన్స్‌కు ఒక మనిషిని ఆ పనిలో పెట్టడం వల్ల రూ.6,000 లేదా రూ.7,000 జీతం ఇస్తున్నారు. అదేవిధంగా వాటి ఫిల్టర్స్ సంవత్సరానికి మార్చడం వల్ల రూ.25,000 ఖర్చు అవుతుంటే, యావరేజ్‌గా నెలకు రూ.2,000, అంటే రూ.8,000 లు, పవర్ బిల్స్‌కు రూ.3,000 నుంచి రూ.4,000 వరకు అవుతున్నాయి. దగ్గర దగ్గర నెలకు రూ.10,000 నుంచి రూ.12,000 వరకు మెయింటెనెన్స్‌కు అవుతుంటే ఆదాయం మాత్రం రూ.6,000 మాత్రమే రావడంతో దీనిని ఎవరు భరించాలో తెలియదు.

దాతలు నిర్మాణం చేసేవరకు, మిషనరి ఇచ్చేవరకు మాత్రమే బాధ్యత తీసుకుంటున్నారు. మెయింటెనెన్స్‌కు వచ్చేసరికి ఇబ్బంది పడి కొన్నిచోట్ల 'ఎన్‌టిఆర్ సుజల స్రవంతి' మూతపడుతున్నట్లు

నా దృష్టికి వచ్చాయి. గౌరవ మంత్రివర్యులను నేను కోరేది, పవర్ చార్జీలు ఏవైతే ఉన్నాయో వాటిని పంచాయతీలను పెట్టుకోమంటున్నారు. 'ఎన్టీఆర్ సుజల స్రవంతి' కి సంవత్సరానికి రూ.40,000 నుంచి రూ.50,000 భరించే శక్తి పంచాయతీలకు లేదు. ఆ పథకానికి కరెంటును ఉచితంగా ఇవ్వాలని మీ ద్వారా మంత్రివర్యులను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : రవి కుమార్ గారూ..

శ్రీ గొట్టిపాటి రవికుమార్ (బుజ్జి) (అద్దంకి): సర్ మీ ద్వారా ఒక విషయాన్ని మంత్రి గారి దృష్టికి తీసుకొస్తున్నాను. ముఖ్యంగా గ్రామాలలో CPWC Schemes క్రింద వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాం. దాదాపు 15, 16 గ్రామాలకు ఎస్టిమేషన్స్ వేస్తాం. కొన్ని గ్రామాలకు వాటర్ ట్యాంకులు ఇస్తున్నారు. కొన్ని గ్రామాలకు పైప్‌లైన్ వేసి.. వాటిని పూర్తిగా నిర్మించలేకపోవడం వల్ల చాలాచోట్ల గ్రామాలకు ఉపయోగం లేకుండా పోతుంది. మనం వేలకోట్లు ఖర్చుపెడుతున్నాం కానీ పూర్తి స్థాయిలో నీళ్లను ఇవ్వలేకపోతున్నాం. ఎస్టిమేషన్స్ వేసేటప్పుడు మన దగ్గర ఎంత డబ్బులు ఉన్నాయో దాని ప్రకారం నాలుగు, ఐదు గ్రామలు తీసుకొని పూర్తిగా నీళ్లు ఇవ్వడానికి ఎస్టిమేషన్స్ తయారుచేయాలని కోరుకుంటున్నాను.

కొన్ని చోట్ల CPC Schemes అన్నీ కూడా Nomination Base పై అవగాహన లేని వారందరికీ ఇస్తున్నారు. దానివల్ల నీళ్లు అందించలేకపోతున్నారు. దీనిని చేయాలంటే టెండర్లు పిలిపించి ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిపి ఒక కమిటి వేసి ఈ నీరు ప్రజలకు అందేవిధంగా చూడాలని మీ ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ : చాంద్ బాషా గారూ..

శ్రీ అత్తర్ చాంద్ బాషా (కదిరి): ధన్యవాదాలు అధ్యక్షా, 'ఎన్టీఆర్ సుజల స్రవంతి' పథకం ద్వారా మారుమూల గ్రామాలలో కూడా త్రాగునీటి కోసం ఫ్లోరైడ్‌రహిత నీళ్లు అందించాలని రాష్ట్ర ప్రభుత్వం గౌరవ మంత్రి శ్రీ నారా లోకేష్ ఆశయం మేరకు ఈరోజు మారుమూల ప్రాంతాలలో కూడా పంచాయతి హెడ్‌క్వార్టర్స్‌లలో 'ఎన్టీఆర్ సుజల స్రవంతి' పథకం ద్వారా ఉచితంగా నీళ్లు ఇవ్వడం జరుగుతోంది. కానీ మా అనంతపురం జిల్లాలో కదిరి నియోజకవర్గంలో ఫ్లోరైడ్ శాతం ఎక్కువగా ఉంది. ప్రతి గ్రామాలకు వెళ్లినపుడు, ప్రక్క గ్రామానికి 'ఎన్టీఆర్ సుజల స్రవంతి' పథకం ద్వారా నీళ్లు అందిస్తున్నారు, మాకు

రావడం లేదు, మేము నీటిని కొనుక్కొని తాగుతున్నాం. మాకు కూడా 'ఎన్టీఆర్ సుజల (స్రవంతి' పెట్టండని, మాకు కూడా నీరు అందించండని అడుగుతున్నారు.

మా అనంతపురం జిల్లాలో కదిరి నియోజకవర్గంలో ఫ్లోరైడ్ శాతం ఎక్కువగా ఉన్నందున, డబ్బులిచ్చి కొనుక్కొని తాగుతున్నారు. 'ఎన్టీఆర్ సుజల (స్రవంతి' మా నియోజకర్గంలో తీసుకొచ్చి మంచినీటిని అందించాలని మీ ద్వారా గౌరవ మం(త్రివర్యులను కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మినిష్టర్ గారూ..

శ్రీ నారా లోకేష్ (పంచాయతీరాజ్ శాఖా మం(త్రి)ః అధ్యక్షా, గౌరవసభ్యులు శ్రీ రామానాయుడు గారు ఇప్పుడే ఒక విషయం చెప్పారు. 100 క్యాన్లు కాదు, మినిమం 200 క్యాన్లు వాడాలి. లేకుంటే (ప్రాజెక్టే వయబుల్ కాదు. (ప్రభుత్వపరంగా ఏమి చెబుతున్నామంటే ఆ(లెడీ విద్యుత్‌పై సబ్సిడి ఇస్తున్నాం, రూ.4కే చేస్తున్నాం. గౌరవ సభ్యులు కోరేదేమంటే పంచాయతి, పబ్లిక్‌కి కూడా ఈ స్కీం పాపులరైజ్ చేస్తే గానీ మనం పెద్దయెత్తున టేక్‌అప్ చేయలేం. పంచాయతీలలో కూడా డబ్బులు ఉన్నాయి, అందులో కనీసం 15 శాతం (తాగునీటికి ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉంది. సర్పంచుల దగ్గర డబ్బులు దండిగా ఉన్నాయి. మీరు (సభ్యులను ఉద్దేశించి) కూడా మానిటర్ చేస్తే బాగుంటుందని సభాముఖంగా కోరుతున్నాను.

ఎమ్మెల్యే రవి గారు ఒక విషయం చెప్పారు. వాస్తవం అధ్యక్షా, comprehensive గా (తాగునీటి సమస్యను పరిష్కారం చేయాలనే ఆలోచనలో మేము వెళ్లలేదు. అడిగినప్పుడు పైప్‌లైన్ ఇచ్చాం. మళ్లీ అడిగినపుడు ఓహెచ్ఎస్ఆర్ ఇచ్చాం. Comprehensive గా చూడలేదు. ఇపుడు ఒక Water Grid Program చేపడుతున్నాం. అందులో భాగంగా కలెక్టర్ గారి ఆధ్వార్యంలో గౌరవ శాసనసభ్యులందరినీ ఒక సమావేశానికి పిలిచి ఈ (గిడ్ ఎలా డిజైన్ చేస్తున్నాం, పాయింట్ ఎ, పాయింట్ బి ఎలా చేస్తున్నాం, ఓహెచ్ఎస్ఆర్ ఎక్కడెక్కడ నిర్మించాలి, వాటన్నింటినీ చర్చకు పెడుతున్నాం. ఇంకోపక్క, మంచి కాం(ట్రాక్టర్‌కు ఇవ్వాలి, యుద్ధ(ప్రాతిపదికన పూర్తి చేసేవారికి ఇవ్వాలని చెప్పడం జరిగింది. తప్పనిసరిగా అదే మార్గంలో వెళతామని ఈ సభాముఖంగా గౌరవసభ్యులకు చెబుతున్నాం.

కదిరి నియోజకవర్గం గురించి గౌరవ శాసనసభ్యులు చాంద్ బాషా గారు చెప్పడం జరిగింది. నేను మం(త్రి అయిన తరువాత ఎన్‌టిఆర్ సుజల (స్రవంతికి 107 క్లస్టర్లను మంజూరు చేయడం జరిగింది. అందులో భాగంగా మూడు క్లస్టర్లు కదిరి నియోజకవర్గానికి కేటాయించడం జరిగింది. దీని

ద్వారా కనీసం 70 గ్రామాలకు సురక్షితమైన త్రాగునీరు హబ్ అండ్ స్పోక్ మోడల్ ద్వారా రాజధానిలో చేశాం, అటుపక్క కుప్పంలో చేశాం, ఇంకోపక్క ఉద్దానంలో చేశాం. అదే మోడల్ ద్వారా కదిరి నియోజకవర్గంలో కూడా మార్చి 2018 నాటికి పూర్తి చేస్తామని హామీ ఇస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : పోతుల రామారావు గారూ..

శ్రీ పోతుల రామారావు (కందుకూరు): సర్, కందుకూరు నియోజకవర్గంలో ఐదు CPWC Schemes ఉన్నాయి. ఇవన్నీ కూడా Maintenance Contractor క్రింద జరుగుతున్నాయి. ఇందులో మొదటి గ్రామాలకు నీటి సరఫరా ఒక రకంగా ఉంటుంది, చివరకు వచ్చేవరకు సరైన నీటి సరఫరా జరగడం లేదు.

10.00 AM

దానికితోడు మెయింటినెన్స్ కాంట్రాక్టర్‌కి కాంట్రిబ్యూషన్ ప్రతీ పంచాయతీ నుంచి కాంట్రిబ్యూట్ చేయవలసిన పరిస్థితి ఉంది. అందువలన ఫండ్స్ లేకపోవడం వలన ఒక్కొక్కసారి కాంట్రాక్టర్లకి బిల్లులు రాక మధ్యలో ఆగిపోవడం, మళ్లీ మొదలు కావడం ఇటువంటి మెయింటినెన్స్ సమస్యలు ఉన్నాయి. కాబట్టి అవి ప్రభుత్వం టేకప్ చేసి, ఆ మెయింటెనెన్స్‌కి లోపం రాకుండా నా నియోజకవర్గంలో 146 హ్యాబిటేషన్స్‌కి ఈ సిపిడబ్ల్యూ స్కీంలు రావాలి. ప్రతీనెల ఈ మెయింటినెన్స్ ఇబ్బందులు వస్తున్నాయి కాబట్టి ప్రభుత్వమే కొంత శ్రద్ధ తీసుకొని ప్రతీ క్వార్టర్‌కి 14వ ఫైనాన్స్‌లో అట్లా వచ్చినప్పుడు ఈ పంచాయతీ కార్యదర్శులు చెక్కులు ఇవ్వకపోవడం, ఫండ్స్ లేకపోవడం వంటివి జరుగుతున్నందున దానిపైన ప్రత్యేక దృష్టి సారించి ఈ సిపిడబ్ల్యూ స్కీంలు సరైన పద్ధతిలో నడిచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని మీ ద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

(ఆ సందర్భంలో శ్రీ తోట త్రిమూర్తులుగారు వారి స్థానంలో నిలబడి తాను మాట్లాడేందుకు అవకాశం ఇవ్వమని గౌరవ సభాపతి గారిని కోరారు)

మిస్టర్ స్పీకర్ : ఒక్క నిమిషం త్రిమూర్తులు గారు.

శ్రీ అనగాని సత్యప్రసాద్ (రేపల్లె) : థ్యాంక్యూ సార్. గౌరవ మంత్రివర్యులు "ఏ" ప్రశ్నకి "నో" అన్నారు. తాగునీటి సమస్య చాలా తీవ్ర స్థాయిలో లేకపోయినా కొంచెం ఉంది. మా నియోజకవర్గం మొత్తం సముద్ర తీర ప్రాంతం అయినందున salinity ఎక్కువగా ఉండి, నిన్న ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో కొత్త పాలెం గ్రామానికి వెళ్లాను. అది సముద్ర తీరానికి దగ్గరగా ఉంటుంది. ఈరోజుల్లో

కూడా బావుల్లో నుంచి తోడుకునే పరిస్థితి మాకు ఉందని ప్రతీ మహిళా బాధని వ్యక్తం చేశారు. ఈ schemes నుంచి వచ్చే వాటర్ చేరడం లేదని, సభ్యులు చెప్పినట్లు ఇవన్నింటికీ కూడా మెయింటినెన్స్ ప్రాబ్లం ఉందని తెలియజేశారు. నిజాపట్నం, రేపల్లె మండలాలు రెండూ కూడా మాకు ఎండాకాలంలో ట్రాన్స్‌పోర్టేషన్ ద్వారా మంచి నీళ్లు ఇస్తారు. మాకు hub and spoke కింద మాకు వేమూరు నియోజకవర్గానికి శాంక్షన్ అయ్యాయి. ఎక్కడైతే సోర్స్ ట్రాన్స్‌పోర్టేషన్ ద్వారా మాకు సరఫరా చేస్తారో, సిస్టంలో ఏ ప్రాబ్లం వచ్చిందో తెలియదు గానీ మా రెండు నియోజకవర్గాలు తీసేసి ఉంది. కాబట్టి ఒక సర్వే చేసి ఎక్కడ ట్రాన్స్‌పోర్టేషన్‌తో వాటర్ సరఫరా చేస్తున్నారో, ఎక్కడైతే అవసరం ఉందో, వాళ్లకి ముందుగా సరఫరా చేస్తే ప్రజలకి న్యాయం చేసిన వాళ్లం అవుతాం. అందువలన సముద్ర తీర ప్రాంత ప్రజలపైన కొంత శ్రద్ధ పెట్టాలని ఈ సందర్భంగా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్: సుబ్బరాజు గారూ.

శ్రీ దాట్ల సుబ్బరాజు (బుచ్చిబాబు) (ముమ్మిడివరం): మా ముమ్మిడివరం నియోజకవర్గంలో సుమారు 63 గ్రామ పంచాయతీలు, ఒక నగర పంచాయతీ ఉన్నాయి. దాంట్లో 8 సిపిడబ్ల్యూ స్కీంలు, 18 పిడబ్ల్యూ స్కీంల ద్వారా మంచి నీటి సరఫరా చేస్తున్నాం. ఈ సిపిడబ్ల్యూ స్కీంలు పాతవి అయిపోవడం వలన, రెండు మూడు స్కీంల్లో పైపులైన్లు మొత్తం పాడైపోయిన పరిస్థితి ఉంది. కొంత సముద్ర తీర ప్రాంతం అవడం వల్ల గ్రౌండ్ వాటర్ అంతా సాల్టు వాటర్, ఎండాకాలంలో చాలా ఇబ్బంది పడుతున్నాం. శ్రీ నారా లోకేష్ గారు అయితే ఇంటింటికి కుళాయి ఇవ్వడానికి మంచి కార్యక్రమం అయితే చేపడుతున్నారు. ఈ సమ్మర్ వచ్చే లోపు కొన్ని ప్రాజెక్టుల్లో మెయిన్ పైపులు పాడైపోయాయని ఆల్‌రెడీ మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లాం. ఇమ్మీడియట్‌గా దానిని పరిష్కారం చేయాలని మరొక్కసారి మీ ద్వారా మంత్రి గారికి తెలియజేస్తున్నాను.

మిస్టర్ స్పీకర్ : శ్రీ తోట త్రిమూర్తులు గారు.

శ్రీ తోట త్రిమూర్తులు (రామచంద్రాపురం): అధ్యక్షా, డ్రింకింగ్ వాటర్, మాది గోదావరి జిల్లా పేరుకే గానీ మా నియోజకవర్గంలో గానీ, కోనసీమ గానీ తీర ప్రాంతం కాబట్టి, అప్పట్లో ప్రతీచోట గోదావరి పక్కన ఉన్న గ్రామాలు ఉప్పుకైరులు కింద మారిపోయే పరిస్థితి ఉన్నాయి. కాజులూరు, గంగవరం మండలంలో 28గ్రామాలు ఒక మండలం, రెండు మండలాలు కలిసి 60 గ్రామాలు ఉన్నప్పటికీ కూడా మంచినీళ్లు అనేవి పక్క మండలం నుంచి రావాల్సినవే గానీ, ఇక్కడైతే మంచినీళ్లు పడేటువంటి పరిస్థితి లేదు. ప్రస్తుతం ఒకే ఒక్క స్కీం గొల్లపాలెంలోనూ, దంగేరులోనూ సిపిడబ్ల్యూ స్కీం

నడుస్తోంది. ఈ రెండు స్కీంల మీద ఇన్ని గ్రామాలకు సప్లై చేయడం చాలా ఇబ్బందిగా ఉంది. మొన్న మంత్రిగారు తీసుకున్న నిర్ణయం మేరకు, ఒక సమావేశంలో కలెక్టర్‌గారితో మేము మీటింగు పెట్టినప్పుడు ఏయే సోర్సులని చూస్తే ఒకొక్క మండలానికి 3, 4 సిపిడబ్ల్యూ స్కీంలు వచ్చేలాగా ప్రస్తుతానికి existence లో ఉన్న పెద్ద పెద్ద ట్యాంకులు ఏదైతే ఉన్నాయో ఆ ట్యాంకులని సిపిడబ్ల్యూ స్కీం కింద తీసుకొని..

మిస్టర్ స్పీకర్ ః ప్లీజ్ పుట్ యువర్ క్వశ్చన్.

శ్రీ తోట త్రిమూర్తులుః అధ్యక్షా, ఆ మండలంలో ఉన్న గ్రామ పంచాయతీల వారీగా జనాభాని తీసుకొని, ఒక అరవై, డెబ్బై రోజులు సరిపడే స్టోరేజీ కెపాసిటి వచ్చేలాగా ఆ ట్యాంకులని ఏర్పాటు చేసుకొని కెనాల్ వాటర్‌ని పెట్టుకుంటే రెండు నెలలు మాకు ఏదైతే కెనాల్ వాటర్ ఆగుతుందో, ఆ రెండు నెలలు ఆగిన టైంలో సంబంధించినటువంటి సిపిఎస్‌కి ఈ ట్యాంకుల ద్వారా స్టోరేజ్ పెట్టుకొని ఆ ప్రకారంగా చూస్తే ఒక మంచి స్కీం అవుతుంది. మంత్రిగారు గ్రామ, గ్రామానికి, ఇంటింటికీ కుళాయి అని చెబుతున్నారో తప్పనిసరిగా ఆయన ఆశయం నెరవేరే పరిస్థితి ఉంటుంది. ఈరకంగా నిర్ణయాలు తీసుకోవల్సిందిగా మీకు మనవి చేస్తున్నాను. గ్రామాల్లో గతంలో కట్టిన ట్యాంకులు OHRలు ఏవైతే ఉన్నాయో పైపులైన్లు పూర్వం వేసినందువలన అవన్నీ పాడైపోయాయి. దానిమీద కూడా దృష్టి పెట్టవలసిందిగా మంత్రిగారిని కోరుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః మినిస్టర్ గారూ.

శ్రీ నారా లోకేష్ః అధ్యక్షా, సభ్యులు శ్రీ పి. రామారావుగారు మెయింటినెన్స్‌కి ఇబ్బంది ఉందని చెప్పడం జరిగింది. ఇప్పటికే ప్రభుత్వం మెయింటినెన్స్‌కి 100కోట్లరూపాయలు కేటాయించడం జరిగింది. అది ఎందుకు ఇబ్బంది ఉందో తెలుసుకుంటాను. అదేగాకుండా వాటర్ కార్పొరేషన్స్ ఏర్పాటు చేశాం. స్కీంలన్నీ వాటర్ కార్పొరేషన్‌లో తీసుకువచ్చి ఒక సెంట్రలైజ్డ్ ఫంక్షన్ కింద చేద్దామని ఒక నిర్ణయం తీసుకోవడం జరిగింది. సభ్యులు శ్రీ ఎ. సత్య ప్రసాద్‌గారు సెలైన్ వాటర్ ఉందని, ఎన్టీఆర్ సుజల పథకం అవసరం ఉందని చెప్పారు. చాలా సైంటిఫిక్‌గా చేశాం. శ్రీ ఎ. సత్య ప్రసాద్‌గారు మొన్న నన్ను కలిసినప్పుడు కూడా మళ్లీ నేను రివ్యూ చేశాను. మేము మొదటిది ఫ్లోరైడ్ పీడిత ప్రాంతాలు ఏమి ఉన్నాయి. రెండవది వాటర్ stress habitations. ఎండాకాలంలో ట్యాంకర్ ద్వారా నీళ్లు ఇవాల్సిన అవసరం వస్తుందో ఈ రెండు ఫేజ్ –1 కింద పెట్టుకోవడం జరిగింది. గౌరవ శాసనసభ్యులకు ఫేజ్ –1 మార్చిలోపల పూర్తవుతుంది. తప్పనిసరిగా ఫేజ్–2వచ్చే సంవత్సరంలో తీసుకుంటాం. ఆయన

నియోజకవర్గం ఫేజ్–2లో పెడతామని ఈ సభా ముఖంగా తెలుపుతున్నాను. సభ్యులు సుబ్బరాజు గారు ఈ స్కీంలో మెయింటినెన్స్ ప్రాబ్లం ఉందని, ఒక పద్ధతి ప్రకారం చేయాలని ఆయన చెప్పడం జరిగింది, తప్పనిసరిగా చేస్తామని తెలుపుతున్నాను.

సభ్యులు త్రిమూర్తులు గారు ఇప్పుడే చెప్పారు. వాటర్ గ్రిడ్ ప్రోగ్రాం కూడా మేము సెంట్రలైజ్డ్‌గా కూర్చొని రాష్ట్ర స్థాయిలో డిజైన్ చేసి ముందుకు వెళ్లడం లేదు. కలెక్టర్‌గారి ఆధ్వర్యంలో గౌరవశాసనసభ్యులతో సమావేశం పెట్టి గ్రిడ్ ప్రపోజల్స్ ప్రాజెక్టు by ప్రాజెక్టు వాళ్లు రివ్యూ చేసిన తరువాతనే మేము ఓకే చెబుతున్నాం. అది కూడా మినిమమ్ 55 ఎల్‌పిసిడిలు ఇవ్వాలని కేంద్రప్రభుత్వం చెబితే, 70 ఎల్‌పిసిడిలకు పెంచి సురక్షితమైన తాగునీరు అందించాలని, ఎండాకాలంలో ఎట్టి పరిస్థితిలో ఇబ్బంది ఉండకూడదనే నిర్ణయం మేము తీసుకున్నాం. మూడవది OHSR Tanks గురించి మాట్లాడారు. నేను మంత్రి అయిన తరువాత 45కోట్లరూపాయలు కేటాయించడం జరిగింది. పాత ట్యాంకులు ఏదైతే పెయింటింగ్, నిర్మాణం చేయాలని వాటికి రూ.45కోట్లు కేటాయించడం జరిగింది. యుద్ధ ప్రాతిపదికన దాదాపు రెండువేల ట్యాంకులు ఫేజ్ -1 కింద చేస్తున్నాం. పైపులైను మెయింటినెన్స్‌కి సంబంధించి నా దృష్టికి తీసుకువచ్చారు, ఎక్కడెక్కడ ఇబ్బంది ఉందో వాళ్ల దగ్గర ప్రపోజల్స్ తీసుకొని పాత పైపులైన్లు ఏదైతే మార్చాలో తప్పనిసరిగా మారుస్తామని ఈ సభాముఖంగా తెలుపుతున్నాను.

మిస్టర్ స్పీకర్ ః 3502(67), మినిస్టర్ ఫర్ మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్.

శ్రీ పి. నారాయణ ః అధ్యక్షా, ఈ సమాధానానికి ఆన్సర్ చెప్పేముందు సెక్రటరి బోర్డు నుంచి కొంత డేటాను తెప్పించాను. ఇది సభ్యులకు ఇవ్వడానికి మీ అనుమతి కావాలి.

మిస్టర్ స్పీకర్ ః సరే....

(గౌరవ సభాపతి అనుమతితో ఆ పేపర్‌ని గౌరవ సభ్యులకు అందజేశారు)

ప్రశ్న నెం.3502 (67) **మునిసిపల్ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమం**

శ్రీ వి. ప్రభాకర్ చౌదరి – ఎం.ఎల్.ఏ,

గౌరవనీయులైన పురపాలక పరిపాలన మరియు పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) రాష్ట్రంలోని మునిసిపాలిటీల క్రింద ఉన్న పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమం విద్యను ప్రవేశపెట్టాలని ప్రభుత్వం నిర్ణయించిన మాట వాస్తవమేనా;

ఆ) అయితే, అందుకు సంబంధించిన వివరాలేమిటి;

ఇ) మునిసిపల్ పాఠశాలలను కార్పొరేటు స్థాయి పాఠశాలలుగా రూప రచన చేయడానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేమిటి?

పురపాలక పరిపాలన మరియు పట్టణాభికృద్ధి శాఖ మంత్రి (శ్రీ పి.నారాయణ) గారి సమాధానం

అ) అవునండీ.

ఆ) ఆంధ్రప్రదేశ్‌లో పట్టణ పేదలకు మద్దతుగా 2016-17 విద్యా సంవత్సరం నుండి 10వ తరగతి మినహా అన్ని మునిసిపల్ పాఠశాలల్లో ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెడుతూ ప్రభుత్వం 25-10-2016 తేదీగల పురపాలక పరిపాలన & పట్టణాభివృద్ధి(డి1)శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.262, 03-11-2016 తేదీగల పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి(డి1)శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.280, మరియు 02-01-2017 తేదీగల పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి (డి1) శాఖ, జి.ఓ.ఎంఎస్.నెం.14 లలో ఉత్తర్వులను జారీ చేసింది.

ఇ) విద్యాపరమైన చర్యలు :

* ఉపాధ్యాయులలో సామర్థ్యాన్ని పెంచడం -ఆంగ్లభాష యొక్క విషయాంశం, విధాన రూపకల్పన మరియు భావవ్యక్తీకరణ విధానాలపై 7078 మంది ఉపాధ్యాయులకు శిక్షణలను ఇవ్వడమయింది.

* 1వ తరగతి నుండి 5వ తరగతి వరకు తరగతులలోని విద్యార్థులందరికి వర్క్ బుక్‌లను సరఫరా చేయడమయింది.

* ఉపాధ్యాయులకు ఉద్యోగ మద్దతును అందిస్తూ, పట్టణ స్థానిక సంస్థ స్థాయిలో పెక్కుమంది సబ్జెక్ట్ రిసోర్స్ పర్సన్స్‌ను గుర్తించడమయింది.

* పాఠశాలల విద్యాపరమైన పర్యవేక్షణ మరియుక ఉపాధ్యాయులకు మద్దతు కోసం రాష్ట్ర విద్యాపర సమన్వయాధికారులు మరియు పట్టణ స్థానిక సంస్థ సమన్వయాధికారులను ఏర్పాటు చేయడమయింది.

* 2017-18 ఎస్ఎస్‌సి ఫలితాలలో గుణాత్మక మరియు పరిమాణాత్మకతను మెరుగుపరచడం కోసం చర్యలను చేపట్టడమవుతున్నది.

విద్యాయేతర చర్యలు ః-

* విద్యార్థి ఉన్న ప్రాంగణాలలో ఫర్నీచరు, అదనపు తరగతి గదులు, కంప్యూటర్లు, ల్యాబ్ సౌకర్యాలు మొదలైన మౌలిక సదుపాయాల లోటును గుర్తించడమయింది. అంతేగాక 2017, డిసెంబర్ చివరి నాటికి లోటును భర్తీ చేయడానికి చర్య తీసుకోవడమవుతున్నది.

* పై వాటితోపాటు, 60 ఉన్నత పాఠశాలలకు కంప్యూటర్లు మరియు 287 ఉన్నత పాఠశాలలకు స్కానర్లను సమకూర్చడమయింది.

* పైలెట్ ప్రాతిపదికపై రాష్ట్రంలో 12 పట్టణ స్థానిక సంస్థలలోని మునిసిపల్ ఉన్నత పాఠశాలలన్నింటిలో ఆకర్షణీయ పరస్పర చర్చల విధానంలో విద్యను నేర్పడం కోసం వాస్తవ, డిజిటల్ మరియు పరస్పర చర్చల తరగతి గది సమాధానాలను సమకూర్చడానికి శాఖ ప్రణాళిక రూపొందిస్తున్నది.

* విద్యా ప్రమాణాలను మెరుగుపరచడానికి చాలా సహాయకారిగా ఉన్నట్టి కార్పొరేట్ సామాజిక బాధ్యత పథకం (సిఎస్ఆర్) క్రింద మౌలిక సదుపాయాలను సమకూర్చడానికి ఈ శాఖ కొన్ని ప్రధాన కంపెనీల నుండి వనరులను సమీకరించడమవుతున్నది.

* అన్ని మునిసిపల్ పాఠశాలల్లో రక్షిత త్రాగునీరు, విద్యుత్తు మరియు బాలికలు/బాలుర కోసం మరుగుదొడ్లను సమకూర్చి, వాటిని పట్టణ స్థానిక సంస్థ ద్వారా నిర్వహిస్తున్నది.

శ్రీ పి. నారాయణ : అధ్యక్షా, మొదటి ప్రశ్నకి సమాధానం అవునండీ. రెండవ ప్రశ్నకి సమాధానం ఈ రాష్ట్రంలో మొత్తం 110మున్సిపాలిటీలు ఉంటే 58 మున్సిపాలిటీల్లో మున్సిపల్ స్కూళ్లు ఉన్నాయి. అందులో 2093 పాఠశాలలున్నాయి. ఈ స్కూల్స్‌లో 2,23,324మంది ఇంగ్లీషు మీడియం చదువుతున్నారు. 46913మంది తెలుగు మీడియం చదువుతున్నారు. మూడవ ప్రశ్నకి సమాధానం Academic గా non academic గా రెండింటిలోనూ స్పెషల్‌గా మెజర్స్ తీసుకొని డెవలప్ చేయడం జరుగుతోంది.

మిస్టర్ స్పీకర్ : ప్రభాకర్ చౌదరిగారు.

శ్రీ వి. ప్రభాకర్ చౌదరి (అనంతపూర్ అర్బన్): అధ్యక్షా, ఈ రాష్ట్ర ప్రభుత్వం పురపాలక శాఖామంత్రి గారు మున్సిపల్ స్కూల్స్‌లో ఆంగ్ల మాధ్యమం ప్రవేశపెట్టడం అభినందనీయం. అందులో తీసుకుంటున్న చర్యలని కుడా శంకించడం లేదు. కాకపోతే ప్రైవేటు కార్పొరేట్ స్కూల్స్‌తో సమానంగా ఈ మున్సిపల్ పాఠశాలల్ని ఏవిధంగా ముందుకు తీసుకుపోవాలని, అందులో ప్రవేశ పెట్టిన తరువాత ఏ మాత్రం ఆచరణయోగ్యం అవుతున్నాయో, సమీక్షించాల్సినవసరం ఉంది. చాలామంది ఎప్పుడైతే నగరపాలక మున్సిపాలిటీల్లో ఈ ఆంగ్ల మాధ్యమాన్ని ప్రవేశపెట్టాలనుకున్నారో అక్కడ ఎవరైతే ఉపాధ్యాయ సిబ్బంది ఉన్నారో వాళ్లు ఇంగ్లీషులో లిటరేచర్ ఏమైనా తీసుకున్నారా, ప్రత్యేక నైపుణ్యత ఉందా లేదా ఆ నైపుణ్యతతోపాటు, అక్కడ లేనప్పుడు ఉపాధ్యాయ, ఉపాధ్యాయునికి ఏమైనా స్పెషల్‌గా ట్రైనింగ్ ఇచ్చారా? లేదంటే విద్యావాలంటీర్లు లేదా కాంట్రాక్టు పెయిడ్ టీచర్లు గానీ తీసుకున్నారా? వాళ్లలో ఈవిధమైన నేర్పరితనం పెంచాల్సినవసరం ఉంది. ఎందుకంటే, సంపన్నుల కుటుంబాల్లో ఉన్న సంతతి ఏదైతే ఉందో పుట్టుకతోనే ఎల్‌కెజి, యూకేజీ స్కూళ్లకైనా పంపుతారు. I am not deviating

10.10 AM

ఇంగ్లీషు ఎ,బి, సీ, డి లనే వారు బోధిస్తారు. అదే నగరాలు, పట్టణాల్లో గ్రామీణ ప్రాంతాలనుంచి వచ్చిన వారు, ఉపాధి కోసం వచ్చిన నిరుపేదలు లేదా మురికివాడలలో నివసిస్తూ కార్పోరేట్ స్కూల్స్‌లో చదవలేక మున్సిపల్ స్కూల్స్‌లో చదవడానికి వస్తారు. అలా వచ్చిన వాళ్లకు సంపన్న కుటుంబాల్లో ఉన్న వాళ్లకి వ్యత్యాసం తీసుకున్నప్పుడు LKG, UKG అనేటటువంటిది వాళ్లకుండదు. అందుకే ప్రభుత్వ పాఠశాలలో కూడా LKG స్థాయి నుంచి వాళ్లలో ఈ నేర్పరితనాన్ని, పాఠ్యాంశాన్ని బోధించాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే తెలుగు భాషను పరిరక్షించాలి, దానితోపాటు ఆంగ్లమాధ్యమాన్ని నాణ్యమైన విద్యను ఇవ్వడానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలు ప్రశంసనీయం. కాకపోతే LKG, UKG

స్థాయి నుంచి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలేంటీ ఒకే సారి ఆరో తరగతిలో ఇంగ్లీషు నేర్పితే మానసిక ఒత్తిడి పెరిగి స్కూలుకే పోనటువంటి పరిస్థితి ఏర్పడుతుంది. లేదంటే మరో రకమైన అఘాయిత్యాలు జరిగే పరిస్థితి ఏర్పడుతుంది. దానికి ప్రభుత్వం ప్రత్యేకంగా దీని మీద దృష్టి పెట్టాలని కోరుతున్నాం. ఆఖరుగా ICDS స్కూల్స్‌లో LKG, UKG వాళ్లనే కొన్ని స్కూల్స్ మెర్జ్ చేయాలి. ICDS స్కూల్స్ లో టీచర్ల విద్యార్హతలేమిటి వాళ్లకెప్పుడైనా నైపుణ్యత ఇచ్చామా, లేదంటే, వాళ్లను ఎప్పుడైనా ప్రత్యామ్నాయంగా ఏమైన శిక్షణ ఇచ్చే ప్రయత్నం చేస్తున్నామా అనేది కూడా ఆలోచించుకొని దీని మీద ప్రభుత్వం ఒక నిర్ధిష్టమైన విధానం పాటిస్తే బాగుంటుందని నా అభిప్రాయం.

మిస్టర్ స్పీకర్ గారుః శ్రీ పి.జి.వి.ఆర్ నాయుడు గారు,

శ్రీ పి.జి.వి.ఆర్ నాయుడు (విశాఖపట్నం పశ్చిమం)ః నమస్కారం అధ్యక్షా. ఈ రోజు మున్సిపల్ స్కూల్స్‌లో ఇంగ్లీషు మీడియాన్ని ప్రవేశపెట్టినందుకు మంత్రి గారికి ధన్యనాదాలు తెలియజేస్తున్నాను. ఈ రోజు ప్రతి కుటుంబంలో కూడా విద్యకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఆటో తోలే వాళ్లుగానీ, అసంఘటిత కార్మికులు గానీ, ఏ కుటుంబం చూసినా వారు అప్పులు చేసి మరీ చదువులు చదివించాలని ఒక దృక్పథంతో ముందుకు పోతున్నారు. ఈరోజు మున్సిపల్ స్కూల్స్‌ని కూడా అప్‌గ్రేడ్ చేయవల్సిన అవసరం ఉంది. ఎందుకంటే ఎప్పుడో కట్టినటువంటి స్కూల్స్ కలరింగ్, వెంటిలేషన్, లైటింగ్ మెరుగు పరిచి పిల్లలు చదువుకునేందుకు మంచి వాతావరణం కల్పించవలసిన అవసరం ఉంది. ఈ మధ్యనే కర్నూలులో మున్సిపల్ మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లితే మా స్కూళ్లను డెవలప్ చేయడానికి మూడు కోట్ల రూపాయలను మంజూరు చేయడం జరిగింది. అలాగే ఎస్సీ, ఎస్టీ లొకాలిటిలో ఉండే వాళ్లకి 5 కోట్లు మంజూరు చేశారు, అలాగే స్వచ్ఛ ఆంధ్ర ద్వారా అక్కడి మరుగుదొడ్లు శుభ్రం చేయడానికి కోటీ ముప్పైలక్షల రూపాయలను మంజూరు చేయడం జరిగింది. దానికి కూడా మంత్రి గారికి తమరి ద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ రోజు ప్రైవేట్ స్కూల్స్‌లో 9, 10 తరగతులకు ప్రతేక క్లాసులు పెట్టి మంచి ఫలితాలు తీసుకురావడం జరుగుతుంది. అలాగే మనం మున్సిపల్ స్కూల్స్‌లో కూడా పెట్టి ఆ తరగతులు చెప్పే టీచర్లకు పేమెంటు కూడా ఇచ్చి వాళ్లతో పాటు ఆ తరగతులకు హాజరైన విద్యార్థులకు కూడా ఏదైనా స్నాక్స్ ఏర్పాటుచేయాలి. ఎందుకంటే స్కూలు టైం తరువాత హాజరవుతారు కాబట్టి వాళ్లకు ఆ ఏర్పాట్లు చేయడంలో ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా తెలియజేస్తున్నాను. ఇప్పుడు 10 వ తరగతి వరకు మనకు మున్సిపల్ స్కూల్స్‌లో విద్య ఉంది. 10వ తరగతి తరువాత ఇంటర్‌మీడియట్ చదివాలంటే కూడా భారం అయినటువంటి పరిస్థితి

ఉన్నది ప్రైవేటు కళాశాలలో చదవాలంటే ఫీజులు ఉన్నాయి. మున్సిపల్ స్కూల్స్‌లో ఇంటర్‌మీడియట్ విద్యను ప్రవేశపెట్టే అవకాశాన్ని పరిశీలించాల్సిందిగా తమరి ద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ వాసుపల్లి గణేష్ కుమార్ (విశాఖపట్నం దక్షిణం): అధ్యక్షా, ఈ రోజు విశాఖపట్నంలో ప్రతీ మున్సిపల్ స్కూల్స్‌లో కూడా మంచి మౌలిక వసతులు కల్పించినందుకు చాలా ఆనందంగా ఉంది. అందుకు మంత్రి గారికి ధన్యవాదములు తెలియజేయాలి. మేము ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో వెళ్లేటప్పుడు తల్లిదండ్రులను ప్రభావితం చేయగలుగుతున్నాం. ఉచితంగా బుక్స్, యునిఫామ్స్ ఇస్తున్నాం.

అదేరకంగా అంగన్‌వాడీలలో కూడా Nursery, LKG, UKG ఏర్పాటు చేయాలి. మంచి వాతావరణం కల్పించాలి, తరువాత మంత్రి గారు ఇచ్చిన అనాలసిస్ రిపోర్టుద్వారా కూడా తెలుగు మీడియం, ఇంగ్లీషు మీడియం తేడా ఏమిటి అనేది తెలుస్తుంది. నేను ఒక్కటే కోరుతున్నాను. occupancy rate పెంచడానికి ఏమైనా మనం చర్యలు తీసుకుంటున్నామా? ఎందుకంటే మేము ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి వెళ్లినప్పుడు ఒక ఇంట్లో 2వ తరగతి, 5వ తరగతి చదివేపిల్లలున్నారు, వాళ్ల ఇంట్లో అయ్యే ఖర్చు సంవత్సరానికి కనీసం 40 వేల నుండి 50 వేల వరకు ఉంటుంది. దాన్ని మనము ఆదా చేయలేము. మన ప్రభుత్వ పాఠశాలలో ముఖ్యంగా మున్సిపల్ స్కూల్స్ లో వారు చదువుకుంటే ఆదా చేసిన వాళ్లమవుతాము. అదేవిధంగా ముఖ్యంగా మేము గమనించేదేమిటంటే, టీచర్స్‌లో కూడా కొంత కొరత ఉంది. ముఖ్యంగా ఇంగ్లీషు భాషా టీచర్ల కొరత చాలా ఉంది. అలాగే సాంఘిక శాస్త్రానికి కూడా కొరత ఉందనేది మేము గమనించాం. దీనిపై మంత్రి గారు ఏమైనా చర్యలు తీసుకుంటారా అనేది కూడా మా ప్రశ్న.

డా. పి. నారాయణ : అధ్యక్షా, ఈ రాష్ట్రంలోనే కాదు, దేశంలోనే కాదు, ప్రపంచంలో ఎక్కడైనా ఏ తల్లిదండ్రులైనా పేదవారైనా, గొప్పవారయినా వాళ్ల పిల్లలు ఉన్నత స్థితికి పోవాలని కోరుకుంటాము. సాధారణంగా మన రాష్ట్రంలో ఐతే ఉన్నత స్థితి అంటే ఒక IAS, IPS, IFS, Doctor, Engineer, Lawyer లేక ఒక మంచి Politician, Actor ఇలాంటి ఉన్నత స్థితిలో ఉండాలని కోరుకుంటారు. ఈ రోజు మన రాష్ట్రంలో ఎక్కువగా సైన్స్ సబ్జెక్టుల వైపు ఎక్కువ మొగ్గు చూపుతున్నారు. సైన్స్ చదివిన తరువాత మెడికల్ లేదా ఇంజనీరింగ్ కాలేజీలో అయినా మెరిట్ సీటు రావాలంటే భారతదేశంలో ఉన్న చట్టాల ప్రకారం పిల్లవాడి ఇంటర్‌మీడియట్ అయిన తరువాత ఎంట్రన్స్ పరీక్ష రాయాల్సిందే. ఎంట్రన్స్ పరీక్ష లేకుండా ఏ ఇంజనీరింగ్ కాలేజీలోనైనా, మెడికల్ కాలేజీలో అయినా ప్రభుత్వ కాలేజీలో అయినా

మెరిట్‌లో సీటు రాదు. అయితే ఈ రోజు సభ్యులందరికీ డేటా ఇచ్చాను. ఈ డేటా ఇంటర్ మీడియట్ బోర్డు నుంచి తెచ్చాను. దీన్ని ఒక్క సారి గమనించండి. 2015లో, 2016లో ఇంజనీరింగ్‌లో 10 వేల లోపు ర్యాంకు ఒక్క విద్యార్థికి కూడా రాలేదు. 2017లో ఎనిమిదివేల లోపు ర్యాంకు ఒక్క విద్యార్థికి కూడా రాలేదు. పది వేల లోపు ర్యాంకు రాలేదంటే తెలుగు మీడియమ్ విద్యార్థులు ఎక్కడ ఉన్నారు? దీన్ని సరిదిద్దాలంటే ఖచ్చితంగా ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టాక తప్పదు. అందుకని మున్సిపల్ స్కూల్స్‌ల్లో ఈరోజు ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టాం. ఎక్కడ కూడా ఇబ్బంది పెట్టలేదు. జీవో నెం. 262 జతచేశాం. దానితో పాటు టీచర్లకు ట్రైనింగ్ ఇస్తున్నాము, ఓరియంటేషన్ ఇస్తున్నాము. వీటన్నింటి మూలాన ఈరోజు దాదాపు 83 శాతం ఇంగ్లీషు మీడియమ్‌కి మారారు. ఇంకా 17 శాతం మంది తెలుగు మీడియంలో చదువుతున్నారు. అది కూడా 10వ తరగతి వాళ్లను మార్చలేదు. ఎందుకంటే వాళ్లు పబ్లిక్ పరీక్షలకు పోతారు కాబట్టి ఇబ్బంది పడకూడదని మార్చలేదు. ఐతే ఈ రోజు ఒక్క హైస్కూలులో చేస్తే కాదు. అంగన్‌వాడీ కేంద్రాల్లో ఒక రూములో ఆరు సంవత్సరాల వయస్సు పిల్లలందరినీ కలిపి చదువు చెబుతారు, అది కరెక్టు పద్దతి కాదు. ప్రపంచంలో ఎక్కడ తీసుకున్నా వయస్సు ప్రకారం అంటే మూడు సంవత్సారాల లోపు పిల్లలందరినీ నర్సరీ అని, 3 నుంచి 4 వరకు LKG , 4 నుంచి 5వరకు UKG అని ఎక్కడైనా ఉంటుంది. అయితే మన దేశంలో ఆ పద్ధతి లేదు. మన ముఖ్యమంత్రి గారి ఆదేశం ప్రకారం ఈరోజు ప్రత్యేకంగా మున్సిపాలిటీల్లో ఏడు వేల అంగన్‌వాడీ కేంద్రాలున్నాయి. వాటిల్లో 3500 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఈ రోజు ఇంగ్లీషు మీడియం ప్రారంభించాం. అక్కడ కూడా అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇవ్వడంతో ఈ రోజు ప్రజల మన్ననలను పొందుతున్నాయి. ఎక్కడైనా అంగన్‌వాడీ కేంద్రాలను కార్పొరేట్ స్కూల్స్ కంటే బెటర్‌గా చేయడం జరిగింది. అయితే దీన్ని కొంతమంది పేదవారికి ఇంగ్లీషు మీడియం అర్థం కాదు, వాళ్ల తల్లిదండ్రులకు ఇంగ్లీషు రాదు కాబట్టి పిల్లలకు కూడా ఇంగ్లీషు వద్దు అని మాట్లడుతున్నారు. అది కరెక్టు కాదు. మీరందరూ ఈ డేటాను చూడండి. ఇది నేను తయారుచేసిన డేటా కాదు. ఇంటర్‌మీడియట్ బోర్డు పంపిన డేటా. ఎందుకంటే ఈ మున్సిపల్ స్కూల్స్‌లో చదివే పిల్లలందరూ స్కావెంజర్ల పిల్లలు, స్వీపర్ల పిల్లలు ఉన్నారు. ఆటోరిక్షా నడిపేవారి పిల్లలు కూడా లేరు. అక్కడ ఉండేదంతా కూలీల పిల్లలు.

10.20 AM

అందువల్ల నేడు ముఖ్యమంత్రి గారి ఆదేశం ప్రకారం మునిసిపలు పాఠశాలలను ఉత్తమ పాఠశాలలుగా తయారుచేయాలని అకడమిక్ స్ట్రక్చర్ మరియు నాన్ అకడమిక్ స్ట్రక్చర్‌ను కూడా ప్రవేశపెట్టాము. నాన్ అకడమిక్ స్ట్రక్చర్ ప్రకారం డిసెంబరు, 31 లోపు అన్ని మునిసిపలు పాఠశాలలకు

ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇవ్వడం కోసం ఆదేశాలిచ్చాము. దానికోసం అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. విద్యారంగంలో ఒక విద్యార్థిని అభివృద్ధి చేయాలంటే ఒక నెలలోనో, రెండు నెలల్లోనో, మూడు నెలల్లోనో వీలుకాదు. కనీసం మూడు నుంచి ఐదు సంవత్సరాల సమయం పడుతుంది. మునిసిపల్ పాఠశాలల్లో ఈ సంస్కరణలను రెండు సంవత్సరాల క్రితం ప్రారంభించాము. రాబోయే మూడు సంవత్సరాలలో మన రాష్ట్రంలో ఉన్న మునిసిపల్ పాఠశాలలు భారతదేశంలోనే ఉత్తమ పాఠశాలలుగా తయారవుతాయని నేను తెలియజేస్తున్నాను.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, దయచేసి మాకు అవకాశం ఇవ్వాలి. ఇది విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన చాలా ముఖ్యమైన అంశం.

MR. SPEAKER: I have given sufficient time. Please Cooperate.

శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్: అధ్యక్షా, మాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: సిగ్నటరీస్ కానప్పటికీ ఈ క్వశ్చన్‌పై 5 మంది సభ్యులు మాట్లాడారు.

శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్ (తాడికొండ): అధ్యక్షా, తెలుగు మీడియం వల్ల ఫలితాలేమీ రావడం లేదనే ఆలోచన ఈ సభకు, రాష్ట్ర ప్రజలకు ఇస్తున్నారు. అది కరెక్టు కాదు. మీరు ఇంగ్లీషు మీడియం ప్రవేశపెట్టాలంటే ప్రవేశపెట్టండి. మేము కాదని అనడం లేదు కానీ, తెలుగు వల్ల ఒక్కరికి కూడా సీటు రావడం లేదని చెప్పడం కరెక్టు కాదు. మాకు కూడా అవకాశం ఇస్తే మేము ఈ అంశంపై మాట్లాడతాము.

డా. పి.నారాయణ: అధ్యక్షా, మన మాతృభాష తెలుగుభాష, తెలుగుభాష అనేది ఉండాలి. తెలుగుభాష స్టాండర్డ్‌ను ఇంకా పెంచుతున్నాము. ఆప్షనల్ సబ్జెక్టులు ఇంగ్లీషులో ఉంటాయి. ఎందుకంటే, ఇంటర్ పూర్తిచేసిన తర్వాత పిల్లవాడు మెడికల్ కళాశాలలో లేదా ఇంజనీరింగు కళాశాలలో చేరినా, అక్కడ తెలుగు మీడియం లేదు. అందువల్ల వారు ఇబ్బంది పడుతున్నారు. అంతేగాక, నేడు ఎటువంటి సందేహం వచ్చినా పిల్లలు టీచర్ల వద్దకు వెళ్లకుండా ఇంటర్నెట్‌లోనే ముందుగా సెర్చ్ చేస్తున్నారు. ఇంటర్నెట్‌లో సమాచారం ఎక్కువగా ఇంగ్లీషులోనే ఉంటుంది. తెలుగుభాషకు అధిక ప్రాధాన్యతను ఇస్తాము. తెలుగుభాషను మేము నిర్లక్ష్యం చేయడం లేదు. తెలుగు సబ్జెక్టు తప్పకుండా ఉంటుంది. ఆప్షనల్ సబ్జెక్టులను ఇంగ్లీషులో పెడుతున్నాము. నేడు మా మునిసిపలు పాఠశాలల్లో ఇంగ్లీషు మరియు తెలుగు సబ్జెక్టు కూడా ఉంది. తెలుగుమీడియంలో చదివే పిల్లలు నేడు 46,918 మంది

ఉన్నారు. మేము ఎక్కడా కంపల్సరీ చేయలేదు. వారికి ఆప్షన్స్ ఇచ్చాము. ఒక అవగాహనతోనే మేము ముందుకు తీసుకువెళుతున్నాము. తెలుగుకు అధిక ప్రాధాన్యనిస్తాము.

శ్రీ తెనాలి శ్రావణ్ కుమార్: అధ్యక్షా, మాకు అవకాశం ఇవ్వండి.

మిస్టర్ స్పీకర్: శ్రావణ్‌కుమార్ గారూ, వినండి. ఒక లెజిస్లేటివ్ అసెంబ్లీ క్వశ్చన్‌కు ఎంత పరిధి ఉన్నదో దానిని ఆలోచించకుండా మీరు వితండవాదం చేయవద్దు. దయచేసి కూర్చోండి. మంత్రిగారు తెలుగు వద్దని చెప్పలేదు. డిపార్టుమెంటు ఇచ్చిన గణాంకాల గురించి చెప్పారు.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, ఈ సబ్జెక్టుపై చర్చను చేపట్టండి.

MR. SPEAKER: That's what I am saying. నేను చెబుతాను వినండి. మినిస్టర్ గారు ప్రశ్నకు సమాధానం చెబుతూ, డిపార్టుమెంటు ఇచ్చిన స్టాటిస్టిక్స్‌ను చెప్పారు. తెలుగు మీడియం వద్దని చెప్పలేదు. ఇంగ్లీషు మీడియంలో చదివిన విద్యార్థులకు ఈ విధంగా, తెలుగు మీడియంలో చదివిన వారికి ఈ విధంగా అవకాశాలు వచ్చాయని చెప్పారు. మీరు ఈ సబ్జెక్టుపై కూలంకషంగా చర్చిద్దామని ప్రశ్న పరిధిని దాటి మాట్లాడాలని అనుకుంటే, మీరు వేరే రూపంలో నోటీసు ఇవ్వండి. తప్పకుండా చేద్దాము.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం ఉత్తరం): అధ్యక్షా, ఈ సబ్జెక్టుపై మన పిల్లల భవిష్యత్తు అంతా ఆధారపడి ఉంటుంది కాబట్టి మన తెలుగు రాష్ట్రంలో విద్యార్థుల భవిష్యత్తు ఈ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది కాబట్టి దీనిపై సమగ్రమైన చర్చ జరగవలసిన అవసరముంది.

మిస్టర్ స్పీకర్: విష్ణుకుమార్ రాజు గారూ, నేను ఒప్పుకుంటున్నాను. Come in a different form. దానిని చర్చకు తీసుకుందాము.

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, ఆ చర్చలో సభ్యులు ఎవరెవరు మాట్లాడాలనుకుంటున్నారో వారు మాట్లాడవలసిన అవసరముంది.

మిస్టర్ స్పీకర్: సరే, ఈ సెషన్‌లోనే నోటీసు ఇవ్వండి. తప్పకుండా చర్చకు తీసుకుందాము. Come in a different form. నోటీసు ఇవ్వండి, తప్పకుండా సభ్యులు మాట్లాడవచ్చు.

ప్రశ్న నెం. 3255 (68) **కేంద్ర ప్రభుత్వం నుండి పి.వి.టి.జి.ల నిధులు**

శ్రీమతి విశ్వాసరాయి కళావతి –ఎం.ఎల్.ఏ.

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమం & సాధికారిత మరియు గిరిజన సంక్షేమం & సాధికారిత శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) 2011, ఆర్థిక సంవత్సరం నుండి 2016 ఆర్థిక సంవత్సరం వరకు పివిటిజిల కోసం కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రానికి అందిన నిధుల వివరాలేమిటి;

ఆ) అందిన నిధులను ఆ పథకాల అభివృద్ధి కోసం ఖర్చు చేయడమయిందా;

ఇ) పథకం వారీగా బడ్జెటు వ్యయం వివరాలేమిటి?

గౌరవనీయులైన సాంఘిక సంక్షేమం & సాధికారిత మరియు గిరిజన సంక్షేమం & సాధికారిత శాఖ మంత్రి (శ్రీ నక్కా ఆనంద్‌బాబు) గారి సమాధానం.

(రూ. లక్షలలో)

అ) సంవత్సరం	కేంద్రప్రభుత్వం విడుదల చేసిన నిధులు	ఆంధ్రప్రదేశ్ విడుదల చేసిన నిధులు	జిల్లాలకు విడుదల చేసిన నిధులు
2011-12	2292.40	2292.40	* 2292.40
2012-13	2000.00	2000.00	* 2000.00
2013-14	1750.00	1750.00	6647.69
2014-15	2000.00	2000.00	1613.08
2015-16	3240.00	3240.00	3609.90
2016-17	5105.00	1300.00	515.70

సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించిన నిధులు

ఆ) అవునండీ.

ఇ) పథకంవారీ, జిల్లావారీ బడ్జెటు వ్యయాన్ని జతపరచడమయింది.

FUNDS RECEIVED AND RELEASES UNDER CCDP

(Rs. In lakhs)

Sl.No.	Year	Funds sanctioned by GOI	Funds received from GoI	Funds released to Districts	Schemes sanctioned by the GoI
1	2011-12	2292.40	2292.40	* 2292.40	• Estt of Nutritional Rehabilitation Centres(@ Rs.12.00 lakhs per centre, Land Purchase Scheme (Rs. 1.00 lakh per benf.) • Gap funding for Indiramma Houses @ Rs.10000/- per benf.) • Estt. Of PTG Cultural Centres (Rs. 1.00 lakh per centre) • Provision of Community Health Workers in all PTG Habitations @ Rs. 1000/- per CHW per month, • Positioning of livelihood asst @ 1 for every 10 habitations (Rs. 1000/- per LA per month)
2	2012-13	2000.00	2000.00	*2000.00	• Education, Health, Agriculture/Horticulture, Minor Irrigation, Livelihood, Habitation Development, NDD-Tribal Welfare, Protection of Culture & Tradition
3	2013-14	1750.00	1750.00	6647.69	• Buildings, • CC Roads & Drains, • Drinking water Devices, • Electrification, • Corpus Fund
4	2014-15	2000.00	2000.00	1613.08	•Nutritional support through Backyard Poultry • Corpus fund for Health Emergency • Assistance to the V.O. For livelihood activities monitoring
5	2015-16	3240.00	3240.00	3609.90	• Implementation of Micro Projects • Support to the prents of PvTG students • Habitation Development • Support to Post Matric and profession
6	2016-17	5105.00	1300.00	515.70	• Support to the parents of PvTG school going children • Implementation of Micro Projects • Community Halls • Incentive to PvTG school going children • Corpus fund for Health Emergency • Support to Post Matric & Professional education • Provision of drying platforms for coffee growers, Supply of Tarpaulins, Supply of Aluminium Ladders, Supply of Paper thresher, Supply of Pepper Cleaner & thresher, Turmeric Boilers and Polisher, Turmeric powder making units with construction of shed, Sopply HDPE Tarpaulins, & Admn. Overheads for programme Implementation
	Note: (*) Funds released by Govt. and the funds released to districts for the years 2011-12 & 2012-13 are pertains to united state of Andhra Pradesh				

YEAR-WISE, COMPONENT-WISE RELEASES MADE BY TRICOR UNDER CCDP FROM 2011-12 TO 2016-17 (Upto 10.09.2017)

(Rs. In lakhs) 2

Sl.No.	District	Year-wise component-wise releases made by TRICOR												
		2011-12					2012-13							
		Land Purchase	Gap Funding for Indiramma Houses	Providion of Community Health Workers in all PTG Habitations	Positioning of Livelihood Asst	TOTAL	Housing	Electricity	Land Purchase	Livelihood	Habitation Development	NDD-Tribal Welfare	Protection of Culture & Tradition	TOTAL
1	ITDA, Seethampet, Srikakulam District	189.82	169.91	116.67	35.10	511.50	41.01	0.00	15.86	15.86	17.12	3.42	5.71	98.98
2	ITDA, Parvathipuram, Vizianagaram District	97.42	89.12	50.61	15.23	252.37	44.19	0.78	29.01	244.74	80.36	1.03	6.85	406.96
3	ITDA, Paderu, Visakhapatnam District	254.39	211.10	96.57	29.05	591.11	130.07	2.66	0.00	82.78	236.97	35.34		487.82
4	ITDA, R.C.Varam, East Godavari District	141.44	67.65	52.06	15.66	276.81	263.62	0.75	10.72	105.35	82.42	7.74		470.60
5	ITDA, Chintoor, East Godavari District					0.00								0.00
6	ITDA, K.R.Puram, West Godavari District	17.33	6.11	6.53	1.96	31.94	19.24		2.57	5.77	10.73	3.22	1.14	42.67
7	ITDA, Srisailam	154.82	68.98	31.56	9.49	264.86	24.34	2.55	113.89	23.70	8.90	33.15	6.85	213.38
	TOTAL	855.21	612.87	354.01	106.50	1928.59	522.47	6.75	172.05	478.21	436.50	83.90	20.55	1720.42
8	ITDA, Nellore													
9	Krishna													
10	Guntur													
11	Prakasam													
12	Chittoor													
13	YSR Kadaopa													
14	Ananthapur													
15	Kurnool													
	TOTAL	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00
	GRAND TOTAL	855.21	612.87	354.01	106.50	1928.59	522.47	6.75	172.05	478.21	436.50	83.90	20.55	1720.42

Sl.No.	District	Year-wise component-wise releases made by TRICOR									
		2013-14						2014-15			
		Buildings	CC Roads & Drains	Drinking water Devices	Electrification	Corpus Fund	TOTAL	Nutritional Support through Backyard Poultry	Corpus Fund for Health Emergency	Assistante to the V.O. for livelihood activities monitoring	TOTAL
1	ITDA, Seethampet, Srikakulam District			1706.43			1706.43	217.54	131.51	30.00	379.05
2	ITDA, Parvathipuram, Vizianagaram District			887.26			887.26	106.95	64.65	26.72	198.32
3	ITDA, Paderu, Visakhapatnam District			2220.34			2220.34	298.73	180.59	76.16	555.48
4	ITDA, R.C.Varam, East Godavari District			1142.32			1142.32	166.18	100.46	34.48	301.12
5	ITDA, Chintoor, East Godavari District						0.00				0.00
6	ITDA, K.R.Puram, West Godavari District			186.70			186.70	21.09	12.75	4.40	38.24
7	ITDA, Srisailam			504.64			504.64	79.27	47.92	13.68	140.87
	TOTAL	6647.69	0.00	0.00	0.00	0.00	6647.69	889.77	537.88	185.44	1613.09
8	ITDA, Nellore										
9	Krishna										
10	Guntur										
11	Prakasam										
12	Chittoor										
13	YSR Kadaopa										
14	Ananthapur										
15	Kurnool										
	TOTAL	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00	0.00
	GRAND TOTAL	6647.69	0.00	0.00	0.00	0.00	6647.69	889.77	537.88	185.44	1613.09

Sl.No.	District	Year-wise component-wise releases made by TRICOR								
		2015-16						2016-17		
		Implementation of Micro Projects	Support to the parents of PvTG students	Habitation Development	Execution of CC Roads in convergence with NREGA	Support to Post Matric & Profession education	TOTAL	Support to the parents of PvTG school going children	Support to Post Matric & Professional Education	TOTAL
1	ITDA, Seethampet, Srikakulam District	368.08	61.35	169.32	147.25	196.58	942.57	24.54	120.70	145.24
2	ITDA, Parvathipuram, Vizianagaram District	180.97	30.16	83.24	72.50	75.38	442.25	12.07	83.90	95.97
3	ITDA, Paderu, Visakhapatnam District	505.45	84.24	232.51	202.00	137.79	1162.00	33.70	57.15	90.85
4	ITDA, R.C.Varam, East Godavari District	281.19	46.86	129.35	106.00	116.54	679.94	17.68	116.25	133.93
5	ITDA, Chintoor, East Godavari District				6.50		6.50	1.07		1.07
6	ITDA, K.R.Puram, West Godavari District	35.68	5.95	16.41	14.25	12.86	85.15	2.38	9.80	12.18
7	ITDA, Srisailam	128.63	21.44	59.17	51.50	17.15	277.90	8.57		8.57
	TOTAL	1500.00	250.00	690.00	600.00	556.30	3596.30	100.01	387.80	487.81
8	ITDA, Nellore					0.20	0.20		0.40	0.40
9	Krishna					2.00	2.00		2.05	2.05
10	Guntur					5.80	5.80		13.60	13.60
11	Prakasam					2.20	2.20		4.55	4.55
12	Chittoor					0.05	0.05		0.05	0.05
13	YSR Kadaopa					0.35	0.35		1.00	1.00
14	Ananthapur					0.10	0.10		0.05	0.05
15	Kurnool					2.90	2.90		6.20	6.20
	TOTAL	0.00	0.00	0.00	0.00	13.60	13.60	0.00	27.90	27.90
	GRAND TOTAL	1500.00	250.00	690.00	600.00	569.90	3609.90	100.01	415.70	515.71

శ్రీ కలమట వెంకట రమణ మూర్తి (పాతపట్నం): అధ్యక్షా, పివిటిజిల కోసం రాష్ట్రానికి అందిన నిధుల గురించి గౌరవ మంత్రిగారు చెప్పారు. ముఖ్యంగా, ప్రాధాన్యతాంశాల్లో భాగంగా అక్కడ తాగునీటికి ప్రథమ ప్రాధాన్యతనివ్వాలని తమరి ద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. పివిటిజి గ్రామాలు ఎక్కువగా కొండ శిఖర ప్రాంతాల్లో ఉంటాయి. అక్కడ రోడ్డు సౌకర్యం చాలా అధ్వాన్నంగా ఉంది. ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. ద్వారా మనం వేసిన రహదారులన్నీ కూడా సిసి రోడ్లుగా లేదా బి.టి. రోడ్లుగా మార్చాలని నేను గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. ఈ గ్రామాల్లో సామాజిక భవనాలను నిర్మిస్తున్నామని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న అన్ని గిరిజన గ్రామాల్లో సామాజిక భవనాలను నిర్మించాలని తమరిద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను. 50 సంవత్సరాలు దాటిన వారందరికీ పివిటిజిలలో పెన్షన్లు ఇస్తున్నారు. అదేవిధంగా, 50 సంవత్సరాలు దాటిన గిరిజనులందరికీ ఇస్తే బాగుంటుందని తమరిద్వారా గౌరవ మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ మొడియం శ్రీనివాస రావు (పోలవరం): అధ్యక్షా, మొత్తం ఎస్టీ తెగలు 34 ఉంటే, వాటిలో 6 తెగలు పివిటిజిలు ఉన్నాయి. వారు బాగా వెనుకబడిన ప్రాంతంలో నివసిస్తున్నారు. 2004 నుంచి 2014 సంవత్సరం వరకూ ఈ 10 సంవత్సరాల కాలం గిరిజనుల పాలిట చీకటి రోజులు. అప్పటి పాలకులు గిరిజనులకు అందవలసిన నిధులను పూర్తిగా అందజేయకుండా నిర్లక్ష్యం వహించడం వల్ల వారు బాగా వెనుకబడిపోయారు. ప్రధానంగా, ఈ పివిటిజిలకు చెందిన 6 తెగలు పూర్తిగా అటవీ ప్రాంతం మరియు కొండ ప్రాంతంలో ఉండడం వల్ల అక్కడ పూర్తిస్థాయి రహదారులు ఇప్పటికీ లేవు. గౌరవ మంత్రిగారు పివిటిజిల కోసం కేంద్రం అందించే నిధుల గురించి చెప్పడం జరిగింది.

ఉ.10.30

రాష్ట్రంలో ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులను పివిటిజి ప్రాంతంలో కేటాయించారో తెలియజేయాలి. ఈ ప్రాంతంలో మన ప్రభుత్వం ఏ పథకాన్ని ప్రవేశపెట్టినా పూర్తిస్థాయిలో అందించలేకపోతున్నది. ఇళ్లు కేటాయించినా ఆ ప్రాంతంలో రహదారి సౌకర్యం బాగా లేకపోవడంతో ఇళ్ల నిర్మాణం కూడా ఇబ్బందిగా ఉంది. పూర్తిస్థాయిలో అత్యంత వెనుకబడిన పివిటిజిల విషయంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ వహించవలసిందిగా మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ నక్కా ఆనందబాబు (వేమూరు): అధ్యక్షా, పివిటిజిలకు సంబంధించి 2013–14లో సిసి రోడ్లు, కాలువలు, భవనాలు, మంచినీటి పథకాలు, విద్యుద్ధీకరణకు కార్పస్ ఫండ్ నుంచి రూ.17.50కోట్లు విడుదలచేశాం. అదే విధంగా ఈ పథకం కింద రూ.66.48 కోట్లు పాత మిగులు నిధులతో కలిపి ఐటీడీయేలకు విడుదల చేయడం జరిగింది. తద్వారా 195 గ్రామాలలో 51,360 మంది పివిటిజిలకు లబ్ది చేకూరింది. అదే విధంగా 2014–15లో కేంద్ర ప్రభుత్వం నుంచి రూ.20కోట్లు విడుదల కాగా 88,971 మంది పివిటిజిలకు లబ్ధి కొరకై ప్రత్యేకంగా పౌష్టికాహారం, పెరటి కోళ్ల పెంపకం,

పెరటి తోటల పెంపకం, పౌష్టికాహార కార్యక్రమాలు, జీవనోపాధి కార్యక్రమాలు, అత్యవసరమైన ఆరోగ్య అవసరాలకోసం కార్పస్ ఫండ్ కింద ఖర్చు పెట్టాం. 2015–16కు సంబంధించి కేంద్ర ప్రభుత్వం రూ.32.40కోట్లు విడుదల చేస్తే ఇందులో మైక్రో ప్రాజెక్ట్ సోషియో పథకాల కింద బడి మానివేసిన పిల్లలను బడికి పంపించడంకోసం, వారి తల్లిదండ్రులకు ఆర్థిక సహాయం, గ్రామాల అభివృద్ధి, పోస్ట్‌మెట్రిక్ ఉపకారవేతనాల నిమిత్తం చెల్లించడం జరిగింది. ఇందులో రూ.36.10కోట్లు ఐటీడీయే ద్వారా పివిటిజీలో 21,033 మంది లబ్ధిదారులకు విడుదల చేసి ఖర్చు చేయడం జరిగింది. 2016–17లో ఆర్థిక సంవత్సరంలో కేంద్ర ప్రభుత్వం రూ.51 కోట్లు ముఖ్యంగా బడి ఈడు పిల్లలకు, వారి తల్లిదండ్రులకు ఆర్థిక సహాయం నిమిత్తం సోషియో పథకాలు, భవనాలు, బడికి వెళుతున్న పిల్లలను ప్రోత్సహించడంకోసం పోస్ట్ మెట్రిక్, ప్రొఫెషనల్ కోర్సులు చదువుతున్న విద్యార్థులకోసం ఖర్చు పెట్టడం జరిగింది. ఈ విధంగా పివిటిజీలు మారుమూల ప్రాంతాలలో ఉంటున్నందున వారి పిల్లలు బడి మానివేస్తున్నందున వారి తల్లిదండ్రులకు ఆర్థిక సహాయం అందించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు తీసుకుంటున్నది. గౌరవ సభ్యులు మొడియం శ్రీనివాసరావు, రమణమూర్తి గారు అడిగినట్లుగా అన్‌కనెక్టెడ్ హ్యాబిటేషన్స్ ఏమైనా ఉంటే వాటిని కూడా పంచాయతీరాజ్ శాఖమంత్రి లోకేశ్ గారి నాయకత్వంలో పంచాయతీరాజ్ శాఖకు పిఎస్‌పి మ్యాచింగ్ గ్రాంటుగా తీసుకొని 2,871 కి.మీ. మార్చి లోపు పూర్తిచేయబోతున్నాం. రూ.863.34 కోట్లు ఖర్చు పెట్టి రోడ్ల నిర్మాణం చేపట్టబోతున్నాం. అదే విధంగా తాగునీటి పథకాలు సుమారు 1037 పనులకు రూ.156 కోట్లు ఖర్చుచేసే విధంగా ఈ సంవత్సరం చివరకు అంటే 31.12.2017 నాటికి పూర్తి చేయబోతున్నాం.

ప్రశ్న నెం.3244 (69) **లైన్‌మెన్, వైర్‌మెన్‌ల కొరత**

సర్వశ్రీ
వేటుకూరి వెంకట శివరామరాజు,
జి.వి. ఆంజనేయులు – ఎం.ఎల్.ఏ.లు.

గౌరవనీయులైన ఇంధన శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) గ్రామాలలో తగినంత మంది లైన్‌మెన్‌లు మరియు వైర్‌మెన్‌లు లేని విషయం వాస్తవమేనా; కొరత ఉన్న గ్రామాల సంఖ్య ఎంత ;

ఆ) అయితే, కొరత ఉన్న లైన్‌మెన్‌లు మరియు వైర్‌మెన్‌లను ఎప్పటిలోగా భర్తీ చేయడమవుతుంది;

ఇ) పూర్తి మేరకు రెగ్యులర్ నియామకాలను చేపట్టడానికి ముందు ఏవేని తాత్కాలిక నియామకాలను చేపట్టడమవుతుందా?

గౌ.ఇంధన శాఖ మంత్రి (శ్రీ కె. కళా వెంకటరావు) గారి సమాధానం

అ) రాష్ట్రంలో 3551 జూనిర్ లైన్‌మెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

ఆ) ప్రస్తావనలోని విషయం ప్రభుత్వ క్రియాశీలక పరిశీలనలో ఉంది.

ఇ) జూనియర్ లైన్‌మెన్ ఖాళీ పోస్టులను భర్తీ చేసేంతవరకు వివిధ కార్యకలాపాల ఔట్ సోర్సింగ్ ద్వారా ఆవశ్యకత మేరకు డిస్కమ్‌లు తాత్కాలిక ఏర్పాట్లను చేపడుతున్నాయి.

శ్రీ వి.శివరామరాజు (ఉండి)ః అధ్యక్షా, ధన్యవాదాలు. గ్రామాలలో లైన్‌మెన్ల కొరత ఉండడంవలన వినియోగదారులకు కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి. తాత్కాలికంగా అయినా లైన్లమెన్లను భర్తీచేసి ఆ ఇబ్బందిని తీర్చమని కోరతున్నాను. ఈరోజు పవర్ విషయంలో మా నియోజకవర్గంలో మూడు ఫేజులు 24 గంటలు పవర్ ఇచ్చినందుకు ఉండి నియోజకవర్గ ప్రజలందరి తరఫున ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఉండి నియోజకవర్గంలో మేం అడిగిన వెంటనే ఆక్వా రంగాన్ని ప్రోత్సహించేందుకు 24 గంటలూ కరెంట్ ఇవ్వడంవలన ఆక్వా రంగంలో 5000 పైచిలుకు వినియోగదారులున్నారు. మరో 950 వినియోగదారులకు కరెంట్ కావలసి ఉంది. అలాగే ఉండి నియోజకవర్గంలో 87,974 మంది వినియోగదారులున్నారు. ట్రాన్స్‌ఫార్మర్లు 3105 ఉన్నాయి. దానికి తోడు ఇంకా గ్రామాలలో 450 ట్రాన్స్‌ఫార్మర్ల అవసరం ఉంది. ఆక్వా కల్చర్‌కు 950 ట్రాన్స్‌ఫార్మర్ల అవసరం ఉంది. గ్రామాలలో 28 మంది లైన్‌మెన్ల అవసరముంది. డెల్టా ప్రాంతం కావడంతో మా నియోజకవర్గంలో 92వేల ఎకరాల ఆయకట్టు ఉంది. అందులో 40వేల ఎకరాలలో ఆక్వా కల్చర్ ఉంది. అందువలన ఎక్కువై లైన్లు ఉండడంతో ఎక్కడైనా ఒక చిన్న ఇబ్బంది వస్తే అంటే బాగా గాలి వీచినపుడు మా ప్రాంతంలో కొబ్బరి చెట్లు ఎక్కువగా ఉండడంతో అవి పడిపోయి కరెంట్ పోతుంది. లైన్‌మెన్ ఎక్కడో దూరంగా ఉండడంతో పది నిమిషాలు కరెంట్ పోయినా ఆక్వా రంగంలో చాలా ఇబ్బంది ఉంటుంది. లైన్‌మెన్ల పూర్తిస్థాయిలో ఉంటే ఎక్కడైనా సమస్య వస్తే వెంటనే పరిష్కరించడానికి అవకాశముంటుంది. మా నియోజకవర్గంలో లాంగ్ స్పాన్స్, లూజ్ స్పాన్స్ ఎక్కువగా ఉన్నాయి. అందులోనూ మా ప్రాంతం సెలెనిటీ జోన్ కాబట్టి కండక్టర్ ఎక్కువగా పాడవుతుంది. సబ్‌స్టేషన్లు ఎక్కువగా పెట్టి సమస్యను పరిష్కరించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.కళా వెంకటరావు (ఎచ్చెర్ల) ః అధ్యక్షా, శివరామరాజుగారు ట్రాన్స్‌ఫార్మర్ల గురించి, ఆక్వా రైతుల గురించి చాలా విషయాలు చెప్పారు. కోస్తా తీరంలో ఆక్వా సాగు ఎక్కువగా జరుగుతున్నందున మన రాష్ట్రంలో దాదాపు 42వేల కోట్ల రూపాయలు జిడిపిలో కలుస్తుంది. దీనితోబాటు టారిఫ్‌ను కూడా రూ.3.75 పైసలకు తగ్గించి ఇవ్వడం జరుగుతున్నది. అందువలన ఇంకా చాలా ఎక్కువ మంది రైతులు ఆక్వా సాగులోకి వస్తున్నందున ప్రభుత్వం కూడా ఇంకా ప్రోత్సహిస్తున్నది. అందువలన అవసరాన్ని గుర్తించి శాశ్వత ఉద్యోగులను తీసుకునేంతవరకు టెంపరరీగా పొరుగుసేవల విధానంలో లైన్‌మెన్లను తీసుకోవడంతో స్థానికులకు ఉద్యోగాలు వస్తున్నాయి. మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరవాత 2014లో 2000 మంది లైన్‌మెన్లను నియమించడం జరిగింది. ప్రతి సంవత్సరం రిటైర్ అవుతుంటారు

కాబట్టి రెగ్యులర్ ఖాళీలు కూడా ఏర్పడుతున్నాయి. వాటన్నింటినీ త్వరితగతిన పూర్తిచేయడానికి ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నది.

మిస్టర్ స్పీకర్: మంత్రిగారూ, రాష్ట్రంలో లైన్‌మెన్ల కొరత చాలా ఉంది. దానితో శాఖతో సంబంధం లేనివాళ్లు ముఖ్యంగా లైన్ పోయినపుడు గ్రామస్తులు స్తంభాలు ఎక్కడంతో షాక్ తగిలి చాలామంది చనిపోతున్నారు. పొరుగుసేవల విధానంలో అయినా లైన్‌మెన్లను భర్తీ చేయాల్సిన అవసరముంది.

ప్రశ్న నం.3412 మినిస్టర్ ఫర్ రోడ్లు, భవనాల శాఖ మంత్రి .....

ప్రశ్న నం.3412 (70) **సుళ్లూరుపేట, ఇరకలదీవికి రోడ్ కం బ్రిడ్జి**

శ్రీ సంజీవయ్య కిలివేటి –ఎమ్మెల్యే

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రిగారు దయచేసి ఈ కింది సమాచారం తెలియజేస్తారా;

అ) సూళ్లూరుపేట నియోజకవర్గంలోని ఇరకలదీవికి సరైన రోడ్లు మరియు రవాణా సదుపాయాలు లేనందున అక్కడ నివసిస్తున్న ప్రజలు అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారన్న విషయం వాస్తవమేనా;

ఆ) అయితే, ఇరకలదీవికి ఒక రోడ్డు–కం–వంతెనను నిర్మించాలనే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా; ఎప్పటిలోగా నిర్మించడమవుతుంది?

గౌరవనీయులైన రోడ్లు, భవనాల శాఖ మంత్రి (శ్రీసిహెచ్.అయ్యన్నపాత్రుడు) గారి సమాధానం

అ) అవునండీ.

ఆ) లేదండీ.

స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.184(70-ఎ)

శ్రీ రామకృష్ణబాబు వెలగపూడి –ఎం.ఎల్.ఏ.,

గౌరవనీయులైన పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) ప్రభుత్వం కేటాయించిన ఇళ్ల స్థలాలలో నిర్మించే గృహాలకు బి.పి.ఎస్.ను అమలుచేసే ప్రతిపాదన ఏదైనా ప్రభుత్వం వద్ద ఉన్నదా;

ఆ) అయితే, ఆ వివరాలు ఏమిటి;

ఇ) ఈ విషయంలో ప్రభుత్వం తీసుకున్న చర్యలేమిటి?

పురపాలక పరిపాలన, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి (డా.పి. నారాయణ):

అ) లేదండీ.

ఆ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నం కాదు.

10.40 AM

శ్రీ వెలగపూడి రామకృష్ణ బాబు (విశాఖపట్నం తూర్పు): అధ్యక్షా, భారతదేశంలో ఎక్కడా లేని విధంగా విశాఖ నగరంలో వంద గజాలలోపు ప్రభుత్వ భూముల్లో నివసించే పేదవారు సుమారు 53,000 మందికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతుల మీదుగా పట్టాలివ్వడం జరిగింది. వారికి పట్టాలిచ్చి, వారికి ఆస్తి హక్కు కల్పించి వారి జీవితానికి ఒక భరోసా కల్పించడం జరిగింది. అదేరకంగా గాజువాక భూసమస్య కూడా పరిష్కారం చేసి సుమారు 10,000 మందికి పట్టాలివ్వడం జరిగింది. మధ్యతరగతి వారిలో కూడా ప్రభుత్వ భూముల్లో నివసించే వారికి 500 గజాలలోపు రెగ్యులరైజ్ చేయడం కోసం జి.ఒ.నెం. 388 ఇచ్చి అవి కూడా 25,000 దరఖాస్తులు సర్వే చేసి తయారుగా ఉన్నాయి. వీటన్నింటికీ సమస్య ఏమిటంటే వీరందరూ బ్యాంకులో రుణాల కొరకు అప్లై చేసుకుంటే బిల్డింగు ప్లాను లేనందున బ్యాంకు నుంచి రుణం రాక అనేక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతోంది. సుమారుగా 85,000 నుంచి 90,000 మందికి పట్టాలు ఇవ్వడం జరిగింది. వీరందరికీ ప్రత్యేకంగా బి.పి.ఎస్. స్కీము తీసుకుని వచ్చి వారికి బిల్డింగు ప్లాన్స్ రెగ్యులరైజ్ చేసినట్లైతే వాళ్లకు బ్యాంకుల నుంచి రుణాలు కూడా రావడం జరుగుతుంది. పట్టాలిచ్చిన వారికి ప్రత్యేకంగా విశాఖ నగరంలో బి.పి.ఎస్. స్కీము అమలు చేయవలసిందిగా మంత్రి గారిని మీద్వారా కోరుతున్నాను. గతంలో బి.పి.ఎస్.స్కీము పెట్టడం జరిగింది. కానీ ఆ బి.పి.ఎస్.స్కీము సమయం అయిపోయిన తరువాత సర్వే చేయడం మొదలు పెట్టేవారు. అందువలన ప్రజలు త్వరితగతిన దరఖాస్తు చేసేవారు కాదు. బి.పి.ఎస్.స్కీము అమలు చేసినట్లైతే వచ్చిన దరఖాస్తులు వచ్చినట్లు ప్రైవేటు సర్వేయర్లను పెట్టి ఆ దరఖాస్తులు త్వరితగతిన పూర్తి చేసినట్లైతే ప్రజలందరూ బి.పి.ఎస్.స్కీమును ఉపయోగించుకుంటారని ఎట్టి పరిస్థితుల్లోనూ బి.పి.ఎస్. స్కీమును విశాఖ నగరంలో అమలు చేయవలసిందిగా మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ పల్లా శ్రీనివాసరావు (గాజువాక)ః ధన్యవాదాలు అధ్యక్ష. బి.పి.ఎస్. మీద మాట్లాడేందుకు అవకాశం కల్పించినందుకు మీకు మరొకసారి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. ఈరోజు సుమారు లక్ష పట్టాలను 296 కింద, 301 కింద ఇవ్వడం జరిగింది. పట్టాలు ఇచ్చారు గానీ రుణాలు తీసుకోవాలంటే ప్లాన్ ఉండాలి. ఎందుకంటే రాష్ట్రస్థాయి జి.ఒ.కు గానీ, గాజువాకకు సంబంధించిన జి.ఒ.కు గానీ మనం పట్టాలిచ్చినప్పుడు ఆ పట్టాలకు లోను రావాలంటే ప్లాన్ లింక్ అయి ఉండాలి. లేకపోతే రుణం వచ్చే అవకాశం లేదు. చాలా మంది లెఫ్ట్ పార్టీలు గానీ, ఇతరులు గానీ పట్టాలిచ్చారు గానీ ఈ పట్టాల వలన ఉపయోగం లేదని గొడవ చేస్తున్నారు. మా గాజువాకలో ఒక విచిత్రమైన పరిస్థితి ఉంది. దాదాపుగా 2001 నుంచి మనకు ప్లాన్ అప్రూవల్స్ లేవు. కాకపోతే కౌన్సిల్ రిజల్యూషన్ పాస్ చేసి వీళ్లకు ప్లాన్ అప్రూవల్ చేయమని ఇచ్చారు. కానీ ప్లాన్ అప్రూవల్ చేయలేదు గానీ కన్‌స్ట్రక్షన్‌కు అనుమతించారు. కాబట్టి భారీ నిర్మాణాలు జరిగాయి కానీ వారికి ప్లాన్ రిలీజ్ చేయలేదు. డబ్బులు కట్టించుకున్నారు. మీద్వారా నేను సంబంధిత మంత్రి గారికి చెప్పేదేమంటే బి.పి.ఎస్. ఓపెన్ చేస్తే మనం ఇచ్చిన పట్టాలకు ప్లాన్ లింకవుతుంది. రుణాలు తీసుకోవచ్చు. భవిష్యత్తులో ఏమైనా రిపేర్లు ఉన్నా చేసుకోవచ్చు. ఎకనమిక్ యాక్టివిటీ జరగడానికి అవకాశం ఉంటుంది. కాబట్టి నేను మీద్వారా మంత్రి గారిని రిక్వెస్ట్ చేస్తున్నాను. మరో విషయం ఏమిటంటే మనం పట్టాలు వేటికైతే ఇచ్చామో అవన్నీ regularization of structural encroachment అన్నాం. అంటే అప్పటికే స్ట్రక్చర్ ఉన్న వాటికి మనం పట్టాలిచ్చాం. కనుక బి.పి.ఎస్. ఓపెన్ చేయాలని కోరుతున్నాను. పట్టాలిచ్చినప్పటికీ ఆన్‌లైను ఇంత వరకూ ఓపెన్ చేయలేదు. అందువలన పట్టాలిచ్చి ఉపయోగం లేదనే ఆలోచన ప్రజల్లో ఉంది. కాబట్టి దయచేసి బి.పి.ఎస్.స్కీము ఓపెన్ చేస్తే ఆర్థికపరంగా కూడా ప్రభుత్వం లాభపడటానికి ఆస్కారం ఉంటుంది.

డా.పి.నారాయణః అధ్యక్షా, ఈ రాష్ట్రంలో 2015, ఏప్రిల్ 6వ తేదీన బి.పి.ఎస్. స్కీమును వర్తింప చేయడం జరిగింది. Section 218-A ప్రకారం A.P.Municipalities Act, Section 46-A ప్రకారం A.P.Urban Development Act, Section 108 ప్రకారం C.R.D.Act వీటన్నింటికీ బి.పి.ఎస్.స్కీము ఇచ్చాము. దీని కొరకు మొత్తం 74,745 మంది అప్లై చేశారు. 57,897 మందికి పూర్తి చేయడం జరిగింది. అంటే దాదాపుగా 78 శాతం పూర్తి చేశాం. మిగతా వాళ్లు రావడం లేదు. వాళ్లకు కూడా వీలైనంత తొందరలో పూర్తి చేసేందుకు డిసెంబరు, 31 వ తేదీ వరకు సమయమిచ్చాం. అయితే సభ్యులు అడిగింది, ఈ మధ్య ప్రభుత్వం 500 చదరపు గజాల వరకు రెగ్యులరైజ్ చేయడం జరిగింది. వాళ్లు అప్పటికే ఇళ్లు కట్టుకుని ఉన్నారు. దానికి బి.పి.ఎస్. స్కీము అడుగుతున్నారు. అయితే హైకోర్టు ఈ బి.పి.ఎస్. స్కీముకు అనుమతి ఇవ్వకుండా ఒక్కసారి మాత్రమే అనుమతి ఇవ్వడం జరిగింది. దాని గురించి ఈరోజు అధికారులతో మాట్లాడాం. ఎ.జి.తో మాట్లాడి కచ్చితంగా పరిశీలించడం జరుగుతుంది.

MR.SPEAKER: S.NQ No.193 Minister for Irrigation.

నియమం 51 స్వల్ప వ్యవధి ప్రశ్న నెం.193(70–B)

శ్రీ ముప్పిడి వెంకటేశ్వరరావు –ఎం.ఎల్.ఏ,

గౌరవనీయులైన జల వనరుల నిర్వహణ శాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

అ) తాడిపూడి ఎత్తిపోతల సాగునీటి పథకం పురోగతి వివరాలేమిటి;

ఆ) ఇప్పటివరకు ఖర్చు చేసిన మొత్తం ఎంత;

ఇ) ఎప్పటిలోగా పథకాన్ని పూర్తి చేయడమవుతుంది?

జల వనరుల నిర్వహణ శాఖ మంత్రి (శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు):

అ) I & II ప్రధాన పంప్ హౌస్ లను పూర్తి చేసి, ప్రారంభించడమయింది. ప్రధాన కాలువ త్రవ్వకం పూర్తి అయింది. 5 సబ్ లిఫ్టులలో 3 సబ్ లిఫ్టులు పూర్తి అయ్యాయి. మిగిలిన పనులు పురోగతిలో ఉన్నాయి. ఇప్పటి వరకు దాదాపు 86 శాతం పని పూర్తి అయింది. భౌతిక పరమైన పురోగతి క్రింది విధంగా ఉంది.

వరుస సంఖ్య	వివరాలు	యూనిట్	మొత్తం పరిమాణం	సంచిత పరిమాణం/ఇప్పటి వరకు పూర్తి అయినది	మొత్తం పరిమాణానికి సంబంధించి జరిగిన పని శాతం
	మట్టిపని				
1	ప్రధాన కాలువలు	లక్ష క్యూబిక్ మీటర్లు	111.67	111.562	99.9 శాతం
	పిల్ల కాలువలు	లక్ష క్యూబిక్ మీటర్లు	57.28	42.824	74.76 శాతం
2	కాంక్రీటు				
	కాంక్రీటు నిర్మాణాలు	లక్ష క్యూబిక్ మీటర్లు	2.498	2.20355	88.21 శాతం
3	నిర్మాణాలు				
	ప్రధాన కాలువలు	సంఖ్యలు	154	141	91.56 శాతం
	పిల్ల కాలువలు	సంఖ్యలు	1599	1301	81.36 శాతం

ఆ) ప్రారంభం నుండి 2017, అక్టోబరు చివరి వరకు భూ సేకరణతో సహా ఖర్చు చేసిన వ్యయం రూ. 537.37 కోట్లు.

ఇ) తాడిపూడి ఎత్తిపోతల సాగునీటి పథకాన్ని 2018 జూన్ నాటికి పూర్తి చేయాలని కార్యక్రమం రూపొందించడమయింది.

శ్రీ ముప్పిడి వెంకటేశ్వరరావు (గోపాలపురం): అధ్యక్షా, తాడిపూడి లిఫ్టు ఇరిగేషన్ అనేది పశ్చిమ గోదావరి జిల్లాలో ఉన్నటు వంటి ముఖ్యమైన ఎత్తిపోతల పథకం. ఇది తెలుగుదేశం ప్రభుత్వ హయాంలోనే 2003లో అప్పుడున్న రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు చంద్రబాబునాయుడుగారు మొదటిసారిగా దీనికి ఫౌండేషన్ వేయడం జరిగింది. ఇది పూర్తిగా మెట్ట ప్రాంతానికి పనికి వచ్చే విధంగా ఆనాడు దీనిని ప్రారంభించడం జరిగింది. వాస్తవానికి 2,06,000 ఎకరాలకు నీళ్లివ్వాలనే లక్ష్యంతో ఆనాడు దీనిని ప్రారంభించడం జరిగింది. 14 మండలాలకు సంబంధించి, 135 గ్రామాలకు సంబంధించిన ప్రాంతాలకు నీళ్లివ్వాలని చేయడం జరిగింది. ఎందుకంటే ఇది పూర్తిగా మెట్ట ప్రాంతం. కాబట్టి బోర్ల మీద మాత్రమే వ్యవసాయం చేసే పరిస్థితి ఉంటుంది. ఎక్కడా కూడా వర్షపు నీరు లేక, బోర్ల ద్వారా మాత్రమే ఉంటుంది. ఇక్కడ బోరు వేయాలంటే ఐదారు వందల నుంచి వెయ్యి అడుగుల వరకు తవ్వితే గానీ బోర్లు పడని పరిస్థితి. ఆ పరిస్థితుల్లో ఆనాటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో అప్పుడున్న ముఖ్యమంత్రి చంద్రబాబు గారి నాయకత్వంలో ప్రారంభించడం జరిగింది. ఆరోజుల్లో ఈ ప్రాజెక్టు కొరకు కేటాయించింది రూ.467 కోట్లు. కానీ తరువాత 2004 నుంచి 2014 వరకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ఎవరైతే ఉన్నారో వాళ్లు దీనిని పూర్తిగా నిర్లక్ష్యం చేయడం జరిగింది.

MR.SPEAKER: Please put your question.

శ్రీ ముప్పిడి వెంకటేశ్వరరావు: ల్యాండ్ ఎక్విజిషన్ పూర్తి కాలేదు. కాలువలు సగం తవ్వి విడిచిపెడితే ఒక గ్రామం నుంచి మరొక గ్రామానికి వెళ్లేందుకు చాలా ఇబ్బంది ఉన్న పరిస్థితి. బ్రిడ్జిల నిర్మాణం ఎక్కడా చేయలేదు. దేవరపల్లి నుంచి లక్ష్మీపురం వెళ్లే గ్రామానికి కాలువ తవ్వి ఊరుకున్నారు. దాంట్లో బ్రిడ్జి నిర్మాణం చేయలేకపోవడం వలన ప్రజలు ఆ గ్రామానికి వెళ్లాలంటే చాలా ఇబ్బంది పడుతున్న పరిస్థితి ఉంది. దీనికి 5 సబ్‌లిఫ్టులున్నాయి. ఇన్ని సంవత్సరాలైనా అవి ఇంత వరకూ పూర్తి కాలేదు. దానికితోడు ఆరోజు రైతుల దగ్గరి నుంచి చాలా తక్కువ ధరకు పొలాలు తీసుకోవడం జరిగింది. కానీ ఎక్కడా కాలువలు గానీ, దానికి సంబంధించిన పిల్ల కాలువలు గానీ పూర్తి చేయని కారణంగా మాకు ప్రతీ సంవత్సరం జూన్ నుంచి నవంబరు వరకూ నీరిస్తారు, కానీ కాలువలు పూర్తి కానందున దీనిమీద ఆధారపడిన రైతుల భూమికి నీరందక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారు. కాబట్టి సాధ్యమైనంత తొందరగా ఈ లిఫ్టుని పూర్తి చేస్తే పశ్చిమ గోదావరి జిల్లాలో ఉన్న మెట్ట ప్రాంతంలోని రైతులందరూ

ఎంతో ఊరట చెందుతారు. కాబట్టి దీనిని తొందరగా పూర్తి చేయాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావుః అధ్యక్షా, ల్యాండ్ ఎక్విజిషన్ కూడా 5248 ఎకరాలకు గాను 5238 ఎకరాలు అంటే 99.8 శాతం సేకరించడం జరిగింది. గౌరవ సభ్యులు చెప్పిన రెండు సబ్‌లిఫ్టులు కూడా చేయడం జరుగుతుంది. ఈ సీజనులో 1,61,544 ఎకరాలకు నీళ్లిచ్చాం. గౌరవ సభ్యులు చెప్పినట్లు 1599 స్ట్రక్చర్‌లో 1300 స్ట్రక్చర్‌లు పూర్తయ్యాయి. డిస్ట్రిబ్యూటర్లు కూడా 31 కి గాను 29 పూర్తయ్యాయి. ఏదేమైనప్పటికీ మీద్వారా రాష్ట్ర ప్రజలకు కూడా తెలియచేస్తున్నాను. తాడిపూడి కావచ్చు, పుష్కరం కావచ్చు ప్రారంభించి పది సంవత్సరాలయ్యాయి. దశాబ్ద కాలం పుష్కరాలయ్యాయి.

10.50 AM

ఇవాళ అదే తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో 2014లో ప్రారంభమైన పట్టిసీమ ఎత్తిపోతల పథకం అయిదున్నర నెలల్లో నీళ్లిచ్చి సంవత్సరం తిరక్కుండా పూర్తి చేశాము. అట్లాగే ఇప్పుడు పురుషోత్తపట్నం కూడా రెండో దశ లిఫ్ట్ ద్వారా ఏలేరు రిజర్వాయర్‌కి నీళ్లు తీసుకెళతాము. ఇవి, 2004 కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో దశాబ్ద కాలం ఎక్స్‌టెన్షన్ ఆఫ్ టైమ్ గానీ, రివైజ్డ్ ఎస్టిమేషన్స్ మీద రివైజ్డ్ ఎస్టిమేషన్స్ గానీ, వీటన్నింటి మీద చర్చ జరగాల్సిన అవసరం ఉంది. ఏదేమైనప్పటికీ గౌరవ సభ్యులు చెప్పినట్లు ఈ స్కీముని ఎట్టి పరిస్థితుల్లో ఈ సీజన్ 2018కి పూర్తి స్థాయిలో పూర్తి చేయడం జరుగుతుంది.

MR.SPEAKER: Now let us take up the matter posted under Calling Attention under Rule-74 regarding "Problems of Nursery Units in East Godavari District." Statement by the Minister for Energy will make a Statement.

శ్రీ కిమిడి కళా వెంకట్రావు ః అధ్యక్షా,

తూర్పు గోదావరి జిల్లాలో నర్సరీ యూనిట్ల సమస్యల గురించి ఆంధ్రప్రదేశ్ శాసనసభ నియమావళిలోని 74వ నియమం క్రింద శ్రీ జి. బుచ్చయ్యచౌదరి, ఎం.ఎల్.ఎ గారు ఇచ్చిన నోటీసు నెం.12కు గౌరవ ఇంధన శాఖ మంత్రిగారు చేయు వివరణ.

వివిధ కేటగిరీల వినియోగదారులకు విద్యుత్తు వినియోగ టారిఫ్ రేట్లను ప్రతి సంవత్సరం గౌరవ ఏపిఇఆర్‌సి నిర్ణయిస్తుంది. 2017-18 సంవత్సరానికి ఏపిఇఆర్‌సి టారిఫ్ ఉత్తరువు ప్రకారం గ్రామీణ హార్టీకల్చర్ నర్సరీలు, 25 హెచ్‌పి వరకు ఒక్కో యూనిట్‌కు రూ.3.70 చొప్పున ఇంధన ఛార్జీలను చెల్లించవలసియున్నది. నెలకు ఒక హెచ్‌పికి రూ.20/- ఫిక్స్‌డ్/డిమాండ్ ఛార్జ్‌ను చెల్లించాల్సి ఉంటుంది. 25 హెచ్‌పిలకు మించిన నర్సరీలకు ఒక్కో యూనిట్‌కు టారిఫ్ రూ.6.71గా ఉన్నది. నెలకు ఒక కిలో వాట్‌కు ఫిక్స్‌డ్ ఛార్జి రూ.75/-లు. ఒక్కో యూనిట్‌ను సరఫరా చేసేందుకు అయ్యే వ్యయం రూ. 5.54గా ఉన్నది. ఉద్యానవన నర్సరీలను రాయితీ కేటగిరీగా పరిగణించి సబ్సిడీ ఇవ్వడం జరుగుతున్నది.

2018-19 ఎఆర్ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలను సమర్పించేటపుడు గ్రామీణ ఉద్యానవన నర్సరీలకు మరింత టారిఫ్ తగ్గింపు విజ్ఞాపనను డిస్కంలు పరిశీలిస్తాయి.

వివిధ కేటగిరీల వినియోగదారులకు విద్యుత్తు వినియోగ టారిఫ్ రేట్లను ప్రతి సంవత్సరం గౌరవ ఏపీఇఆర్‌సీ నిర్ణయిస్తుంది. 2017–18 సంవత్సరానికి ఏపీఇఆర్‌సీ టారిఫ్ ఉత్తరువు ప్రకారం గ్రామీణ హార్టీకల్చర్ నర్సరీలు, 25 హెచ్‌పి వరకు ఒకోక్క యూనిట్‌కు రూ.3.70ల చొప్పున ఇంధన ఛార్జీలను చెల్లించవలసియున్నది. నెలకు ఒక హెచ్‌పికి రూ.20 ఫిక్స్‌డ్/డిమాండ్ ఛార్జీని చెల్లించాల్సి ఉంటుంది. 25 హెచ్‌పిలకు మించిన నర్సరీలకు ఒక్కో యూనిట్‌కు టారిఫ్ రూ.6.71 గా ఉన్నది. నెలకు ఒక కిలో వాట్‌కు ఫిక్స్‌డ్ ఛార్జీ రూ.75 ఒక్కో యూనిట్‌ను సరఫరా చేసేందుకు అయ్యే వ్యయం రూ.5.54గా ఉన్నది. ఉద్యానవన నర్సరీలను రాయితీ కేటగిరీగా పరిగణించి సబ్సిడీ ఇవ్వడం జరుగుతున్నది. 2018–19 ఏఆర్‌ఆర్ మరియు టారిఫ్ ప్రతిపాదనలను సమర్పించేటప్పుడు గ్రామీణ ఉద్యానవన నర్సరీలకు మరింత టారిఫ్ తగ్గింపు విజ్ఞాపనను డిస్కంలు పరిశీలిస్తాయి.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి (రాజమండ్రి గ్రామీణం)ః అధ్యక్షా, భారతదేశంలోనే ప్రఖ్యాతిగాంచిన నర్సరీలు మా నియోజకవర్గంలో కడియంలో ఉన్నాయి. ఆ నర్సరీలను తమరు కూడా

చూశారు. 4500 ఎకరాల విస్తీర్ణంలో ఈ నర్సరీలను పెంచుతున్నారు. దాదాపు భారతదేశంలోనే కాక విదేశాలకు కూడా ఇక్కడి నుంచి మొక్కలను ఎగుమతి చేస్తున్నారు. అయితే ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వాళ్లు పెట్టుబడి దార్లు exploit చేసుకుంటూ వెళుతున్నారు. ఇక్కడ స్మాల్ అండ్ మీడియం సైజ్ నర్సరీ యాజమాన్యాలు ఉన్నాయి. ఉత్తరాంధ్ర నుంచి వలస వచ్చి పని చేసే కార్మికులు గానీ, స్థానిక కార్మికులు గానీ మొత్తం ఒక 50 వేల మంది వరకు ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ దీని మీద జీవిస్తున్నారు. ఇక్కడ నర్సరీల విషయానికి వచ్చేసరికి ఈ యొక్క మండలంలోనే రెండు సబ్ స్టేషన్ల పరిధిలో 1262 పై చిలుకు సర్వీసులు ఉన్నాయి. దీంట్లో ముఖ్యంగా 3 హార్స్ పవర్, 5 హార్స్ పవర్ ఎక్కువగా వాడుతున్నారు. మిగతావి కొద్దిగానే ఉంటాయి. 10 హార్స్ పవర్, 7 హార్స్ పవర్‌వి ఒక అయిదారు ఉంటాయి. కానీ, 5 హార్స్ పవర్ లోపలే మ్యాగ్జిమమ్ ఉన్నాయి. ఇక్కడ ఒక 1500 మంది పై చిలుకు నర్సరీ యాజమాన్యాల వారు ఉంటే ఒక 10 మంది కొంచెం పెద్ద వాళ్లు ఉన్నారు. కానీ మిగిలిన వాళ్లందరు చిన్న చిన్న వాళ్లు కౌలుకు తీసుకుని చేసే వాళ్లు ఉన్నారు. ఇవాళ స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా పచ్చదనాన్ని పర్యవేక్షించడంలో మా నర్సరీలు మ్యాగ్జిమమ్ ఉపయోగపడుతున్నాయి. ఇక్కడ చూశారు, రాజధానిలో గానీ, విశాఖపట్నంలో గానీ, హుదుద్ తుపాను వచ్చినప్పుడు కూడా మ్యాగ్జిమమ్ నర్సరీ రంగంలో అద్భుతంగా ముందుకు వెళుతున్న ప్రాంతం మా ప్రాంతం. అయితే వాళ్ల పరిస్థితి ఎలా ఉందంటే, బ్యాంకు లోన్స్ ద్వారా నర్సరీలు నిలబడుతున్నాయి. దాదాపు రూ.400 కోట్లను స్థానిక బ్యాంకుల నుండి ఋణాలను తీసుకొని ఈ నర్సరీలు నడుస్తున్నాయి. లాభసాటిగా లేదు.

MR.SPEAKER: No details please.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి : వివరాలను చెప్పకపోతే ఎవరు వడ్డిస్తారు అధ్యక్షా...

మిస్టర్ స్పీకర్: వివరాలను మీరు కాదు మినిస్టర్ గారు చెబుతారు. Put your supplementary questions please.

శ్రీ గోరంట్ల బుచ్చయ్య చౌదరి: అధ్యక్షా, నర్సరీల పరిస్థితి ఏ విధంగా ఉందంటే, లోపల చినిగిన బనియన్ పైన తెల్లచొక్క ఉన్నట్లు ఉంది. మేము కోరేది ఒక్కటే, గత ప్రభుత్వం నర్సరీలకు ఉచిత విద్యుత్‌నిస్తామని 23.09.2008న ఒక జీఓను ఇచ్చారు. కానీ ఆ జీఓను ఇప్పటివరకు అమలు చేయలేదు. బాకీల పేరును చెబుతూ అత్యధిక రేట్లను పెట్టడం వలన వాళ్లు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ ఉద్యానవన నర్సరీలు నిలబడాలంటే, విద్యుత్ రంగంలో వారికి సబ్సిడీని ఇవ్వాల్సిన అవసరం ఉంది. నేను మంత్రి గారికి తెలియజేసేదేమంటే, 5 హార్స్ పవర్ మోటర్‌ను 7 అవర్స్ చొప్పున ఒక నెల తిరిగితే 750 యూనిట్లు కాలుతుంది. 750 యూనిట్లకు మీరు మీటరింగ్ పెట్టండి. అకౌంటబిలిటీ

ఉండాలంటే, ఇతరత్రా దానిని వాడుకోకుండా ఉండాలంటే మీటరింగ్ పెట్టండి. కానీ సరసమైన ధర ఉండే విధంగా చేయాలి. ఉచితంగా ఇస్తే చాలా సంతోషం, ఇవి నిలబడతాయి. 50 వేల మంది ఆధారపడి ఉన్నారు. లేదు ఒక రూపాయో, రూపాయన్నరకో ఫిక్స్ చేసినా కూడా ఒక కోటి, రెండు కోట్ల కంటే మీకు సబ్సిడీ భారం పడదు. మా దగ్గర నుండి విదేశాలకు, గల్ఫ్ ప్రాంతాలకు కూడా మొక్కలను ఎగుమతి చేస్తున్నారు. ఇతర రాష్ట్రాలతో పోటీపడాలంటే viable చేయాల్సిన అవసరం ఉంది. దీనిని సంరక్షించాల్సిన అవసరం ఉంది. దాని మీద మంత్రి గారిని నేను కోరేది ఒక్కటే, మీరు ఉచిత విద్యుత్‌ని ఇస్తారా? లేదు మీటరింగ్ పెట్టి చాలా తక్కువ ధరను నిర్ణయించి 5 హార్స్ పవర్‌కి నెలకొక వెయ్యి రూపాయల లోపల బిల్లు ఉండేలా చేస్తే ఈ కార్మికులు మరియు నర్సరీలు నిలబడతాయి. దాని మీద ఎలాంటి చర్యలను తీసుకుంటారో తెలియజేయాల్సిందిగా తమరి ద్వారా నేను మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కిమిడి కళా వెంకట్రావు (ఎచ్చెర్ల): అధ్యక్షా గతంలో నర్సరీలకు చాలా ప్రాముఖ్యత ఉందని సభ్యులు చెప్పే అంశాన్ని ప్రభుత్వం కూడా గుర్తించింది. సభ్యులతోబాటు, స్థానిక ఎంపీ, శాసనసభ్యులు కూడా వచ్చి ముఖ్యమంత్రి గారిని కలవడం జరిగింది. ముఖ్యమంత్రి గారు కూడా దీనికి స్పందించి, అక్కడ 50 వేల మంది కార్మికులు ఉన్నారని, వీళ్లు కూడా 5 హార్స్ పవర్ లోపల ఉండే వాళ్లు వేళ్ల మీద ఉన్నారు కాబట్టి వీళ్లను సానుభూతితో పరిశీలించాలనే నిర్ణయం ముఖ్యమంత్రి గారి మనస్సులో ఉంది కాబట్టి, వారి ఆదేశాల ప్రకారం ఈ 2018-19 ఏఆర్ మరియు టారీఫ్ ప్రతిపాదనలు ఇఆర్‌సీకి పంపించేటప్పుడు యూనిట్ రూపాయిన్నర చొప్పున ముఖ్యమంత్రి గారి ఆదేశాల ప్రకారం నిర్ణయిస్తే బాగుంటుందని, ఈ 2018-19 ఇఆర్‌సీకి పంపించేటప్పుడు ఏఆర్‌లో మేము తప్పకుండా పంపించి, రూపాయిన్నర లెక్క ఫిక్స్ చేయడానికి ముఖ్యమంత్రి గారి ఆదేశాలను మాకు ఇచ్చి ఉన్నారు కాబట్టి, మరి రూపాయిన్నర లెక్క మీటర్‌ని పెట్టి రూపాయన్నర లెక్క ఇవ్వమని ముఖ్యమంత్రి గారు ఆదేశించారు. దీనిని తప్పకుండా అమలు చేయడానికి మేము ప్రయత్నిస్తాం.

MR.SPEAKER: Now, under Rule-344, to raise the matter regarding "Double Digit Growth". The Finance Minister will make a Statement.

శ్రీ యనమల రామకృష్ణుడు : అధ్యక్షా,

రెండంకెల వృద్ధి (డిడిజి) పై శాసనసభ్యులు శ్రీ వై. సాంబశివరావు, శ్రీ ఎ. చాంద్ భాషా, శ్రీమతి కె. మృణాళిని 344వ నియమం క్రింద ఇచ్చిన నోటీసు నెం.62 పై ఆర్థిక & ప్రణాళిక, వాణిజ్య పన్నుల మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రిగారు చేయు వివరణ.

1. నిర్వచనం మరియు విధానం

రాష్ట్ర భౌగోళిక సరిహద్దుల లోపల నిర్ణీత కాలంలో రెండవసారి లెక్కింపు కాకుండా ఉత్పత్తి చేసి లెక్కించిన అన్ని వస్తువుల ఆర్థిక విలువ మరియు సేవలు యొక్క మొత్తాన్ని జి.ఎస్.డి.పిగా నిర్వచిస్తారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ నిర్వహణ మరియు ప్రజల యొక్క జీవన ప్రమాణాలను కొలవడానికి జి.ఎస్.డి.పి మరియు తలసరి ఆదాయం (పిసిఐ) అత్యంత ముఖ్యమైన స్థూల-ఆర్థిక సూచికలు.

సి.ఎస్.ఓ మరియు జాతీయ గణాంకాల యుఎన్ వ్యవస్థ (ఎస్.ఎన్.ఎ) క్రింద ప్రామాణీకరించిన నిర్దిష్ట విధాన రూపకల్పన మరియు మార్గదర్శకాల ప్రకారం జి.ఎస్.డి.పి సంకలనాన్ని ఖచ్చితంగా చేయడమయింది.

జివిఏ (జోడించిన స్థూల విలువ) = అవుట్ పుట్ మొత్తం విలువ – ఇన్ పుట్ విలువ (మధ్యంతర వినియోగం) ఒక్కో కార్యకలాపం/రంగానికి

జి.ఎస్.డి.పి = జోడించిన స్థూల విలువ (జివిఏ) + (ఉత్పత్తి పన్నులు – ఉత్పత్తి సబ్సిడీలు)

సి.ఎస్.ఓ నిర్దిష్టపరచిన మార్గదర్శకాల ప్రకారం, ఉప రంగం వారీగా జివిఏ సంకలనం కోసం 3 విధానాలను అనుసరించడమయింది.

ఉత్పత్తి మదింపు పద్ధతి:	వ్యవసాయం, పశు గణం, అడవులు, మత్స్య పరిశ్రమ, తయారీ రంగ, గనులు & గనుల త్రవ్వకం
ఆదాయ మదింపు పద్ధతి:	విద్యుత్తు, వర్తకం & హోటల్ మరియు రెస్టారెంట్, రవాణా, రియల్ ఎస్టేట్, ప్రభుత్వ పాలన, ఇతర సేవలు మరియు ప్రాంతీయ రంగాలు
వ్యయ మదింపు పద్ధతి:	నిర్మాణం

2. 2029 మరియు 2050 దార్శనికత

2022 నాటికి భారతదేశంలోని మూడు అగ్ర రాష్ట్రాలలో ఒకటిగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా పెట్టుకున్నది. 2029 నాటికి దేశంలో అభివృద్ధి చెందిన మరియు ఉత్తమ రాష్ట్రంగా తీర్చిదిద్ది సన్ రైజ్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ కు పునాది వేసి 2050 నాటికి ప్రపంచ పెట్టుబడికి గమ్యస్థానంగా ఉండాలన్నదే దార్శనికత.

ఈ దార్శనికతను సాధించడానికి రెండంకెల శీఘ్ర, సుస్థిర అభివృద్ధి అవసరమవుతాయి. కార్యక్రమ విధానం మరియు ప్రాజెక్టు ఇంటర్వెన్షన్ల మేళవింపు ద్వారా అందించిన రెండంకెల వృద్ధి సుస్థిర మరియు సమ్మిళిత అభివృద్ధిని కూడా సాధించడానికి సాధనంగా ఉంటుంది.

3. ఇప్పటి వరకు తీసుకున్న చర్యలు

ఈ సందర్భంలో రెండంకెల సమ్మిళిత వృద్ధి సాధించడానికి అనగా, ప్రభుత్వం చేపట్టిన 7 మిషన్లు, 5 గ్రిడ్లు మరియు 5 ప్రచార రీతులలో మిషన్ ఆధారిత అభివృద్ధిని సాధించడానికి, 2014-15 నుండి ప్రభుత్వం పలుచర్యలను ప్రారంభించింది. ఇది సమగ్ర పర్యవేక్షణ వ్యవస్థకు ప్రాతిపదికగా ఉంటుంది.

ఈ లక్ష్యాలను సాధించడానికి, రాష్ట్ర ప్రభుత్వం ఐదు ఇతివృత్తాలతో కూడిన చారిత్రక పర్యవేక్షణ వ్యూహాన్ని రూపొందించింది. ఇవి జోడించిన స్థూల విలువ (జివిఏ), 17 సుస్థిర అభివృద్ధి లక్ష్యాలు (ఎస్.డి.జి) సమాజ వికాసం (ఎస్.వి) - 10 హామీలు, కుటుంబ వికాసం (కెవి) - 15 హామీలు మరియు కీలక అభివృద్ధి సూచికలు.

అత్యున్నత స్థాయిలోని అన్ని శాఖలలోని కీలక సూచికలన్నింటి యొక్క ముమ్మర, నియతకాలిక పర్యవేక్షణ, రియల్ టైం పర్యవేక్షణ వ్యవస్థ (ఆర్.ఓ.ఎం.ఎస్)ను ప్రారంభించారు. ఈ వ్యవస్థను ముఖ్యమంత్రిగారి కోర్ డ్యాష్ బోర్డుకు అనుసంధానం చేయబడుతుంది.

ప్రతి శాఖలోని వృద్ధి చోధకాలను తగురీతిగా గుర్తిస్తూ బడ్జెట్ మద్దతుతో జోడించి మిషన్ నమూనాతో లక్షిత వృద్ధి విధానం రాష్ట్రంలో రెండంకెల సమ్మిళిత వృద్ధిని సాధించింది.

అందుబాటులో ఉన్న ఫలాలను త్వరితగతిన అందిపుచ్చుకోవడానికి మరియు ప్రగతిశీల రాష్ట్రాల వృద్ధి వ్యూహాన్ని పరిశీలించి/అమలుచేయడానికి కూడా జిల్లాల వారీగా సామర్థ్య రంగాలు మరియు వనరుల లభ్యతను అధ్యయనం చేయడమయింది.

సంబంధిత విభాగాల మధ్య పటిష్టమైన సమన్వయం మరియు సహకారం కోసం, కార్యదర్శులు, హెచ్.ఓ.డిలు, జిల్లా కలెక్టర్లతో ముఖ్యమంత్రిగారు దృష్టిసారించిన నియతకాలిక/త్రైమాసిక సమీక్ష దోహదపడుతోంది. ఏమైనా సమస్యలు ఉంటే ముఖ్యమంత్రిగారి ఆవశ్యక మద్దతుతో సకాల జోక్యం వల్ల రాష్ట్రం రెండు వరుస సంవత్సరాలలో 10 అంతకన్నా ఎక్కువ శాతం చొప్పున జివిఏ రెండంకెల వృద్ధిని రాష్ట్రం సాధించింది.

సూక్ష్మ స్థాయిలో పటిష్టమైన సమీక్ష మరియు పర్యవేక్షణ కోసం, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను రాష్ట్ర స్థాయిలో విశ్లేషించడమయింది. జిల్లా దేశీయ ఉత్పత్తిని (డిడిపి) రూపొందించి, ఆయా ప్రాంతాలలో ప్రణాళికలు మరియు వ్యూహాలను రూపొందించి వివిధ ఉప రంగాల వారీగా అంతరాలను పూరించడానికి నియోజకవర్గ దేశీయ ఉత్పత్తి (సిడిపి) మరియు మండల దేశీయ ఉత్పత్తి (ఎండిపి) సుస్థిర నమూనాలో రెండంకెల వృద్ధిని సాధించే లక్ష్యానికి ఇది ఉపయుక్తంగా ఉంది.

4. స్థిరమైన ధరలలో (2011-12) గత మూడు సంవత్సరాలుగా జి.ఎస్.డి.పి/జివిఏ యొక్క పనితీరు.

	ఆంధ్రప్రదేశ్				ఇండియా	
రంగం	2014-15 (ఎస్.ఆర్.ఇ)	2015-16 (ఎఫ్.ఆర్.ఇ)	2016-17 (ఎ.ఇ)	3 సంవత్సరాల సగటు	2016-17 (ఎ.ఇ)	3 సంవత్సరాల సగటు
వ్యవసాయం మరియు అనుబంధ రంగాలు	112600	121753	138833		1696175	
వృద్ధి రేటు	3.92	8.13	14.03	8.69	4.88	1.61
పరిశ్రమ	107554	118589	130509		3485671	
వృద్ధి రేటు	8.26	10.26	10.05	9.52	5.59	6.96
సేవలు	186723	207477	228551		6003595	
వృద్ధి రేటు	11.22	11.11	10.16	10.83	7.74	9.07
జివిఏ	**406877**	**447819**	**497894**		**11185440**	
వృద్ధి రేటు	8.33	10.06	11.18	9.86	6.62	7.15
(పిటి-పిఎస్) నికరం	34864	42315	49127		997166	
జి.ఎస్.డి.పి/జి.డి.పి	**441741**	**490134**	**547021**		**12189854**	
వృద్ధి రేటు	8.51	10.96	11.61	10.36	7.11	7.41

- **2015-16, సంవత్సరంలో భారతదేశ వృద్ధి రేటు 7.93 శాతం ఉండగా, ఆంధ్రప్రదేశ్ 10.96 శాతం పురోభివృద్ధి రేటును నమోదు చేసుకొని, ప్రధాన రాష్ట్రాలన్నింటిలో రెండవ స్థానంలో నిలిచింది.**
- **2016-17 సంవత్సరంలో భారతదేశ వృద్ధి రేటు 7.11 ఉండగా, ఆంధ్రప్రదేశ్ కూడా తన రెండంకెల అభివృద్ధిని (11.61 శాతం) కొనసాగిస్తూ, ప్రధాన రాష్ట్రాలన్నింటిలో రెండవ స్థానంలో నిలిచింది.**
- **నిరంతర ప్రయత్నాలు మరియు వినూత్న విధానాల కారణంగా, 2015-16 మరియు 2016-17 సంవత్సరాలలో ప్రభుత్వం మంచి వృద్ధి రేటును నమోదు చేసింది. ఫలితంగా భారతదేశం 3 సంవత్సరాల సగటు వృద్ధి 7.41 శాతం మాత్రమే ఉండగా గత మూడు సంవత్సరాల కాలానికి ఆంధ్రప్రదేశ్ సగటున 10.36 వృద్ధి శాతాన్ని సాధించింది.**

5. ప్రస్తుత ధరలలో తలసరి ఆదాయం

సంవత్సరం	ఆంధ్రప్రదేశ్			ఇండియా		
	2014-15	2015-16	2016-17	2014-15	2015-16	2016-17
తలసరి ఆదాయం (రూ.)	93699	108163	122376	86513	94130	103219
పెరుగుదల (రూ.)	10829	14464	14214	7367	7665	9640
వృద్ధి రేటు	13.07	15.44	13.14	9.31	8.86	10.24

- **గత మూడు సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్ యొక్క తలసరి ఆదాయం స్థిరంగా పెరుగుతున్నది. 2016-17 సంవత్సరంలో రూ. 1,22,376/-లకు చేరుకుంది. భారతదేశ తలసరి ఆదాయం రూ.1,03,219/-ల కంటే అధికంగాను ఉంది.**

6. స్థిరమైన ధరలలో 2017-18 సంవత్సరానికి జివిఏ లక్ష్యాలు మరియు 2017-18 మొదటి త్రైమాసికంలో సాధించిన ఫలితాలు

గత 2 సంవత్సరాలలో రెండంకెల వృద్ధిని విజయవంతంగా సాధించడం ద్వారా, 2015-16 మరియు 2016-17 సంవత్సరాలలో లక్ష్యాలను చేరుకున్న అనుభవంతో రాబోయే సంవత్సరాలలో పురోగ, సమ్మిళిత వృద్ధిని సుస్థిరపరచడానికి అన్ని రంగాల నిర్వహణను తగువిధంగా విశ్లేషిస్తూ 15.64% వద్ద 2017-18 సంవత్సరానికి లక్ష్యాన్ని నిర్ధారించడమయింది.

స్థిరమైన (2011-12) ధరల వద్ద 2017-18 మొదటి త్రైమాసిక (క్యూ1) జివిఏ

(జివిఏ రూ. కోట్లలో & వృద్ధి శాతాలలో)

రంగం	2015-16		2016-17		2017-18 (లక్ష్యం)		2017-18 (వాస్తవం)		2017-18 ఇండియా
	జివిఏ	వృద్ధి రేటు	జివిఏ	వృద్ధి రేటు	జివిఏ	వృద్ధి రేటు	జివిఏ	వృద్ధి రేటు	వృద్ధి రేటు
వ్యవసాయం	14898	8.57	18319	22.96	23120	26.21	23374	27.60	2.3
పరిశ్రమలు	28981	7.69	32022	10.49	36713	14.65	34599	8.05	1.6
సేవలు	51524	12.93	56758	10.16	64647	13.90	61679	8.67	8.7
జివిఏ	95403	10.60	107099	12.26	124480	16.23	119652	11.72	5.6

MR. SPEAKER : Sri. Eluri Sambasivarao garu..

శ్రీ ఏలూరి సాంబశివరావు (పర్చూరు)ః ధన్యవాదాలు అధ్యక్ష. ఈరోజు డబుల్ డిజిట్ గ్రోత్ రేటు మీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు ప్రత్యేక ధన్యవాదాలను తెలియజేస్తున్నాను. ఈ టాపిక్‌లోకి వెళ్లే ముందు ఒక్కసారి 2014వ సంవత్సరంలో జరిగిన కొన్ని విషయాలను ఈ సందర్భంలో మనం మాట్లాడుకోవాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే 2014వ సంవత్సరంలో ఈ రాష్ట్రంలోని 13 జిల్లాల అయిదు కోట్ల మంది ప్రజలకు, ఎవరికీ కూడా ఇష్టం లేకుండా అశాస్త్రీయంగా, అవమానకర రీతిలో రాష్ట్ర విభజన జరిగింది. అయితే ఈ రాష్ట్ర విభజన వలన మనకు ఎన్నో ఇబ్బందులు, ఎన్నో సమస్యలు కూడా రావడం జరిగింది. ఒక వైపు రూ.16 వేల కోట్ల లోటు బడ్జెటు, అలాగే రాజధాని లేదు, ఎక్కడ నుంచి పని చేయాలో తెలియదు. అలాగే రెండో వైపు ఉద్యోగుల విభజన కూడా జరగలేదు. ఏ ఉద్యోగి ఎక్కడ పని చేస్తాడో తెలియని పరిస్థితి. అలాగే ఒక వైపు రాయలసీమలో కరవుతో అల్లాడుతున్న పరిస్థితులు. మరో వైపు కోస్తా ఆంధ్రాలో తుపాన్ల తాకిడితో దెబ్బతిన్న పరిస్థితిని మనం ఆ రోజు చూశాము. ఆరోజు కరెంటు పరంగా చూస్తే దాదాపు 20 మిలియన్ యూనిట్ల లోటులో ఉంది. ఈ విధంగా ఎన్నో సమస్యలు, అలాగే నిర్వేదంలో ఉన్న ఆరోజు, రాష్ట్ర యువత, రైతులు కూడా చాలా అప్పుల్లో విపరీతమైన ఇబ్బందుల్లో ఉన్నారు.

11.00 AM

ఇట్లాంటి ఎన్నో సమస్యల మధ్య ఆనాడు ప్రజలు ఒక అద్భుతమైన నిర్ణయం తీసుకున్నారు. అది ఈ తెలుగుదేశం పార్టీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడం. ఒక సమర్థవంతమైన నాయకత్వాన్ని ఈ రాష్ట్రానికి తెలుగు ప్రజలకు అందించి ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించగల్గే సత్తా ఉన్న సుదీర్ఘమైన రాజకీయ అనుభవం ఉన్న వ్యక్తి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు అనే విషయాన్ని నమ్మి ఆరోజున ప్రజలందరూ ఒక నిర్ణయం తీసుకున్నారు. ఎప్పుడైతే తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందో దాదాపు తొమ్మిది సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసిన అనుభవం, పది సంవత్సరాలు ప్రజల కష్టాలను, బాధలను దగ్గరగా చూసి వాళ్లకోసం నిరంతరం పోరాటం చేసిన నైజం ఆరోజు నలభై సంవత్సరాల వారి సుదీర్ఘ రాజకీయ జీవితంలో ఎక్కడ చిన్న మచ్చ కూడా లేకుండా ఉన్న నాయకుడు మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టారు. ఆయన నేతృత్వంలోని తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఈ రాష్ట్రంలోని సమస్యలపై మంచి అవగాహనతో ఒక పద్ధతి ప్రకారం, ఒక పాలసీని డిజైన్ చేశారు.

అధ్యక్షా, మనం ఏదైతే ఒక మిషన్ మోడ్‌లో ఒక targeted approach ను తీసుకుని ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా తీసుకువెళ్లడానికి చంద్రబాబు నాయుడు గారు ఒక ప్రణాళికను తయారుచేసి,

ఒక సమగ్రమైన ప్రణాళికతో దాదాపు ఏడు మిషన్లు, ఐదు గ్రిడ్‌లు, ఐదు campaign modes తో పాటు జన్మభూమి, మా ఊరు లాంటి ప్రోగ్రామ్స్‌ను అలాగే Smart Village, Smart Wards లాంటి కార్యక్రమాలను తీసుకుని ఒక సమగ్రమైన ప్రణాళికతో నిరంతర పర్యవేక్షణతో, అపారమైన పాలనానుభవంతో భవిష్యత్తును ముందే ఊహించగల్గిన ఒక దార్శనీకత దృష్టితో ఈ కార్యక్రమాన్ని తీసుకున్నారు. ఆరోజున ఉన్న పరిస్థితుల్లో కనీసం ప్రభుత్వోద్యోగులకు జీతాలు కూడా చెల్లించలేనటువంటి పరిస్థితిలో నుంచి ఈ రాష్ట్రాన్ని Double Digit Growth లోకి తీసుకువెళ్లాలనే ఒక సత్‌సంకల్పంతో ఆయన ఒక సమగ్రమైన ప్రణాళికను తయారుచేశారు. అందులో భాగంగానే అటు ప్రభుత్వ వ్యవస్థలో ఉండే ఎంప్లాయిస్‌ను గానీ, ఇటు రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు గానీ, ప్రజలను గానీ ఆ దిశగా motivate చేశారు. ఎప్పుడైతే ముఖ్యమంత్రి గారు ఆరోజున double digit growth గురించి మాట్లాడుతున్నారో ప్రతి ఒక్కరు ఆశ్చర్యపోయారు. ప్రతిపక్షాలైతే చాలా తేలికభావంతో ఆనాడు మాట్లాడాయి. కానీ, ఆయన వాటిని పట్టించుకోకుండా రాష్ట్రంలో ఉన్న ప్రతి సమస్యకు ఒక పరిష్కార మార్గాన్ని కనుగొని, భవిష్యత్తులో రాబోయే సమస్యలకు కూడా ముందుగానే పరిష్కారాన్ని ఊహించి ఒక పద్ధతి ప్రకారం ఈ మూడున్నర సంవత్సరాలుగా రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలోకి తీసుకువెళ్లారు కాబట్టే ఈ రోజున మనం బ్రహ్మాండమైన గ్రోత్‌ను సాధించాం. అలాగే మన రాష్ట్రంలో ఉన్న ఎన్నో వనరులను ఉపయోగించుకుని 2022-23 సంవత్సరానికంతా భారతదేశంలోని మొదటి మూడు రాష్ట్రాల్లో ఒక రాష్ట్రంగా మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉండాలనే లక్ష్యంతో ఒక పద్ధతి ప్రకారం ముందుకు తీసుకువెళ్లడం జరిగింది. అలాగే, 2029-30 సంవత్సరం నాటికి భారతదేశంలోనే మన రాష్ట్రం ఒక అగ్రగామి రాష్ట్రంగా ఉండాలనే ఒక సత్‌సంకల్పంతో గౌరవ ముఖ్యమంత్రి గారు విధి విధానాలను రూపొందించారు. అలాగే, 2050 సంవత్సరం నాటికి ప్రపంచంలోనే ఒక best destination point గా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఉండాలనే దృక్పథంతో వారు భవిష్యత్తును కూడా దృష్టిలో పెట్టుకుని ఎన్నో రకాలుగా ఒక పద్ధతి ప్రకారం key performance indicators అని, అలాగే key economic areas అని గుర్తించి, అలాగే key result areas తీసుకుని ఒక strategic reforms ను వారు అమలుపర్చి ఈరోజు జిల్లా స్థాయిలోనే కాకుండా నియోజకవర్గ స్థాయిలో, మండల స్థాయిలో కూడా ఈ యొక్క జి.ఎస్.డి.పి.ని calculate చేసి క్షేత్ర స్థాయిలో ఉన్న వనరులు ఏమిటని గానీ, అక్కడ ఉన్న సమస్యలేమిటి అనే విషయంలో గానీ, అక్కడ మనం అభివృద్ధిచేయాలంటే ముందుగా మనం ఏమిచేయాలనే దోరణితో, అక్కడ ఉన్న సమస్యలను ఎలా పరిష్కరించాలనే కోణంలో ఒక Economic Development Board ను కూడా establish చేసి, ఈ యొక్క investment ను గానీ, technology ని గానీ, innovations ను గానీ, knowledge ని గానీ, Resources వంటి వాటిని అన్నింటినీ coordinate చేసి రాష్ట్రం రెండంకెల వృద్ధిని సాధించే దిశగా ఈ Economic Development Board ను ఏర్పాటుచేయడం జరిగింది.

ఒకసారి మనం చూసినట్లైతే, 4 కోట్ల 95 లక్షల మంది population లో 3 కోట్ల 49 లక్షల 67 వేల మంది రూరల్ ఏరియాలో నివసిస్తున్నారు. అలాగే 1 కోటి 46 లక్షల మంది అర్బన్ ఏరియాలో

దాదాపు 1 కోటి 27 లక్షల 19 వేల హౌసెస్‌లో కుటుంబాలు ఈ రాష్ట్రంలో ఉంటే, దాదాపు మనం ఆ రోజున నమోదైన Poverty ratio ను చూసినప్పుడు కూడా ఆంధ్రప్రదేశ్‌లో రూరల్ ఏరియాస్‌లో 10.90 శాతం, అర్బన్ ఏరియాలో 5.80 శాతం మేరకు ఈ పావర్టి రేషియో ఉన్నట్టుగా గణాంకాలు చెబుతున్నాయి. కాకపోతే, ఈ రేషియో ఆనాటి భారతదేశ సగటులో తక్కువగా ఉన్నప్పటికి కూడా అన్నింటిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్రం double digit growth ను సాధించే దిశగా ప్రభుత్వం ఎన్నో ప్రణాళికలను రచించడం జరిగింది. అయితే, ఈ యొక్క జి.ఎస్.డి.పి. contribution లో మన రాష్ట్ర జనాభాలో 70% మంది ప్రజలు వ్యవసాయం మీద ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ ఆధారపడి ఉన్నారు. అలాగే G.S.D.P. contribution లో కూడా 30% contribution Agriculture నుంచే వస్తుందనే ప్రభుత్వోద్దేశంతో వ్యవసాయరంగాన్ని ఒక ప్రాథమిక మిషన్‌గా తీసుకుని వ్యవసాయ రంగంతో పాటు వ్యవసాయ అనుబంధ రంగాలైన వ్యవసాయం, అలాగే ఉద్యాన పంటలు గానీ, ఫిషరీస్ గానీ, ఆక్వా కల్చర్‌ను గానీ పరిగణనలోకి తీసుకుని ఆయా రంగాల్లో ఒక అద్భుతమైన growth rate సాధించడంతో పాటు రాష్ట్రాన్ని కరవురహిత రాష్ట్రంగా తీర్చిదిద్దడం కోసం ఎన్నో రకాలుగా short term plans, long term plans ను నిర్దేశించుకుని ప్రభుత్వం ముందుకు వెళ్లిన పరిస్థితిని మనం చూశాం. దీంట్లో భాగంగానే మనకు రాబోయే కరవును ముందుగానే ఊహించి వృధాగా సముద్రం పాలౌతోన్న గోదావరి నదీ జలాలను తీసుకుని పట్టిసీమ ఎత్తిపోతల పథకం క్రింద నిర్మాణం చేయడం జరిగింది. ఒక విధంగా ఈ రాష్ట్రంలో వ్యవసాయ రంగానికి పట్టిసీమ నిర్మాణం ఒక ఊతమని చెప్పి ఈ సందర్భంగా నేను మీకు గుర్తు చేస్తున్నాను. అలాగే నిత్యం కరవుకాటకాలతో కొట్టుమిట్టాడుతున్న రాయలసీమ ప్రాంతంలోని అనంతపురం జిల్లాలో ఒక కియో మోటార్స్ పరిశ్రమను ఏర్పాటుచేసి, అక్కడ infrastructure ను అభివృద్ధి చేసి, ఆ సంస్థకు కరెంటు, నీళ్లను ఇచ్చి, అక్కడ కియో మోటార్స్ పరిశ్రమను ఏర్పాటుచేయడం ద్వారా మన రాష్ట్రం ప్రపంచం దృష్టిని ఆకర్షించడం జరిగింది. ఇక్కడ ఉన్న వనరులను, సహజ వనరులను, ఇక్కడ ఉన్న మానవ వనరులను, కష్టపడేతత్వమున్న వ్యక్తులు ఇక్కడ ఉండటాన్ని ఒక ప్రమోషన్ క్రిందకు తీసుకుని భారతదేశంలో ఒకసారి చూస్తే మనం ఏ రాష్ట్రం కన్నా తీసిపోని విధంగా, కొత్తగా ఏర్పడిన రాష్ట్రమైనప్పటికీ కూడా మిగతా రాష్ట్రాలకు భిన్నంగా, మిగతా రాష్ట్రాల కంటే మనం చాలా aggressive గా investment ను attract చేయడంలో చాలా success అయినాం. దీనికి ప్రధానమైన కారణం ఏమిటంటే, ప్రపంచవ్యాప్తంగా ఒక బ్రాండ్ ఇమేజ్ ఉన్న నాయకుడు ఈరోజున మన రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉండటమే. అలాగే వారు ముందు చూపుతో, గొప్ప ఆలోచనతో రాబోయే భవిష్యత్తును ముందుగానే ఊహించగల్గే వారితత్వం, కష్టపడేతత్వం అలాగే ఒక commitment తో పనిచేసే వ్యక్తి ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టి మనకు పెట్టుబడులు కూడా విరివిగా రావడం ద్వారా రాష్ట్రంలో employment generate అయింది. తద్వారా రాష్ట్ర income పెరిగింది.

అధ్యక్షా, 2015-16 సంవత్సరంలో మనం ఒకసారి చూస్తే, మన యొక్క G.S.D.P. 10.60 శాతం ఉంటే 2016-17 సంవత్సరానికి ఆ శాతం 12.26 శాతానికి మనం చేరుకోగల్గాం. 2017-18 లో మన లక్ష్యం 16.23 శాతంగా పెట్టుకోగా ఇప్పటికే దాదాపు 11.20 శాతాన్ని first quarter లో మనం చేరుకోగల్గాం. ఇక్కడేమిటంటే, ఇందులో కూడా ఒక్క వ్యవసాయరంగంలో దాదాపుగా మనం ఈ first quarter లో 27.60 శాతం అభివృద్ధిని సాధించడమంటే ఒక పద్ధతి ప్రకారం, ఒక ప్రణాళిక ప్రకారం ఆ రంగంలో గతంలో ఎన్నో సంవత్సరాలుగా పేరుకుపోయి ఉన్న సమస్యలకు పరిష్కారం చూపడంబట్టే అది సాధ్యపడిందని చెప్పి ఈ సందర్భంగా నేను మీకు తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, వ్యవసాయరంగం తరువాత ప్రధానమైన రంగాలైన పరిశ్రమలు మరియు సేవల రంగం ముఖ్యమైనవి. ఈ పరిశ్రమలు మరియు సేవల రంగాల్లో కూడా అనుకున్నట్టుగానే వృద్ధిని సాధించడం జరిగింది. 2015-16 సంవత్సరంలో పరిశ్రమరంగంలో 7.69 శాతం వృద్ధిరేటును మనం సాధించగా, సేవల రంగంలో 12.93 శాతం వృద్ధిరేటుతో 2015-16 సంవత్సరంలో మనం బ్రహ్మాండంగా రికార్డ్ చేశాం. అలాగే 2016-17 సంవత్సర కాలంలో పరిశ్రమల రంగం 10.49 శాతానికి అంటే పరిశ్రమల రంగంలో కూడా మనం double digit growth ను సాధించాం. అలాగే సేవల రంగంలో కూడా మనం double digit growth ను సాధించాం. దీనితో పాటు మరొక ముఖ్యమైన విషయం ఏమిటంటే, 2015-16 సంవత్సరంలో వ్యవసాయరంగంలో ఉన్న వృద్ధి రేటు 8.57 శాతమైతే 2016-17 సంవత్సరంలో వ్యవసాయరంగంలో ఉన్న వృద్ధి రేటు 22.96 శాతం. ఇది ఎలా సాధ్యపడిందంటే వ్యవసాయరంగంలో, ఆక్వాకల్చర్‌లో, పాడి పరిశ్రమలో, ఉద్యాన పంటల్లో ఎన్నో రకాలుగా ఒక వినూత్నమైన మార్పులను తీసుకురావడం ద్వారానే ఈ యొక్క growth rate ను సాధించగల్గామని ఈ సందర్భంగా నేను మీకందరికీ తెలియజేస్తూ, ఒకసారి దీని వెనుక ఉన్న double digit growth rate ను ప్రతి ఒక్కరూ నిశితంగా పరిశీలించి ఎక్కడికక్కడ ఎవరి పరిధిలో వారు ఈ యొక్క సంపద సృష్టిలో ప్రతి ఒక్కరూ participate చేసే విధంగా ప్రజలందరినీ motivate చేసిన వ్యక్తి మన ముఖ్యమంత్రి గారనే విషయాన్ని ఈ సందర్భంగా మీకందరికీ తెలియజేసుకుంటూ, ఏదైతే రాష్ట్ర విభజన వల్ల వచ్చిన నష్టం గానీ, ఆరోజున పడిన కష్టాలను గానీ మరచిపోయి ఈరోజున అభివృద్ధి దిశగా ఒక visionary leader ఆధ్వర్యంలో మనం ముందుకు వెళ్లడం ఒక మంచి పరిణామంగా భావిస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు మరొకసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ ప్రసంగాన్ని ముగిస్తున్నాను.

11.10 AM

మిస్టర్ స్పీకర్ః డా. మృణాళిని గారు..

శ్రీమతి డా. కె. మృణాళిని (చీపురుపల్లి)ః అధ్యక్షా ఈ రోజు ఈ రాష్ట్రంలో మనం సాధించుకున్న డబుల్ డిజిట్ గ్రోత్‌కు ఆజ్యులు గౌరవ నీయులు మన ముఖ్యముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు. రాష్ట్ర విభజన జరిగిన తరువాత రాష్ట్రంలోని ప్రజలందరూ ఎంతో ఆవేదనకు గురయ్యారు.

నడిరోడ్డు మీద ఉన్నాం, ఏ విధంగా ఈ రాష్ట్రం బాగుపడుతుంది అనే ఆవేదన, బాధ, ప్రతి ఒక్కరి గుండెల్లో ఉండింది. అలాంటి పరిస్థితుల్లో ఈ రాష్ట్రానికి ఒక సమర్థుడు అయినటువంటి నాయకుడు, పనిచేసేటువంటి నాయకుడు, ఒకే ఒక నాయకుడు చంద్రబాబునాయుడు గారు మళ్లీ ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే తప్ప కొత్తగా ఏర్పడిన ఈ రాష్ట్రానికి కనీస మౌలిక వసతుల కల్పనతో ప్రగతిపథంలోకి తీసుకు వెళ్లడం కానీ, రాజధానిగా కనీస మౌలిక వసతులు లేని ఈ రాష్ట్రంను అభివృద్ధి చేయగలిగే ఒకే ఒక వ్యక్తి చంద్రబాబు నాయుడు గారు అని గుర్తించి ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి ఓట్లు వేసి అఖండమైన మెజారిటీతో చంద్రబాబు నాయుడు గారిని ముఖ్యమంత్రిగా చేయడం జరిగింది.

చంద్రబాబునాయుడు గారు రాష్ట్ర ముఖ్యమంత్రిగా అయినప్పుడు రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను చూస్తే, రూ.16000 కోట్లు లోటు బడ్జెట్ ఉండింది. ఒక వైపు అభివృద్ధి చెయ్యాలి, మరోవైపు రాజధాని నిర్మాణం చెయ్యాలి. కొత్తగా ఏర్పడిన రాజధానికి మౌలిక వసతులు కల్పించాలి, విద్యా వైద్య సంస్థలు ఏర్పాటు చెయ్యాలి. ఇలాంటి స్థితిలో ఇంకొక నాయకుడు ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రి అయితే ఆర్థిక వ్యవస్థ ఇప్పటికే కూలిపోయేది. ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గారు ఉండ బట్టే ఆయన ఒక పట్టుదలతో, ఆత్మ విశ్వాసంతో ఏ విధంగా ఈ రాష్ట్రాన్ని అభివృద్ధి చెయ్యాలి అనే విధానంలో ఆలోచించి విభజనకు ముందు సమైఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పారిశ్రామికంగా అభివృద్ధి చెందితే విభజన తరువాత ఉన్నటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వ్యవసాయపరంగా ఉండేటువంటి రాష్ట్రం. అటువంటి పరిస్థితుల్లో ముఖ్యమంత్రి గారు ఆలోచించి ఈ రాష్ట్రాన్ని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చెయ్యాలి. 2020-22వ సంవత్సరం నాటికి మొదటి మూడు రాష్ట్రాల్లో ఒక రాష్ట్రంగా అభివృద్ధి చెయ్యాలి, 2029వ సంవత్సరం నాటికి దేశంలో మొదటి రాష్ట్రంగా అభివృద్ధి చెయ్యాలి, 2050 నాటికి ప్రపంచంలోనే అత్యుత్తమ రాష్ట్రంగా అభివృద్ధి చెయ్యాలనే లక్ష్యంతో దీనిని సన్‌రైజ్ స్టేట్‌గా అభివర్ణించుకొని రాష్ట్రానికి కావల్సిన అభివృద్ధి చెయ్యాలి అంటే ఇందుకొక ప్రణాళికగా దీనికి మూల స్థంభాలుగా 7 మిషన్లు 5 గ్రిడ్లు 5 క్యాంపెయిన్ మోడ్స్‌తో వెళుతూ.. ప్రధానంగా ఈ రాష్ట్రంలో 63 శాతం వ్యవసాయం మీద ఆధారపడి ఉన్న సమయంలో వ్యవసాయ ఆధారికంగా ఏవిధంగా అభివృద్ధి చెయ్యాలి అనే దృక్పథంతో ఏడు మిషన్స్‌తో ప్రథమ మిషన్‌గా అగ్రికల్చర్ మిషన్ (వ్యవసాయం అనుబంధ రంగాలు) ప్రైమరీ సెక్టార్‌లో ఉంచడం జరిగింది. ఈ విధంగా వ్యవసాయానికి ప్రత్యేకంగా పెద్దపీట వేస్తూ, ప్రత్యేకంగా వ్యవసాయ బడ్జెట్‌ను రూపొందించినటువంటి ఏకైక ప్రభుత్వం చంద్రబాబు నాయుడు గారి ప్రభుత్వం. వారి ఆధ్వర్యంలో ప్రత్యేకంగా వ్యవసాయ బడ్జెట్‌ను రూపొందించుకుని వ్యవసాయానికి కావల్సిన సహకారం అన్నివిధాలా ఇస్తూ, ఏవిధంగా వ్యవసాయాన్ని అభివృద్ధి చెయ్యాలి, తక్కువ పెట్టుబడితో ఎక్కువ

ఆదాయం రైతుకు ఏవిధంగా అందించడం, ఈవిధమైన విధానంలో రైతులకు కావల్సిన అవేర్‌నెస్ కలుగజేసేందుకు ఎవరైతే Agricultlure Extention Officers ఉన్నారో వారిని ప్రతీ మండలానికి ముగ్గురు, నలుగురును ఇచ్చి వారి ద్వారా వారంలో ప్రతి రెండు రోజులు గ్రామాలకు వెళ్లి ఫీల్డ్ విజిట్ చేసి రైతాంగానికి శిక్షణ ఇచ్చే విధంగా చేయడం, ఏవిధమైన వ్యవసాయం చెయ్యాలి, ఎంత ఎరువులు వాడాలి, ఏవైనా తెగుళ్లు వస్తే ఏ విధంగా గుర్తించాలి, ఏ విధంగా అధికారులను అప్రోచ్ చెయ్యాలి, ఏ విధంగా టైమ్లీ ఇంటర్వెన్షన్ ఉండాలనే విధానంలో సపోర్ట్‌చేస్తూ, ఎరువులు, పురుగు మందులు, విత్తనాలు సకాలంలో అందిస్తూ వ్యవసాయానికి పెద్దపీట వేయడం జరిగింది. ఆ విధంగా వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాలైన హార్టికల్చర్, సెరికల్చర్, ఫిషరీస్ డిపార్టుమెంట్స్‌కు సపోర్ట్ ఇవ్వడం వల్ల ఈ రోజు వ్యవసాయం అగ్రగామిగా ఉందనే విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. ఆ విధంగా వ్యవసాయానికి ప్రాధాన్యం ఇవ్వడం వల్ల ఈరోజు ఏపిలో 14.3 శాతం Impressive growth ఉంది. Magnificant growth fishing లో 30.09 శాతం, Horticulture లో 16.79 శాతం, Live stock 12.18 శాతం, అదే comparative figures Government of India చూసుకుంటే వ్యవసాయం, వ్యవసాయ అనుబంధ రంగాల్లో 4.37 శాతం మాత్రమే గ్రోత్ సాధించడం జరిగింది. వ్యవసాయానికి పెద్ద పీట వేస్తూ ప్రాథమిక మిషన్‌గా వ్యవసాయాన్ని, వ్యవసాయ అనుబంధ రంగాలను తీసుకుంటూ, తరువాత పరిశ్రమలు సేవా రంగాలను తీసుకుంటూ పనిచేయడం జరిగింది. అదేవిధంగా క్యాంపెయిన్ మోడ్స్‌లో చూసుకుంటే బడిపిలుస్తోంది, పొలం పిలుస్తోంది, శానిటేషన్, న్యూట్రీషియన్ వీటినన్నింటికీ చెబుతూ, గ్రిడ్స్‌లో పవర్‌గ్రిడ్, వాటర్ గ్రిడ్, రోడ్ గ్రిడ్, గ్యాస్ గ్రిడ్ అనే కార్యక్రమాలు చేస్తూ, అభివృద్ధి చెందిస్తూ, రెండవవైపు ఏదైతే నిలకడగా 15 సంవత్సరాలు, 15 శాతం వృద్ధి రేటు సాధిస్తే తప్ప దక్షిణ దేశంలో భారతదేశంలో మనకన్నా పక్కనున్న రాష్ట్రాలు ఏవైతే ఉన్నాయో.. తమిళనాడు రాష్ట్రంలో 1.57 లక్షల తలసరి ఆదాయం ఉంది, తెలంగాణా 1.58 లక్షలు, కర్నాటక 1.59 లక్షలు ఈవిధంగా దేశవ్యాప్తంగా మనం చూసుకుంటే వృద్ధి సాధించినప్పటికీ పక్కనున్న రాష్ట్రాలతో పోల్చి చూసుకుంటే ఇంకా మనం చాలా తక్కువలో ఉన్నాం. అదే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం 2014-15లో తలసరి ఆదాయం చూస్తే సుమారు 93,000, 2015-2016లో 1.08 లక్షలు, 2016-17 వ సంవత్సరంలో ముఖ్యమంత్రి గారి కృషి వలన రూ.1,22,376 కు వచ్చింది. అదే గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో అయితే 2014-15 లో 86,000 ఉంది. 2015-2016లో రూ. 94,000లు, 2016-17లో 1.03 లక్షలు ఉంది. 1.03 లక్షలు కన్నా మనం ముఖ్యమంత్రి గారి కృషివలన రూ.1.22 లక్షలు సాధించినప్పటికి పక్కనున్నటువంటి దక్షిణాది రాష్ట్రాలతో పోల్చినట్లైతే మనం ఇంకా వెనుక ఉన్నాం. ఈ విధమైనటువంటి వృద్ధి ఇంకా మనం సాధించి దక్షిణాది రాష్ట్రాలు కన్నా ముందుకు వెళ్లాలంటే వృద్ధి అనేది 15 సంవత్సరాలు నిరంతరంగా

సాధించాలి. అందుకు ప్రతి ఒక్కరి కృషి ఉండాలి అనే ఉద్దేశంతో నిరంతరంగా ముఖ్యమంత్రి గారు కష్టపడుతూ ప్రతీ మూడు నెలలకు ఒకసారి అన్ని శాఖల సెక్రటరీస్ అందరితో హెడ్ ఆఫ్‌ది డిపార్టుమెంట్స్‌తో, కలెక్టర్లతో కాన్ఫరెన్స్ పెట్టి గ్రామస్థాయి, మండల స్థాయి, జిల్లా స్థాయి నుండి ఈ యొక్క గ్రాస్ డెవలప్‌మెంట్ ప్రొడెక్ట్‌ను ఏవిధంగా ఇంక్రీజ్ చెయాల్సి ఉందో ఆవిధంగా పాటీతత్వంతో పనిచేస్తే తప్ప, రాష్ట్ర స్థాయిలో ఒక ముఖ్యమంత్రిగా నిర్దేశించుకోవడమే కాదు, ప్రణాళికతో మనం గ్రామ స్థాయి నుండి ఏవిధంగా అభివృద్ధి సాధించగలమో ఆవిధంగా గ్రాస్ డొమిస్టిక్ ప్రోడక్ట్ అనే దానిని గ్రామ, మండల, జిల్లా స్థాయి నుండి కూడా సాధిస్తే తప్ప అనుకున్నంతగా ప్రగతి, 15 సంవత్సరాల పాటు నిరంతరంగా 15 శాతం వృద్ధి సాధించగలం అనేటువంటి నిర్ధారణతో ముఖ్యమంత్రి గారు ఈరోజు జిల్లా స్థాయిలో కలెక్టర్లుతో కూడా మాట్లాడి ఎక్కడైతే బాటిల్‌నెక్స్ ఉన్నాయో వాటిల్ని అధిగమిస్తూ, అక్కడున్నటువంటి వనరులను వినియోగించుకుంటూ ముందుకు పోవాలనే ఉద్దేశంతో మనం పనిచేస్తున్నాం .

ఈ విధంగా వృద్ధిరేటును సాధించడమే కాకుండా సంక్షేమ కార్యక్రమాలు చేస్తున్నాం. వృద్ధి సాధించేవరకు ప్రజలకు సంక్షేమం చేయలేమంటే మనకు అది ఆమోదయోగ్యంగా ఉండదు. వారికి చేసేటువంటి సంక్షేమ కార్యక్రమాల్లో భాగంగా మనం ఫించన్లు, ఫుడ్ సెక్యూరిటీ, గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారం ఇస్తున్నాం, వారికి ఇతర సేవలందిస్తున్నాం. పిల్లలందరకూ పోషకాహారం ఇవ్వాలని మిడ్‌డే మీల్స్ ఇస్తున్నాం. ప్రతీ డ్వాక్రా మహిళకు రూ.10వేలు సహాయ నిధిగా ఇచ్చి 88 లక్షల మందికి మనం పెట్టుబడి నిధిగా డ్వాక్రా మహిళకు ఇస్తున్నాం. రైతు రుణ మాఫీ కింద రూ.24వేల కోట్లు రూపాయలు ఇచ్చాం. పెన్షన్స్ రూ.1000 కోట్లుతో ఉండే గత ప్రభుత్వ బడ్జెట్‌ను ఈరోజు రూ.5700 కోట్లుకు పెంచడం జరిగింది. ఈ విధంగా అన్ని వర్గాల వారికి న్యాయం చేస్తూ, సంక్షేమం ఇస్తూ, ఈరోజు బ్రాహ్మణ కార్పోరేషన్ కాని, కాపు కార్పోరేషన్స్ ద్వారా ఆయా శాఖలకు మనం సంక్షేమం ఇవ్వడం జరుగుతోంది. ఇవన్నీ చేస్తూనే పారిశ్రామికంగా ఏమేమి చెయ్యాలో ఏ విధంగా పారిశ్రామికంగా అభివృద్ధి చెయ్యాలి, పారిశ్రామికంగా అభివృద్ధి చెందితే చదువుకున్న యువతీ యువకులకు ఉపాధి కల్పించ గలుగుతాం, వృద్ధి రేటును పెంచుకోగలుగుతామనే విధానంలో దాని గురించి ఎంతో మందిని రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఆహ్వానించడం జరిగింది. ఆ విధంగా విశాఖపట్నంలో గత రెండు సంవత్సరాలలో సి.ఐ.ఐ భాగస్వామ్య సదస్సులు జరుపుకోవడం జరిగింది. తద్వారా 15 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులతో ముందుకు వచ్చిన కంపెనీస్‌తో అవగాహనా ఒప్పందం కుదుర్చుకోవడం జరిగింది. అవి ఒక్కొక్కటి ఇప్పుడు ఇంప్లిమెంటేషన్ స్థాయికి వస్తున్నాయి.

రాష్ట్రానికి పెట్టుబడులు రావాలంటే రాష్ట్రంలో శాంతి భద్రతలు బాగుండాలి, ఇక్కడ పెట్టుబడులు పెట్టే ముందు వారు ఇక్కడకు వచ్చి ఈ రాష్ట్రంలో పరిస్థితుల ఎలా ఉన్నాయి, పవర్ బాగుందా, వాటర్ ఉప్పుగా ఉందా, శాంతి భద్రతలు ఎలా ఉన్నాయి, మనం ఎక్కడ నుండో వచ్చి ఇక్కడ పరిశ్రమలు స్థాపిస్తున్నాం మాకు రక్షణ వస్తుందా లేదా అని ఆలోచిస్తారు. ఆ విధంగా చూస్తే మన రాష్ట్రం శాంతి యుతమైన రాష్ట్రంగా ఈ రాష్ట్రంలో పరిపాలన ఏవిధంగా ఉంది, ఈ రాష్ట్రం విభజనకు ముందు, విభజన తరువాత ఏవిధంగా ఉంటుంది, ఈ రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందుతుంది అనే అంశాల్ని ప్రాతిపదికగా తీసుకుని రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ఎంతోమంది ముందుకు వస్తున్నారు. ఈ రాష్ట్రాన్ని పునాది నుండి ప్రతి ఇటుకను పేర్చుకుంటూ కష్టపడి ఆత్మ విశ్వాసంతో రోజుకు 18 గంటలు (గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడిగారినుద్దేశించిచ) వ్యక్తిగా పనిచేస్తూ, అధికారులందరిచేత పనులు చేయించడం వలన పనులను పరుగులు తీయించడం వలన, ప్రజలలో అవగాహన కల్పించం ద్వారా ప్రజల్లో మేము కూడా అభివృద్ధి చెందాలి, మా రాష్ట్రం బాగుపడాలి అనే విధానంలో వారినుండి కూడా అవగాహన కల్పించడం, వారి సంపూర్ణ సహాయ సహకారాలు తీసుకోవడం, ప్రజా ప్రతినిధులందరూ కూడా కష్టపడటం ద్వారా ఎలా ఉంటుంది ఈ రాష్ట్రం అనే పరిస్థితి నుండి ఈ రాష్ట్రానికి వెళ్లి మేము చూడాలి. (బెల్)

11.20 AM

ఇక్కడ ముఖ్యమంత్రిగారు ఏవిధంగా అభివృద్ధి చేస్తున్నారనే దిశగా ఇక్కడికి వచ్చి చూసి వెళ్లేటటువంటి పరిస్థితి ఇతర రాష్ట్రాల నుంచి ఉంది. ఆవిధంగా మన రాష్ట్రానికి ఒక గుర్తింపు, ఒక గౌరవం, ప్రపంచ స్థాయిలో తీసుకొస్తున్న విధానంలో డబల్ డిజిట్ గ్రోత్‌లో భాగంగా, సింగిల్ డిజిట్ నుంచి డబల్ డిజిట్‌కు తీసుకురావడానికి ముఖ్యమంత్రిగారు అహర్నిశలూ కష్టపడుతున్న విధానంలో వారికి తామంతా మనస్ఫూర్తిగా అభినందనలు తెలియజేస్తూ, ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను అధ్యక్షా, జైహింద్.

మిస్టర్ స్పీకర్: అత్తర్ చాంద్ బాషా

శ్రీ అత్తర్ చాంద్ బాష (కదిరి): ధన్యవాదాలు అధ్యక్షా. ఈరోజు ఈ రెండంకెల వృద్ధి రేటు గురించి మాట్లాడే అవకాశం కలిగింది. ఈరోజు రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. ఈరోజు చంద్రబాబునాయుడుగారు ముఖ్యమంత్రిగా అయిన తర్వాత ఈ రాష్ట్రాన్ని ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో అభివృద్ధి, సంక్షేమం అనే రెండు కండ్లు లాగా చూసుకుంటూ పోతున్నారు.

అభివృద్ధి, సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా పెట్టుకుని పనిచేస్తూ వెళ్తున్నారు కాబట్టే, ఈరోజు రాష్ట్రంలోనే కాదు, భారతదేశంలోనే మన యొక్క కీర్తి ప్రతిష్టలు గాని, మన జిఎస్‌డిపి గాని పెరగటానికి ముఖ్యమంత్రిగారి ఆలోచనా విధానమే దానికి కారణం. ఇతర ధనిక, మిగులు బడ్జెట్ రాష్ట్రాలతో పోటీపడి ఈరోజు ముందంజలో ఉన్నాముా అంటే ఇది కేవలం ముఖ్యమంత్రిగారి పట్టుదల, కృషి వల్లేనని చెప్పక తప్పదు. ఈరోజు ఈ రాష్ట్రానికి ఎన్ని కష్టాలున్నా, ఎన్ని ఇబ్బందులున్నా, ఈ రాష్ట్రం విడిపోయినప్పుడు దాదాపు రూ.16,500 కోట్లు లోటు బడ్జెట్ ఉండి, ఈ రాష్ట్రాన్ని అప్పజెప్పినప్పుడు, కనీసం ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి ఉందని రాష్ట్ర వ్యాప్తంగా చర్చించడం జరిగింది. ఈ రాష్ట్రానికి ఏవిధంగానైనా దశ, దిశ నిర్దేశించాలని చెప్పి ముఖ్యమంత్రిగారి ఆశయాలకు, ఆయన ఆలోచనకు అనుగుణంగా... ఈరోజు రూ.16,500 కోట్లు లోటు బడ్జెట్ ఉన్న రాష్ట్రమైనా కూడా ఇతర రాష్ట్రాలతో పోటీ పడి ఈ రాష్ట్రంలో ఏవిధంగా అభివృద్ధి సాధించామో రాష్ట్ర ప్రజలందరికీ తెలుసు. ఎందుకంటే ఆనాడు 13 జిల్లాల రాష్ట్రం ఏర్పడిన తర్వాత మనకున్న కష్టాలు, మనకు కనీసం రాజధాని లేదు, అధికారులకు కూడా ఇక్కడ ఉండటానికి ఒక ఆఫీసు లేని పరిస్థితిలో ముఖ్యమంత్రిగారు బస్సు నుండే తన యొక్క ఆఫీసును ప్రారంభిస్తే ఈరోజు అంచెలంచెలుగా ఎదిగి, ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు అమరావతి, గుంటూరులో పెట్టి, అదేవిధంగా మన అమరావతిలో సొంతంగా మనం సెక్రటేరియేట్‌ను నిర్మించుకున్నాం, అదేవిధంగా దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా 196 రోజుల్లో మన గడ్డపైన అసెంబ్లీని నిర్మించుకుని ఈరోజు అసెంబ్లీ సమావేశాలు మనం జరుపుకుంటున్నామంటే ఇది ముఖ్యమంత్రిగారి కృషి వల్లే జరిగిందని చెప్పక తప్పదు. భారతదేశంలో ఉండే ఇతర రాష్ట్రాలన్నింటి కంటే ఈరోజు మన రాష్ట్రం అభివృద్ధిలో ముందు ఉండాలనే ఒక ప్రధాన ధ్యేయంగా ఈరోజు 7 మిషన్లు, 5 గ్రిడ్లు, 5 క్యాంపెయిన్ మోడ్స్‌ను ముఖ్యమంత్రిగారు మన రాష్ట్రంలో తీసుకొచ్చి పెట్టడం జరిగింది. వృద్ధి గమనాన్ని ఎప్పటికప్పుడు నిలబెట్టుకునేందుకు 5 ఫ్రేమ్ వర్క్స్, (1) Sustainable developmental goals, (2) సమాజ వికాసం, (3) కుటుంబ వికాసం, (4) Gross value added, (5) Key performance indicators కార్యక్రమాన్ని చేపట్టడం ద్వారా ఈరోజు వృద్ధి రేటు అనేది మనం సాధించగలుగుతున్నాము.

అధ్యక్షా, 2022 నాటికి దేశంలో మూడవ అగ్రగామి రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్‌ను రూపొందించాలని చెప్పి మన ముఖ్యమంత్రిగారి ఆశయం. అందులో భాగంగానే, అన్ని శాఖలూ సమగ్ర వృద్ధి సాధించేందుకు real time outcome & monitoring system ను పెట్టి ముఖ్యమంత్రి గారి కోర్ డ్యాష్ బోర్డుతో అనుసంధానం చేయడం జరిగింది.

ఇదేకాదు అధ్యక్షా, మన ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడిగారి నేతృత్వంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్లు, హెచ్ఓడిల సమన్వయ సహకారంతో వరుసగా గత రెండు సంవత్సరాల్లో రెండంకెల వృద్ధి రేటును సాధించారని చెప్పి ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను.

అధ్యక్షా, (1) వ్యవసాయం, (2) పరిశ్రమలు, (3) సర్వీసు సెక్టారు. ఈ మూడు కూడా ఈ రెండంకెల అభివృద్ధిలో ప్రధానమైనవి. వ్యవసాయం గురించి మనం ఒక్కసారి ఆలోచిస్తే, ఈరోజు రాష్ట్రంలోని రైతులు ఎన్నోరకాల కష్టాలు, ఇబ్బందులు పడుతున్నారు. ఆనాడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆదుకుంటామని చెప్పి ఎన్నో హామీలు, వాగ్దానాలు చేసి, స్వయంగా కాంగ్రెస్ అధినేత్రి శ్రీమతి సోనియా గాంధీగారే ఈ రాష్ట్రంలోని అనంతపురం జిల్లాకు వచ్చి బిక్షాటన చేసి రైతులను ఆదుకుంటామని చెప్పారు. కానీ వారు అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాల్లో రైతుల ఆత్మహత్యలు జరిగాయి తప్ప, రైతులను ఆదుకునే సందర్భాలు ఎక్కడా మనం చూడలేదు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు తన పాదయాత్ర చేస్తున్నప్పుడు ప్రతీ ఒక్క రైతును కలిసి మాట్లాడి వారి సమస్యలు స్వయంగా చూసిన తర్వాత రైతులను ఏవిధంగా అభివృద్ధి వైపు నడిపించాలి, వారికోసం ఏవిధంగా మనం కృషి చేయాలని చెప్పి, ఆయన పూర్తిగా రైతుల పక్షపాతి అనిపించుకోవడానికి ప్రతీ ఒక్క విషయంలో రైతుల కోసం అహర్నిశలూ కష్టపడి ఈ వ్యవసాయ రంగాన్ని అభివృద్ధి చేయాలనే ప్రధాన ఆశయంగా పనిచేస్తోన్న నాయకుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారేనని చెప్పక తప్పదు. 2016-17లో వ్యవసాయ అనుబంధ రంగాలలో 14.3 శాతం వృద్ధి రేటు నమోదు చేశాము. అంతేకాదు, ముఖ్యంగా మత్స్య రంగంలో 30.9 శాతం, హార్టీ కల్చర్‌లో 16.79 శాతం, పశుగణాభివృద్ధిలో 12.18 శాతం నమోదుకావడం వల్లే ఇది సాధ్యం అయిందని చెప్పి ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. (బెల్)

మన రాష్ట్ర వృద్ధి రేటు 14.3 శాతం ఉంటే, all India స్థాయిలో growth rate కేవలం 4.37 శాతం మాత్రమే ఉంది. ఈరోజు పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని మనం చేస్తున్నాము అంటే, ప్రతిపక్షం ఆరోజు విమర్శించి, ఇది కేవలం ఈ కృష్ణా డెల్టాకు మాత్రమే నీళ్లు తీసుకొస్తారు, రాయలసీమకు ఎక్కడా నీళ్లు ఇవ్వరు అని చెప్పి ఆరోజు రాష్ట్ర ప్రజలకు ఒక రకమైన అనుమానాన్ని కలిగించారు. ఆ పట్టిసీమ పథకం కూడా పూర్తి కాదు అంటే, ముఖ్యమంత్రిగారు చెప్పిన మాటకు కట్టుబడి సంవత్సరం లోపల పూర్తి చేస్తామన్న పనిని 10 నెలల్లోనే పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని పూర్తిచేసి, ఈరోజు ఆ నీళ్లను కృష్ణా ఆయకట్టుకు మళ్లించి డెల్టా రైతులకు సాగునీరు కూడా అందించడం వల్ల ఈరోజు అద్భుతమైన ఫలితాలు సాధించడం జరిగింది. ఈరోజు ఒక్క పట్టిసీమ ద్వారానే రూ.10,000 కోట్లు విలువ గల

వ్యవసాయ దిగుబడులు, మరో రూ.15,000 కోట్లు విలువైన ఆక్వా దిగుబడులు సాధించి, మొత్తం రూ.25,000 కోట్లు విలువైన సంపదను ఈరోజు రాష్ట్ర ప్రజలకు అందించారు అంటే అది కేవలం పట్టిసీమ ఎత్తిపోతల ద్వారానే అయిందని చెప్పాలి. (బెల్స్)

MR .SPEAKER: Please conclude.

శ్రీ అత్తర్ చాంద్ భాషః అంతేకాదు అధ్యక్షా, ఈరోజు కృష్ణా జలాలను శ్రీశైలం నుండి రాయలసీమ జిల్లాలకు మళ్లించడం ద్వారా హార్టీకల్చర్ దిగుబడులను కూడా పెద్ద ఎత్తున పెంచాము. హార్టీకల్చర్ హబ్‌గా రాయలసీమను మార్చేందుకు మరీ ముఖ్యంగా అనంతపురం జిల్లాను హార్టీకల్చర్ హబ్‌గా మార్చి అత్యధిక దిగుబడులు ఒక్క అనంతపురం జిల్లా నుంచే వస్తాయి అని పేరుపొందే విధంగా అనంతపురంలో హార్టీకల్చర్‌ను డెవలప్ చేసిన ఘనత ముఖ్యమంత్రిగారికే దక్కుతుందని చెప్పాలి.

అదేవిధంగా ఈరోజు కృష్ణా డెల్టా నీళ్లు ఎప్పుడూ ఆయకట్టుకు ఇవ్వని విధంగా, ఈ పట్టిసీమ నీళ్లు వచ్చిన తర్వాత 150 సంవత్సరాల్లో చరిత్రలో ఎప్పుడూ ఇవ్వని విధంగా ఈరోజు పట్టిసీమ ద్వారా వచ్చిన నీళ్లు జూన్ నెలలో ఇవ్వడం వలన, తుపాన్ల భారి నుంచి ముందుగానే పంటలను కాపాడుకున్న పరిస్థితిలు చూశాము.

అంతేకాదు, ఈరోజు ISRO ద్వారా వాతావరణ మార్పులు కూడా ముందస్తుగా అంచనా వేసి, ఏదైనా మనకు ఆపద వస్తుందని ముందుగా తెలిసినట్లయితే దానికి తగ్గట్టుగా drought medication programme ను టేకప్ చేయడం జరిగింది. (బెల్స్)

MR .SPEAKER: Please conclude.

శ్రీ అత్తర్ చాంద్ బాషః అదేవిధంగా ఈ పంట కుంటలు కూడా తవ్వించి, మరీ ముఖ్యంగా ఎండిపోతున్న వేరుసెనగ పంటను రెయిన్ గన్స్ ద్వారా కాపాడి, ఏ రాష్ట్రంలో లేని విధంగా ముఖ్యమంత్రిగారు మొత్తం యంత్రాంగాన్ని అంతా తీసుకొచ్చి స్వయంగా అనంతపురం జిల్లాలో ఏడు రోజుల పాటు ఉండి, రెయిన్‌గన్ల ద్వారా వేరుసెనగ పంటను కాపాడారు.

MR. SPEAKER: Please conclude.

11.30 AM

శ్రీ అత్తర్ చాంద్ బాషాః అదేవిధంగా విశాఖలో మనమంతా వెళ్లి చూశాం, అగ్రి టెక్ సమ్మిట్‌లో బిల్ గేట్స్ స్వయంగా వచ్చి చూసిన తరువాత ఆంధ్రప్రదేశ్‌లో వ్యవసాయం ఇంత బాగా జరుగుతోందా అని మన ప్రభుత్వానికి అభినందించారు.

MR. SPEAKER : Please conclude.

శ్రీ అత్తర్ చాంద్ బాషా : మనకు రెండవ ప్రధానమైనది పరిశ్రమలు అధ్యక్షా. ఈ పరిశ్రమలు మన రాష్ట్రంలో ఎంత అభివృద్ధి చెందాయంటే 2016-17లో మైనింగ్, క్వారియింగ్‌లో 12.91 శాతం, తయారీ రంగంలో 10.37 శాతం, విద్యుత్, గ్యాస్, నీటి సరఫరా రంగంలో 12.53 శాతం, నిర్మాణ రంగంలో 7.91 శాతం, పరిశ్రమల రంగంలో 10.05 శాతం వృద్ధి రేటు సాధించాయి.

MR. SPEAKER : Please conclude.

శ్రీ అత్తర్ చాంద్ బాషాః పరిశ్రమల రంగంలో 2014-15లో 8.26 శాతం వృద్ధి కాగా 2015-16లో 10.26 శాతం, 2016-17లో 10.05 శాతం వృద్ధి రేటు నమోదైంది. ఈరోజు సేవా రంగంలో కూడా 2016-17లో 10.16 శాతం వృద్ధి రేటు సాధించి జాతీయ స్థాయిలో ఇది 7.87 శాతం మాత్రమే ఉంది. (బెల్)

మొదటి క్వార్టర్‌లో సాధించిన ప్రగతి, గత రెండేళ్లలో సాధించిన రెండెంకెల వృద్ధి రేటు స్ఫూర్తితో, అనుభవంతో రాబోయే సంవత్సరాలలో కూడా సమ్మిళిత వృద్ధి నిలకడగా సాధించేందుకు 2017-18 లక్ష్యాన్ని కూడా నిర్దేశించడం జరిగింది.

MR. SPEAKER : Please .. Finance Minister garu.

శ్రీ అత్తర్ చాంద్ బాషాః అధ్యక్షా, ఒక్క నిమిషంలో ముగిస్తాను. పరిశ్రమల గురించి, విశాఖపట్నంలో రెండు సమ్మిట్లు పెట్టి నిర్వహించడం జరిగింది. కొత్త Industrial Policy తీసుకొవచ్చి, ఈరోజు Electronic Policy, IT Policy, MSME Policy, CT Policy అనేక విధానాలు రూపొందించాం. (బెల్)

21 రోజుల్లో అన్ని అనుమతులు ఇచ్చేదానికి, పరిశ్రమలకు 24 గంటలు విద్యుత్తును ఇస్తున్నాం కాబట్టి పరిశ్రమలు మన రాష్ట్రానికి వస్తున్నాయి.

MR. SPEAKER : OK, Finance Minister garu.

శ్రీ అత్తర్ చాంద్ బాషా : గత మూడేళ్లలో అనేక పరిశ్రమలు...

(మైక్ కట్ చేయబడింది)

శ్రీ యనమల రామకృష్ణుడు (ఆర్థిక మరియు శాసన వ్యవహారాల శాఖా మంత్రి): అధ్యక్షా, గౌరవసభ్యులు ముగ్గురు మాట్లాడారు. ఇది చాలా ఇంపార్టెంట్ టాపిక్. అందుకే ప్రభుత్వం ఏమీ దాచుకోకుండా ఈ టేబుల్స్‌ను (పేపర్లను చూస్తూ) గౌరవ సభ్యులకు, మీడియాకు ఇవ్వడం జరిగింది. ఈ టేబుల్స్‌లలో గత మూడు సంవత్సరాలుగా Double Digit ఎలా నిర్వహించ చేయగలిగాం. అదేవిధంగా Agriculture Sector, Industry Sector, Service Sector, overall GDP, GVA, Sub-Sectors లలో Growth Rate ఎలా ఉన్నాయనేది, ఎక్కడా లేని డబుల్ డిజిట్ మన రాష్ట్రంలో సాధించామనేది GSDP లో పెట్టడం జరిగింది. Per Capita Income కూడా very important factor, దానికి సంబంధించిన టేబుల్‌ను కూడా ఇచ్చాం. ఈ మూడు సంవత్సరాల యావరేజ్ చూసినట్లైతే మిగతా రాష్ట్రాలన్నింటికన్నా మనం డబుల్ డిజిట్ కాకుండా Government of India కంటే Capita Income, GSDP లో మనం ఉన్నామని, ఆ టేబుల్‌ను కూడా పెట్టాం. మూడో టేబుల్‌కు వచ్చినపుడు, ఈ సంవత్సరం 2017-18 మొదటి క్వార్టర్‌లో కేంద్ర ప్రభుత్వంతో పోల్చకుండా మన పనితీరు ఎలా ఉందో కూడా పెట్టటం జరిగింది.

సభ్యులందరికీ తెలియాలనే ఉద్దేశంతో ఈ టేబుల్స్ పెట్టడం జరిగింది. దీనిని స్టడీ చేసుకోడానికి అవకాశం ఉంటుంది. మరీ ఆ టేబుల్స్ జోలికి ఎక్కువగా పోవాల్సిన అవసరం లేదు. గౌరవ సభ్యులు ఆ టేబుల్స్‌ను గమనిస్తే, ప్రభుత్వం ఆలోచన.. ఏ దేశమైనా, ఏ రాష్ట్రమైనా అభివృద్ధి చెందుతుంది అని చెప్పడానికి ఇది ఒక ప్రధానమైన సూచిక. ఈ సూచికలో ఆంధ్రప్రదేశ్ ప్రధానమైన పాత్రను వహిస్తుంది.

రాష్ట్ర విభజన అయిన తరువాత ఇబ్బందులు ఉన్న మాట వాస్తవం. ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికి కూడా ఆర్థికాభివృద్ధి రేట్లో మాత్రం మనం మొదటి నుంచి కూడా.. 2015-16 గానీ, 2016-17 గానీ, 2017-18 గానీ డబుల్ డిజిట్‌లో ఉన్నాం. దీనిని నిర్వహించడమే కాకుండా

భవిష్యత్తులో డబుల్ డిజిట్ రావాలి, దాదాపు 15 శాతం వరకు కూడా రీచ్ అవ్వాలని ప్రభుత్వం ఆలోచన. దానిని Vision Document లో చాలా స్పష్టంగా చెప్పడం జరిగింది. కొంతమందికి, బయటి వారు, నాన్-మెంబర్స్‌కు గానీ, ప్రధాన ప్రతిపక్షం గానీ కావాలని కుక్‌అప్ చేస్తున్నట్లుగా ప్రచారాలు కొన్నాళ్లు చేశారు. Its my prime responsibility to tell the people through this House. This is well recognized Methodology. ఏదైతే Government of India and Central Statistical Organization (CSO) చేస్తారో, వారు చేసిన తరువాత వారు చేసిన పనులను కూడా మనం తీసుకుంటాం. మన Production Value ను కూడా మనం తీసుకుంటాం. ఇవన్నీ చూసిన తరువాత Methodology ప్రకారం చేస్తాం. ఇది year to year గానీ, మూడు, నాలుగు సంవత్సరాలకు గానీ, ఒక బేస్ ఇయర్ మారుతూ ఉంటుంది. 2011-12 బేస్ ఇయర్, దాని ప్రకారంగా చూసినట్లైతే మనకు గ్రోత్ రేట్లు స్పష్టంగా కనిపిస్తుంటాయి. మెథడాలజీలో ఎవరికీ డిస్ప్యూట్ లేదు. ఆ మెథడాలజీ ప్రకారం ప్రభుత్వం క్యాలుక్యులేట్ చేస్తోంది. ప్రభుత్వాలు ఆ మెథడాలజీని పరిగణనలోకి తీసుకొని, సిఎస్ఒ ఉద్దేశాన్ని, విధానాన్ని తీసుకొని రాష్ట్ర ప్రభుత్వం క్యాలుక్యులేట్ చేసిన తరువాత ఈ ఫిగర్స్ వస్తాయి. నేను చేసినవో, ముఖ్యమంత్రి గారు చేసినవో, డిపార్ట్‌మెంట్ చేసినవో, ఇంకొకరు చేసిననో కాదు. వీటికి ఒక బేస్ ఉంటుంది. ఆ బేస్ ప్రకారంగా మనం క్యాలుక్యులేట్ చేస్తుంటాం.

ఒకసారి టేబుల్‌లోని గణాంకాలను గమనిస్తే, ఆ మెథడాలజీని మనం అడాప్ట్ చేసిన తరువాత మనం చేస్తున్న అభివృద్ధిని కూడా కోఇన్‌సైడ్ చేయాల్సిన అవసరం ఉంది. మనం చేస్తున్న అభివృద్ధి అంతా కూడా economic development లో రిఫ్లెక్ట్ అవుతుంది. అన్ని పారామీటర్స్ కంటే economic development parameters అన్నది చాలా ప్రాముఖ్యత కలిగిన పారామీటర్. ప్రపంచవ్యాప్తంగా ఈనాడు రెండు మూడు శాతం మధ్యన గ్రోత్ రేటు ఉంది. Global Growth Rate 2% to 3% మధ్యన ఉంటుంది. ఏ దేశాన్ని చూసినా కూడా ఆ దేశం యొక్క బేస్ ఎక్కువ కాబట్టి గ్రోత్ రేట్ చూసినా కూడా 1, 2, 3 శాతంగా ఉంటాయి. Different countries, different growth rates ఉన్నాయి. మన దేశంలో చూసినట్లైతే.. Comparative Table కూడా ఇచ్చాం. మన దేశంలో last time చూసినట్లైతే Five plus country level లో ఉంటే మనది దాదాపు Double Digit లో 11.72 శాతం ఉన్నాం. ఈ గ్రోత్ రేట్స్ ఎవరూ cook-up చేసిన స్టోరీ కాదు. దీనికి ఒక బేస్ ఉంది.

అదేవిధంగా, మెథడాలజీని అవలంభించిన తరువాత చేసిన ఔట్‌కం. మనం చేసే ఖర్చు గానీ, మనం చేసే ప్రయత్నాలు గానీ, మన పాలసీ నిర్ణయాలు గానీ, మనకుండే విధానాలు, మనం చేసే అమలు విధానాలు గానీ వాటన్నింటివల్ల వచ్చే ఔట్‌కం అందరికీ చెప్పాల్సిన అవసరం ఉంది.

ముఖ్యమంత్రిగారు పాలసీ ఫోకస్‌యే కాకుండా అమలును కూడా ఫోకస్ చేయడం జరిగింది. నిన్న కూడా చాలావరకు సమాధానం చెప్పాను. Real Time Monitoring System పెట్టడం జరిగింది. ఏ శాఖలో ఏవిధంగా అమలు చేస్తున్నారో ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. ఎప్పటికప్పుడు సమీక్ష చేస్తున్నాం. డిపార్ట్‌మెంట్ ఏవిధంగా ఖర్చు పెడుతున్నారు, ఆ ఖర్చు పెట్టిన దానికి రిటర్న్స్ ఏవిధంగా వస్తున్నాయి. అమలులో ఎంత శ్రద్ధ తీసుకుంటున్నారు, ప్రభుత్వ పాలసీలు.. స్పష్టంగా ముఖ్యమంత్రి గారి Real Time Monitoring System లో అవన్నీ కూడా చూడడం జరుగుతోంది. అందుకే మనకు ఔట్‌కం రావడానికి కారణం. ఆవిధంగా చేసిన దాని ప్రకారం మనం Double Digit Growth ఏదైతే ఉందో ఇప్పుడు సాధించడమే కాకుండా భవిష్యత్తులో కూడా Double Digit Growth సాధిస్తూ పోయినట్లైతే మనకు ప్రధానంగా Credibility, Credit rating, మనకు రావలసిన రెవెన్యూస్ పెరగడం గానీ, అవి పెరిగిన తరువాత ఖర్చును పెంచుకోవడానికి అవకాశం ఉంటుంది. మనకున్న సమస్యలు, ఈ సమాజంలో ఉన్న సమస్యలు పరిష్కారం కావాలంటే Growth Rate is most important.

11.40AM

దీన్ని బట్టి మనకు రెవిన్యూలు కూడా వస్తుంటాయి. మనకు borrowings గానీ వస్తుంటాయి. దాని ఎక్స్‌పెండిచర్ వస్తుంది. రెవిన్యూలు వచ్చాయో, ఆ రెవిన్యూలకి మనం రీడింగ్‌లు బుక్ చేస్తే అవి ప్రజలకి ప్రాపర్‌గా డిస్ట్రిబ్యూట్ చేస్తే, దాని వలన అవుట్‌కంలు భాగా వచ్చి, మనకి గ్రోత్ రేటు మళ్లీ పెరుగుతుంది. అంచేత ఇది ఒక సైకిల్ సిస్టం. ఈ సైకిల్ సిస్టంలో మనం సరిగా ఫాలో అయితే మనకి గ్రోత్ రేటుతోబాటు రెవిన్యూలు పెరుగుతాయి, రెవిన్యూతోపాటు ఎక్స్‌పెండిచర్ కూడా పెరుగుతుంది. ఎక్స్‌పెండిచర్‌తోపాటు మనకి అవుట్‌కం రిటర్న్‌లు కూడా ప్రోపర్‌గా రావడానికి అవకాశం ఉంటుంది.

అంచేత ఈనాడు మనకున్న సమస్యలు ప్రధానంగా చూస్తే ఈరోజు double digit గ్రోత్ రేటే కాదు. ఇది సస్టైన్ కావాలి. ఎందుకు sustain కావాలంటే ఒక సంవత్సరం 12శాతం వచ్చి, ఒక సంవత్సరం 5శాతం వచ్చి, ఒక సంవత్సరం "0" శాతం వస్తే, ఒక సంవత్సరం negative percentage వస్తే దానివలన sustainability రాదు. అంచేత మనం విజన్ డాక్యుమెంట్‌లో పెట్టుకున్నది sustainable growth rate double digit ఉండాలనేది ముఖ్యమంత్రిగారి ఆలోచన మరియు ప్రభుత్వం ఆలోచన కూడా. అదేవిధంగా విజన్ డాక్యుమెంట్‌లో కూడా ఉంది. 2014-15, 2015-16, 2016-17 ఈ మూడు సంవత్సరాల్లో double digit growth rate ఆంధ్రప్రదేశ్‌లో అయితే 10.36 శాతం ఉంటే, ఈ మూడు సంవత్సరాల్లో కేంద్ర ప్రభుత్వం double digit growth rate 7.41శాతం

ఉంది. ఈ double digit growth rate ని భవిష్యత్తులో కూడా మెంటెయిన్ చేయవలసిన అవసరం, ఇది ప్రభుత్వం టార్గెట్ అని ఈ సందర్భంగా మనవిజేస్తున్నాను.

రెండవది per capita income. నిన్న per capita income కి సంబంధించి కూలంకషంగా చెప్పడం జరిగింది. Per capita incomes పైన కొన్ని disputes, ఆలోచనలు, different views కూడా ఉన్నాయి. There is a different of per capita income between urban and rural areas. అర్బన్ ఏరియాలే కాకుండా ఏదైతే సర్వీసు సెక్టార్, ఇండస్ట్రీస్ సెక్టార్, అగ్రికల్చర్ సెక్టారు ఉన్నాయో, ప్రతీ సెక్టార్ యొక్క per capita income తీసుకుంటే difference కన్పిస్తోంది. దాంట్లో అగ్రికల్చర్ గ్రోత్ రేటు ఈ సంవత్సరం 27శాతం పైన నడుస్తోంది. ఆవిధంగా గ్రోత్ రేటు మిగతా రెండు సెక్టార్ల కంటే అగ్రికల్చర్ సెక్టారు భాగా ఎక్కువగా ఉన్నప్పటికీ కూడా అగ్రికల్చర్ per capita income చూసినట్లయితే తక్కువగా కనిపిస్తుంది. మనకు overall మూడు సెక్టార్ల per capita income కలిపి Rs.1,22,000 crores ఉంది. అంచేత, ఇది చూసినప్పుడు మనకు భాగా కనిపించవచ్చు. కొన్ని రాష్ట్రాలతో పోల్చి చూస్తే మనం లోయర్ స్టేజ్‌లో ఉన్నాం. అంచేత కొత్తగా విభజన జరిగిన రాష్ట్రం కాబట్టి మనకు జనాభా ఎక్కువ, ఆదాయం తక్కువ. అంచేత, తెలంగాణ రాష్ట్రాన్ని మనం చూస్తే వాళ్లకు జనాభా తక్కువ ఆదాయం ఎక్కువ. అంచేత జివిస్‌డిపి/పాపులేషన్ = per capita income అవుతుంది. అంచేత per capita income కి ఎకనమిక్ ఈక్వాలిటీ రావలనుకున్నప్పుడు, గ్రోత్ రేటుకి per capita income ఈక్వల్‌గా ఉన్నట్లయితే సొసైటీలో ఉన్నవాళ్లకి ఈక్వల్ స్టేటస్ వస్తుంది. సమతుల్యత రావాలనుకున్నప్పుడు, గ్రామీణ ప్రాంతాల్లో నివసించే వాళ్లకి గానీ, అదేవిధంగా పట్టణ ప్రాంతాల్లో నివసించే వాళ్లకి గానీ అందరికీ కూడా సమానంగా రావల్సిన అవసరం ఉంది. Unortunate వేరే విషయం అయినా కూడా మనకు అర్బనైజేషన్‌లో పట్టణ జనాభా 29శాతం మాత్రమే. పట్టణ జనాభా తక్కువ ఉండటం వలన మనకు సర్వీసు సెక్టారు భాగా అభివృద్ధి చెందాల్సిన అవసరం ఉంది. ఎంచేతంటే, సర్వీసు సెక్టార్ గ్రోత్ రేటు చూస్తే పెద్దగా అభివృద్ధి చెందడం లేదు. వ్యవసాయానికి ముఖ్యమంత్రిగారు ఎక్కువగా ఫోకస్ పెట్టడం వలన అగ్రికల్చర్ గ్రోత్ రేటు కూడా బ్రహ్మాండంగా ఉంటుంది. మిగతా సెక్టార్లు ఫిషరిస్, ఏదైతే సబ్‌సెక్టార్లు ఉన్నాయో అవన్నీ కూడా బ్రహ్మాండంగా ఉన్నాయి. దానివలన అగ్రికల్చర్ గ్రోత్ రేటు డబుల్ డిజిట్‌కి భాగా తోడ్పడుతుంది. అదేవిధంగా మనం ఇండస్ట్రియల్‌గా ఫర్వాలేదు. దాదాపు 15లక్షల కోట్ల రూపాయలు ఇన్వెస్ట్‌మెంట్‌లు రావాలి. ఆ ఇన్వెస్ట్‌మెంట్స్ వస్తే, ఒకవైపు ఇన్వెస్ట్‌మెంట్ వస్తుంది, ఇండస్ట్రీయల్ ప్రొడక్షన్ కూడా పెరుగుతుంది.

ఇండస్ట్రియల్ ప్రొడక్షన్‌తోపాటు ఎంప్లాయిమెంట్ క్రియేషన్ ఉంటుంది. దాదాపు లక్షల పోస్టులు రావడానికి అవకాశం ఉంది. అది త్వరలోనే మెటీరియలైజ్ అవుతాయని నమ్మకం ఉంది.

మూడవది సర్వీసు సెక్టార్, సర్వీసు సెక్టార్‌కి సంబంధించి అర్బనైజేషన్ ఎక్కడైతే ఉందో అక్కడ సర్వీసు సెక్టార్ గ్రోత్ రేటు కన్పిస్తోంది. ఉదాహరణకి మహారాష్ట్ర,బాంబేగానీ చూసినట్లయితే వాళ్లకి ఉన్న సిటీని చూస్తే... మహారాష్ట్రలో పట్టణ జనాభా 40శాతం ఉంది. మహారాష్ట్ర గానీ, తమిళనాడు గానీ, కర్నాటక అదేవిధంగా కేరళగానీ చూస్తే ఇంచుమించు 50శాతం అర్బన్ పాపులేషన్ ఉంది. మనకు వచ్చేసరికి 29శాతం అర్బన్ పాపులేషన్ ఉంది. అంచేత అర్బన్ పాపులేషన్ తక్కువ ఉన్న చోట సర్వీసు సెక్టార్‌లో గ్రోత్ రేటు మనకి భాగానే ఉన్నప్పటికీ, మిగతా వాళ్లతో పోల్చి చూసినప్పుడు అంత రావడం లేదు. భారతదేశంతో పోల్చినప్పుడు కూడా అంత సుముఖంగా advantage గా కనిపించడం లేదు. అంచేత ముఖ్యమంత్రిగారు అర్బనైజేషన్‌కి చాలా ప్రాధాన్యత ఇస్తున్నారు. అంచేత అర్బనైజేషన్‌లో civic amenities ప్రొవైడ్ చేయడం, వాళ్లకు ఎంప్లాయ్‌మెంట్‌ని క్రియేట్ చేయడం. అదేవిధంగా పట్టణ ప్రాంతాల్లో ఎక్కువగా పరిశ్రమలు వచ్చినట్లయితే సర్వీసు సెక్టార్‌లో ఎక్కువ మాల్స్ గానీ వస్తే బాగుంటుందని గౌరవ సభ్యులందరికీ తెలియచేస్తున్నాను. ఎంచేతంటే మనకి ఎకానమి ఎప్పుడైతే పెరిగిందో ఇండివిడ్యుయల్ ఇన్‌కం పెరగడానికి అవకాశం ఉంటుంది. ఇండివిడ్యుయల్ ఇన్‌కం ఎప్పుడైతే పెరుగుతుందో సేవింగ్ చేసుకోవడానికి అవకాశం ఉంటుంది. సేవింగ్ చేసి మిగిలి ఉన్న కొంత అమౌంట్‌ని పెట్టుబడి చేసుకుంటే బాగుంటుంది. ఒకప్పుడు సింగపూర్ ప్రభుత్వం ప్రతీ ఒక్కరు డబ్బులు ఖర్చు పెట్టాలని, దాచుకోవడానికి వీలు లేదని ఒక ఆర్డర్ పాస్ చేసింది. ఎంచేతంటే డబ్బులు సర్క్యులేషన్‌లోకి వస్తే ఎకానమీ పెరుగుతుంది. ఎకానమి పెరిగితే రెవిన్యూలు పెరుగుతాయి. ఈ సిస్టం ఈ సర్కిల్‌ల్లోకి రావాల్సినవసరం ఉంది. అంచేత సర్వీసు సెక్టార్‌ని పెంచుకోవాలంటే అర్బనైజేషన్‌ని కూడా పెంచుకోవాల్సినవసరం ఉంది. పట్టణాల్లో గానీ, గ్రామాల్లో గానీ, పరిశ్రమల్లో పనిచేసే వాళ్లు గానీ, అందరి per capita income సమానంగా ఉండవలసిన అవసరం ఉంది. అందుకనే ఎకానమీలో inclusive growth rate అనేది ఎప్పటినుంచో పాపులర్‌గా ఉంది. ఇండియాలో గానీ, మనం గానీ 100శాతం సాధించలేకపోయాం. ఎంచేతంటే దీనిని సాధించవలసినవసరం ఉంది. సొసైటీలో inequalities ఎక్కువగా ఉన్నాయి. సొసైటీలో inequalities, ఆర్థికపరమైన inequalities, మిగతా సోషల్ inequalities ఉన్నప్పటికీ కూడా ఆర్థికపరమైన inequalities set right కావాలంటే ఎవరైతే multi billionaires, millionaires వీళ్లందరినీ చూస్తున్నాం. కానీ, గ్రామాల్లో కొన్ని కొన్ని ప్రాంతాల్లో చూసినట్లయితే ఆకలితో బాధపడేవాళ్లు, రిక్షాలు లాగే జనం ఉన్నారు. అంచేత మధ్యతరగతి

కుటుంబాలు గానీ, అదేవిధంగా లో మిడిల్ క్లాసువాళ్లు గానీ, పేదరికంలో ఉన్నవాళ్లు గానీ, వాళ్లకి ఎకనమిక్ యాక్టివిటీని క్రియేట్ చేయాలి. అదేవిధంగా new entrepreneurs... మనం పెద్దవాళ్లని టాటా, బిర్లా లాంటి వాళ్లు sub style industrialists. కానీ కింద లెవల్‌ల్లో ఉన్న వాళ్లని entrepreneurs తయారు చేయాలనేది ఎస్సీలోగానీ, ఎస్టీలోగానీ, బీసీలోగానీ, ఆర్థికంగా వెనుకబడిన వాళ్లు గానీ వీళ్లందరికీ entrepreneurship క్రియేట్ చేసి స్కిల్స్‌ని డెవలప్ చేస్తే, ఎంప్లాయిమెంట్ స్కిల్స్, వాళ్ల entrepreneurshipలో ఉన్న స్కిల్స్‌కూడా professions ఏవైతే ఉన్నాయో వాటిల్లో స్కిల్స్ సాధించాలనే ఉద్దేశంతో ఈనాడు స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ కూడా పెట్టడం జరిగింది. సొసైటీలో ఉండే వాళ్లకి inequalities పోవాలనే ఉద్దేశంతో inclusive గ్రోత్ రేటు రావాలంటే వాళ్లకి సదుపాయాలు క్రియేట్ చేయాలి. ఆ సదుపాయాలు క్రియేట్ చేయడానికి అన్ని రకాలైన పాలసీలు పెట్టడం జరిగింది. ఈనాడు industrialist policy ల్లో ఎవరైతే ఉమెన్స్ పరిశ్రమలను స్థాపించాలనుకుంటారో వాళ్లకి కావాల్సిన exemptions గానీ, concessions గానీ పెట్టడం జరిగింది. ఆల్‌రెడీ టూరిజం పాలసీల్లో కూడా ఉన్నాయి. అన్ని రకాలైన పాలసీల్లో కూడా ఇవి పెట్టడం జరిగిందని. అంచేత సమాజంలో ఉన్న చాలా సమస్యల పరిష్కారానికి ఈ ఎకనమిక్ డెవలప్‌మెంట్ గ్రోత్ రేటు చాలా ముఖ్యం. అంచేత దీనిని డబుల్ డిజిట్ మెంటెయిన్ చేసుకోవల్సిన అవసరం ఉంది. అందుకనే మేము మా మేనిఫెస్టోలో కూడా చెప్పాం. ఎప్పుడైతే రాష్ట్రానికి రెవిన్యూలు వస్తున్నాయో ఆ పెరుగుతున్న రెవిన్యూలన్నీ distribution కూడా ప్రాపర్‌గా చేయాలి. Most of the revenues అన్నీ కూడా బలహీనవర్గాలకు వెళ్లాలని మాపార్టీ పాలసీలో, అదేవిధంగా మా మేనిఫెస్టోలో కూడా పెట్టుకోవడం జరిగింది. Redistribution of resources ఏదైతే రెవిన్యూలు ఉన్నాయో అవి చాలా ముఖ్యం. దాని మీదనే కేంద్రీకరిస్తున్నాం. ఎస్సీలకు, ఎస్టీలకు, బీసీలకు ఎంత కేటాయించామనేది చెప్పడం జరిగింది. ఫైనల్‌గా ఈరోజున మిగతావాటితోబాటు అగ్రికల్చర్ మీద ప్రత్యేక ఫోకస్ పెట్టారు. ఈరోజు పోలవరం చర్చకు వచ్చింది. నిన్న అగ్రికల్చర్‌ని చర్చకు తీసుకున్నాం. అగ్రికల్చర్ గ్రోత్ రేటులో ఉండే సబ్‌సెక్టార్లు చాలా sustainable గా ఉన్నాయి. అదేవిధంగా లైవ్ స్టాక్ గానీ, ఫిషరీస్‌గానీ ఇవన్నీ sustain అవుతున్నాయి.

11.50 AM

గతంలో ఎక్కడైనా వ్యవసాయానికి ప్రత్యేకంగా ఏదైనా సమస్య వచ్చినా, ఈ సంవత్సరం నుంచి వ్యవసాయ రంగానికి ఎటువంటి సమస్య రాదు. ఎందుకంటే, పట్టిసీమ ప్రాజెక్టును పూర్తిచేయడం జరిగింది, పురుషోత్తపట్నం ప్రాజెక్టు పూర్తవుతుంది, పోలవరం ప్రాజెక్టు కూడా పూర్తవుతుంది. అక్కడ వంశధార ప్రాజెక్టు కూడా వచ్చినపుడు వ్యవసాయంలో అనుకున్న దానికంటే ఉత్పత్తి పెరుగుతుంది.

ఉత్పాదకత కూడా ఒకప్పుడు హెక్టారుకు 3 వేలకు పైగా ఉండేది. ప్రస్తుతం హెక్టారుకు 5 వేలకు పైగా ఉంది. భారతదేశంలో పశ్చిమబంగ, పంజాబ్, హర్యానా రాష్ట్రంలో ఉండే ప్రొడక్టివిటీ రేటును దాదాపు చేరుకునే స్థాయికి మనం రాగలిగామంటే, వ్యవసాయంపై ప్రభుత్వం చూపించిన శ్రద్ధ మరియు ఫోకస్ వల్లనే సాధ్యమైంది, అందుచేత ఉత్పత్తి పెరుగుతుంది. మనం చూసినట్లు ఉత్పాదకత కూడా పెరుగుతుంది. మన రాష్ట్రంలో సహజ వనరులు బ్రహ్మాండంగా ఉన్నాయి. ఎందుకంటే, దాదాపు వెయ్యి కిలోమీటర్ల తీరప్రాంతం ఉంది. తీరప్రాంతంలో ఉన్న వనరులు, రాష్ట్రంలో ఉన్న ఖనిజ సంపద మొదలైనవన్నీ కూడా మనం ఉపయోగించుకోగలిగితే డబల్ డిజిట్ మాత్రమే కాదు, మనం 15 శాతం వృద్ధిరేటు దాటడానికి ఈ రాష్ట్రంలో అవకాశాలున్నాయి. ఆ దిశగా ఈ రాష్ట్రప్రభుత్వం పనిచేస్తోందని ఈ సందర్భంగా మనవిచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR. SPEAKER: Now, Introduction of Government Bills.

I shall now request the Minister for Law and Justice to Introduce " the Andhra Pradesh Advocates Welfare Fund (Amendment) Bill, 2017."

MINISTER FOR LAW AND JUSTICE, SKILL DEVELOPMENT, YOUTH, SPORTS, UNEMPLOYMENT BENEFITS, NRI, EMPOWERMENT AND RELATIONS (SRI KOLLU RAVINDRA) : Sir,I beg to move :

"That leave be granted to Introduce the Andhra Pradesh Advocates Welfare Fund (Amendment) Bill, 2017."

MR. SPEAKER : Motion moved. Now, the question is :

"That leave be granted to Introduce the Andhra Pradesh Advocates Welfare Fund (Amendment) Bill, 2017."

(Pause)

The motion was adopted and the Bill was Introduced.

MR.SPEAKER : I shall now request the Minister for Municipal Administration And Urban Development to Introduce "Andhra Pradesh Residential and Non-Residential Tenancy Bill, 2017."

MINISTER FOR MUNICIPAL ADMINISTRATION AND URBAN DEVELOPMENT, URBAN WATER SUPPLY AND URBAN PLANNING (DR. P. NARAYANA) : Sir, I beg to move :

"That leave be granted to Introduce the Andhra Pradesh Residential and Non-Residential Tenancy Bill, 2017."

MR. SPEAKER : Motion moved. Now, the question is :

"That leave be granted to Introduce the Andhra Pradesh Residential and Non-Residential Tenancy Bill, 2017."

(Pause)

The motion was adopted and the was Introduced.

MR.SPEAKER : I shall now request the Minister for Transport on behalf of the Chief Minister to Introduce "the Andhra Pradesh Public Service Commission (Entrustment of Additional Functions with respect to the services of Universities) Bill, 2017."

MINISTER FOR TRANSPORT, BACKWARD CLASSES WELFARE AND EMPOWERMENT, HANDLOOMS AND TEXTILES (SRI K. ATCHANNAIDU) ON BEHALF OF THE CHIEF MINISTER (SRI NARA CHANDRABABU NAIDU): Sir, I beg to move :

"That leave be granted to Intoduce the Andhra Pradesh Public Service Commission (Entrustment of Additional Functions with respect to the services of Universities) Bill, 2017."

MR. SPEAKER : Motion moved. Now, the question is :

"That leave be granted to Intoduce the Andhra Pradesh Public Service Commission (Entrustment of Additional Functions with respect to the services of Universities) Bill, 2017."

(Pause)

The motion was adopted and the Bill was Introduced.

MR. SPEAKER : Now, Zero Hour, Vishnu Kumar Rajugaru

జీరో అవర్

శ్రీ పెన్మత్స విష్ణుకుమార్ రాజు (విశాఖపట్నం ఉత్తరం): అధ్యక్షా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పోలీసు కానిస్టేబుళ్లు మొత్తం 60 వేలమంది ఉన్నారు. వారిలో సివిల్ పోలీసు కానిస్టేబుళ్లు 40 వేలమంది ఉన్నారు. సమస్య ఏమిటంటే, సివిల్ పోలీసు కానిస్టేబుళ్లకు పదోన్నతుల విషయంలో తీరని అన్యాయం జరుగుతోంది. కారణం ఏమిటంటే, ఎ.ఆర్. కానిస్టేబుళ్లు నుంచి ఎ.పి.ఎస్.పి. కానిస్టేబుళ్లుగా, ఎ.పి.ఎస్.పి. కానిస్టేబుళ్ల నుంచి ఎ.ఆర్. కానిస్టేబుళ్లుగా కన్వర్షన్ విషయంలో చాలా ఇబ్బంది ఉంది. గత 25 సంవత్సరాల నుంచి సివిల్ పోలీసుగా పనిచేస్తున్నప్పటికీ వారికి పదోన్నతి రావడం లేదు. ఎప్పుడైతే ఎ.పి.ఎస్.పి. నుంచి ఎ.ఆర్. కానిస్టేబుళ్లుగా వస్తున్నారో వారిని ప్రొటెక్ట్ చేయడం కోసం జి.ఓ.ఎం.ఎస్.నెం. 1 ను తేది. 07.01.2016 న ఇచ్చారు. ఈ జి.ఓ. 2016 సంవత్సరంలో ఇచ్చినప్పటికీ వారికి వెయిటేజి మాత్రం తేది. 01.01.2008 నాటి నుంచి ఇచ్చారు. దాని మూలంగానే ఎ.పి.ఎస్.పి. నుంచి ఎ.ఆర్.కానిస్టేబుళ్లుగా కన్వర్షన్ అయినపుడు ఎ.ఆర్. కానిస్టేబుళ్లకు ప్రమోషన్లలో ఇబ్బంది లేకుండా ప్రొటెక్షన్ వచ్చింది. కానీ, దురదృష్టవశాత్తూ సివిల్ పోలీసులకు మాత్రం అటువంటి ప్రొటెక్షన్ రాలేదు. దానికోసం ప్రభుత్వం జి.ఓ.ఎం.ఎస్.నెం. 95, తేది. 31.05.2017 న జారీచేసింది. దాని ప్రకారం ప్రతి రెండు సంవత్సరాల సర్వీసుకు ఒక సంవత్సరం క్రింద వెయిటేజి ఇవ్వడం జరిగింది. కానీ, తేది. 01.01.2008 గా ఇవ్వవలసిన ఎఫెక్టివ్ డేట్‌ను మాత్రం ఇవ్వలేదు. ఆ తేది ఇవ్వని కారణంగా తేది. 31.05.2017 నుంచే కంటిన్యూ చేస్తారని ఒక అపోహ ఉంది. ఈ జి.ఓ. లోపభూయిష్టమైనది కాబట్టి దీనిని క్యాన్సిల్ గానీ లేదా సవరణ గానీ చేసి ఎఫెక్టివ్ డేట్‌ను తేది. 01.01.2008 గా పెట్టాలి. ఎందుకంటే, ఇప్పటికే 20 సంవత్సరాలు సర్వీసును పూర్తి చేసుకున్న దాదాపు 40 వేలమంది సివిల్ పోలీసు కానిస్టేబుళ్లు పదోన్నతి లేకుండా తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. పోలీసుశాఖలో గత 20 సంవత్సరాల నుంచి ఏదైనా ఇన్వెస్టిగేషన్ చేయడం లేదా ఇతర అంశాలపై వారు చాలా అనుభవం కలిగివున్నారు. ఒక్కసారే ఎ.పి.ఎస్.పి. నుంచి వచ్చి వారు విధులు నిర్వర్తించడం వేరు. తేది. 31.05.2017 న ఇచ్చిన జి.ఓ.ఎం.నెం.95 ఎఫెక్టివ్ డేట్‌ను తప్పనిసరిగా తేది. 01.01.2008 గా పెట్టి ప్రింట్ చేసి మళ్లీ ఒక రివైజ్డ్ జి.ఓ.ను ఇవ్వాలి. ఎందుకంటే, ఈ పోలీసు కానిస్టేబుళ్లకు తీరని అన్యాయం జరుగుతుంది కాబట్టి ఆవిధంగా చేయాలని నేను తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అధ్యక్షా, విశాఖపట్నంలో చాలా ఇబ్బందులు ఉన్నాయి. పోలీసు సిబ్బంది విషయంలో 1980-81 జనాభా లెక్కల ప్రకారం 8 లక్షల మందికి 3 వేల మంది పోలీసు కానిస్టేబుళ్లు మరియు అధికారులు ఉన్నారు. కానీ, ప్రస్తుతం విశాఖపట్నంలో 25 లక్షల మంది జనాభా ఉన్నారు. పెరిగిన జనాభాను బట్టి పోలీసు వ్యవస్థ కూడా పెరగవలసిన అవసరముంది. గత మూడు సంవత్సరాల నుంచి పోలీసు శాఖలో పదవీవిరమణ తప్ప కొత్త నియామకాలు చేపట్టలేదు. ఈ అంశంపై కూడా ప్రభుత్వం తప్పనిసరిగా నిర్ణయం తీసుకోవలసిన అవసరముంది.

అధ్యక్షా, 1991 సంవత్సరంలో సెలెక్ట్ అయిన ఎక్సైజ్ శాఖ సిబ్బంది ఆగస్టు, 2014 నాటికి 23 సంవత్సరాల సర్వీసును పూర్తిచేసుకున్నారు. రెగ్యులర్ పోలీసు నిబంధనల ప్రకారం 6 సంవత్సరాల సర్వీసును పూర్తిచేసుకున్న వారికి ఇన్‌స్పెక్టర్‌గా ప్రమోషన్ ఇవ్వాలి. ఇన్‌స్పెక్టర్‌గా ప్రమోషన్ పొందిన తర్వాత 5 సంవత్సరాల సర్వీసును పూర్తిచేసుకున్న అర్హులైన వారికి డి.ఎస్.పి.గా పదోన్నతి కల్పించవలసిన అవసరముంది. కానీ, పోలీసు వెల్ఫేర్ అసోసియేషన్ రిక్వెస్ట్ మేరకు సూపర్‌న్యూమరీ పోస్టులను క్రియేట్ చేయడం జరిగింది. They have given post as DSP to eligible officers. కానీ, వారిని రెగ్యులరైజ్ చేయలేదు. దీనివల్ల ప్రభుత్వంపై ఎటువంటి ఆర్థికభారం ఉండదు. ఎందుకంటే, ఫైనాన్షియల్ శాంక్షన్ కూడా తీసుకోవడం జరిగింది. ఫైనాన్షియల్ శాంక్షన్ తీసుకున్నప్పటికీ కూడా వారిని రెగ్యులరైజ్ చేయకపోవడం వల్ల వారు కూడా చాలా ఇబ్బంది పడుతున్నారు. ఈ అంశాన్ని గౌరవ హోం మంత్రిగారు చూడవలసిన అవసరముంది.

(ఈ సందర్భంలో గౌరవ ఉప సభాపతి అధ్యక్ష స్థానం వహించారు)

అధ్యక్షా, మరొక విషయం, మేము విశాఖపట్నం నుంచి విజయవాడ వచ్చి హోటళ్లలో బస చేస్తున్నాము. హోటల్ రూములను 23వ తేదీ నుంచి ఖాళీ చేయమని అంటున్నారు. ఎందుకంటే, 23.11.2017, 24.11.2017 మరియు 25.11.2017 తేదీలలో పబ్లిక్ ఫంక్షన్లు చాలా ఎక్కువగా ఉన్నాయి. ఆ ఫంక్షన్ల కోసం గతంలోనే హోటల్ రూములను వేరేవారు బుక్‌చేసుకున్నారని హోటళ్ల యాజమాన్యాలు కూడా మాపై ఒత్తిడి చేస్తున్నాయి. మాకు ఏదైనా స్థలం ఇస్తే, మేము చిన్న గుడిసె కట్టుకుందామంటే మీరు మాకు స్థలాలు ఇవ్వరు. ప్రభుత్వ పరంగా ఏదైనా అకామిడేషన్ ఇవ్వమంటే ఇవ్వరు. నాకు విజయవాడలో ఒక్క సెంటు భూమి కూడా లేదు. అద్దెకు ఉండడానికి ఒక ఇల్లు కూడా నాకు లేదు. ఇక్కడ అద్దె ఇల్లు కూడా తీసుకోలేని పరిస్థితి ఉంది.

మ.12.00

కాబట్టి 23, 24, 25 తేదీలలో చాలా పబ్లిక్ ఫంక్షన్స్ ఉన్నాయి కాబట్టి ఆ మూడు రోజులు సభకు విరామం ఇచ్చి వచ్చే వారంలో మూడు రోజులు కాకపోతే నాలుగు రోజులు సాయంత్రం కూడా సభ నిర్వహించుకోవచ్చు. నేను చెప్పిన విషయంలో గౌరవ సభ్యులందరూ ఏకీభవిస్తున్నారో లేదో చెప్పమనండి. మూడు రోజులు సెలవు ఇవ్వకపోవడంవలన హోటల్‌వారు బయటికి వెళ్లమంటున్నారు. బయట ఎక్కడ ఉండమంటారు? ఆర్థికశాఖ మంత్రిగారు వారి ఇంట్లో ఉండడానికి అనుమతి ఇస్తే మేమందరం వచ్చి వారి ఇంట్లో ఉంటాం.

శ్రీ కూన రవికుమార్ (ఆముదాలవలస): అధ్యక్షా, గౌరవసభ్యులు విష్ణుకుమార్ రాజుగారు చెప్పినట్లు 23, 24, 25 తేదీలలో పబ్లిక్ ఫంక్షన్లు చాలా ఎక్కువగా ఉన్నాయి. గౌరవసభ్యులలో చాలామందికి నూతన రాజధానిలో శాశ్వత నివాసం లేకపోవడంవల్ల వారు వివిధ ప్రదేశాల్లో ఉంటున్నారు. సభ్యులందరి అభిప్రాయం కూడా అలాగే ఉంది. మనం బీఏసీలో 10 రోజులు సభను నిర్వహించుకోవాలని నిర్ణయించాం. కానీ గౌరవ శాసనసభ్యులు చాలా మంది 23, 24, 25 తేదీలలో ఫంక్షన్లు ఉన్నాయి కాబట్టి ఆ మూడు రోజులు సెలవు ప్రకటించి వచ్చేవారంలో మూడు రోజులు సభ నిర్వహించుకోవచ్చు. అవసరమనుకుంటే సాయంత్రం కూడా సమావేశమై మిగిలిన అజెండాను పూర్తి చేసుకోవచ్చు కాబట్టి పరిశీలించమని కోరుతున్నాను.

శ్రీ గోనుగుంట్ల సూర్యనారాయణ (ధర్మవరం): అధ్యక్షా, 23, 24, 25 తేదీలలో చాలా పెళ్లిళ్లు ఉన్నాయి. విజయనగరం, విశాఖపట్నం జిల్లాలతోబాటు అనంతపురం జిల్లా కూడా చాలా దూరంగా ఉంది. కాబట్టి తప్పకుండా 23, 24, 25 తేదీలు సభకు విరామం ప్రకటించి తరువాత అవసరమనుకుంటే మరికొన్ని రోజులు నిర్వహించుకోవచ్చు. అనంతపురం జిల్లాలో అనంతపురం తరవాత ఎక్కువ మంది రోగులు ధర్మవరం ఆసుపత్రికి వస్తుంటారు. ధర్మవరం ఆసుపత్రికి ప్రతి నెలా 25 వేల నుంచి 30 వేల మంది నా నియోజకవర్గం నుంచే కాకుండా దాదాపు 12 మండలాల నుంచి వస్తుంటారు. ఇపుడు సభలో మంత్రిగారు ఉంటే బాగుండేది. కానీ ఇపుడు సభలో లేరు. ఇతర మంత్రులు నోట్ చేసుకున్నామని చెప్పడం కాకుండా దానిపైన స్పందిస్తే బాగుంటుంది. చాలా మంది పేదలు ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లలేరు కాబట్టి ప్రభుత్వాసుపత్రికి వస్తున్నారు. ధర్మవరంలో 30 పడకల ఆసుపత్రి ఉంది. దానిని 100 పడకలకు పెంచుతామని గౌరవ ముఖ్యమంత్రిగారు ధర్మవరం వచ్చినపుడు చెప్పారు. కానీ ఆ ప్రతిపాదనలు ఇంతవరకు ముందుకు వెళ్లలేదు. 30 పడకల ఆసుపత్రిలో డాక్టర్లు, ఇతర సిబ్బంది కేవలం 15 మంది మాత్రమే ఉన్నారు. దానిని 100 పడకలకు పెంచితే డాక్టర్లు, టెక్నీషియన్లు, నర్సులు, ఇతర సిబ్బంది కలిపి దాదాపు 90 మంది ఉంటారు. డాక్టర్లు, టెక్నీషియన్లను పెంచి మా ధర్మవరంలోని ఆసుపత్రిని 100 పడకల ఆసుపత్రిగా పెంచాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె.అచ్చెన్నాయుడు: అధ్యక్షా, గౌరవ సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. ఈ విషయాన్ని గౌరవ మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తాం.

శ్రీ గౌత శ్యాంసుందర్ శివాజీ (పలాస): అధ్యక్షా, గౌరవ సభ్యులు శ్రీ విష్ణుకుమార్‌రాజు గారు ప్రస్తావించిన అంశాన్ని నేను సమర్థిస్తున్నాను. నేను ప్రస్తావిస్తున్న అంశం రోడ్లు, భవనాల శాఖకు సంబంధించినది. రోడ్లు, భవనాల శాఖ జీవో నం.22ను తేది.1.4.2016న జారీ చేసి పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలోని 5486 కి.మి. నిడివి గల 738 రోడ్లను రోడ్లు, భవనాల శాఖకు అప్పగించారు. ఇప్పటికి దాదాపు 20 నెలలు అయినది. దానితో మేం చాలా సంతోషించాం కానీ అసలుకే మోసం వచ్చింది. పంచాయతీరాజ్ శాఖ ఆ రోడ్లను ఆర్ అండ్ బికి అప్పగించినందున వారు మరమ్మతులు చేపట్టడంలేదు. కానీ ఆర్ అండ్ బి వారు నిధులు లేవని వాటిని చేపట్టడంలేదు. గ్రామీణాభివృద్ధి గురించి ఇటీవలే పంచాయతీరాజ్ శాఖ మంత్రిగారు కూడా చెప్పారు. రెండు శాఖల మధ్యన ఉండడంతో ఆ రహదారుల అభివృద్ధి ఆగిపోయింది కాబట్టి ఈ విషయంలో ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.అచ్చెన్నాయుడు (టెక్కలి): అధ్యక్షా,ఈ అంశం ప్రభుత్వ దృష్టిలో కూడా ఉంది. ఈ మధ్యన కొన్ని పంచాయతీరాజ్ శాఖ కింద రోడ్లను ఆర్ అండ్ బి కి బదలాయించాం. గౌరవ సభ్యులు శివాజీ గారు చెప్పిన విషయం కూడా వాస్తవం. సదరు అంశాన్ని ఆర్ అండ్ బి మంత్రిగారి దృష్టికి తీసుకెళ్లి వాటికి కూడా నిధులు విడుదల చేసేలా చూస్తాం. ప్రభుత్వం తరపున చర్యలు తీసుకుంటామని తెలియజేస్తున్నాను.

శ్రీమతి ఉప్పులేటి కల్పన (పామర్రు): అధ్యక్షా, నా నియోజకవర్గ కేంద్రమైన పామర్రుకు సంబంధించినది. స్వర్గీయ ఎన్.టి.రామారావు గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నిర్మించిన బస్ స్టేషన్‌కు అప్పటినుంచి చిన్న మరమ్మతులు కూడా చేయకపోవడంతో చిన్న వర్షం పడినా బస్ స్టేషన్ ప్రాంగణంలో నీరు నిలిచి ప్రయాణీకులు బస్సులు ఎక్కడానికి కూడా వీలుండడంలేదు. వర్షం వచ్చినపుడు ప్రయాణీకులు బస్ స్టేషన్ బయట బస్సులు ఎక్కుతుండడంతో రోడ్డు ప్రమాదాలు కూడ జరుగుతున్నాయి. స్వర్గీయ ఎన్.టి.రామారావు గారి స్వగ్రామం అయిన నిమ్మకూరు కూడా పామర్రు మండలంలో ఉంది. కాబట్టి ఈ విషయంలో సంబంధిత అధికారులకు తగిన ఆదేశాలిచ్చి బస్ స్టేషన్‌ను పునరుద్ధరించాలని మీద్వారా మంత్రిగారిని కోరుతున్నాను.

శ్రీ కె.అచ్చెన్నాయుడు: అధ్యక్షా, మా శాఖ ఇంజనీర్లను గౌరవ శాసనసభ్యుల వద్దకు పంపించి సంబంధిత అంశంపై అంచనాలు తయారుచేపించి బస్ స్టేషనును బాగు చేపించేందుకు అన్ని చర్యలు తీసుకుంటాం.

శ్రీ గొల్లపల్లి సూర్యారావు (రాజోలు): అధ్యక్షా, ఈ మధ్య మన రాష్ట్ర ప్రభుత్వం అంబేడ్కర్ జీవితచరిత్రను 100 ఎపిసోడ్లతో డెయిలీ సీరియల్‌గా ప్రదర్శించారు. డా.అంబేడ్కర్ జీవితంపై రెండు పర్యాయాలు తెలుగులో సినిమాగా కూడా తీయడం జరిగింది. ఆ సినిమాలు కేవలం గంటన్నర, రెండు గంటల నిడివి మాత్రమే ఆ సినిమాలున్నాయి. వారి జీవితాన్ని అలా చిన్న సినిమాలలో చూపించాలంటే వీలు కాదు. గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు అంబేడ్కర్‌గారి జీవితాన్ని పరిపూర్ణంగా చూపించాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరికీ వారి జీవిత చరిత్రను చూపించాలనే ఉద్దేశంతో దూరదర్శన్ ద్వారా 100 ఎపిసోడ్లతో చూపించారు. ఆ కార్యక్రమానికి దూరదర్శన్ చరిత్రలో ఎప్పుడూ రానటువంటి రేటింగ్ వచ్చింది. సుమారు కోటి జనాభా ఆ కార్యక్రమాన్ని చూశారు. మన రాష్ట్రంలో జీటీవీ, మాటీవీ, ఈటీవీ, జెమిని టీవీ ఛానళ్లున్నాయి. కాబట్టి ఆ ప్రైవేట్ ఛానళ్లలో డా.అంబేడ్కర్‌గారి జీవిత చరిత్ర 100 ఎపిసోడ్లను మరలా ప్రదర్శించాలని తెలుగు ప్రజలందరూ కోరుతున్నారు. భారతదేశంలోని ప్రజలందరూ నిరంతరం గుర్తు చేసుకునే స్ఫూర్తి ప్రదాత డా.అంబేడ్కర్. భారతదేశం ఒక గొప్ప దేశంగా ఎదగడానికి వారి ఆలోచనలు పునాదిగా ఉన్న నేపథ్యం మనందరికీ తెలుసు. వారి జీవితచరిత్రను అందరూ చూడాలని అనుకుంటున్నప్పుడు గతంలో దూరదర్శన్ ద్వారా ప్రసారం చేసినట్లుగా ప్రముఖ ఛానళ్లలోని ఒక ఛానల్‌లో వారి జీవితచరిత్రను మరోసారి ప్రదర్శించేలా చూడాలని మీద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కె.ఎస్.జవహర్: అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రిగారికి తెలియజేయడం జరుగుతుంది.

12.10 AM

శ్రీ గద్దె రామ్మోహన్ రావు (విజయవాడ తూర్పు) : అధ్యక్షా, మనందరికీ తెలుసు. విజయవాడ నగరం అత్యంత ప్రాధాన్యత కలిగిన నగరం. అంతేకాదు, అమరావతి ఆంధ్రప్రదేశ్‌కు రాజధాని అయిన తరువాత విజయవాడ నగరానికి మరింత ప్రాముఖ్యత పెరిగింది. నేను ప్రస్తావిస్తున్న సమస్య మునిసిపల్ శాఖా మంత్రి గారికి సంబంధించినది. విజయవాడ నగరంలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ 90 శాతం వేయడం జరిగింది. కానీ దురదృష్టవశాత్తూ రకరకాల కారణాల వలన అటు ప్రజల తప్పిదం వలన గానీ, లేక లెవల్స్ వల్ల గానీ నూటికి 90 శాతం పైగా మ్యాన్‌హోల్స్ పొంగుతున్నాయి. స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కాన్సెప్ట్‌కు అది విఘాతం కలిగించే విధంగా ఇబ్బందికరమైన పరిస్థితుల్లో ఉంది. అందువలన నేను మీద్వారా మంత్రి గారిని కోరేదేమంటే ఒక ప్రత్యేకమైన కమిటీతో, కన్సల్టెంట్‌తో పర్యవేక్షించి దానిని ఏ విధంగా రిపేర్ చేయాలో చూడాలి. ఎందుకంటే hygienic conditions గానీ లేదా రోడ్ల మీదే రాకూడని మెటీరియల్ అంతా రావడం వలన నడుస్తుంటే పిల్లలకు జబ్బులు వచ్చే అవకాశాలున్నాయి. అందువలన దీనిమీద ప్రత్యేక శ్రద్ధ పెట్టి టెక్నికల్ ఎక్స్‌పర్ట్స్‌తో కమిటీని వేసి ఏవిధంగా నివారించాలో తక్షణమే చూడాలని కోరుతున్నాను.

అధ్యక్షా, ఈ నెల 23, 24, 25 తేదీల్లో మా ఇంట్లో కూడా ఒక వివాహం ఉంది. కానీ సభకు హాజరు కాకుండా ఉండటం నాకు ఇష్టం ఉండదు. మా సొంత అన్న కొడుకు వివాహం ఉంది. నా అభ్యర్థనను కన్సిడర్ చేయాలని కోరుతున్నాను. అది అందరి కోరిక. బయట లాబీల్లో కూడా అందరూ అనుకుంటున్నారు. ఒక్కొక్కరికీ 30కిపైగా వివాహ ఆహ్వాన పత్రికలు వచ్చాయి. దీనిమీద మీరు ప్రత్యేకమైన దృష్టి సారించి మాకు మూడు రోజులు సెలవు ఇప్పించి ఆ తరువాత వారంలో మూడు రోజులు పెడితే అవసరమైతే ఆ మూడు రోజుల్లో రాత్రిళ్లు కూడా పనిచేయడానికి సిద్ధంగా ఉన్నాం. ఈ విషయాన్ని ఒకసారి పరిశీలించమని కోరుతున్నాను.

శ్రీ పంచకర్ల రమేష్ బాబు (ఎలమంచిలి)ః ధన్యవాదాలు అధ్యక్ష. యలమంచిలి నియోజకవర్గంలో కొండకర్ల ఆవ అని 2500 ఎకరాల విస్తీర్ణంలో ఒక చెరువు ఉంది. దానిని పర్యాటక ప్రాంతంగా చేయాలని గతంలో ముఖ్యమంత్రి గారిని మేము రిక్వెస్ట్ చేస్తే వారు కూడా ఒప్పుకోవడం జరిగింది. మీద్వారా నేను ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. ఈ 2500 ఎకరాల చుట్టూ బండ్స్ బలోపేతం చేసి లోతుగా తయారు చేస్తే దానిని తాగు నీటికి గానీ, సాగునీటికి గానీ, పరిశ్రమలకు నీరు ఇవ్వడానికి గానీ, నీటి నిలువలు ఉంచుకోవడానికి కూడా ఆస్కారం ఉంటుంది. ఈ కార్యక్రమం చేపట్టకపోవడం వలన అది ఆక్రమణకు గురవుతుంది. ప్రభుత్వ స్థలాన్ని కాపాడినట్లు ఉంటుంది, నీటిని నిల్వ చేసుకోవడానికి ఒక మంచి అవకాశం ఏర్పడుతుంది. ఆ ప్రాంతం పర్యాటక ప్రాంతంగా కూడా అభివృద్ధి చెందింది. ఈ మాసంలో గానీ, కార్తీక, శ్రావణ మాసాల్లో వేలాది మంది ప్రజలు కూడా ఆ ప్రాంతాన్ని సందర్శించటం జరుగుతుంది. కాబట్టి నీరు-చెట్టు ద్వారా, ఇతర కార్యక్రమాల ద్వారా, పర్యాటక డిపార్ట్‌మెంటు ద్వారా చర్యలు చేపట్టినట్లైతే కోటి రూపాయలో, రెండు కోట్లో రిలీజ్ అవుతున్నాయి కాబట్టి ఇరిగేషన్ ద్వారా దీనిని పెద్ద ఎత్తున తవ్వి మంచి నీరు నిలువ ఉంచే ప్రాంతంగా తయారు చేయాలని మీద్వారా మంత్రి గారిని కోరుతున్నాను.

ఇంతకు ముందు సభ్యులు అడిగినట్లుగా 23, 24, 25 తేదీల్లో పెళ్లిళ్లు ఉండటం వలన నేను కూడా మిమ్మల్ని కోరుతున్నాను. మాది చాలా దూరప్రాంతం. విశాఖపట్టణం నుంచి మేము మధ్యలో వచ్చి వెళ్లినా కూడా శాసనసభ్యుల ఇళ్లల్లో, మా ఇళ్లల్లో పెళ్లిళ్లున్నాయి. దయచేసి దానిని కన్సిడర్ చేయమని మీద్వారా కోరుతున్నాను.

శ్రీ కె.అచ్చెన్నాయుడుః అధ్యక్షా, సభ్యులు చెప్పిన విషయాన్ని నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి దృష్టిలో పెట్టి పరిష్కరిస్తాం.

శ్రీ బి.కె.పార్థ సారధి (పెనుకొండ): కృతజ్ఞతలు అధ్యక్ష. అనంతపూర్ జిల్లా కరవు జిల్లా. ముఖ్యమంత్రి గారు కరవు జిల్లాలను ఆదుకోవాలనే సదుద్దేశంతో ఫార్మ్ పాండ్స్ కూడా ఎక్కువగా మంజూరు చేయడం, 60,000 వరకు పూర్తి కావడం, గత మూడు సంవత్సరాల నుండి చెక్ డ్యాములు కూడా ఎక్కువగా కట్టడం జరిగింది. అవన్నీ తవ్వుకోవడం, చెక్ డ్యాములు కట్టడం వలన ఈరోజు వరుణ దేవుడి ఆశీస్సులతో మంచి వర్షాలు కూడా పడ్డాయి. ఈరోజు భూగర్భ జలాలు కూడా పెరుగుతున్నాయి. అదే క్రమంలో పెనుగొండ నియోజకవర్గంలో పెన్నా నదీ పరీవాహక ప్రాంతం దాదాపుగా 35 కిలోమీటర్లు ఉంటుంది. చిత్రావతి నది కూడా దాదాపుగా 35 కిలోమీటర్లు ఉంటుంది. అయితే మన పైన ఉన్న కర్ణాటక ప్రాంతంలో చూస్తే చెక్ డ్యాములు, సబ్ సర్ఫేస్ డ్యాములు విరివిగా పెన్నా నదికి అడ్డంగా కడుతున్నారు. మనకు కూడా భూగర్భ జలాలు పెరుగుతున్నాయి కాబట్టి పెన్నా నదికి అడ్డంగా సబ్ సర్ఫేస్ డ్యాములు నిర్మిస్తే తాగునీరు, సాగునీరు వచ్చే అవకాశం ఉంది. కర్ణాటకలో మాత్రం బాగా కడుతున్నారు. మన ప్రాంతంలో "హైడ్రాలిక్ క్లియరెన్స్" అనే పదంతో మన అధికారులు అడ్డం పెట్టడం ద్వారా ఏ ఒక్క సబ్ సర్ఫేస్ డ్యాము కట్టే అవకాశం రాలేదు. కర్ణాటకలో హైడ్రాలిక్ క్లియరెన్స్‌కి మినహాయింపు ఉందా, లేకపోతే ఏవిధంగా కడుతున్నారో దానిని మన ప్రభుత్వం కూడా పరిశీలించాలి. మన అధికారులు వెళ్లి ఏ విధంగా అక్కడ కట్టారో ఆ విధంగా కడితే ఇక్కడ కూడా భూగర్భ జలాలకు సంబంధించి సబ్ సర్ఫేస్ డ్యాములు కట్టే అవకాశం ఉంటుంది. కర్ణాటక ప్రాంతంలో పరగోడు డ్యాము పైన కూడా సబ్ సర్ఫేస్ డ్యాములు ఎక్కువగా కట్టారు. అయితే దిగువున ఉన్న ప్రాంతాల్లో మాత్రం సబ్ సర్ఫేస్ డ్యాములు కట్టడానికి హైడ్రాలిక్ క్లియరెన్స్ సాకుతో కట్టే అవకాశం లేకుండా పోయింది. నా నియోజకవర్గంలో పెన్నా నది పరీవాహక ప్రాంతమైతేనేమి, పరగోడు కింద ఉన్న ప్రాంతాలకు సబ్ సర్ఫేస్ డ్యాము కట్టాలంటే మినహాయింపు ఇవ్వాలి. లేదా నిపుణుల కమిటీ వేస్తే కర్ణాటకలో ఏ విధంగా కడుతున్నారో ఆ విధంగానే వెనుకబడిన నియోజకవర్గమైన పెనుగొండ నియోజకవర్గంలో కట్టడానికి అవకాశం వస్తుంది. చాలా సందర్భాల్లో దీనిని నేను మంత్రి గారి దృష్టికి కూడా తీసుకు వచ్చాను. తప్పకుండా దీని మీద ప్రత్యేకమైన చొరవ చూపాలని ఈ సందర్భంగా కోరుతున్నాను.

శ్రీ కె.ఎస్.జవహర్: అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. సంబంధిత మంత్రి గారికి తెలియచేయడం జరుగుతుంది.

శ్రీ తోట త్రిమూర్తులు: అధ్యక్షా, నేను ఆర్ అండ్ బి శాఖకు సంబంధించిన విషయం గురించి మాట్లాడుతున్నాను. ఇది ఒక నియోజకవర్గానికే కాకుండా కోనసీమ ప్రాంతానికి అతి ముఖ్యమైన కోటిపల్లి – ముక్తేశ్వరం గోదావరి ఏదైతే ఉందో ఆ గోదావరి మీద ఒక బ్రిడ్జి నిర్మించాలనేది ఎప్పటి నుంచో ఉన్న సమస్య. కత్తిపూడి – పామర్రు ఏదైతే ఈరోజు 216 హైవే అయిందో, ఆ హైవే గతంలో కాకినాడ – కత్తిపూడి, కాకినాడ – ద్రాక్షారామం, కోటిపల్లి మీదుగా అమలాపురం వెళ్లాల్సిన హైవేని ఆరోజున్న

పరిస్థితుల్లో కాకినాడ నుంచి తీసుకువెళ్లి తాళ్లరేవు మీదుగా, ఎదురులంక బ్రిడ్జి మీదుగా తీసుకుని వచ్చి యానాం మీదుగా అటు అమలాపురం తీసుకు వెళ్లడం జరిగింది. ఈ బ్రిడ్జి అప్పటి నుంచి పెండింగ్‌లో ఉంది. కోటిపల్లి మీద ఏదైతే రైల్వే వంతెన నిర్మించడానికి ఈ మధ్య నిధులు మంజూరు కాబడి టెండరు కూడా పిలవడం జరిగింది. ఈ విషయంలో ప్రభుత్వం ఆలోచించాలి. ఆర్థిక శాఖా మంత్రి గారు కూడా ఇక్కడే ఉన్నారు. ఆయన మా జిల్లా మంత్రి. ఈ బ్రిడ్జి యొక్క అవసరమేమిటో మీకు కూడా తెలుసు. అనేక సందర్భాల్లో కోనసీమ వెళ్లినప్పుడు పంటు మీద మీరు కూడా చాలా సందర్భాల్లో వెళ్లడం జరిగింది. కాబట్టి సంబంధిత మంత్రి గారితో మాట్లాడి ఎలాగూ రైల్వే బ్రిడ్జి అవుతుంది కాబట్టి దానిని రోడ్డు కమ్ రైల్వే బ్రిడ్జిగా పెట్టినట్లైతే..... తమ్మల నాగేశ్వరరావు గారు ఆర్ అండ్ బి శాఖా మంత్రిగా ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వానికి ఒక కన్సెంట్ లెటర్ కూడా ఇవ్వడం జరిగింది. బాలయోగిగారు లోక్‌సభ స్పీకర్‌గా ఒక మీటంగు కూడా ఏర్పాటు చేసి అప్పట్లో రైల్వే బ్రిడ్జి కట్టాలనుకున్నప్పుడు ఆ రైల్వే బ్రిడ్జి కడితే స్టేట్ గవర్నమెంటు నుంచి ఉన్న పోర్షన్ ఏదైతే ఉందో రోడ్డు కమ్ రైల్వే బ్రిడ్జిగా అయ్యే అమౌంట్ ఏదైతే ఉందో అది ఇస్తామని కేంద్ర ప్రభుత్వానికి ఒక కన్సెంట్ లెటర్ కూడా ఇవ్వడం జరిగింది. దానిని ఒకసారి పరిశీలించి ఆర్థిక శాఖా మంత్రి గారు ముఖ్యమంత్రి గారి దృష్టిలో పెట్టి ఆ బ్రిడ్జి మంజూరు చేసినట్లైతే కోనసీమ ప్రాంతానికే ఒక అద్భుతమైన రహదారి అవుతుంది. ఇప్పుడు కాకినాడ నుంచి అమలాపురం పోవాలంటే సుమారు 45, 50 కిలోమీటర్లు వెళ్లాల్సి వస్తోంది. ఇక్కడ బ్రిడ్జి పడినట్లైతే 15, 16 కిలోమీటర్లు ప్రయాణం కలిసొచ్చే అవకాశం ఉంటుంది. దీని వలన కాకినాడ పోర్టు ఏదైతే ఉందో, ఆ పోర్టుకి కోనసీమలో పండించిన పంటలు గానీ, రైతులకు సంబంధించినవన్నీ ఈ బ్రిడ్జి ద్వారా కాకినాడ పోర్టుకి వచ్చే అవకాశం ఉంటుందని తమరి ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ కె.అచ్చెన్నాయుడుః అధ్యక్షా, నోట్ చేసుకున్నాను. ఆర్ అండ్ బి మంత్రి గారి దృష్టిలో పెట్టి పరిష్కరించడానికి ప్రయత్నం చేస్తాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్ః సభ్యులంతా 23, 24, 25 తేదీలో శాసనసభకు సెలవు కావాలని అడిగారు. ఆ విషయం మీద మన శాసనసభా వ్యవహారాల మంత్రి రామకృష్ణుడు గారు మాట్లాడతారు.

శ్రీ యనమల రామకృష్ణుడుః అధ్యక్షా, గౌరవ సభ్యుల మనోభావాలను అర్థం చేసుకోవడం జరిగింది. మూడ్ ఆఫ్ ది హౌస్ చూసినట్లైతే అందరూ సెలవులకు ఇళ్లకు పోవాలనుకుంటున్నారు. ఎందుకంటే విష్ణుకుమార్ రాజు గారు ఈ విషయాన్ని ప్రస్తావించినప్పుడు మంత్రులు తప్ప సభ్యులందరూ బల్లలు చరిచారు. ఏదేమైనప్పటికీ, మూడ్ ఆఫ్ ది హౌస్, మెజారిటీ ఆఫ్ ది హౌస్ చూసినప్పుడు 23, 24, 25 తేదీల్లో సెలవు ఇవ్వడానికి ప్రభుత్వానికి అభ్యంతరం లేదు.

MR.DEPUTY SPEAKER: Now, tea break.

(Then, the House is adjourned at 12.20 pm)

12.30 PM

**(తేనీటి విరామనంతరం సభ తిరిగి 12.39 నిమిషాలకు సమావేశమైనది
గౌరవ సభాపతి అధ్యక్ష స్థానంలో ఉన్నారు)**

MR.SPEAKER: Now, Short Discussion on Polavaram Project.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ (పొన్నూరు): అధ్యక్షా ఈరోజు ఈ సభలో పోలవరం ప్రాజెక్టు మీద చర్చ జరగడం చాలా సంతోషం. ఎందుకంటే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక జీవనాడి లాంటి పోలవరం ప్రాజెక్టు మీద, ఈ సభలో చర్చ జరగడమనేది మనమే కాదు ఈ రాష్ట్రంలో ఉన్న తెలుగు ప్రజలందరూ ఎదురు చూస్తున్నారు.

12.40PM

ఎందుకంటే, మన రాష్ట్రాన్ని నైసర్గికంగా మనం చూసుకున్నా, ఈ రాష్ట్రంలో ఉన్న ఇరిగేషన్ ప్రాజెక్టుల్లో, ఈ రాష్ట్రంలో ఉన్న ప్రతి ఒక్క జిల్లాకు లాభం కల్గించేదే ఈ పోలవరం ప్రాజెక్టు. ఎంతో మంది ప్రజల యొక్క రైతుల యొక్క ప్రయోజనాలు గానీ, పారిశ్రామిక అవసరాలు గానీ, ఈ రాష్ట్ర పురోగతికి, ఆర్థికంగా అభివృద్ధి చెందే ప్రక్రియలో పోలవరం ప్రాజెక్టు అత్యంతమైన ప్రాధాన్యత కల్గిన ప్రాజెక్టు అని తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, మనం ఒకసారి చరిత్రను చూసినా, 1940వ సంవత్సరంలో పోలవరం ప్రాజెక్టును నిర్మించాలనే ఆలోచన చేసినా, 1980వ సంవత్సరంలో ఆనాటి ముఖ్యమంత్రి శ్రీ టి.అంజయ్య గారు పోలవరం ప్రాజెక్టుకు శంకుస్థాపన చేసినా, 2004వ సంవత్సరంలో పోలవరం ప్రాజెక్టు పనులను మొదలుపెట్టి మధ్యలో ఆపివేసినా, రాష్ట్ర విభజన సందర్భంగా ఏదైతే ఈ రాష్ట్రంలో ఉన్న ప్రజలందరు కూడా రాష్ట్ర విభజనకు వ్యతిరేకంగా పోరాడినప్పుడు మరి ఆ రోజును ఈ ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా తీసుకుంటామని కేంద్ర ప్రభుత్వం ఆనాడు చెప్పడం జరిగింది. ఎందుకంటే, దాదాపు ఐదు నుంచి ఆరు లక్షల ఎకరాలకు పైగా భూమిలో పంటను పండించడానికి, వేలాది గ్రామాల యొక్క తాగునీటి అవసరాలను తీర్చే ప్రక్రియలో పోలవరం ప్రాజెక్టు అత్యంత ప్రాధాన్యమైనది. అంతేకాకుండా, హైడల్ పవర్‌పరంగా చూస్తే దాదాపు మనకు 960 మెగావాట్ల హైడల్ విద్యుత్తును ఆ ప్రాజెక్టు ద్వారా రాష్ట్ర అవసరాలకు వినియోగించుకునే అవకాశం ఉన్న బహుళార్థసాధకమైన ప్రాజెక్టు పోలవరమని నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, ఈనాడు మనమందరం కూడా ఆలోచన చేయాల్సిన అవసరముంది. ఎందుకంటే, 2004వ సంవత్సరంలో ఈ ప్రాజెక్టును పరిగణనలోకి తీసుకున్నారు. 2004వ సంవత్సరంలో ఈ

ప్రాజెక్టును తీసుకున్నప్పుడు మంత్రి గారు కూడా ఈ సభలో వారి యొక్క సమాధానాన్ని చెప్పారు. ఏ యే కాంపొనెంట్ క్రింద రైట్ కెనాల్‌కు ఎంత ఖర్చు అవుతుంది, లెఫ్ట్ కెనాల్‌కు ఎంత ఖర్చు అవుతుంది, అలాగే మైన్ ప్రాజెక్టు వ్యయం ఎంత అని గానీ, పవర్ హౌస్‌కు ఎంత ఖర్చు అని, ల్యాండ్ అక్విజిషన్‌కు ఎంత ఖర్చు అవుతుందనే విషయాలను వారు సభలో చెప్పడం జరిగింది. దానిలో మనం చూసుకున్నప్పుడు ఏ విధంగా ఈ ప్రాజెక్టు యొక్క అంచనా వ్యయాలు మారుతున్నాయనేది ఒకసారి విశ్లేషణ కూడా చేయాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే, ఇవాళ ఈ రాష్ట్రంలో కొంత మంది ఈ ప్రభుత్వం మీద బురదచల్లే ప్రయత్నం చేస్తున్నారు. దాన్ని దృష్టిలో పెట్టుకున్నప్పుడు కొన్ని వాస్తవాలు కూడా ప్రజలకు తెలియాల్సిన అవసరముందనే విషయాన్ని నేను గుర్తుచేస్తున్నాను.

అధ్యక్షా, 2005-06 సంవత్సర కాలంలో పోలవరం ప్రాజెక్టును తీసుకున్నప్పుడు మొత్తం ఖర్చు రూ.10,151.00 కోట్లుగా అంచనా వేయడం జరిగింది. అందులో మైన్ ప్రాజెక్టుకు సంబంధించి రూ.3931.00 కోట్లు, రైట్ కెనాల్, లెఫ్ట్ కెనాల్ రెండింటి నిర్మాణానికి రూ.2 వేల కోట్లు, ఆర్ అండ్ ఆర్‌కు గానూ రూ.18,930.00 కోట్లు అంచనా వ్యయం క్రింద చూపించారు. మనం ఆలోచించాల్సింది ఒకటే, ఆనాడు అంటే 2004వ సంవత్సరంలో రాష్ట్రాలు విడిపోలేదు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలు కలిసి ఉన్నాయి. ఆరోజున ఉన్న ప్రభుత్వం జలయజ్ఞం అనే ఒక కార్యక్రమాన్ని తీసుకుంది. ఆ కార్యక్రమం క్రింద ఈ ప్రాజెక్టును తీసుకుంటే ఎంత పురోగతిని సాధించిందనే విషయాన్ని ఆలోచిస్తే మనకు చాలా ఆవేదన, బాధ కల్గుతుందని కూడా నేను తెలియజేస్తున్నాను. 2004వ సంవత్సరంలో ఈ ప్రాజెక్టును తీసుకున్నప్పుడు మెయిన్ ప్రాజెక్టుకు సంబంధించిన టెండర్లను పిలిచారు. అందు నిమిత్తం పిలిచిన టెండర్లు ఏవైతే ఉన్నాయో రెండు కంపెనీలకు వచ్చినాయి. ఆ రెండు కంపెనీలకు వస్తే, ఆ కంపెనీల ద్వారా పనులు జరగకుండా, వాటిని pre closure చేశారు. కానీ, అది "pre closure కాదు, force closure". ఎందుకంటే, గత పాలకులు వాళ్ల స్వార్థం కోసం, ఏ విధంగా ఆనాటి పాలకుల యొక్క స్వార్థం కోసం పోలవరం ప్రాజెక్టు బలైందనే విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఎక్కడైతే డబ్బులు వస్తాయో, ఎక్కడైతే వాళ్లకు కమీషన్లు వస్తాయో, వాటికి సంబంధించిన పనులను ముగించుకుని పోలవరం మెయిన్ ప్రాజెక్టు ఏదైతే ఉందో ఆ పనులు జరగకుండా ఆగిపోయిన పరిస్థితిని ఒకసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరముందని కూడా నేను తెలియజేస్తున్నాను. ఎందుకంటే, మనం ఇవాళ చూస్తున్నాం. చాలా మంది నాయకులు రకరకాలుగా ఇవాళ మాట్లాడుతున్నారు. ఆ రోజు అధికారంలో ఉండి అపరిమితమైన అధికారాన్ని చెలాయించిన నాయకులు ఎవరైతే ఉన్నారో వాళ్లు ఇవాళ ఈ రాష్ట్రం పట్ల కపట ప్రేమను చూపెడుతున్నారు. మొసలి కన్నీరు కారుస్తున్నారని చెప్పాల్సిన అవసరం కూడా ఉంది. నిజంగానే వాళ్లకు కనుక పోలవరం ప్రాజెక్టు మీద ప్రేమ ఉండి, నిజంగానే వాళ్లు ఏదైతే ఇవాళ విపరీతమైన ప్రేమను పోలవరం ప్రాజెక్టు మీద చూపెడుతున్నారో, ఆ నాయకుల పేర్లు చెప్పడం భావ్యం కాదు గానీ ఆనాడు పార్లమెంట్ సభ్యులుగా ఉన్న వ్యక్తులు, ఆరోజున ముఖ్యమంత్రికి ఆత్మలుగా వ్యవహరించిన వ్యక్తులు ఇవాళ ఏదైతే వాళ్లయొక్క అపరిమితమైన ప్రేమను చూపెడుతున్నారో రాష్ట్రం

కలిసి ఉన్నప్పుడు కనుక అదే ప్రేమను పోలవరం ప్రాజెక్టుపైన చూపెట్టి ఉంటే ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి అయ్యేడిది కాదా అని నేను అడుగుతున్నాను. ఇవాళ ఇన్ని సమస్యలు రాష్ట్రం విడిపోయిన తరువాత, ఇన్ని రకాల సమస్యలు ఎదుర్కోవాల్సిన అవసరం ఏముందని కూడా నేను అడుగుతున్నాను. ఆరోజున రూ.10 వేల కోట్లు ఈ ప్రాజెక్టు వ్యయం. మెయిన్ హెడ్ ప్రాజెక్టు వ్యయం క్రింద ఏదైతే ఉందో ఆ మొత్తం రూ. 3900.00 కోట్లు కనుక ఆరోజున ఖర్చు పెట్టి ఉంటే పోలవరం ప్రాజెక్టు పనులు కంప్లీట్ అయ్యేవి. ఆనాటి నుంచి ప్రాజెక్టు పనులను పూర్తిచేయకుండా, కాంట్రాక్టర్లను పనిచేయనీయకుండా అడ్డం పడటం మూలానా ప్రాజెక్టు అంచనాలు ఏ విధంగా పెరిగినాయనే విషయంలో మనం చూస్తే చాలా బాధ కల్గుతోందని చెప్పి నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టు వ్యయం రూ.10 వేల కోట్లుగా 2004-05 సంవత్సరంలో ఉంటే, 2010-11 సంవత్సరానికి ఆ వ్యయం రూ.16 వేల కోట్లకు పెరగడం జరిగింది. అదే విధంగా 2013-14 సంవత్సరానికి ఆ వ్యయం రూ. 58 వేల కోట్లకు చేరింది. చాలా మంది వ్యయం పెంపు మీద కూడా చాలా వివాదాన్ని సృష్టిస్తున్నారు. ఒకసారి నేను వాళ్లకు ఈ సభ ద్వారా విజ్ఞప్తి చేస్తున్నాను.

అధ్యక్షా, 2013వ సంవత్సరంలో కొత్త భూ సేకరణ చట్టం ఈ రాష్ట్రంలో అమలులోకి వచ్చింది. యావత్తు దేశానికి ఈ చట్టాన్ని కేంద్రంలోని ఆనాటి యు.పి.ఎ. ప్రభుత్వం తీసుకురావడం జరిగింది. గతంలో జరిగిన రెండు ఎస్టిమేట్లు భూ సేకరణ కోసం 2005-06 సంవత్సరంలో రూ.1800.00 కోట్లు చూపించారు. 2010-11 సంవత్సరంలో భూ సేకరణ నిమిత్తం రూ. 2900.00 కోట్లు చూపించారు. అదే కొత్త భూ సేకరణ చట్టం ద్వారా ఇవాళ మనం రాష్ట్రంలో భూ సేకరణ ఏ ప్రాజెక్టుకైనా చేయాలంటే రైతుల యొక్క ప్రయోజనాలను కాపాడే విధంగా ఆ కొత్త చట్టం ప్రకారం ఇవాళ ప్రభుత్వంపరంగా రూ. 38 వేల కోట్లు ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి క్రింద కానివ్వండి, భూ సేకరణ కానివ్వండి నిర్వాసితులకు చెల్లించాల్సిన అవసరముందనేది వాస్తవం కాదా అని నేను అడుగుతున్నాను.

అధ్యక్షా, ఇవాళ మనమందరం కూడా కొన్ని అంశాల మీద దృష్టి పెట్టాల్సిన అవసరముందని చెప్పి కూడా నేను ఇవాళ మీద్వారా గౌరవ మంత్రి గారికి ప్రభుత్వం దృష్టికి తీసుకువస్తున్నాను. ముఖ్యంగా నేను కోరేది ఒక్కటే. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి ఇవాళ ఏదైతే కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుగా పోలవరం ప్రాజెక్టును గుర్తించిందో, జాతీయ ప్రాజెక్టు అయిన తరువాత నిజంగానే చట్ట పరిధిలో కనుక చేర్చి ఉంటే, ఆరోజున పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించారే గానీ దానికి సంబంధించిన మిగతా ఆర్థికపరమైన అంశాలు ఏవి కూడా చట్టంలో చేర్చిన నేపథ్యం లేదు. నిజంగానే ఆరోజు ఉన్న చట్టంలో పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన భూ సేకరణ కానివ్వండి, మిగతా అంశాలను రాష్ట్ర పునర్విభజన చట్టంలో కనుక పొందుపర్చి ఉంటే, ఇవాళ ఇన్ని ఇబ్బందులు కూడా ఉండేవి కాదని చెప్పి కూడా నేను తెలియజేస్తున్నాను. అదే కాదు. ఇవాళ పోలవరం ప్రాజెక్టును నిర్మించాలంటే ముంపు ప్రాంతం ఉంది. మీరు ఆరోజున విభజన చట్టం చేసినప్పుడు పోలవరం

ప్రాజెక్టుకు సంబంధించిన ముంపు ప్రాంత పరిధిలో ఉన్న మండలాలు ఏవైతే ఉన్నాయో అవి తెలంగాణ ప్రాంతంలో ఉన్నాయనే విషయాన్ని గుర్తు ఉంచుకోవాల్సిన అవసరముంది. రాష్ట్రం విడిపోయిన తరువాత ఈ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఈ రాష్ట్రంలో ఉన్న తెలుగు ప్రజలందరు కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వం వెనుక ఉన్నామని చెప్పి ఎన్నికల్లో నిరూపించడం జరిగింది. ఎన్నికలైన తరువాత మేం ఆరోజున దిల్లీలో ఉన్నాం. ముఖ్యమంత్రిగా కూడా ఆరోజున వారు ఇంకా బాధ్యతలు చేపట్టలేదు. ఆరోజున వారు దిల్లీ వెళ్లినప్పుడు కూడా ఒక మాట చెప్పడం జరిగింది. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తి కావాలంటే, కచ్చితంగా ముంపు మండలాలు ఏవైతే తెలంగాణ ప్రాంతంలో ఉన్నాయో, ఆ మండలాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బదలాయిస్తే తప్ప ఆ ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిచేయలేమని ఏదైతే లక్ష్యం ఉందో, అది సాధ్యపడదు కాబట్టి ఎట్టి పరిస్థితుల్లో కూడా ఆ మండలాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కలపాలని చెప్పి ఆరోజున భారత ప్రధాన మంత్రి గారిని కోరడం జరిగింది. కేంద్రంలో ఎన్నికల అనంతరం ఏర్పాటు కాబడిన ఎన్.డి.ఎ. ప్రభుత్వం తొలి మంత్రివర్గ సమావేశంలోనే పోలవరం ప్రాజెక్టు క్రింద తెలంగాణ ప్రాంతంలో ఉన్న ఏడు ముంపు మండలాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బదలాయిస్తూ చేర్చిన నిర్ణయం చేయడం మూలానే ఇవాళ పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తిచేయాలనే లక్ష్యం ఏదైతే ఉందో, ఈ ఏడు మండలాల బదలాయింపు వల్లే సాధ్యపడింది. లేకపోతే ఇది కూడా మామూలు ప్రాజెక్టుల మాదిరిగానే పేపర్ల మీద మిగిలిపోయే పరిస్థితి అని కూడా చెప్పి నేను తెలియజేస్తున్నాను.

గౌరవ ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు గారు ప్రమాణ స్వీకారం చేయకముందే, ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టకముందే, ఈ రాష్ట్రానికి సంబంధించిన పోలవరం ప్రయోజనాలను, రాష్ట్ర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని ఆరోజున కేంద్ర ప్రభుత్వం మీద, భారత ప్రధానమంత్రి గారితో మాట్లాడి పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి తెలంగాణ ప్రాంతంలో ఉన్న ఏడు మండలాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి బదలాయింపు చేసిన విషయాన్ని గుర్తుంచుకోవాలని నేను తెలియజేస్తున్నాను. ఇది ఈ ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి, రాష్ట్ర ప్రయోజనాలకు ఈ ప్రభుత్వం ఎంత ప్రాధాన్యతనిస్తుందో తెలియజేయడానికి ఈ ఒక్క అంశం చాలని చెప్పి కూడా నేను తెలియజేస్తున్నాను.

12.50 PM

ఎందుకంటే ఆ విధంగా చేస్తే తప్ప పదవీ బాధ్యతలు చేపట్టనని చెప్పడం, ఆ మూలంగా కేంద్రప్రభుత్వం కూడా ముందుకు వచ్చి సహకరించడం జరిగింది. ఈరోజు పోలవరం ప్రాజెక్టును మనం పూర్తి చేసుకునేందుకు సాధ్యపడిందని కూడా నేను తెలియజేస్తున్నాను. పోలవరం ప్రాజెక్టు అథారిటీని ఏర్పాటు చేశారు. డిజైన్స్ కమిటీ కావచ్చు, రకరకాల కమిటీలు పోలవరంకు సంబంధించి ఏర్పాటు

చేశారు. అధ్యక్షా నేను గౌరవ మంత్రి గారిని కోరుతున్నాను, ఈ ప్రాజెక్టులకు సంబంధించి ప్రధానమైన అంశం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజి, ల్యాండ్ అక్విజిషన్ పూర్తి చేయాలంటే ఇంతకు ముందు చెప్పినట్లుగా ఈ ప్రాజెక్టుకు రూ.38వేల కోట్లు కావాలి. పోలవరం ప్రాజెక్టు అథారిటీలో ఎన్నో అంశాలు ముడిపడి ఉన్నాయి. కేంద్ర ప్రభుత్వం నుండి ఆమోదం పొందాల్సిన అంశాలు చాలా ఉన్నాయి. అవి కేంద్రం దగ్గర పెండింగ్‌లోనే ఉన్నాయి. దానివలన కూడా పోలవరం పనులు జాప్యం జరిగే అవకాశం ఉంది. పోలవరం కాఫర్ డ్యాం గురించి మంత్రిగారు వివరించాల్సిందిగా నేను మంత్రి గారిని కోరుతున్నాను. ఈ మధ్య మనం పేపర్‌లో చూశాం, కాఫర్ డ్యాంకు సంబంధించిన నిర్మాణాన్ని ఆపివేయమన్నారని కొన్ని వార్తలు కూడా వచ్చిన నేపథ్యం ఉంది. నేను గౌరవ మంత్రి గారిని అడుగుతున్నాను, కాఫర్ డ్యాంకు సంబంధించిన అంశం ఏదైతే ఉందో దానిని పరిశీలించి అప్రూవ్ చేయాల్సిన బాధ్యత National Hydro Power Corporation కు ఉంది. కాని ఇంత వరకు కూడా వాళ్లు వచ్చి చూడటం కాని, అప్రూవ్ చేసిన నేపథ్యం కూడా లేదు.

అలాగే డిజైన్స్‌కు సంబంధించిన విషయాలు కేంద్రం దగ్గర అప్రూవల్స్ కోసం ఉన్నాయి, చేయాల్సిన అవసరం ఉంది. ఎందుకంటే మనం పనిచేయడానికి ఉన్న కాలం ఆరు నెలలు మాత్రమే. మిగతా సమయంలో గోదావరి నదిలో వరదలు వస్తాయి, పనులు చేయడానికి ఆస్కారం లేదు. సమయం తక్కువగా ఉంది కాబట్టి ఉన్న సమయంలో పనులు వేగవంతం చేయాలి అంటే ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వంతో, వివిధ ఏజన్సీలతో ముడిపడి ఉన్న వివిధ అంశాలను పూర్తి చేయాల్సిన అవసరం ఉందని కూడా నేను తెలియజేస్తున్నాను. అందుకు నేను మంత్రి గారిని కోరేదేమంటే ఒక ప్రత్యేకమైన యంత్రాంగాన్ని ... ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం చాలా కరస్పాండెన్స్ చేయాల్సి ఉంది. కేంద్రం నుండి రకరకాల అనుమతులు మనం తెచ్చుకోవల్సిన అవసరం ఉంది. అధికారులు ఎవరైతే ఉన్నారో.. వారు ప్రాజెక్టుకు సంబంధించిన పనులు చేస్తారా.. వాటికి సంబంధించిన అనుమతులు కోసం తిరిగితే ప్రాజెక్టుకు సంబంధించిన పనులు జాప్యం జరిగే ఆస్కారం ఉంటుంది. కాబట్టి నేను మంత్రి గారిని కోరేదేమంటే అవసరం అయితే పోలవరంకు సంబంధించి ఏదైతే ఉందో కేంద్ర ప్రభుత్వం దగ్గర ఉన్న అంశాలను త్వరగా పరిష్కరించేందుకు ప్రత్యేకమైన ఏజన్సీని నియమించితే బాగుంటుందనే సూచన ప్రభుత్వానికి చేస్తున్నాను. ఎందుకంటే ఉన్న అధికారుల మీద భారం భారం వేస్తే ఉన్న పనులు కూడా జరిగే పరిస్థితి లేదు. ఇది రాష్ట్రం మొత్తానికి సంబంధించిన ప్రత్యేకమైన ప్రాజెక్టు కాబట్టి దానికి కేంద్ర ప్రభుత్వంతో సమన్వయం కావచ్చు, రాష్ట్రంలో వివిధ అధికారుల దగ్గర కావల్సిన సమాచారం కావచ్చు, డిజైన్స్‌కు సంబంధించిన అంశాలు కావచ్చు, వీటినన్నింటినీ చేసే ప్రక్రియలో ఒక ప్రత్యేకమైన అథారిటీని

రాష్ట్రంలో ఏర్పాటు చేస్తే దానివల్ల ఉన్న అధికారుల మీద పనిభారం తగ్గుతుంది. వారు మరింత సమర్ధవంతంగా ప్రాజెక్టు పనులు పూర్తి చేయడానికి ఆస్కారం ఉంటుంది కాబట్టి దానిపై మంత్రి గారిని సభకు తెలియజేయవల్సిందిగా నేను కోరుతున్నాను.

MR. SPEAKER ; Please Conclude...

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ : అధ్యక్షా.. ఐదు నిమిషాలు

MR. SPEAKER : You have taken twenty minutes.

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ : అధ్యక్షా.. అత్యంత ప్రాధాన్యమైన ప్రాజెక్టు అధ్యక్షా .. ఇది.. మనం ఒక్కసారి ఆలోచన చేస్తే ఈ ప్రాజెక్టులో వివిధ ఏజెన్సీలు ఉన్నాయి. క్వాలిటీ కంట్రోల్‌కు సంబంధించి కావచ్చు Central Soil and Material Research Station కు సంబంధించిన వాళ్లు కాని, అదేవిధంగా పోలవరం అథారిటీ ప్రాజెక్టు... పోలవరం ప్రాజెక్టులో ఏ పని చేయాలన్నా .. క్వాలిటీ కాని, పనులు కాని, డిజైన్స్ కాని, అన్నీ కూడా పోలవరం ప్రాజెక్ట్ అథారిటీ ప్రాజెక్ట్ నేపథ్యంలోనే జరుగుతాయనే విషయాన్ని గుర్తించుకోవాల్సిన అవసరం ఉంది. అందుకనే ఎక్కడా నాణ్యతా పరంగా కూడా ఎక్కడా రాజీలేకుండా చర్యలు తీసుకోవాలని కూడా నేను తెలియజేస్తున్నాను.

అధ్యక్షా మన ముందున్న బాధ్యత ఒక్కటే, పోలవరం ప్రాజెక్టును త్వరిత గతిన పూర్తి చేయడం మన ముందున్న లక్ష్యం. దానిని దృష్టిలో ఉంచుకొన్నప్పుడు ముఖ్యమంత్రి గారు ప్రతి సోమవారం కూడా పోలవారం కింద పెట్టుకొని రెగ్యులర్‌గా సమీక్షలు చేస్తున్నారు. వాటికి సంబంధించిన అంశాల మీద ప్రత్యేకమైన దృష్టి పెడుతున్నారు. కానీ ఆచరణలోకి వచ్చేటప్పటికీ వివిధ ఏజెన్సీల మధ్య సమన్వయం కానివ్వండి, లేదా కేంద్ర ప్రభుత్వం నుండి రావల్సిన వివిధ డిజైన్స్ కానివ్వండి, వివిధ అంశాలకు సంబంధించి అనుమతులు జాప్యం జరుగుట మూలంగా పనులు మరింతగా వేగవంతం అయ్యేందుకు కొన్ని ఇబ్బందులు వస్తున్నాయి కాబట్టి వాటిని పరిష్కరించే దిశగా ... మంత్రి గారు .. జనరల్‌గా మనం చూస్తుంటాము.. కొన్ని ప్రాజెక్టులు ఉంటే ఆ ప్రాజెక్టులకు Administrator cum Chief Engineers ను కొన్ని ప్రత్యేకమైన ప్రాజెక్టులకు నియమించడం జరుగుతోంది. పోలవరానికి ఆ విధంగా చేస్తే పనులు వేగవంతంగా జరిగేందుకు ఆస్కారం ఉంటుంది. కాబట్టి పోలవరం ప్రాజెక్టులో త్వరితగతిన చీఫ్ ఇంజనీర్స్ అలాగే చీఫ్ ఇంజనీర్ కం అడ్మినిస్ట్రేటర్‌ను నియమిస్తే, ప్రత్యేకంగా దానిమీద కొన్ని నిర్ణయాలు తీసుకునేందుకు కాని, వారు పనులను వేగవంతంగా చేయడానికి కాని ఆస్కారం ఉంటుంది కాబట్టి మంత్రిగారు ఎప్పటిలోగా పూర్తి స్థాయిలో చీఫ్ ఇంజనీర్ కం అడ్మినిస్ట్రేటర్‌ను

నియామకాలు చేస్తారో చెప్ప వలసిందిగా నేను కోరుతున్నాను. పనులు వేగవంతంగా జరగాలన్నప్పుడు ప్రాజెక్టులో ఉన్న ఇంజనీర్స్ వేకన్సీలు ఏవైతే ఉన్నాయో వాటిని పూర్తి చేయవల్సిన అవసరం ఉంది. త్వరితగతిన ఆ ఖాళీలను పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని నేను కోరుతున్నాను. ఈ ప్రాజెక్టులో అత్యంత ప్రధానమైనది ఉన్న ఆయకట్టును స్థిరీకరించడం తోపాటు ఏదైతే తూర్పు, పశ్చిమ గోదావరి జిల్లాల్లో కావచ్చు, అప్ ల్యాండ్స్‌లో ఉన్న కొత్త ఆయకట్టుకు నీరందించాల్సిన అవసరం కూడా ఈ ప్రాజెక్టులో ఉంది కాబట్టి దానికి సంబంధించిన డిస్ట్రిబ్యూటరీకి సంబంధించిన అంచనాలను కూడా తయారుచేసి అనమతులు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ఆవిధంగా కొత్త ఆయకట్టుకు నీరు అందించాల్సి ఉందో ఆయొక్క డిస్ట్రిబ్యూటరీకి సంబంధించిన అంచనాలను కూడా ఎప్పటిలోగా పూర్తి చేసి వాటికి టెండర్లు పిలుస్తారో తెలియజేయాల్సిన అవసరం ఉందని నేను మంత్రి గారిని కోరుతున్నాను. అదేవిధంగా నేను ప్రభుత్వాన్ని కూడా కోరేది ఒక్కటే.. ఎందుకంటే ఈరోజు ప్రధానంగా ప్రతిపక్షానికి సంబంధించిన పార్టీలు ఏవైతే ఉన్నాయో వారు నిర్వాసితులను రెచ్చగొడుతున్నారు. కాబట్టి నేరు కోరేది ఒక్కటే నిర్వాసితుల అంశమనేది ప్రాజెక్టులకు సంబంధించినది అత్యంత ప్రాధాన్యతమైన అంశం. వాళ్ల పరిహారమే కావచ్చు, లేదా పునరావాసమే కావచ్చు. వాటినన్నింటిని కూడా త్వరితగతిన పూర్తి చేయవల్సిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం నుండి ఈ యొక్క పునరావాసం నిమిత్తం ఎంత డబ్బులు వచ్చాయి. ప్రాజెక్టుకు అయితే కొంత డబ్బులు రిలీజ్ చేశారు. పునరావాసంకు సంబంధించిన అంశం అయితే ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నుండి ఎంత డబ్బులు వచ్చినవో తెలియజేయవలసినదిగా నేను కోరుతున్నాను. దానిని త్వరితగతిన కూడా పూర్తి చేయవలసినదిగా నేను కోరుతున్నాను. అదేవిధంగా నేను కోరేది ఒక్కటే, ఎందుకంటే చాలా మంది చాలా సందర్భాలలో మాట్లాడుతున్నారు. ఈ ప్రభుత్వం కాంట్రాక్టర్లుకు కొమ్ము కాస్తుంది. లేదా ఈ ప్రభుత్వం కాంట్రాక్టర్ల వైపు ఉందని మాట్లాడుతున్నారు. నేను అడుగుతున్నాను, అసలు పోలవరం ఇంతకు మునుపు నేను చెప్పినట్లు 2005-06 లో ఉన్న కాంట్రాక్టర్లను తీసివేసి వాళ్లతో బలవంతంగా మేము తప్పుకుంటామని రాయించుకున్న ప్రభుత్వం ఆరోజు ఉంది. అదేవిధంగా 2011వ సంవత్సరంలో టెండర్లు పిలిచారు. ఆరోజున ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం టెండర్లు పిలిచి క్యాన్సిల్ చేయడం జరిగింది. 2012వ సంవత్సరంలో టెండర్లు పెలిచారు. ఆ రోజున ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లను ఫైనలైజ్ చేసింది. ఆరోజున ఉంది తెలుగుదేశం ప్రభుత్వం కాదు అధ్యక్షా.. ఆరోజు ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం ఫైనలైజ్ చేసింది కానీ మేము ఈ ప్రాజెక్టును రాష్ట్ర అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఎట్టి పరిస్థితుల్లో పూర్తి చేయాలనే లక్ష్యంతో సాంకేతిక ఇబ్బందులు ఎదురు రాకుండా ఈరోజు ప్రభుత్వ పరంగా దానిని పనిలో నైపుణ్యం ఉన్న ఏజన్సీలు ఏవి అయితే ఉన్నాయో వాటినన్నింటినీ తీసుకువచ్చి పనులను పూర్తిచేసే ప్రక్రియ

చేపడుతున్నారని తెలియజేసుకుంటున్నాను. నేను మంత్రి గారిని కోరేది ఏమనగా ప్రధానంగా పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి కొన్ని అంశాలు ఉన్నాయి. దీనిలో ఏదైతే కేంద్ర ప్రభుత్వం... రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధించిన ఏదైతే పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన డిజైన్స్ కానివ్వండి, క్లియరెన్స్‌లు కానివ్వండి రావల్సినవి ఏవైతే ఉన్నాయో సుధీర్ఘ కాలంగా అక్కడ నుండి పెండింగ్ ఉన్నాయి కాబట్టి వాటిని త్వరితగతిన తెచ్చుకుంటే తప్ప ప్రాజెక్టును మనం పూర్తిచేసే అవకాశం మనకు ఉండదు కాబట్టి దానిమీద ప్రత్యేకమైన దృష్టిని నిలపాలని నేను కోరుకుంటున్నాను. దానికి కేంద్ర ప్రభుత్వం కూడా మరింత చొరవ చూపాల్సిన అవసరం కూడా ఉందని మీద్వారా తెలియజేస్తున్నాను.

1.00 PM

అదేవిధంగా దానికి కేంద్రప్రభుత్వం కూడా మరింత చొరవ చూపాల్సిన అవసరం కూడా ఉందని నేను తెలియజేస్తున్నాను. ఎందుకంటే ఇవాళ బిజెపి ప్రభుత్వం, తెలుగుదేశం ప్రభుత్వం రెండూ కూడా మిత్రపక్షంగా ఉన్నాయి. ఈ పోలవరం ప్రాజెక్టు అనేది త్వరితగతిన పూర్తిచేసే ప్రక్రియలో కేంద్రం యొక్క సహకారం లేనిదే పోలవరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేయటం సాధ్యపడదు అనేది మనందరికీ తెలిసిన విషయమే. అటువంటి పరిస్థితిలో సుదీర్ఘ కాలంగా కేంద్రప్రభుత్వం దగ్గర ఏవైతే అంశాలు ఉన్నాయో, వాటిని కేంద్రప్రభుత్వం తక్షణమే పరిష్కారం చేయాల్సిన అవసరం ఉందని చెప్పి కూడా నేను తెలియజేస్తున్నాను.

అలాగే ల్యాండ్ అక్విజిషన్‌కు సంబంధించి నిధులు ఏవైతే మంజూరు చేయాలో, ఇప్పటివరకూ నాకు తెలిసి ఒక్క రూపాయి డబ్బులు కూడా రాలేదు. ఎందుకంటే ల్యాండ్ అక్విజిషన్‌లో పోలవరం ప్రాజెక్టులో దాదాపు 2 లక్షల మందికి పైగా నిర్వాసితులు అవుతున్నారు. 300 కు పైగా గ్రామాలను మనం తరలించాల్సిన అవసరం ఉంది. మరి అటువంటి పరిస్థితిలో ఈ ల్యాండ్ అక్విజిషన్ అనేది అత్యంత ప్రధానమైనది కాబట్టి దీనిని నేను కోరుతున్నాను.

MR. SPEAKER: Please conclude..

శ్రీ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్: ఎందుకంటే కొంతమంది విమర్శలు చేస్తున్నారు, మేము కూడా చూశాము. ఎందుకంటే ఈ ప్రభుత్వం రకరకాలుగా ల్యాండ్ అక్విజిషన్‌లో డబ్బులు ఇస్తూ ఉందని. అదెలా సాధ్యం అని నేను అడుగుతున్నాను. 2013 భూసేకరణ చట్టం వచ్చిన తర్వాత, ఒక్క ఎకరం సేకరించాలన్నా కూడా కొత్త చట్టం ప్రకారం చేయాల్సిందే తప్పితే ఇతరత్రా చేయటానికి కూడా సాధ్యపడదు. అటువంటి పరిస్థితిలో కొత్త భూసేకరణ చట్టం ద్వారా మాత్రమే ఈ ప్రాజెక్టు కింద

రాష్ట్రప్రభుత్వం అక్విజిషన్ చేయాల్సిన అవసరం ఉంది. అటువంటప్పుడు కేవలం ఈ ప్రాజెక్టు జరగకూడదనే దానిలోనే విమర్శలు చేస్తున్నారని చెప్పి నేను తెలియజేస్తున్నాను. కాబట్టి నేను ప్రభుత్వాన్ని, మంత్రిగారిని, ముఖ్యమంత్రిగారిని కోరేది ఒకటే అధ్యక్షా. ఎందుకంటే ప్రభుత్వపరంగా ఎంతో దృష్టిని పెడుతున్నారు, సమీక్షిస్తున్నారు. ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకున్నా ఇంకా మరింత దృష్టిని పెడితే తప్పితే ఈ ప్రాజెక్టు పనులు వేగవంతం కాదు. ఏదైతే ప్రభుత్వ పరంగా మనం ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకున్నాము. 2018నాటికి పూర్తి చేసి గ్రావిటీ ద్వారా నీళ్లు ఇవ్వాలనేది ప్రభుత్వం యొక్క లక్ష్యం. ఆ లక్ష్యాన్ని సాధించాలంటే కొన్ని కీలకమైన నిర్ణయాలు కూడా ప్రభుత్వం తీసుకోవలసిన అవసరం ఉందని చెప్పి నేను మీకు తెలియజేస్తున్నాను. దానిలో భాగంగా, ఏదైతే ఉన్న అధికార యంత్రాంగం ఇప్పటికే పని ఒత్తిడితో ఉన్నారు. కాబట్టి, ప్రత్యేకంగా, రాష్ట్ర ప్రభుత్వ పరంగా పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన అంశాల మీద రాష్ట్ర స్థాయిలో ఒక ప్రత్యేకమైన అథారిటీని, ఒక ప్రత్యేకమైన అధికార యంత్రాంగాన్ని ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు నిర్ణయాలు తీసుకునే విధంగా, కేంద్రప్రభుత్వం దగ్గర పెండింగ్ ఇష్యూలు ఏవైతే ఉన్నాయో వాటిని పూర్తి చేసే విధంగా ప్రభుత్వపరంగా చొరవ చూపినప్పుడే మనం అనుకున్న లక్ష్యాల్ని సాధించడానికి సాధ్యపడుతుందని తెలియజేస్తున్నాను.

ఇవాళ కొంతమంది నాయకులు మాట్లాడుతున్నారు. నేను ఒకటే విజ్ఞప్తి చేస్తున్నాను. ఇటు మేము కావచ్చు, అటు ప్రతిపక్షం కావచ్చు, మన లక్ష్యం ఒకటే కావాల్సిన అవసరం ఉంది. పోలవరం ప్రాజెక్టుని త్వరితగతిన పూర్తిచేసే దాంట్లో అందరం కూడా కలిసి పనిచేయాల్సిన అవసరం ఉంది. కానీ అటువంటి దానిని కాకుండా ప్రతిపక్షం అంటే కేవలం దానిని అడ్డుకోవడమో, దాని పని జరగకుండా ఉండటమే మా లక్ష్యం అనుకునే విధానం సరైంది కాదని చెప్పి మీకు తెలియజేస్తున్నాను. ఇది మన ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించిన జీవనాడి. రాష్ట్రంలో 5 కోట్ల ప్రజల జీవితాన్ని ప్రభావితం చేసే ఈ ప్రాజెక్టు మీద ఇటువంటి విమర్శలు చేయటం మంచిది కాదు. మీకు చేతనైతే సహకరించండి. లేదా మా పని మేము చేసే విధంగా మీరు మౌనంగా ఉంటే బాగుంటుంది గానీ ప్రతీ అంశంలో కూడా అడ్డం పడటం మంచిది కాదు అనే విషయం మీకు తెలియజేస్తూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్: జనార్ధన్ రెడ్డి బి.సి.

శ్రీ జనార్ధన్ రెడ్డి బి.సి. (బనగానపల్లె): ధన్యవాదాలు అధ్యక్షా. ఈరోజు దేశం యావత్తు మన గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారిని అపర భగీరథుడిగా పిలుస్తున్నారు. ప్రతీ

సోమవారాన్ని పోలవారంగా చంద్రబాబునాయుడుగారు తన డైరీలో పెట్టుకుని పోలవరాన్ని సమీక్షిస్తున్నారంటే, ఈ పోలవరం మీద వారికి ప్రత్యేక శ్రద్ధ ఎంత ఉందో ప్రజలందరూ కూడా, ఒక్క ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమే గాక, యావత్తు జాతికి సంబంధించి చాలామంది కూడా దానిగురించి మాట్లాడుకుంటూ ఉన్నారు.

అదేవిధంగా పోలవరం ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్‌కే కాదు, జాతికే జీవనాడి అనేటువంటిది జాతీయ నాయకులు కూడా పలు సమావేశాలకు ఇక్కడికి వచ్చినప్పుడు, మన ఆంధ్రప్రదేశ్‌ను సందర్శించినప్పుడు, ఆ ప్రాజెక్టు దగ్గరికి వెళ్లినప్పుడు ప్రతీ ఒక్కరూ కూడా పోలవరం గురించి చెప్పుకోవడం జరుగుతోందని, ఈరోజు మా రాయలసీమవాసులమంతా గర్వంగా చెప్పగలుగుతున్నాము. ముఖ్యమంత్రిగారు ఎప్పుడు ఢిల్లీ వెళ్లినా, ఎంత పని ఒత్తిడిలో ఉన్నప్పటికీ పోలవరం ప్రాజెక్టుకు సంబంధించిన ప్రతీ విషయాన్ని తానే స్వయంగా అధికారుల దగ్గరకు గాని, కేంద్ర ప్రభుత్వం దృష్టికి కూడా తీసుకెళ్లి వాటి సమస్యల మీద తెలుసుకోవటం, పోలవరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తిచేయాలనే ఉద్దేశంతో ప్రతీ దానిని స్వయంగా చూస్తున్న గౌరవ ముఖ్యమంత్రిగారికి మేమందరం కూడా వారికి రుణపడి ఉంటామని తెలియజేస్తూ ఉన్నాము.

ఇప్పుడు ప్రతిపక్ష నాయకుడు తన రాజకీయ ఉనికిని కాపాడుకోవాలని మా రాయలసీమ జిల్లాల్లో తిరుగుతున్నాడు. జరుగుతున్న ప్రాజెక్టులు గాని, ఇరిగేషన్ ప్రాజెక్టులు గాని, అదేవిధంగా పోలవరం తర్వాత ఏదైతే పట్టిసీమ ఉందో, పట్టిసీమ ప్రాంతం నుంచి ఈ రాయలసీమ ప్రాంతానికి వచ్చిన నీరు ఏవిధంగా లభ్యమయ్యిందో చెప్పినప్పుడు కూడా, అక్కడ ఉండే ప్రజలందరికీ కూడా తప్పుడు సమాచారాన్ని తెలియజేస్తూ ఈరోజు ఈ పాదయాత్ర అంతా కూడా చేస్తున్నాడని తెలియజేస్తున్నాను. పట్టిసీమ వలన ఈరోజు రాయలసీమకు ఎంత లాభం ఉంది, అక్కడ రాయలసీమ వాసులందరూ ఈ ఫలాలతో, రైతులందరూ కూడా ఎంత సుఖసంతోషాలతో ఉన్నారో అక్కడ ఉన్నవారందరికీ తెలుసు. మరి ప్రతిపక్ష నాయకుడు తన తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని నాడు జరిగినటువంటి ఏదైతే గోరకల్లు గాని, అవుకు రిజర్వాయరు గాని, GNSS గాని, HNSS గాని ఆ పనులన్నింటి గురించి ఈరోజు ప్రతీ చోటా, ప్రతీ మీటింగ్‌లో, రాయలసీమలో, తన ప్రాంతంలో జరుగుతోన్న పాదయాత్రలో ప్రభుత్వం మీద లేనిపోని నిందలు వేస్తూ, అసత్యపు ప్రచారాలు చేస్తున్నాడు. అక్కడి ప్రజలందరికీ తెలుసు. తన కళ్ల ముందే పాదయాత్ర చేస్తున్న ప్రాంతంలో ఎక్కడినుండి ఈ నీళ్లు వచ్చాయి, గత మూడు సంవత్సరాల కింద జిఎన్ఎస్ఎస్ గాని, ఎస్ఆర్‌బిసి గాని, ఈ నీరు అంతా లేకపోయినప్పటికీ గౌరవ ముఖ్యమంత్రిగారు పట్టిసీమను తీసుకొచ్చిన తర్వాత, ఆ

పట్టిసీమలోని నీరంతటినీ మా రాయలసీమ ప్రాంతానికి పంపించి అటు కడప, కర్నూలు జిల్లాలకు, అదేవిధంగా మిగుల జలాలను శ్రీశైలం నుంచి ఈరోజు ఎస్ఆర్బిసి ద్వారా గండికోట వరకూ కూడా తీసుకుపోవడం జరిగింది.

అధ్యక్షా, ప్రతిపక్ష నాయకుడిని నేను ఒకటే అడుగుతున్నాను. ఈరోజు అసెంబ్లీ సమావేశాలకు రాలేదు, అక్కడ పాదయాత్ర చేస్తూ, ప్రజలను రెచ్చగొడుతూ ఉన్నాడు. అందర్నీ రెచ్చగొట్టడమే గాక ఆయన తండ్రి అధికారంలో ఉన్నప్పుడు, తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఎంతోమంది కాంట్రాక్టర్లను ఏదైతే ఇప్పుడు ఆ గోరకల్లు రిజర్వాయరు గాని, అవుకు టన్నల్ గాని, అదేవిధంగా జిఎన్ఎస్ఎస్ గాని, ఆ కాంట్రాక్టర్లందరినీ బెదిరించడం జరిగింది. ఆ బెదిరించడం వల్ల కాంట్రాక్టర్లు ఇచ్చే మొబిలైజేషన్ అమౌంట్ ఏదైతే ఉందో ఆ అమౌంట్ను అంతా ఇప్పటి ప్రతిపక్ష నాయకుడు (శ్రీ వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి) ఆనాడు తండ్రి అధికారాన్ని అడ్డం పెట్టుకుని ఆ డబ్బులు తీసుకుని వెళ్లిపోతే ఆ ప్రాజెక్టులన్నీ కూడా ఆగిపోయాయి. ఆ ఆగిపోయిన ప్రాజెక్టులన్నీ కూడా మా గౌరవ ముఖ్యమంత్రిగారు ఎక్కడైతే ఆగిపోయిన ప్రాజెక్టులు ఉన్నాయో వాటిదగ్గర నిద్ర చేసి, లోటు బడ్జెట్ ఉన్నప్పటికీ కూడా రాయలసీమను సస్యశ్యామలం చేయాలి, రాయలసీమ ప్రాంతాన్ని అంతా కూడా ఆదుకోవాలనే ఉద్దేశంతో ఈరోజు కాలువల వెంట రాత్రింబవళ్లు అక్కడే పడుకుని, ఎన్ని ఇబ్బందులున్నప్పటికీ మొన్నటికి మొన్న జిఎన్ఎస్ఎస్ కాలువను కూడా పూర్తి చేయడం జరిగింది. ఇదే అవుకు టన్నల్ గురించి మొన్న మూడు రోజుల కిందట మా బనగానపల్లెలో అవుకు టన్నల్ పూర్తి కాలేదు, అవుకు రిజర్వాయర్ పూర్తి కాలేదు, గోరకల్లు రిజర్వాయరు పూర్తి కాలేదు అని ప్రతిపక్ష నాయకుడు చెబుతున్నాడు. కళ్ల ముందే నీళ్లు వస్తున్నాయి. అవుకు రిజర్వాయరులో ఇప్పటికే రెండున్నర టిఎంసీల నీళ్లు ఉన్నాయి. గోరకల్లు రిజర్వాయరులో దాదాపు 8 టిఎంసీల నీళ్లు ఉన్నాయి. కళ్లు ఉండి కూడా కబోది మాదిరిగా, ప్రజలను ఏవిధంగా తప్పుదోవ పట్టించాలి, కేవలం రాజకీయ ఉనికిని కాపాడుకోవాలని, ప్రతిపక్షంలో ఉండి ఈరోజు ప్రజలను రెచ్చగొడుతున్నారు. ప్రజలందరూ గమనిస్తున్నారు. ఎందుకంటే ఈరోజు నేను గర్వంగా చెప్పగలుగుతున్నాను. 1.40 లక్షల ఎకరాలు నా నియోజకవర్గమైన బనగానపల్లెలో ఉంది. ఈరోజు సర్కారు ప్రాంతానికి పోటీకి దీటుగా మా ప్రాంతంలో కూడా పంటలు పండుతున్నాయి. కాల్వలు అన్నీ కూడా వచ్చాయి. ఎక్కడ చూసినా పచ్చటి వాతావరణంలో ఉన్నాము. మరి ఇవన్నీ కూడా ఆయన పాదయాత్రలో కళ్లముందు నడుస్తూ ఉన్నాడు. నడిచేటప్పటికీ కూడా ఈరోజు మళ్లీ ముఖ్యమంత్రిగారి మీద ఏదైనా ఆరోపణ చేయాలనే ఒక ఉద్దేశాన్ని పెట్టుకుని పాదయాత్ర చేస్తున్నారని మీకు తెలియజేస్తున్నాను. ఎందుకంటే అవినీతికి పాల్పడిన వ్యక్తి,

ప్రతీ క్షణం అవతలి వాళ్లు కూడా అవినీతికి పాల్పడతూ ఉంటారనే ఒక ఆలోచనలో ప్రతిపక్ష నాయకుడు ఉన్నాడని తెలియజేస్తున్నాను. ఈరోజు ఏది ఏమైనప్పటికీ ఎన్ని అడ్డంకులు పెట్టినా మా అపర భగీరథుడు కోరుకున్న ప్రకారం.. మాకు ప్రకృతి కూడా సహకరిస్తుంది.

1.10 PM

ఈరోజు వ్యవసాయంలో రైతులందరికి కూడా, నిన్న పడిన వర్షాల వల్ల ఎక్కడ చూసినా ప్రతి చెరువు, కుంట, వాగులు, రాయలసీమలో ప్రతిచోట నీళ్లు సమృద్ధిగా ఉన్నాయి. ప్రతిపక్ష నాయకుడి పులివెందుల, కడప, కర్నూలు, అనంతపురం ఎక్కడ చూసినా భూగర్భ జలాలు పెరిగిపోయాయి. భూగర్భ జలాలు పెరగడం వల్ల ఈరోజు 30, 70, 80 అడుగులు బోర్లు వేసుకుంటే నీళ్లు వస్తున్నాయి. ముఖ్యమంత్రి గారు జిఎన్ఎస్ఎస్, ఎస్ఆర్బిసి ద్వారా నీళ్లు తీసుకొవెళ్లి గండికోటకు ఇస్తే..

(బెల్)

పులివెందులలో ఉన్న ప్రజలందరూ కూడా విజయవాడకు వచ్చి సన్మానం చేసిన విషయం జగన్మోహన్ రెడ్డి గారికి తెలియదా అధ్యక్షా. ఏదిఏమైనప్పటికీ ప్రకృతి మాతోపాటు ఉంది. భగవంతుడి దయవలన ముఖ్యమంత్రి గారి ధృడ సంకల్పం నెరవేరాలని, త్వరలో పోలవరం పూర్తి కావాలని కోరుకుంటూ ఈ అవకాశం ఇచ్చిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అధ్యక్షా.

మిస్టర్ స్పీకర్ ః ప్రభాకర్ చౌదరి గారూ..

శ్రీ వి. ప్రభాకర్ చౌదరిః థాంక్యూ సార్. అధ్యక్షా, పోలవరం ఆంధ్రప్రదేశ్ యొక్క వరం. అందులో గోదావరి జీవనది అయితే, పోలవరం ఆంధ్రప్రదేశ్ ప్రజలకు జీవనాడి. ఈ రాష్ట్రంలో అనేక నదులు ఉన్నాయి. నేను రాయలసీమ ప్రాంతం నుంచి వచ్చినవాన్ని అధ్యక్షా. ఆ ప్రాంతంలో చిత్రావతి, పెన్నా, తుంగభద్ర, కృష్ణా లాంటి నదులు ఉన్నప్పటికి కూడా అవి ఏవి కూడా జీవనదులు కావు. కాలక్రమేణ, వర్షాభావ పరిస్థితుల మూలానా వరుణదేవుని కరుణ కోసం అనునిత్యం నిరీక్షించే రైతులకు ఎప్పుడూ, ప్రతిఏటా కూడా ఆశాభంగమై పంట నష్టం జరిగే పరిస్థితి ఉంటుంది. అలాంటి పరిస్థితుల్లో గ్రామీణ ప్రాంతాలలో ఉపాధి లేకుండా, ఆకలి మంటలు తీర్చుకోడానికి ఆగ్రావేశాలతో వరుణదేవుని కోసం ఎదురు చూసే ఆ పరిస్థితుల్లో కొంతమంది రచయితలు, కవులు, ప్రజా సంఘాలు కూడా రాయలసీమకు కృష్ణా జలాలు మళ్లించాలి అని అనేక రకాలుగా ఉద్యమాలు, అనేక దశాబ్దాలుగా ఆ ప్రాంతం నుంచి వచ్చాయి. అందులో భాగంగా 'రాయలసీమ కన్నీటి గాథ' అనే పుస్తకం. రాయలసీమ

కల్పవృక్షం కావాలంటే కృష్ణా జలాలు మళ్లించాలని పలు రకాల ఉద్యమాలు ఆనాడు వచ్చాయి. దీనినే అదనుగా తీసుకొని రాయలసీమ ప్రాంతంలో కాంగ్రెస్ పార్టీ నేతలు ఆనాడు పాదయాత్రల పేరుతో అనేక ఉద్యమాలు చేశారు. ఆరోజు 1983లో తెలుగుగంగా ప్రాజెక్ట్ రాయలసీమ ప్రాంతానికి నందమూరి తారక రామారావు ప్రత్యేక శ్రద్ధ కనపరచి, ఆ ప్రాంతంలో నీళ్లు ఇవ్వడానికి ప్రయత్నం చేస్తే ఆరోజు కూడా తెలుగుగంగ ద్వారా మద్రాసుకు నీళ్లు తీసుకుపోతున్నారని, తెలుగుగంగ వల్ల రాయలసీమకు ఒరిగేది ఏమీ లేదని అన్న సందర్భాన్ని ఈ సభ ద్వారా గుర్తు చేస్తున్నాను.

రాయలసీమలో ప్రాజెక్టులు ఏమి వచ్చినా కూడా, రాయలసీమకు నీటి పారుదల కోసం ఎలాంటి ప్రయత్నం చేసినా కూడా రాజకీయంగా దెబ్బతీయడానికి, ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికి, అసత్య ప్రచారం చేయడం వీరందరికీ (ప్రతిపక్షాన్ని ఉద్దేశించి) వెన్నెతోపెట్టిన విద్య. కృష్ణా జలాలు రాయలసీమ ప్రాంతానికి ఏవిధంగా వస్తాయి, ఇది సాధ్యమా అని మేము కూడా చాలామంది అనుకున్నాం. దానికి కారణం, చదువుకున్న రోజుల్లో మేము విన్నాం. కె.ఎల్. రావు గారు సర్కారు ప్రాంతానికి సంబంధించిన వ్యక్తి. ఆయన కేంద్ర మంత్రిగా ఉన్నప్పుడు గంగా-కావేరి లింక్ చానల్ చేస్తే ఉత్తర భారతదేశంలో వరదలను నివారించవచ్చు, దక్షిన భారతదేశాన్ని అభివృద్ధి చేసుకోవచ్చు, నీటిపారుదల సౌకర్యాలు కల్పించవచ్చు అని చెపితే, ఆరోజు మాకు తెలిసిన విషయం చిత్తూరు పార్లమెంట్ సభ్యులు రంగా గారి శిష్యుడు రాజగోపాల్ నాయుడు గారు చెప్పేవారు రూ.36,000 కోట్లు ఖర్చు పెడితే నదుల అనుసంధానం జరుగుతుందని, ఇది సాధ్యమా అనుకున్నాం. కానీ కాలాక్రమేనా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రి అయిన తరువాత, రాష్ట్ర విభజన తరువాత రాయలసీమ ప్రాంతానికి ఈ పట్టిసీమ ద్వారా నీళ్లు వస్తాయి, గోదావరి నీళ్లను పట్టిసీమ ద్వారా కోస్తా ప్రాంతానికి ఇవ్వవచ్చు అంటే, పోలవరం ప్రాజెక్ట్ కట్టేటప్పుడు ఈ పట్టిసీమ వల్ల ఉపయోగం ఏంటీ, రూ.1,300 కోట్లు వ్యయం చేస్తే ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని, అసత్య ప్రకటనలతో కూడిన ప్రచారాలు ప్రతిపక్ష నాయకుడు చేస్తే, మేము కూడా అనుమానం పడ్డాము.

పట్టిసీమ ఏవిధంగా ఉపయోగపడిందంటే.. మా రాయలసీమ ప్రాంతంలో ఒక నానుడి ఉంది. ఎవరో ఒక వ్యక్తి వచ్చి అయ్యా, నాకు దాహం వేస్తోంది తాగడానికి నీళ్లు ఇవ్వమని ఒక వ్యక్తిని అడిగితే, నేను బావిని తవ్వుతున్న, ఆ బావిని తవ్విన తరువాత నీళ్లను ఇస్తానంటే, నాకు ప్రాణం పోతుంది వెంటనే నీళ్లు ఇమ్మంటే.. ఆవిధంగా పోలవరం ప్రాజెక్ట్ పూర్తి అయిన తరువాత మాకు నీళ్లు

వస్తాయంటే, అవి బావిలాగ ఎప్పుడు ఉపయోగపడుతుందో ఏమో గానీ, తాత్కాలిక ప్రయోజనాల కోసం, తక్షణ ఉపసమనం కోసం, ఈ పట్టిసీమ ఉపయోగపడిందని, మేమంతా శాసనసభ్యులం ఆ ప్రాంతానికి పోయి కళ్లారా చూశాం.

(అధికార పార్టీ సభ్యులు బల్లలు చరిచారు)

ఎవరో చెపితే వినేది ఒక కథ, నిజం కాకపోవచ్చు. కానీ కళ్లతో చూసింది, ప్రత్యేక్షంగా చూసింది మాత్రం నిజం, యథార్థం. ఆవిధంగా శాసనసభ్యులమంతా పట్టిసీమకు పోయాం. పట్టిసీమ ప్రాజెక్ట్ వల్ల మరొక రకమైన ఆరోపణ చేశారు. దీని వల్ల ఏమి ఉపయోగం? డబ్బులు వృథా అవుతాయంటే, మేము ప్రత్యక్షంగా జల వనరుల శాఖా మంత్రి శ్రీ దేవినేని ఉమామహేశ్వర రావు గారి వెంట వెళితే, అక్కడ పెట్టిన మోటర్లు గానీ, అక్కడ ఉన్న స్ట్రక్చర్స్ గానీ, వాటిని ఎప్పుడైనా మార్చుకొని, ఏ లిఫ్ట్ ఇరిగేషన్‌కో, రాయలసీమ ప్రాంతంలో ఉపయోగపడతాయని, ఎంతో ఆలోచనాపరంగా ప్రజల ధనం దుర్వినియోగం కాకుండా ఈ ప్రాజెక్ట్ నిర్మాణం చేశారని మేమంతా ఎంతో ఆనందపడ్డాం. ఇలాంటి పరిస్థితులలో ఈవిధమైన ఆలోచన ఉన్న ప్రతిపక్షనేతని.. మనం ఒక్కసారి ఆలోచించాలి అధ్యక్షా.

గతంలో అనేక ఉద్యమాలు చేసిన ఈ వ్యక్తులు రాయలసీమకు, కోస్తా ప్రాంతానికి మధ్య విభేదాలను సృష్టించి, ప్రాంతీయ విభేదాలు కూడా కలిగించే అనేక ప్రయత్నాలు, అనేక ఉద్యమాల ద్వారా చేశారు. కానీ అదృష్టవశాత్తు కోస్తా ప్రాంతానికి సంబంధించిన వ్యక్తి శివరాం కృష్ణ గారు హంద్రీ-నీవా ప్రాజెక్టుని, మాకు ఆయన అనేక పర్యాయాలు పరిశ్రమించి, నందమూరి తారక రామారావు గారి మదిలో మెదిలేట్లు ప్రయత్నం చేసి, Handri-Neeva Investigation Project అని మొట్టమొదట నందమూరి తారక రామారావు గారు ఆనాడు అనంతపురంలో ఇన్వెస్టిగేషన్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఘనత తెలుగుదేశం పార్టీది అధ్యక్షా.

శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు రాయలసీమ ప్రాంతం నుంచి వచ్చిన వ్యక్తి. ముఖ్యమంత్రి అయిన తరువాత ఈ రాయలసీమ ప్రాంతానికి న్యాయం చేస్తాడని ఆలోచించాం. ఈ పట్టిసీమ ద్వారా నదుల అనుసంధానం గురించి ఆరోజు చరిత్రలో అనేక పత్రికల ద్వారా, ప్రకటనల ద్వారా చూశామో ఈరోజు ఆచరణయోగ్యం చేసిన చరిత్ర ఈ తెలుగుదేశం పార్టీకి, ఈ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి గారికి ఉందని ఈ సభ ద్వారా తెలియజేస్తున్నాను.

ఒక అనుమానం వస్తుంది అధ్యక్షా. ఎందుకంటే వేరే ఆలోచించాల్సిన అవసరం లేదు. 'ఆవు చేలో మేస్తే దూడ గట్టున మేస్తుందా' అని ఆరోజు తండ్రి రాయలసీమ ప్రాంతంలో ఉద్యమాలు రెచ్చగొట్టి, ఏ ప్రాజెక్ట్ కూడా రాయలసీమకు రాకుండా చేసిన సందర్భంలో, ఈరోజు కుమారుడు కూడా తండ్రి బాటలో పయనిస్తున్నాడు.

జలయజ్ఞం పేరుతో ధనయజ్ఞం చేసి, రూ.1 లక్ష కోట్లు వ్యయం చేశారు. పట్టిసీమ ప్రాజెక్ట్ గానీ, పోలవరం ప్రాజెక్ట్ గానీ కొద్దిగా అంచనాలు పెంచారంటుంటే, కాలక్రమేణా, ధరలు పెరిగిన మూలాన, వివిధ కారణాల వల్ల కొంత వ్యయం పెరుగుతుంది. ఆనాడు జలయజ్ఞం పేరుతో 'దొంగల చేతికి తాళాలు' ఇచ్చినట్లు రాయలసీమ ప్రాంతంలో కాంట్రాక్టర్లనే ఎస్టిమేట్లు వేసుకోమన్నట్లు, ఎస్టిమేషన్స్ వేసే రాజన్ అనే చీఫ్ ఇంజనీర్ ద్వారా, వారికి కడుపునిండే వరకు, వారికి సంతృప్తికరంగా ఉండేంతవరకు కూడా రేట్లను పెంచి మొబలైజేషన్ పేరుతో డబ్బులు ఇచ్చి.. ఈరోజు ప్రజాప్రతినిధులు, ఎంతోమంది వందల, వేల కోట్లకు ఎదిగారంటే కారణం, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయాల్సిన అవసరం, ఆవశ్యకత వారికి ఏర్పడింది గానీ ఈ ప్రభుత్వానికి కాదు. రూ.1,300 కోట్లతో 80 నుంచి 120 టిఎంసిలు రాయలసీమ ప్రాంతానికి నీళ్లు ఇస్తే రూ.1 లక్ష కోట్లు ఖర్చు పెట్టి రాయలసీమ ప్రాంతంలో ఒక్క టిఎంసి నీళ్లు ఇచ్చారా అని ఆత్మ విశ్లేషణ చేసుకోవాలి.

(బెల్)

రెండు నిమిషాలు మాట్లాడతాను అధ్యక్షా. పోలవరం ప్రాజెక్ట్ వల్ల త్వరితగతిన పనులు జరుగుతున్నాయని, ముందుకు సాగుతున్నాయని ముఖ్యమంత్రి గారు అనునిత్యం పర్యవేక్షిస్తుంటే, లోక్‌సత్తా అధినేత జయప్రకాశ్ నారాయణ గారు, జాతీయ పార్టీనేత సిపిఐ నారాయణ గానీ, కేంద్ర జలవనరుల శాఖామంత్రి గడ్కరీ గానీ అందరూ ప్రశంసిస్తుంటే, ఈ శ్రమను, చేసేటటువంటి ప్రయత్నాన్ని, రాష్ట్ర సుభిక్షానికి దోహదపడే కర్తవ్యాన్ని ప్రతిపక్ష నాయకుడు ఏరోజైనా ప్రశంసించాడా, ఆ మనస్సు ఉందా అని ఆలోచించాలి. పైగా పోలవరం ప్రాజెక్ట్‌ను కేంద్ర ప్రభుత్వం నిర్మాణం చేయాలని అంటున్నారు.

ఈరోజు రాష్ట్రంలోనే కాదు, దేశంలోనే పంజాబ్, పశ్చిమ బంగాల్ కేంద్ర ఆధీనంలో Teesta Project అనేక దశాబ్దాలుగా నిర్మాణం జరుగుతోంది. కానీ మన ఆంధ్రప్రదేశ్‌లో శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు ప్రజలకు ఇచ్చిన హామీ, రాయలసీమ ప్రాంతంలో కరవు తెలిసిన వ్యక్తిగా పోలవరం త్వరితగతిన పూర్తి చేసి రాయలసీమను కూడా ఆదుకోవాలనే విధానాన్ని ప్రతిపక్ష నాయకుడు

ప్రశంసించాలి, అభినందించాలి కానీ విమర్శిస్తూ, అనునిత్యం దానికి అవరోధం కల్గించే దుస్థితి ఈ రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షం ప్రయత్నం చేయడం నిజంగా దౌర్భాగ్యం, శోచనీయం అధ్యక్షా.

ఈవిధంగా మీ ద్వారా జలవనరుల శాఖామంత్రి గారిని అడుగుతున్నాను, అభ్యర్థిస్తున్నాను. పోలవరం ప్రాజెక్టును త్వరితగతిన పూర్తి చేయడానికి కొంత కఠినమైన నిర్ణయాలు తీసుకోవాలి. గతంలో Transstroy Company నిర్మాణం చేస్తుంటే, అది తెలుగుదేశం పార్టీకి చెందిన సంస్థ అని, దానికి అవకాశం ఇచ్చారని ప్రతిపక్ష పార్టీ అవాక్కులు, చవాక్కులు పేల్చారు. ఈరోజు Transstroy Company పనులు కొనసాగించాలని అంటున్నారు.

1.20 PM

అంటే కేవలం ఈ రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయాలని చంద్రబాబునాయుడుగారు చేసిన యజ్ఞాన్ని భగ్నం చేయాలి. ఏవిధంగా అయిన ఈ రాష్ట్రం విధ్వంసానికి పోవాలి. ప్రభుత్వం అప్రతిష్టపాలు అయితే, తెలుగుదేశం పార్టీ ప్రజల్లో కొంత ఆగ్ర ఆవేశాలు పెరిగితే, ప్రజల్లో విశ్వాసం కొల్పోతే, అధికారంలో ముఖ్యమంత్రిగా కూర్చోవాలనే తపన తప్ప, ప్రజా సమస్యల పట్ల గానీ, శ్రేయస్సు పట్ల గానీ ఏరోజు ఆలోచించిన దాఖలాలు లేవు. చాలామంది ప్రతిపక్ష నేతలను చూశాం. ఏదైనా ప్రభుత్వంలో లొసుగులు ఉంటే, విధివిధానాల్లో ఏవైనా లోపాలు ఉంటే, దానిని సరిదిద్దడానికి ప్రజల పక్షాన మాట్లాడతారు. అదేవిధంగా మరింతగా ప్రజల పక్షాన మాట్లాడి, ప్రజల చేత అభిమానాన్ని పెంపొందించుకుంటారు. ఏ రాష్ట్రం చూసినా, ఏ ప్రాంతం చూసినా, రాజకీయ పార్టీనందు చూసినా (బెల్) విభేదాలు విస్మరించి అందరూ కూడా ఆ ప్రాంత అభివృద్ధి కోసం పాటుపడేలా చూశాం. ఈవిధంగా దానికి విరుద్ధంగా, తను రాయలసీమ వ్యక్తి అయి ఉండి రాయలసీమపై అభిమానం కూడా లేకుండా, రాష్ట్ర ప్రయోజనాలు లేకుండా, కేవలం వ్యక్తిగత అజాగ్రత్తతో సాగేటటువంటి వ్యక్తుల యొక్క వ్యక్తిత్వాలు కూడా ప్రజలు గమనిస్తున్నారని చెప్పి ఈ వేదిక ద్వారా, ఈ సభ ద్వారా మీకు తెలియజేస్తూ, మంత్రిగారు త్వరితగతిన పూర్తి చేయడానికి ప్రయత్నం చేయాలి, ఎలాంటి విమర్శలు వచ్చినా, ప్రతిబంధకాలు వచ్చినా ఎదురు ఉండాలి, కేంద్రం నుంచి అధికంగా నిధులు పొందాలి, వీలైతే కొత్తగా అనేక చర్యలు చేపట్టి ఈ పనుల నిర్మాణం శరవేగంగా జరగాల్సిందిగా మీద్వారా మంత్రిగారిని అభ్యర్థిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ ః గీతాగారు.

శ్రీ మీసాల గీత (విజయనగరం)ః ధన్యవాదాలు అధ్యక్షా, దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన ప్రాజెక్టు. ఆంధ్రరాష్ట్ర ప్రజల ఎనిమిది దశాబ్ధాల నాటి చిరకాల వాంఛ, దేశంలో 16 జాతీయ ప్రాజెక్టులు ఉంటే అందులో ఒకే ఒక్క బహుళార్థక ప్రాజెక్టు అయిన "పోలవరం ప్రాజెక్టు" ని 2018వ సంవత్సరం కల్లా గ్రావిటీతో నీళ్లు ఇవ్వడం, 2019వ సంవత్సరానికి ప్రాజెక్టుని పూర్తి చేయడం వంటి లక్ష్యాన్ని పెట్టుకొని, ముందుకు సాగుతూ ఆంధ్ర రాష్ట్ర ప్రజల చిరకాల వాంఛని నెరవేర్చే దిశలో పయనిస్తున్న మన గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారాచంద్రబాబునాయుడుగారికి, అలాగే ఇరిగేషన్ మంత్రివర్యులు శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు గారికి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. పోలవరం ప్రాజెక్టు గురించి ప్రతిపక్షాలు మాట్లాడినప్పుడు... లేకపోతే ఇన్ని సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న ఈ ప్రాజెక్టుని అసలు ఏవిధంగా పూర్తి చేస్తారు, ఏంటి ఈ ప్రాజెక్టు అని చాలా కన్‌ఫ్యూజన్‌గా ఉందని చాలా రకరకాల మాటలు వినిపించేవి.

మన ప్రభుత్వం వచ్చిన తరువాత తీసుకుంటున్న చర్యల పట్ల చంద్రబాబునాయుడుగారు ఈప్రాజెక్టుని పూర్తి చేయగలరనే నమ్మకాన్ని ప్రజల్లో ఉన్న దాన్నిబట్టి ముందుకి వెళ్తున్నప్పటికీ కూడా మొన్న గౌరవ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబునాయుడుగారి ఆదేశాల మేరకు మన జల వనరుల శాఖామంత్రి ఆ ప్రాజెక్టు దగ్గరకి తీసుకువెళ్లడం జరిగింది. నిజంగా ఆ ప్రాజెక్టులో ఉన్న జలసిరిని గానీ, అక్కడ జరుగుతున్న నిర్మాణ పనులు గానీ చూసిన తరువాత మాకందరికీ అద్భుతం అనిపించింది. ఎందుకంటే ఇంతవరకు కూడా ప్రొజెక్టర్ మీదనే చూశాం, నీటి పరవళ్లు ఇంతలా ఉన్నాయా లేకపోతే అక్కడ ఉన్న దాని కన్నా ఎక్కువగా చూపిస్తున్నట్లుగా ఉండేదని ఒక చిన్నపాటి సందేహం కొంతమందిలో ఉండేది. అక్కడకి వెళ్లి అవన్నీ చూసిన తరువాత, మంత్రిగారు ఆ ప్రాజెక్టు గురించి వివరిస్తున్నప్పుడు, ప్రతీ శాసన సభ్యులు కూడా చిన్నపిల్లలు కొత్త ప్రదేశాలకి వెళ్లినప్పుడు ఎలా అద్భుతాలకి లోనవుతారో అలాగే సభ్యులందరం కూడా సంభ్రమాశ్చర్యాలకు గురవడం జరిగింది. అటువంటి అద్భుతాన్ని ప్రతిపక్షం వాళ్లు చూడలేకపోవడం వాళ్ల దురదృష్టంగా ఆరోజు ప్రతీ ఒక్కరం కూడా ఫీల్ అయ్యాం. అయితే ఈరోజు ఆ ప్రాజెక్టుకి సంబంధించి ఏదైతే ప్రతిపక్షం వాళ్లు మాట్లాడటం జరుగుతుందో, ఏదైతే 2004 నుంచి 2014వ సమయంలో వాళ్లు ఉన్నప్పుడు చాలా కార్యక్రమాలు చేశామని చెప్పడం జరిగింది, చాలా వరకు నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగిందని చెప్పారు. వాళ్లు ఈరోజు కల్పనలు చేస్తున్నారు తప్ప అందులో వాస్తవాలు లేవన్న విషయం సందర్శనకు వెళ్లినప్పుడు తెలిసింది. ఇందులో వాళ్లు హెడ్ వర్క్‌ల పనులు 8శాతం వరకు చేయడం జరిగింది. అలాగే మట్టి పనులు 11కోట్ల క్యూబిక్ మీటర్లు ఉంటే, దాంట్లో కేవలం ఒక కోటి మీటర్లు వరకు మాత్రమే చేయడం

జరిగింది. మరి మన ప్రభుత్వం వచ్చిన తరువాత దాంట్లో 72శాతం పనుల్ని చంద్రబాబునాయుడుగారు ప్రతీనెలా కూడా మూడవ సోమవారం ఆ ప్రాజెక్టుని సందర్శించడం గానీ, ప్రతీవారం సోమవారం పోలవారంగా చేసుకొని రెవ్యూలు, టెలీ కాన్ఫరెన్సులు పెట్టడం గానీ, అందర్నీ ఇన్వాల్వ్ చేయడం గానీ, అందరికీ బాధ్యతనిచ్చి అందర్నీ ముందుకు నడిపించి, అక్కడ పనులు చేయించడం ద్వారా 72శాతం పనులు అంటే వెయ్యి యాభై అయిదు లక్షల క్యూబిక్ మీటర్లులో, 785 క్యూబిక్ మీటర్ల పని ఇప్పటికి పూర్తి చేయడం జరిగింది. మేము అక్కడికి వెళ్లినప్పుడు చూస్తే స్పిల్‌వే గానీ, కాంక్రీట్ పనులు గానీ రెండున్నర లక్షల క్యూబిక్ మీటర్లు పూర్తి అయ్యాయి.

అలాగే ప్రధాన డ్యాంలోని diaphram wall పనులు కూడా నడుస్తున్నాయి. విద్యుత్ ప్రాజెక్టుకి సంబంధించిన టెండర్లు కూడా ఈ ప్రభుత్వం వచ్చిన తరువాతే పిలవడం జరిగింది. మరి గతంలో వాళ్లు మాట్లాడుకున్న చాలా వాటిల్లో టెండర్లు పిలవకుండా నత్తనడక పనులు సాగించారు. మరి డ్యాం డిజైన్ గానీ, అనుమతులు గానీ ఈ ప్రభుత్వం వచ్చిన తరువాత మాత్రమే ఖరారు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. మరి సోదరులు బి.సి. జనార్థన్‌రెడ్డిగారు అన్నట్లు ప్రతిపక్షం వాళ్లు కళ్లు ఉండి కూడా చూడలేని పరిస్థితుల్లో గుడ్డివాళ్లుగా వ్యవహరించడం, నిజంగా విచారించవలసిన విషయం. ఎందుకంటే ఈరోజు ఇంత తొందరగా ఈ పనులన్నీ జరుగుతున్నాయని, ఆనాడు మన ప్రభుత్వం వచ్చిన తరువాత ఉమాభారతిగారు పోలవరం ప్రాజెక్టు పనులు ఇంత వేగంగా జరుగుతున్నాయని చూసి చాలా ఆశ్చర్యంగా ఉందని చెప్పడం జరిగింది. ముఖ్యంగా మన గౌరవముఖ్యమంత్రివర్యులు తీసుకున్న చొరవని బట్టి ఈప్రాజెక్టు మీద ఉన్న అవగాహన గానీ, చిత్తశుద్ధిగానీ, తొందరగా పూర్తి చేయాలన్న సంకల్పాన్ని గుర్తించింది కాబట్టే ఈరోజు కేంద్ర ప్రభుత్వం మన ప్రాజెక్టుని, రాష్ట్రం ప్రభుత్వమే ఈ నిర్మాణ పనులు చేపట్టాలని మనకు అప్పజెప్పడం గానీ, నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్‌గారు కూడా రాష్ట్రప్రభుత్వం చేపట్టినట్లయితే ఆ పనులు తొందరగా పూర్తి అవుతాయని తెలియజేయడం, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకునే విధంగా పనులు జరుగుతున్నాయని మనం చూస్తునే ఉన్నాం.

ఎందుకంటే, ఈపనులన్నీ ఇంత తొందరగా జరగడానికి గానీ, జాతీయ ప్రాజెక్టులో ఒకటైనటువంటి కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పశ్చిమ బంగాల్లో చేపట్టిన ప్రాజెక్టు ఈరోజుకి 24సంవత్సరాల అయినా పెండింగ్‌లో ఉందంటే, మరి ఎన్నాళ్ల నుంచో పెండింగ్‌లో ఉన్న ఈ పోలవరం ప్రాజెక్టు, మన ప్రభుత్వం వచ్చిన తరువాత త్వరితగతిన పనులన్నీ కూడా జరుగుతున్నాయి. ఆ ప్రాజెక్టు 2019వ సంవత్సరాని కల్లా పూర్తవడానికి అవకాశం వచ్చిందంటే మనం అర్థం చేసుకోవచ్చు మనం ఎంత తొందరగా ఈ పనులు పూర్తి చేస్తున్నామనేది. అలాగే కేంద్రప్రభుత్వం ఇచ్చిన నిధుల్ని రాష్ట్ర ప్రభుత్వం

పూర్తి స్థాయిలో ఖర్చు పెట్టడం జరిగింది, కాబట్టి ఇంకా నిధుల్ని పెంచి ఇవ్వాలని ప్రాజెక్టు అథారిటీ వాళ్లు ఈరోజు సంతృప్తిని వ్యక్తం చేసి, ఖర్చులన్నీ సక్రమంగా జరుగుతున్నాయి, నాణ్యతతో కూడిన పనులన్నీ జరుగుతున్నాయి, నిధుల్ని పెంచి ఇవ్వాలని కేంద్రానికి సూచించినదని మనం చూడవచ్చు. ఇటువంటివి అన్నీ చేసుకుంటూ ముందుకు వెళుతూ కేవలం పునరావాసం గానీ, పరిహారం గానీ కంటితుడుపు చర్యలు లాగా కాకుండా ఏదైతే కొత్త భూసమీకరణ చట్టం వచ్చిందో దాని ప్రకారంగా కూడా త్వరితగతిన చేసి అక్కడ నిర్వాసితులందరికీ కూడా న్యాయం చేసే దిశగా, రైతులందరూ కూడా లాభపడే దిశగా ఏదైతే కేవలం ఒకటి, రెండు జిల్లాలకే కాకుండా రాష్ట్రంలో ఉండే 13 జిల్లాలకి కూడా సాగునీటికి గానీ, తాగునీటికి గానీ అవసరాలు తీర్చేవిధంగా ఈ బహుళార్థసాధక ప్రాజెక్టు నిర్మాణాన్ని ముందుకు తీసుకువెళుతున్న చంద్రబాబునాయుడుగారికి నిజంగా ఈ రాష్ట్ర ప్రజలందరూ కూడా ఈరోజు జేజేలు పలుకుతున్న విషయాన్ని ఈనాడు తమరి దృష్టికి తీసుకువస్తున్నాను.

ముఖ్యంగా విజయనగరం, విశాఖపట్నం జిల్లాలకి వచ్చేసరికి ఏదైతే ఈప్రాజెక్టు నుంచి వచ్చే జలాలు గానీ, పురుషోత్తపట్నం ఈ ప్రాజెక్టు నుంచి వచ్చేది గానీ, రానున్న రోజుల్లో సాగునీటికి గానీ, తాగునీటికి గానీ అవసరాలు తీర్చే విధంగా ఉందనే విషయాన్ని తమ ద్వారా ఈ సభ దృష్టికి తీసుకువస్తున్నాను. ఇటువంటి కార్యక్రమాలు చేస్తున్న మన ముఖ్యమంత్రిగారికి అవసరమైతే సహకారాన్ని అందించాలి. ప్రతిపక్షం ఎప్పుడూ కూడా నిర్మాణాత్మకమైన సలహాలు, సూచనలు ఇస్తే తప్పనిసరిగా వాటన్నింటినీ తీసుకొని ముందుకు వెళ్తామని చెప్పి ముఖ్యమంత్రిగారు ఎప్పుడూ చెప్పడం జరుగుతోంది. కానీ, ప్రతిపక్షం వారికి ఎటువంటి అవగాహనా లేకపోవడం వలన ఏమాత్రం సలహాలు గానీ, సూచనలు గానీ ఇచ్చే పరిస్థితుల్లేవు. ఈరోజు ఆంధ్రరాష్ట్ర ప్రజలందరూ కూడా అత్యంత తెలివితేటలతో ఈరోజు గౌరవ ముఖ్యమంత్రివర్యులని ఎన్నుకోవడం జరిగిందనే ఉక్రోషంతోనే ఓర్వలేక, ఇటువంటి అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయి కాబట్టి ఆ ప్రజలను ఏవిధంగా అడ్డుకోవాలనే ఉద్దేశంతోనే, అభివృద్ధిని అడ్డుకునే దిశలో, ఈరోజు ప్రతిపక్షం వాళ్లు వెళ్లడం వలన ఈ అడ్డంకులన్నీ అధిగమించడానికి మన ముఖ్యమంత్రిగారు అహర్నిశలు శ్రమపడాల్సి వస్తోంది. ఆంధ్రరాష్ట్ర ప్రజలందర్నీ కూడా మేము ఒకటే కోరుతున్నాం. అహర్నిశలు కూడా ఈ బహుళార్థసాధక ప్రాజెక్టుని పూర్తి చేయడానికి, ఏదైతే కృషి చేస్తున్నారో మన ముఖ్యమంత్రిగారికి, వారందరి తాలూక సహకారాన్ని అందించాలని, ఇటువంటి ఒక మంచి ప్రాజెక్టు, మన జాతికి జీవనాడి, కేవలం ఆంధ్ర రాష్ట్రానికే గాకుండా కేంద్ర జలవనరుల శాఖామాత్యులు శ్రీ నితిన్ గడ్కరి గారు చెప్పినటువంటి (బెల్) ఎవరైతే ఇతర పార్టీ వాళ్లు కూడా ప్రశంసిస్తున్న ఈ ప్రాజెక్టుని, అందరి సహకారంతో ముందుకువెళ్లి, 2019వసంవత్సరానికి

ఈ ప్రాజెక్టు పూర్తి కావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ ఇటువంటి ప్రాజెక్టు చేపట్టినటువంటి మన ముఖ్యమంత్రిగారికి, జలవనరుల శాఖా మంత్రివర్యులకి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ,తమరికి కూడా ధన్యవాదాలు అధ్యక్షా.

1.30 PM

డా. నిమ్మల రామానాయుడు (పాలకొల్లు): అధ్యక్షా, నేడు బహుళార్థ సాధక ప్రాజెక్టుల్లో ఒకటైన పోలవరం ప్రాజెక్టుపై జరుగుతున్న చర్చలో నాకు అవకాశం కల్పించినందుకు ముందుగా తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేడు భారతదేశ చరిత్రలో గాలి, నీరు, అగ్ని, ఆకాశం, భూమిని పంచభూతాలుగా మనందరం పరిగణిస్తాము. ఈ పంచ భూతాల్లో నీరు అనేది అత్యంత ప్రాధాన్యమైనది మరియు ప్రాముఖ్యమైనది. ఎందుకంటే, కోట్లాదిమంది ప్రజల దాహార్తిని తీర్చాలన్నా, ఆకలిని తీర్చాలన్నా నీరు యొక్క అవసరం మనందరికీ కూడా తెలుసు. అటువంటి నీరు ప్రత్యేకించి మన ప్రాంతానికి గోదావరి జలాల ద్వారా వస్తుందనే విషయం మనందరికీ తెలుసు. అటువంటి గోదావరి పొంగితే ప్రాణభయం. అటువంటి గోదావరి ఎండితే ఆకలి భయం. నేడు ప్రజలకు అటువంటి భయం లేకుండా పోలవరం ప్రాజెక్టును నిర్మించాలనే ఆలోచనతో ఈ రాష్ట్రప్రభుత్వం ముందుకు వెళుతోంది. ఎందుకంటే, ప్రతి సంత్సరం గోదావరి నుంచి వృధాగా 3వేల టి.ఎం.సి.ల నీరు సముద్రంలో కలిసిపోతున్న పరిస్థితి మనందరం చూస్తున్నాము. గతంలో మేము ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కాటన్ మహాశయుడి మనవరాలు ధవళేశ్వరం బ్యారేజిని సందర్శించడం జరిగింది. ఆ బ్యారేజి నుంచి వృధాగా పోతున్న వరదనీటిని చూసి మా తాత ఈ ధవళేశ్వరం బ్యారేజిని నిర్మించిన తర్వాత ఈ ప్రాజెక్టు నిర్మాణం ఎవరూ చేయలేదా అని ఆమె అడిగినపుడు మేమంతా తలదించుకున్న పరిస్థితిని ఆరోజు మేము అనుభవించాము. అటువంటి పరిస్థితుల్లో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ఆంధ్రప్రదేశ్ అంటే ఒక అన్నపూర్ణ, ఆంధ్రప్రదేశ్ అంటే ఒక ధాన్యాగారంగా ఏదైతే పేరు పొందిందో అటువంటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని భవిష్యత్తులో ఒక కరవురహిత రాష్ట్రంగా మార్చాలంటే అది ఒక్క పోలవరం ప్రాజెక్టుతోనే సాధ్యమవుతుందని నమ్మిన శ్రీ చంద్రబాబునాయుడు గారు పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి కృషిచేస్తున్న విషయాన్ని ఈరోజు మనమంతా కూడా గుర్తుపెట్టుకోవాలి. దానిలో భాగంగానే, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి అత్యంత అవసరమైన 7 ముంపు మండలాలు తెలంగాణ రాష్ట్రంలో ఉండడం వల్ల ఆంధ్రాలో పోలవరం ప్రాజెక్టు సాధ్యం కాదనే విషయాన్ని గ్రహించి ఆనాడు 2014 సంవత్సరంలో ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం కూడా చేయకుండా, తెలంగాణ ప్రాంతంలో ఉన్న 7

ముంపు మండలాలు ఆంధ్రాకు బదిలీ చేసిన తర్వాతే నేను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తానని శ్రీ చంద్రబాబు నాయుడుగారు కేంద్రంతో చెప్పారు. అధికారం కంటే పోలవరం ప్రాజెక్టు ముఖ్యమని మన ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబు నాయుడు గారు ఆనాడు భావించారు. కేంద్రప్రభుత్వం వెంటనే స్పందించి ఆ 7 ముంపు మండలాలను క్యాబినెట్ సమావేశం జరగకుండానే ఒక ఆర్డినెన్స్ ద్వారా ముందుగానే ఆంధ్రాకు బదిలీ చేయడం ద్వారానే నేడు పోలవరం ప్రాజెక్టు కల సాకారమవుతుందని నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టు యొక్క ఫలితాలు ఏవైతే ఉన్నాయో, అవి ముందుగానే అందాలనే ఉద్దేశంతో పట్టిసీమ ప్రాజెక్టును తీసుకువచ్చి 6 నెలల కాలంలోనే రికార్డుస్థాయిలో పూర్తిచేసి గోదావరి జలాలను కృష్ణా నదికి అనుసంధానం చేయడం జరిగింది. గంగా, గోదావరి వంటి మహానదులు ప్రవహిస్తున్న భారతదేశంలో కూడా నేడు కరవుకాటకాలా అని విదేశీయులు కూడా ఆశ్చర్యపోతున్నారు. అందుకే నదుల అనుసంధానం ఒక్కటే దీనికి మార్గమని ఆనాడు మన తెలుగువాడు శ్రీ కె.ఎల్.రావు గారు చెప్పారు. అటువంటి కలను నేడు నిజం చేస్తూ, మన ముఖ్యమంత్రి శ్రీ చంద్రబాబునాయుడు గారు నదుల అనుసంధానానికి శ్రీకారం చుట్టి గోదావరి జలాలు కృష్ణానదికి అనుసంధానం చేయడం కోసం రూ. 1300 కోట్ల ఖర్చుతో పట్టిసీమ ప్రాజెక్టు నిర్మాణం చేసి దానివల్ల దాదాపు రూ. 15 వేలకోట్ల నుంచి రూ. 20 వేలకోట్ల విలువ కలిగిన పంటలు నేడు మనం రక్షించుకోగలిగిన విషయాన్ని కూడా మనం ఈ సందర్భంగా గుర్తుపెట్టుకోవాలి. ఇంత పెద్దఎత్తున పోలవరం ప్రాజెక్టు పనుల నిర్మాణం జరుగుతూ ఉంటే, ప్రతిపక్ష నాయకులు విమర్శలు చేయడం చాలా దురదృష్టకరం. వాస్తవాన్ని గుర్తించినట్లయితే లోక్‌సత్తా నాయకుడు శ్రీ జయప్రకాష్ నారాయణ గారు, కేంద్ర జలవనరుల శాఖా మంత్రి శ్రీ నితిన్ గడ్కరీ గారు సాగునీటి ప్రాజెక్టు కమీషనరు ఓరా గారు, జలవనరుల స్టాండింగ్ కమిటీ అధ్యక్షులు హుకుం సింగ్ గారు, సి.పి.ఐ. జాతీయ కార్యదర్శి శ్రీ కె.నారాయణ వంటి చాలామంది నాయకులు పోలవరం ప్రాజెక్టు పనుల తీరుపట్ల చాలా సంతృప్తిని వ్యక్తంచేస్తూ, ప్రభుత్వంపై ప్రశంసలు కురిపించారు. ప్రత్యేకించి వృధాగా పోతున్న వరదనీటిని సమర్థవంతంగా వినియోగిస్తున్నామని, రైతులకు చెల్లిస్తోన్న పరిహారం చాలా బాగుందని, పోలవరం ప్రాజెక్టు పనులు వేగవంతంగా, సమర్థవంతంగా జరుగుతున్నాయని ఇంతమంది నాయకులు, అధికారులు చెబుతూ వుంటే ఈ రాష్ట్రంలో ఉన్న కొంతమంది గుడ్డి ప్రతిపక్షనాయకులు పోలవరం ప్రాజెక్టుపై అవాకులు, చెవాకులు మాట్లాడడం చాలా బాధ కలిగిస్తోంది. ఎందుకంటే, మొన్ననే మేము చూశాము. కేంద్రం చేపట్టవలసిన ప్రాజెక్టు రాష్ట్రప్రభుత్వం ఎందుకు చేపడుతోందని వై.యస్.ఆర్. పార్టీకి, కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది

నాయకులు అడుగుతున్నారు. నేడు వాస్తవాలను వారు అర్థంచేసుకోవలసిన అవసరముంది. నేడు భారతదేశంలో 15 ప్రాజెక్టులను జాతీయ ప్రాజెక్టులుగా కేంద్రం తీసుకుంటే, వాటిలో పోలవరం వంటి బహుళార్థసాధక ప్రాజెక్టు ఏదీ లేదనే విషయాన్ని వారు గుర్తుపెట్టుకోవలసిన అవసరముంది. పశ్చిమ బంగ రాష్ట్రంలోని " తీస్తా " అనే ప్రాజెక్టుకు కేంద్రం జాతీయహోదా కల్పించింది. కానీ, ఆ ప్రాజెక్టు పనులు 24 సంవత్సరాల నుంచి నత్తనడక నడుస్తున్నాయి. మిగిలిన జాతీయ ప్రాజెక్టులు కూడా 15 సంవత్సరాల నుంచి నత్తనడక నడుస్తున్న విషయాన్ని కూడా ఈ సందర్భంగా నేను గుర్తు చేస్తున్నాను. ఇటువంటి పరిస్థితుల్లో శ్రీ చంద్రబాబు నాయుడుగారి నాయకత్వంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఎంతో వేగంగా జరుగుతోంది. ఇప్పటివరకూ దాదాపు 22 సార్లు పోలవరం ప్రాజెక్టును సందర్శించి, 37 సార్లు virtual inspection చేసి అవసరమైతే రాత్రి బస కూడా శ్రీ చంద్రబాబునాయుడు గారు పోలవరంలో చేయడం జరుగుతోంది. శ్రీ చంద్రబాబునాయుడు గారి డైరీలో సోమవారాన్ని పోలవారంగా పెట్టుకుని పోలవరం ప్రాజెక్టు పనులను వేగంగా చేయిస్తున్న విషయాన్ని ఈ సందర్భంగా మనమంతా గుర్తుపెట్టుకోవాలి. దానికి ఒక చిన్న ఉదాహరణ కూడా ఉంది. 2013 సంవత్సరం భూసేకరణ చట్టం ప్రకారం కుడి కాలువకు సంబంధించి ఆనాడు రైతులు 700 కేసులు కోర్టులో వేస్తే, వై.యస్.ఆర్. గానీ, 10 సంవత్సరాలు అధికారంలో ఉన్న కాంగ్రెస్‌పార్టీ గానీ ఒక్క కేసును కూడా ఉపసంహరించుకోలేక పోయారు. కానీ, నేడు శ్రీ చంద్రబాబు నాయుడు గారు అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం సంవత్సరం కాలంలోనే రైతులతో మాట్లాడి 700 కేసులను పరిష్కరించి నేడు పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని సాధ్యం చేసిన విషయాన్ని కూడా ఈ సందర్భంగా గుర్తుపెట్టుకోవాలి.

అధ్యక్షా, నేడు పోలవరం ప్రాజెక్టు వ్యయాన్ని విపరీతంగా పెంచుకుంటూ పోతున్నామని వై.యస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ పార్టీకి చెందిన కొంతమంది నాయకులు చెబుతున్నారు. వారు ఒక వాస్తవం తెలుసుకోవాలి. గతంలో రూ. 10 వేలకోట్లు, రూ. 16 వేలకోట్లు ఉన్న పోలవరం ప్రాజెక్టు వ్యయం నేడు రూ.58 వేలకోట్లకు చేరిందంటే, దానికి ప్రధాన కారణం దాదాపు 34 వేలకోట్లు ఆర్.ఆర్.ప్యాకేజి కోసం ఖర్చుచేయాలన్న విషయాన్ని నేడు ప్రతిపక్షాలు గానీ, ప్రజలు గానీ గుర్తుపెట్టుకోవలసిన అవసరముంది. ఆనాడు రూ. 16 వేలకోట్లు ప్రాజెక్టు అంచనా వ్యయం ఉన్నప్పుడు ఆర్.ఆర్.ప్యాకేజి కేవలం రూ. 3 వేలకోట్లు మాత్రమే ఉంది. ఆనాడున్న వై.యస్.ఆర్. గానీ, కాంగ్రెస్ నాయకులు గానీ ఆర్.ఆర్.ప్యాకేజి ద్వారా ఆ రూ. 3 వేలకోట్లు గిరిజనులకు, రైతులకు ఇచ్చి ఉన్నట్లయితే ఈరోజు రూ.34 వేలకోట్ల వ్యయం ప్రభుత్వానికి తగ్గిపోయేది. ఆనాడు వై.యస్.ఆర్.కు గానీ, కాంగ్రెస్ నాయకులకు గానీ గిరిజనులు మరియు రైతులకు నష్టపరిహారం

ఇవ్వడానికి ఇష్టంలేదు. ఎందుకంటే, ఆ 3 వేలకోట్లు రైతులకు, గిరిజనులకు నష్టపరిహారం ఇవ్వాలంటే వారి బ్యాంకు ఖాతాల్లో జమచేయాలి. వారి బ్యాంకు ఖాతాల్లో డబ్బు జమచేస్తే కమీషన్లు ఏవీ రావని ఆ 3 వేలకోట్లు ఆ విధంగా ఖర్చుచేయకుండా మట్టి పనులు చేసుకుంటే డబ్బులు వస్తాయని వారు చేసిన పనివల్ల మాకు ఈరోజు ఆర్.ఆర్.ప్యాకేజి పెరిగి పోలవరం ప్రాజెక్టు నిర్మాణ వ్యయం పెరిగిందని ఈ సందర్భంగా మీకందరికి నేను తెలియజేస్తున్నాను.

1.40 PM

అదే విధంగా మన రాష్ట్రంలో ఇన్ని కష్టాలు, ఇబ్బందులున్నప్పటికీ కూడా పోలవరం ప్రాజెక్టు నిర్మాణ తీరును మనమందరం ప్రశంసించాలి. గతంలో మనం ఉమ్మడి రాష్ట్రంలో మిగులు బడ్జెట్‌లో ఉన్నప్పుడు కూడా పోలవరం ప్రాజెక్టు పూర్తిచేయడానికి గత ప్రభుత్వాలు చర్యలు తీసుకోలేదు. ఆ ప్రాజెక్టును గతంలోనే పూర్తిచేసి ఉంటే రూ.40వేల కోట్ల విలువైన పంటను మనం కాపాడుకొనేవారం. ఆ విధంగా కూడా మనం రైతులను కాపాడుకొనేవారం. ఏది ఏమైనప్పటికీ కూడా చాలా స్వల్పకాలంలో రికార్డు స్థాయిలో పోలవరం ప్రాజెక్టు పూర్తిచేయాలని ఆలోచనతో, ఆరుద్రగారు చెప్పినట్లుగా 'పసిపిల్లవాడికి అందని తల్లిపాల వలె వృథాగా పోతున్న వరదనీటిని నిలిపి', విశ్వనాథ సత్యనారాయణగారు చెప్పినట్లు 'గోదావరి జలాలు భవిష్యత్తులో భారతదేశమంతటా ప్రవహిస్తాయనే మాటలు' నిజం చేస్తున్నందుకు మన గౌరవ ముఖ్యమంత్రిగారికి ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ జి.వి.ఆంజనేయులు (వినుకొండ): అధ్యక్షా, ధన్యవాదాలు. గతవారంలో పోలవరం ప్రాజెక్టును, పట్టిసీమ ప్రాజెక్టును సభ్యులందరం చూశాం. దానితో మా జీవితం ధన్యమైనది. అక్కడ ఒక 75 సంవత్సరాల వృద్ధ రైతు కనిపించాడు. నా జీవితంలో ఈ ప్రాజెక్టు పూర్తవుతుందని అనుకోలేదని, ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూసి, ఎదురుచూసి ఈ ప్రాజెక్టును తన జీవితంలో చూడలేనని అనుకున్నానని చెప్పాడు. పెద్ద పెద్ద యంత్రాలతో జరుగుతున్న పనులు చూశాం. పెద్ద పెద్ద యంత్రాలతో రోజుకు రెండు లక్షల క్యూబిక్ మీటర్ల మట్టిని తరలిస్తున్నాయి. గతంలో నెలల తరబడి చేసే పనిని నేడు ఒక రోజులోనే యంత్రాల ద్వారా చేయడం జరుగుతున్నది. ఆ విధంగా పనులు జరుగుతుండడంతో తాను 2019 కల్లా ఆ ప్రాజెక్టును చూస్తానని నమ్మకంతో ఆ వృద్ధ రైతు చెప్పాడు. ఆ రైతు చెప్పిన మాటలు విన్న నాకు చాలా సంతోషం కలిగింది. పట్టిసీమ నుంచి నీరు గలగలా పారుతుంటే నాకు చాలా ఆనందం వేసింది. గతంలో రాయలసీమలో గత 70 సంవత్సరాల చరిత్రలో సగటున 70 టిఎంసీలకు మించి ఎప్పుడూ నీరివ్వలేకపోయారు. పట్టిసీమ ద్వారా చంద్రబాబు నాయుడు గారు చేసిన కృషి వలన ప్రస్తుతం రాయలసీమకు 109 టీఎంసీలు ఇచ్చి పంటలను సస్యశ్యామలం చేశారు. రూ.1600కోట్లు ఖర్చు పెట్టి గత మూడు సంవత్సరాలలో 17వేల కోట్ల విలువైన పంట దిగుబడి సాధించడంతో రాష్ట్రంలోని రైతాంగాం సంతోషం వ్యక్తం చేస్తున్నది.

పదమూడు జిల్లాల జీవనాడి పోలవరం ప్రాజెక్టు. గత 70 సంవత్సరాలుగా ఆంధ్రప్రదేశ్ ప్రజానీకం ఎదురుచూస్తున్న బహుళార్థ సాథక ప్రాజెక్ట్ పోలవరం ప్రాజెక్ట్. గతంలో ఎంతో మంది ఈ ప్రాజెక్టును నిర్మించాలనుకున్నా కానీ దానిని ఇంతవరకు పూర్తిచేయాలేకపోయారు. గత ప్రభుత్వం రూ.90వేల కోట్లు ఖర్చుపెట్టి అయిదు సంవత్సరాలలో ఈ ప్రాజెక్టులను పూర్తి చేస్తామని చెప్పినా ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలోని పాలకులు జలయజ్ఞాన్ని ధనయజ్ఞంగా మార్చి వేలకోట్ల రూపాయలను వారి జేబులలో నింపుకొని ప్రజల ప్రయోజనాలను ఫణంగా పెట్టారు. కానీ మన ముఖ్యమంత్రిగారు అహర్నిశలూ కష్టపడుతూ ప్రతి సోమవారాన్ని పోలవారంగా మార్చి ప్రతి సోమవారం రోజూ పోలవరం ప్రాజెక్టుపై సమీక్షిస్తూ, టెలికాన్ఫరెన్స్‌లు నిర్వహిస్తూ, వర్చ్యువల్ విజిట్స్ చేస్తూ ఇప్పటివరకు 22 సార్లు పోలవం ప్రాజెక్టును సందర్శించి రాకెట్ వేగంతో ప్రాజెక్టు నిర్మాణాన్ని పూర్తి చేయడానికి చేస్తున్న ప్రయత్నాన్ని భారతదేశంలోని ప్రజలందరూ కొనియాడుతున్నారు. 90శాతం మట్టి పనులు, 60శాతం కాంక్రీట్ పనులు పూర్తయినాయి. ఈ ప్రాజెక్టుకోసం అహర్నిశలూ కష్టపడుతున్న అపర భరీగథుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు. ఇంత తక్కువ కాలంలో ప్రాజెక్టును పూర్తిచేస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారికి దక్కింది. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారికి అందుకు ఈ సభద్వారా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. రాష్ట్రాన్ని సస్యశ్యామలంగా చేయాలనే ధ్యేయంతో ముఖ్యమంత్రిగారు ముందుకెళుతున్నారు. గత పాలకులు తమ స్వార్థ ప్రయోజనాలకోసం వేల కోట్ల రూపాయలు దండుకొని ప్రాజెక్టులను పక్కన పడేయడంతో గతంలో పనులు నత్తనడకన నడిచాయి. ప్రాజెక్టుల వ్యయం వేల కోట్ల రూపాయలు పెరిగింది అంటే అందుకు కారణం అప్పటి కాంగ్రెస్ పాలకులు. అందువలనే ప్రాజెక్టుల వ్యయం విపరీతంగా పెరిగింది. అప్పటి అంచనాలలో రైతులకు, గిరిజనులను ఇచ్చే నష్టపరిహారం చాలా తక్కువగా పెట్టారు.

గతంలో ప్రాజెక్టు వ్యయంలో అందుకోసం చాలా తక్కువ పెట్టారు. కేవలం లక్ష నుంచి లక్షన్నర వరకు మాత్రమే ఎకరాకు పరిహారం ఇవ్వాలని ప్రాజెక్టు ఖర్చులో పెట్టారు. కుడి, ఎడమ కాల్వలకు, హెడ్ వర్కులకు ఎక్కువ కేటాయింపులు పెట్టారు. దానికి కారణం ఒకటే. రైతులకిచ్చిన సొమ్ము, రిహాబిలిటేషన్‌కు తక్కువ పెట్టి రైతాంగం, గిరిజనుల గొంతు కోశారు. వారు జేబులు నింపుకోవడం కోసం మట్టిపనులు, కెనాల్ తవ్వకాలు ఎక్కువగా చేపట్టారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుగారు రైతాంగానికి న్యాయం చేయాలని, గిరిజనులకు నష్టపరిహారం ఇవ్వాలని ఎకరాకు పది నుంచి పన్నెండు లక్షల రూపాయలు ఇచ్చారు. అలాగే ఆర్‌ఆర్ ప్యాకేజ్ కింద వారుండడానికి మంచి ఇళ్లు, వీధి దీపాలు, మంచినీటి సౌకర్యం కల్పిస్తున్నారు. అక్కడున్న గిరిజనులకు, రైతులకు పరిహారం ఇవ్వడానికే రూ.30వేల కోట్లు ఇపుడు అందించడం జరుగుతున్నది. తద్వారా అంచనాల విలువ 80శాతం పెరిగింది. గతంలో పరిహారం 2900కోట్లు ఉంటే ప్రస్తుతం అది రూ.33,853కోట్లు అయింది. అంటే మొత్తం రూ.30వేల కోట్ల అధిక వ్యయం అవుతుంది.

(బెల్)

రాష్ట్ర విభజన జరిగినపుడు పోలవరం ప్రాజెక్టులో ముంపుకు గురయ్యే ఏడు మండలాలను అప్పటి కేంద్ర ప్రభుత్వం తెలంగాణలోనే ఉంచింది. రాష్ట్ర విభజన సమయంలో ఆంధ్రప్రదేశ్ గురించి అప్పటి కేంద్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కనీసం జాలి కూడా చూపించలేదు. ముంపు మండలాలను ఆంధ్రప్రదేశ్‌లో కలిపితేనే తాను ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తానని ముఖ్యమంత్రి గారు ప్రధానమంత్రిగారితో చెప్పి సాధించుకొచ్చారు. కాబట్టే పోలవరం ప్రాజెక్టు పనులు శరవేగంగా జరుగుతున్నాయి. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సంవత్సరానికి కేవలం రూ.500కోట్లు మాత్రమే వెచ్చించారు. కానీ గత మూడు సంవత్సరాలుగా సంవత్సరానికి మూడు వేల రూపాయల చొప్పున కేటాయిస్తూ ప్రాజెక్టు నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లారు. గతంలో కాంగ్రెస్ పార్టీ పాలనలో వైఎస్ హయాంలో మన రాష్ట్రానికి చాలా అన్యాయం జరిగింది. నిధుల దుర్వినియోగమే కాకుండా కృష్ణా జలాలపై మన రాష్ట్రానికి ఉన్న హక్కులను ధారాదత్తం చేస్తూ అప్పుడు లేఖ కూడా రాశారు. కృష్ణా ట్రైబ్యునల్‌కు అలా లేఖ ఇవ్వడంవలన మన రాష్ట్రంలోని రైతుల హక్కులను దోచుకున్నారు.

1.50 PM

ఇది చాలా బాధాకరం. ఆనాడు వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి గారు రాష్ట్ర రైతాంగం యొక్క ప్రయోజనాలను తాకట్టు పెట్టారు. మిగులు జలాలు అవసరం లేదని ఏ ముఖ్యమంత్రైనా రాసిస్తారా? ఇది చాలా దురదృష్టకరం. ఈరోజు అడుగడుగునా కొన్ని శక్తులు ప్రాజెక్టు ముందుకు వెళ్లకుండా అడ్డుపడుతున్నాయి. జగన్మోహన్ రెడ్డి గారు గానీ, కె.వి.పి.రామచంద్రరావు లాంటి అనేక మంది ఈ ప్రాజెక్టును కేంద్రమే చేయాలి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చేయడానికి వీలు లేదని మాట్లాడుతున్నారు. దాని ఆంతర్యం వాళ్లకు బాగా తెలుసు. ఇలాంటి బహుళార్ధ జాతీయ ప్రాజెక్టులు 14 ఉన్నాయి. గత 15 సంవత్సరాల నుంచి కేంద్రం ఆధ్వర్యంలో కాంగ్రెస్ పరిపాలనలో నత్తనడక నడిచాయి. జాతీయ ప్రాజెక్టు ఒక్కటి కూడా పూర్తి కాలేదు. ఆ విషయం తెలిసినటు వంటి జగన్మోహన్ రెడ్డి, కె.వి.పి.రామచంద్రరావు లాంటి అనేక మంది ఆంతర్యం ఈ ప్రాజెక్టు కేంద్ర ప్రభుత్వానికి అప్పజెప్పడం ద్వారా దీనిని కోల్డ్ స్టోరేజీలో పడేయాలి, ఈ ప్రాజెక్టు పూర్తి కాకూడదని కోరుకుంటున్నారు. ఇదేమి ఆలోచన. (బెల్) అంటే రాష్ట్రం అభివృద్ధి చెందకూడదు, ఈ ప్రాజెక్టు పూర్తి కాకూడదని ఇలాంటి ఆలోచన చేయడం చాలా దురదృష్టకరం. ఈనాటి ప్రతిపక్ష నాయకుడు, రాష్ట్రాభివృద్ధి కోసం సహకరించాల్సిన ప్రతిపక్ష నాయకుడు పోలవరం ప్రాజెక్టుపైన నాలుగు కేసులు వేయించాడు. అంటే పోలవరం ప్రాజెక్టు పూర్తయితే కోట్లాది మంది రైతాంగం సంతోషంగా ఉంటే, ఆర్థిక ప్రగతి సాధిస్తే ఈయనకు వచ్చే బాధేమిటి? ఈనాటి ప్రతిపక్షానికి, ప్రతిపక్ష నాయకుడికి కడుపులో నొప్పేమిటి? అంటే ఈ రాష్ట్ర రైతాంగానికి ప్రయోజనం జరుగకూడదని, ఈ ప్రాజెక్టులు తొందరగా పూర్తి కాకూడదని అడుగడుగునా అడ్డుపడే ఇలాంటి ప్రతిపక్ష నాయకుడు ఉండటం చాలా దురదృష్టకరం.

MR.SPEAKER: Please conclude.

శ్రీ జి.వి.ఆంజనేయులుః అధ్యక్షా, ఒక్క నిమిషంలో ముగిస్తాను. ఇలాంటి వారు అడ్డంకులు క్రియేట్ చేయడం చాలా దురదృష్టకరం. గత పది సంవత్సరాలుగా రైతాంగం వారి యొక్క ప్రయోజనాలు కోల్పోయారు. ఈ ప్రాజెక్టుని గతంలో పాలకులు సద్వినియోగం చేసుకుని సక్రమంగా చేసి ఉంటే 10 సంవత్సరాలు రైతాంగం దీని ఫలితాలు అనుభవించేవారు. కచ్చితంగా ఈనాడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో 2019 కల్లా పోలవరం ప్రాజెక్టు పూర్తవుతుంది. ఆ ప్రతిఫలాలు రైతాంగం అనుభవిస్తారు. భవిష్యత్తులో గోదావరి నదీ జలాలను పెన్నా నదికి, కృష్ణా నది రైట్ కెనాల్‌కి, పంపించాలనే దూరదృష్టితో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు ఆలోచిస్తున్నారు. తప్పనిసరిగా అది సాకారం అవుతుంది. ఇలాంటి ముఖ్యమంత్రి దొరికినందుకు ప్రజలు అదృష్టంగా భావిస్తున్నారు.

MR.SPEAKER: Please conclude. Please cooperate.

శ్రీ జి.వి.ఆంజనేయులుః పోలవరం ప్రాజెక్టు పూర్తవుతుంది. 13 జిల్లాల రైతాంగం యొక్క ఆశయం నెరవేరుతుంది, అభివృద్ధి సాధిస్తాము అని కోరుకుంటూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్.వి.ఎస్.ఎన్.వర్మ (పిఠాపురం)ః అధ్యక్షా, పోలవరం పై చర్చలో అవకాశం కలిగించినందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. భారతదేశ చరిత్రలోనే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుగారు ఇటువంటి అతి పెద్ద ప్రాజెక్టును భుజస్కందాలపై వేసుకున్నందుకు ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. అదే విధంగా గత పాలకులు ఎప్పుడూ కూడా ఈ పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలని దృష్టి పెట్టిన దాఖలాలు లేవు. అటువంటిది 2019కి గ్రావిటీ ద్వారా సాగునీరు ఇవ్వాలనే దృఢ సంకల్పంతో పనిచేస్తున్న ముఖ్యమంత్రి గారికి మనమందరం ధన్యవాదాలు తెలియచేయాలి. ఈ ప్రాజెక్టును ఎన్నోసార్లు సందర్శించడమే కాకుండా, రాష్ట్ర వ్యాప్తంగా సోమవారం అని ఎవరూ అనడం లేదు, అందరూ పోలవారంగానే దానిని భావిస్తున్నారు. దీనిని మానిటరింగ్ చేసుకుంటూ శరవేగంగా చంద్రబాబు నాయుడు ముందుకు నడుపుతున్నారు. నిన్నటి వరకు ఈ ప్రాజెక్టు ఆలస్యం కావడానికి ముఖ్య కారణం ఏదైతే ఉందో అప్పటి వై.ఎస్. ప్రభుత్వం గానీ, కిరణ్‌కుమార్ రెడ్డి ప్రభుత్వం గానీ ఈ ప్రాజెక్టును తాబేలులా నత్తనడక నడిపించి ఈ ప్రాజెక్టును ముందుకు వెళ్లకుండా చేసిన ఘనత ఆ ప్రభుత్వాలకు దక్కుతుంది.

చంద్రబాబునాయుడు గారు ముఖ్యమంత్రి అయ్యాక తెలుగుదేశం ప్రభుత్వం ఈ కార్యక్రమాలు చేయడం జరుగుతోంది. అక్కడ 111 ఎస్కలేటర్లు, 550 ప్రొక్లెయిన్‌లతో ఒక యుద్ధభూమిగా పోలవరం

ప్రాజెక్టులోకి వెళితే జన్మ ధన్యమయ్యే పరిస్థితుల్లో పనులు ముందుకు సాగుతున్నాయి. ఇప్పటి వరకూ కాంక్రీటు పనులు 50 శాతం, మట్టి పనులు 70 శాతం పూర్తై శరవేగంగా పనులు నడుస్తున్నాయి. ప్రతిపక్షాలు ఏదైతే ట్రాన్స్‌ట్రాయ్ కంపెనీని విమర్శిస్తున్నాయో, ఆ కంపెనీని తీసుకు వచ్చింది కూడా తల్లి పిల్ల కాంగ్రెస్ అయినటువంటి అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం, కిరణ్ కుమార్ రెడ్డి గారి ప్రభుత్వంలోనే టెండర్లు రావడం జరిగింది. వైసిపి. పార్టీ ఆ కంపెనీని తొలగించమని అడుగుతున్నప్పటికీ న్యాయపరంగా చిక్కులున్నాయి. ఆ చిక్కుల్లో చిక్కుకుంటే పోలవరం పూర్తవకుండా ఉంటుందని దురుద్దేశంతో చేస్తున్నారు. అటువంటి పరిస్థితుల్లో ఈ ప్రాజెక్టు ముందుకు వెళ్లాలని సబ్ కాంట్రాక్టు ఇచ్చి, వర్క్ డివిజన్ చేసి ఈ పనులన్నీ ముందుకు వెళ్లే విధంగా గౌరవ ముఖ్యమంత్రి గారు శరవేగంగా నడిపిస్తున్నారు. అంతేకాకుండా ఏదైతే గత ప్రభుత్వాలు చేసిన తప్పిదాలున్నాయో రూ.16,000 కోట్లతో అయిపోయే ప్రాజెక్టును వాళ్లు చేసిన తప్పిదాల వలన రూ.58,000 కోట్ల వరకు ఈరోజు ప్రాజెక్టు అంచనాలు పెరిగిపోవడం చాలా దురదృష్టకరం. ఆ బరువంతా చంద్రబాబు నాయుడు గారి ఆలోచనతో, ఆయన రాజకీయ అనుభవంతో ముందుకు తీసుకు వెళ్లడం జరుగుతోంది. ఏదైతే జగన్మోహన్ రెడ్డి గారు, రాజశేఖర్ రెడ్డి గారిహయాంలో కుడి కాలువ, ఎడమ కాలువ తవ్వారు, అన్నీ అయిపోయాయని చెబుతున్నారో ఆ కాలువల్లో తవ్వింది ఎక్కడైతే కాంక్రీటు పనులున్నాయో, డ్రెడ్జెస్ ఉన్నాయో, కల్వర్టులున్నాయో, సొరంగాలున్నాయో ఇవన్నీ వదిలేసి మట్టి పనులమీదే దృష్టి పెట్టారు. దానికి కారణం ఇవాళ రూ.1500 కోట్ల నుంచి రూ.5000 కోట్లు అంచనాల విలువలు పెరిగాయని తెలియచేస్తున్నాను. పోలవరం పనులు రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు చేపట్టిందంటే ఏదైతే కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పనులు నత్తనడక నడుస్తున్నాయో, దానిని దృష్టిలో పెట్టుకుని నీతిఆయోగ్ వైస్‌ఛైర్మన్ సిఫారసు మేరకే పోలవరం పనులు చేపట్టారు, త్వరితగతిన పనులు పూర్తి చేయాలనే ఆలోచనతో చేపట్టడం జరిగింది. ఈ ప్రాజెక్టు పనుల వేగం చూసి జయప్రకాశ్ నారాయణ్ గారు గానీ, కేంద్ర జలవనరుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ గారు గానీ ప్రభుత్వం శరవేగంగా చేస్తున్నదని, బాగా చేస్తున్నారని చంద్రబాబు నాయుడు గారికి చెప్పడం జరిగింది. ఇదే విధంగా 2019కి గ్రావిటీ మీద నీళ్లు ఇవ్వాలని కంకణం కట్టుకుని ముందుకు వెళుతున్నాం.

అధ్యక్షా, ఈ మధ్యనే రూ.1600 కోట్లతో పట్టిసీమ ప్రాజెక్టు పూర్తవడం వలన వెస్ట్ గోదావరి, గుంటూరు, ప్రకాశం జిల్లాలందరికీ వ్యవసాయ స్థిరీకరణకు 9 లక్షల ఎకరాల్లో ఉపయోగపడింది. తద్వారా రూ.2000 కోట్లు రైతులకు కూడా ఆర్థికాభివృద్ధి జరిగింది. ఆ ప్రాజెక్టు మీద కూడా ఎన్నో విమర్శలు చేశారు. తూర్పుగోదావరి జిల్లాలో మీ నీరు తీసుకు వెళ్లిపోతున్నారు, రాబోయే రోజుల్లో మీకు ఎడారిగా మారుతుందని జగన్మోహన్ రెడ్డి గారు అక్కడ పర్యటించిన సందర్భంలో చెప్పడం, వాళ్ల నాయకులు కూడా ఎంత చెప్పినా సరే చంద్రబాబు నాయుడు గారి మీద ఉన్న నమ్మకంతో, ఏదైతే వందల, వేల టిఎంసీల నీళ్లు సముద్రంలోకి వృధాగా పోతుందో, ఆ నీటిని పట్టుకెళితే తప్పేంటి అని ఆలోచించిన నాయకుడే లేడు. వృధాగా సముద్రంలోకి పోయే నీటిని రాష్ట్రంలో ఎక్కడికైనా ఇవ్వడానికి మేము

త్యాగధనులుగా ఉన్నామని, ముఖ్యమంత్రి గారి నాయకత్వం మీద నమ్మకంతో, తూర్పుగోదావరి జిల్లా రైతాంగం కూడా పట్టిసీమకు ఎంతో సహకరించారని తెలియచేస్తున్నాను. ఇదే పట్టిసీమను వ్యతిరేకిస్తున్న జగన్మోహన్ రెడ్డి గారు దమ్ము, ధైర్యం ఉంటే ఆయన పట్టిసీమ ప్రాంతంలో ఎక్కడైతే పర్యటిస్తున్నారో, అక్కడ అంతా రైతులను మీరు ఈ నీరు వాడకండి, పట్టిసీమ అవసరం లేదని చెప్పగల సత్తా జగన్మోహన్ రెడ్డి గారికి ఉండాలి. అప్పుడే రైతులు బుద్ధి చెబుతారని తెలియచేయడం జరుగుతుంది.

ఇంకోపక్కన పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం విషయానికొస్తే (బెల్).... రెండు నిమిషాలు అవకాశం ఇవ్వండి సార్. అందరికీ సమయం ఇచ్చారు. పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం అనేది ఎన్నో సంవత్సరాల నుంచి... తూర్పుగోదావరి జిల్లాను చూస్తే అందరూ ఏమనుకుంటారంటే కోనసీమ చాలా బ్రహ్మాండంగా ఉన్నది అనుకుంటుంటారు. కానీ ఆ జిల్లాలో కూడా మెట్ట ప్రాంతం ఉంది. మెట్ట ప్రాంతంలో పిఠాపురం, జగ్గంపేట, తుని, పెద్దాపురం, ప్రత్తిపాడు ఈ నియోజకవర్గాలన్నింటికి కూడా ఏలేరు ద్వారా నీరు ఏదైతే 24 టిఎంసీల సామర్థ్యం ఉందో, ఎప్పుడూ 10 టిఎంసీలు కూడా నిండటం లేదని చెప్పి గౌరవ ముఖ్యమంత్రి గారు ఆలోచన చేసి ఉన్న 10 టిఎంసీల్లో 5 టిఎంసీలు స్టీల్‌ప్లాంటుకు పోతే ఉన్న 5 టిఎంసీల్లో పంటలు పండే పరిస్థితి లేదు, రైతులందరూ అప్పుల ఊబిలో ఉన్నారని గౌరవ ముఖ్యమంత్రి గారు రూ.1630 కోట్లతో చేపట్టిన పురుషోత్తపట్నం ద్వారా సుమారు 1,50,000 నుంచి 1,70,000 ఎకరాలు స్థిరీకరణ అయిన పరిస్థితి ఉంది. మొన్ననే మా నియోజకవర్గానికి నెలరోజుల ఆఖరు తడి కూడా పురుషోత్తపట్నం నీటి ద్వారానే జరిగింది. మేము కూడా హారతి ఇచ్చాం. అటువంటి కార్యక్రమాలు పురుషోత్తపట్నం కానివ్వండి, పట్టిసీమ కానివ్వండి, ఏలేరు ప్రాజెక్టుని 24 టిఎంసీలు దాని ద్వారా నింపి ఇటు విశాఖపట్టణంకు డ్రింకింగ్ వాటర్ గానీ, పరిశ్రమలకు గానీ, ఏలేరు ఆయకట్టు స్థిరీకరణకు గానీ ఉపయోగపడే విధంగా పురుషోత్తపట్నం చెయ్యాలనే ఆలోచన కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు సుదీర్ఘ పాదయాత్ర చేసినప్పుడు పిఠాపురం రైతాంగం యొక్క ఆక్రందనలు చూసి ముంపుకు ముందు ఏదైతే పరిస్థితుల్లో ఉన్నారో ఈ రైతులను ఆరోజు ఆదుకుంటామని చెప్పడం జరిగింది.

2.00 PM

అదే విధంగా ఆదుకోవడం జరిగింది. ఇటు తూర్పు గోదావరి జిల్లాకు సంబంధించి మాట్లాడాల్సి వస్తే వైఎస్ రాజశేఖరరెడ్డి గారి పరిపాలనలో ఏ ఒక్క రోజు కూడా ఒక్క ఎకరానికి కూడా సాగు నీరు ఇవ్వలేదు. ముఖ్యమంత్రి గారి ఆధ్వర్యంలో పురుషోత్తపట్నం, పుష్కర, చెగల్‌నాడు ఎత్తిపోతల పథకాలను ఇచ్చి తూర్పు గోదావరి జిల్లా మెట్ట ప్రాంత రైతాంగాన్ని ఆదుకోవడం జరిగింది. మరి జగన్మోహన్‌రెడ్డి గారు ఈ ప్రాజెక్టు పూర్తి కాకూడదని, తల్లిపిల్ల కాంగ్రెస్ యొక్క కుటిల ఆలోచనలతో కెవిపి రామచంద్రరావు గారి ద్వారా హైకోర్టులో కేసులు వేయించడమే కాకుండా, వాళ్లు కూడా నాలుగైదు

కేసులను ఫైల్ చేయడమే కాకుండా, దీనిని ఏ విధంగానైనా కోర్టులో పెట్టి ప్రాజెక్టును ముందుకెళ్లకుండా చేయాలనే ఒక దురుద్దేశంతో ప్రతిపక్షం పని చేస్తోంది. నేను ప్రతిపక్షాన్ని ఒకటే సూటిగా అడుగుతున్నాను. ఈరోజు పోలవరం లాంటి చర్చలో మీరు ఎందుకు పాల్గొనలేకపోతున్నారు? అదేవిధంగా మొన్న ముఖ్యమంత్రిగారు అందరు ఎమ్మెల్యేలను పోలవరం సందర్శించమని పిలిపించినప్పుడు, పోలవరాన్ని సందర్శించడానికి కూడా అంత ఇబ్బందికర పరిస్థితిలో మీరు ఎందుకు ఉంటున్నారంటే, ఈ రాష్ట్రం పురుగతిలో ముందుకెళుతోంది, రాబోయే రోజుల్లో రైతాంగం మొత్తానికి బ్రహ్మాండమైన ఆర్థిక పరిపుష్టి కలుగుతుందనే ఆలోచనతో ఉన్నారు. అదేవిధంగా ఇటు పురుషోత్తపట్నం అటు పట్టిసీమను కూడా వ్యతిరేకిస్తున్న జగన్మోహన్‌రెడ్డి గారు, ఆయన యొక్క పాదయాత్రలో, నీరు ఎక్కడైతే ప్రవహిస్తుందో అక్కడ వ్యతిరేకిస్తే ప్రజలు గట్టిగా బుద్ధి చెబుతారని తెలియజేస్తూ ప్రతిపక్షం అంటే సహకరించాలి గానీ, ఈ విధంగా రాష్ట్ర ప్రయోజనాలకు ఇబ్బందికర పరిస్థితిని తీసుకురాకూడదని కోరుకుంటూ, కేంద్ర ప్రభుత్వం మంజూరు చేయాల్సిన పోలవరం నిధులు ఏవైతే ఉన్నాయో, ఎంతో సెరవేగంగా పనులు జరుగుతున్నాయి కాబట్టి, ఇంకా సెరవేగంగా నిధులను మంజూరు చేస్తే ఇంకా రాకెట్‌లాగా దూసుకెళ్లి ఈ ప్రాజెక్టును 2019 కంటే ముందే మా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు పూర్తి చేస్తారని, ఇటువంటి కార్యక్రమాన్ని, ఇటువంటి ఇరిగేషన్ ప్రాజెక్టులు ఏవైతే ఉన్నాయో అన్నింటినీ కూడా టైమ్‌బౌండ్ చేస్తున్నారు. ఇక్కడ ప్రతిపక్ష నాయకులు గుర్తుంచుకోవాల్సింది ఏమంటే, ఇవాళ అదే పట్టిసీమను ప్రతిపక్షం వారు చేయాల్సివస్తే, నాలుగైదు సంవత్సరాలు పట్టడమే కాకుండా, రూ.1600 కోట్ల ఎస్టిమేషన్ కూడా రూ.4 వేల కోట్లు లేక రూ.5 వేల కోట్లకు వెళ్లే పరిస్థితి ఉండేది. అటువంటి దానిని ఆరు నెలల్లో పూర్తి చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారిది. అదే విధంగా పురుషోత్తపట్నం కూడా ఎనిమిది నెలల్లో పూర్తి చేసిన ఘనత గౌరవ ముఖ్యమంత్రి గారిది. ఇటువంటి ప్రాజెక్టులను చేసినందుకు గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలను తెలియజేస్తున్నాను.

డా. ఆకుల సత్యనారాయణః అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టు మీద మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ముఖ్యంగా దేశంలో మన రాష్ట్రానికి పోలవరం అనేది ఒక జీవనాడి. సుమారు 1940 సంవత్సరంలో దీని ఆలోచన మొదలై ఈనాడు ఆ కల సాకారమయ్యే రోజులు దగ్గరకొచ్చాయి. రాష్ట్రానికి జీవనాడిగా ఉన్న ఈ ప్రాజెక్టు భారతీయ జనతా పార్టీకి గుండె చప్పుడు వంటిది. ఎందుకు ఇలా చెబుతున్నానంటే, సుమారు 1996 నుంచి ఈ రాష్ట్రానికి ఎంతో అవసరమైన ప్రాజెక్ట్ ఇది. రానురాను కృష్ణా బేసిన్ నుంచి మనకు వచ్చే వాటర్ తగ్గిపోతోంది. ఆల్మట్టితోబాటు

పైనున్న మరి కొన్ని ప్రాజెక్టుల ఎత్తును పెంచడం వలన, కృష్ణా బేసిన్‌కి వచ్చే నీరు తగ్గిపోతోందని ఎంతో ముందు నుంచి కూడా చెప్పడం జరిగింది. అటువంటిది ఇవాళ మన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రతి సోమవారాన్ని పోలవారంగా తీసుకొని పర్యవేక్షిస్తున్నారు. ఆనాటికైతే హెడ్‌వర్క్స్ దగ్గర 2 పర్సెంటు, రైట్ కెనాల్ కానివ్వండీ, లెఫ్ట్ మెయిన్ కెనాల్ కానివ్వండి దాంట్లో స్ట్రక్చర్స్ లేకుండా పనులు చేసి అర్థంతరంగా పనులను ఆపేశారు. ఆ విధంగా పనులను ఆపేసిన గత ప్రభుత్వానికి ధీటుగా, మొట్టమొదట మన చిత్తశుద్ధి అనేది, ఎన్‌డిఏ ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధి అనేది ముంపు మండలాలను కలపడంలోనే చెప్పాము. ఆ రోజు లీగల్‌గా ప్రాబ్లమ్స్ వస్తాయి చాలా మంది అన్నారు. ఆర్డినెన్స్‌ని ఇస్తారా? ఇవ్వలేరా? ఇవ్వగలరా? అని ఎన్నో సంశయాలను వ్యక్తపరిచినా కూడా మన ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి ఆధ్వర్యంలో జరిగిన మొట్టమొదటి క్యాబినెట్ మీటింగ్‌లోనే ఈ ముంపు మండలాలను కలపడం జరిగింది. తర్వాత పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ఏపీ రీ-ఆర్గనైజేషన్ చట్టంలో పొందుపరచినప్పటికీ మొదట్లో కొన్ని అనుమానాలు రావడం జరిగింది. 70 శాతం – 30 శాతం అని, 90 శాతం –10 శాతం అని. ఇటువంటి అనుమానాలకు తావు లేకుండా ఇవాళ నూటికి నూరు శాతం, Irrigation component of Polavaram Project and R & R Package మొత్తం కూడా కేంద్రమే భరించేటట్లు నిర్ణయం తీసుకోవడం జరిగిందని మీకందరికీ తెలుసు. ఇవాళ మీడియాలో కానివ్వండీ, పేపర్లో కానివ్వండి ఏదైతే ప్రచారం జరుగుతోందో, దానిని మన ఎన్‌డిఏ ప్రభుత్వం తిప్పికొట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ముఖ్యంగా నిధుల కేటాయింపుల్లో గానీ, డిజైన్స్ కానివ్వండి లేక త్వరితగతిన పూర్తి చేయాలన్న మన ఆశయానికి అనుగుణంగా నిధులు రావడం లేదనో, వచ్చినవనో లేక అడ్డంకులు పెడుతున్నారనో, వివిధ రకాల ప్రచారాలకు ప్రయత్నం చేస్తున్నారో దానికి అడ్డు కట్ట వేయాల్సిన అవసరం ఉంది.

కేవలం అయిదు నెలల లోపు, 15.03.2017 నాడు జరిగిన మంత్రి మండలిలో ఈ ప్రాజెక్టు కోసం అవసరమైతే Externally Aided Projects లో వచ్చే మనీని కూడా డైవర్ట్ చేసుకునే విధంగా అవకాశం ఇచ్చారు. దాని తర్వాత 16.08.2017 నాడు నాబార్డ్ ద్వారా 2016-17 సంవత్సరానికి రూ.2414 కోట్లు, 2017-18 సంవత్సరానికి రూ.3400 కోట్లు, 2018-19 సంవత్సరానికి రూ.9 వేల కోట్లు, 2019-20 సంవత్సరానికి రూ.9 వేల కోట్లను కేటాయించడం జరిగింది. ఎందుకు చెబుతున్నానంటే, ఇదేదో కేంద్ర ప్రభుత్వం కడుతుందని కాదు. ఈ ప్రాజెక్టు పూర్తయితే కేవలం ఈ రాష్ట్రానికే కాదు, ప్రక్క రాష్ట్రాలైన కర్నాటక, మహరాష్ట్రతోబాటు ఎక్కడైతే నీటి కొరత ఉన్న రాష్ట్రాలకు కూడా ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో నిర్మించడం జరుగుతోంది. అలాగే ఈ మధ్య కాలంలో కేంద్ర

జలవరుల శాఖామంత్రి గారిని కలిసినప్పుడు, 3 వేల టిఎంసి నీటిని ఇవాళ బయటకు పంపిస్తున్నాము, తద్వారా తమిళనాడులో ఉన్న కావేరి ఇష్యూకు కూడా ఫుల్‌స్టాప్ పెట్టే అవకాశం ఉందని చెప్పడం జరిగింది. ఇటువంటి మంచి ప్రాజెక్టును ఎట్టి పరిస్థితుల్లో కూడా ఎంత త్వరగా వీలైతే అంత త్వరగా పూర్తి చేసే విధంగా చూడాలి.

ఇందాక గౌరవ సభ్యులు శ్రీ డి.నరేంద్ర కుమార్ గారు చెప్పినట్లు అవసరమైతే ఒక టెక్నికల్ టీమ్‌ని ఢిల్లీలోనే కేంద్రీకృతమై ఉండే విధంగా చూస్తూ దీనికి సంబంధించిన అనుమతులు, ఇతరత్రా సమస్యలు ఏవైనా ఉత్పన్నమైనట్లయితే త్వరితగతిన పరిష్కరించే విధంగా ఆలోచించాల్సిందిగా తమరి ద్వారా గౌరవ ముఖ్యమంత్రి గారికి తెలియజేస్తున్నాను. రెండోది పొలిటికల్‌గా కూడా, ఒక కో-ఆర్డినేషన్ కమిటీని ఏర్పాటు చేసుకుని ప్రజల్లో అపోహలు రాకుండా చూసుకోవాల్సిన అవసరం, ఆవశ్యత ఉందని తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎస్.వి.మోహన్ రెడ్డి (కర్నూలు)ః ధన్యవాదాలు అధ్యక్షా పోలవరం ప్రాజెక్టు మీద చాలా మంది సభ్యులు మాట్లాడటం జరిగింది. ఈ ప్రాజెక్టుకు అంజయ్య గారు ఫౌండేషన్ స్టోన్ వేస్తే, తర్వాత అధికారంలోకి వచ్చిన మర్రి చెన్నారెడ్డి గారు గానీ, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి గారు గానీ, నందమూరి తారక రామారావు గారు గానీ, వైఎస్ రాజశేఖరరెడ్డి గారు గానీ, రోశయ్య గారు గానీ, కిరణ్ కుమార్‌రెడ్డి గారు గానీ, వీళ్లెవ్వరు దానిని పూర్తి చేసే పరిస్థితుల్లో లేని పరిస్థితి. ఈరోజు మన ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు, ఆ ప్రాజెక్టును 2019 నాటికి పూర్తి చేయాలనే ఒక గట్టి పట్టుదలతో ముందుకు వెళుతున్నారంటే, అది నిజంగా ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చేసుకున్న అదృష్టమని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

పోలవరం ప్రాజెక్టు మీద చాలా అంశాలను పెద్దలందరూ చెప్పడం జరిగింది. నేను ముఖ్యంగా రాయలసీమ ప్రాంతానికి జరిగిన విషయాలను బ్రీఫ్‌గా చెబుతాను. నాకు తెలిసి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం మొత్తాన్ని సస్యశ్యామలం చేయగల ప్రాజెక్టు పోలవరం ప్రాజెక్టు ఒక్కటే అనుకుంటున్నాను. ఈరోజు పోలవరం ప్రాజెక్టు అందుబాటులోకి రావడం వలన అటు శ్రీకాకుళం గానీ, విజయనగరం గానీ, విశాఖపట్నం త్రాగునీటి ఇబ్బంది గానీ, ఫ్యాక్టరీలకు నీరు ఇవ్వడం గానీ, పోలవరం నీటిని కృష్ణాడెల్టాకు తీసుకునివచ్చి, కృష్ణా నీటి ద్వారా మా రాయలసీమ ప్రాంతాన్ని రతనాల సీమగా చేసే ప్రక్రియను మొదలు పెట్టడమనేది ఇది నిజంగా చాలా అదృష్టం. ఉదాహరణకు పోయిన సంవత్సరం మాకు పూర్తిగా కరవు ఉంది. వర్షాలు పడలేదు. సుంకేసుల రిజర్వాయర్ ఎండిపోయింది. అటువంటి పరిస్థితుల్లో

పట్టిసీమను కట్టడం వలన, పట్టిసీమ నీళ్లు కృష్ణానదికి ఇవ్వడం వలన, కరవు ఉన్నప్పటికీ ఈరోజు కర్నూలు జిల్లా రాష్ట్రంలోనే రైస్ ప్రొడక్షన్ విషయంలో మొదటి స్థానంలో ఉన్నామంటే అది పట్టిసీమ ద్వారా రాగలిగామని ధైర్యంగా చెప్పగలుగుతున్నాము.

2.10 PM

శ్రీ ఎస్.వి.మోహన్ రెడ్డి: అంతేకాదు, కర్నూలు జిల్లాలోని సుంకేసుల డ్యామ్‌లో నీళ్లులేక ఎండిపోవడం వలన కర్నూలు పట్టణంలో ఆరు లక్షల మంది ప్రజలు నీటికి కటకటలాడే పరిస్థితుల్లో పట్టిసీమ నీటిని కృష్ణా డెల్టాకు తీసుకురావడం వలన, శ్రీశైలం ప్రాజెక్టు ద్వారా నీటిని కర్నూలు ప్రజలకు అందించి ఈరోజున కర్నూలు ప్రజల దాహార్తిని తీర్చినటువంటి ఘనత గౌరవ ముఖ్యమంత్రి గారికి దక్కిందనే విషయాన్ని నేను ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, గతంలో ఎప్పుడైనా సరే డిశంబర్ నెల వచ్చిందంటే రాయలసీమ ప్రాంతంలో ఉండేటటువంటి మేమంతా కూడా శ్రీశైలం ప్రాజెక్టులో 850 అడుగుల నీటి మట్టాన్ని maintain చేయాలని, ఆ విధమైన లెవెల్‌ను maintain చేయాలని ఎప్పుడు కూడా మేం గగ్గోలు పెట్టే పరిస్థితి ఉండేది. కానీ, పట్టిసీమ నీటిని కృష్ణా డెల్టాకు ఇవ్వడం వలన ఫిబ్రవరి మాసంలో కూడా, ఫిబ్రవరి మాసం 15వ తారీఖు వరకు కూడా శ్రీశైలం డ్యామ్‌లో 870 అడుగుల నీటి మట్టం maintain అయిందంటే అది పట్టిసీమ ద్వారానే సాధ్యపడింది. అంతేకాకుండా ఈరోజున రాయలసీమ ప్రాంతంలోని రైతులు సస్యశ్యామలంగా పంటలు పండించుకోగల్గారు. అంతేకాదు, ఈరోజున కర్నూలు జిల్లాలోని ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం వల్ల కూడా మాకు మరొకరకంగా చెప్పాలంటే, పట్టిసీమలాగా ముచ్చుమర్రి ఎత్తిపోతల పథకం ఉపయోగపడేటటువంటి కార్యక్రమాన్ని కూడా గౌరవ ముఖ్యమంత్రి గారు పూర్తిచేయగలిగారు. ఈరోజున పట్టిసీమ నుంచి వంద టి.ఎం.సి.ల నీటిని తీసుకుని వచ్చి కృష్ణా డెల్టాకు ఇచ్చి తద్వారా మా రాయలసీమ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేశారు. అంటే, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యమవుతుందనే ఉద్దేశంతో పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని ముందస్తు చూపుతో ప్రభుత్వం ఆలోచించి అనుకున్న కాలానికి నిర్మాణం పూర్తి అయిన కారణంగానే ప్రజానీకానికి ఇంత మంచి జరిగితే రేపొద్దున పోలవరం ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే ఈ రాష్ట్రం నిజంగానే భారతదేశంలోనే అత్యంత సస్యశ్యామలమైనటువంటి రాష్ట్రంగా తీర్చిదిద్దడంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ముందుకు పోతున్నారంటే ఇది చాలా అభినందనీయం, నిజంగానే గౌరవ ముఖ్యమంత్రి గారికి ధన్యవాదాలు తెలియజేయాల్సిన అవసరం కూడా ఉంది.

అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించింది. కేంద్ర ప్రభుత్వం జాతీయ ప్రాజెక్టుగా పోలవరం ప్రాజెక్టును ప్రకటించినప్పటికి కూడా ఈరోజున కేంద్ర ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టలేమనే రీతిలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వమే ఆ

ప్రాజెక్టు నిర్మాణాన్ని చేపట్టాలని, అందుకు అయ్యే వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వమే భరిస్తుందనే విధంగా కేంద్ర ప్రభుత్వం చెప్పడం జరిగింది. అలా చెప్పడమంటే, చంద్రబాబు నాయుడు గారి నాయకత్వం మీద, వారి చిత్తశుద్ధి మీద కేంద్ర ప్రభుత్వానికి ఎంత నమ్మకం ఉందో దాన్ని బట్టే మనకు అర్థమవుతోంది.

(ఆ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

అధ్యక్షా, కేంద్ర ప్రభుత్వమే నమ్మిన నాయకుడి గురించి ఈరోజున ప్రతిపక్షపార్టీ నాయకులు అవహేళన చేసి మాట్లాడుతున్నారు. ఈరోజున ఇరిగేషన్ ప్రాజెక్టుల మీద అంటే, పోలవరం ప్రాజెక్టు కావచ్చు, పట్టిసీమ ఎత్తిపోతల పథకం కావచ్చు, ఏ ప్రాజెక్టుకు సంబంధించైనా సరే గౌరవ ముఖ్యమంత్రి గారిని లస్కర్‌గా సంబోధించి అవమానించే వ్యాఖ్యలు ప్రతిపక్షపార్టీ నాయకులు చేస్తున్నారు. కానీ, అలా మాట్లాడిన వారికి నేను ఈరోజున ఒకటే చెబుతున్నాను. ఈ రాష్ట్ర ప్రజానీకం కోసం, ఈ రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో ముందుకు తీసుకుపోవడం కోసం, ఈ రాష్ట్రంలో ఉండే పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తిచేసి రాష్ట్రాన్ని సస్యశ్యామలం చేసేందుకు మా ముఖ్యమంత్రి గారు లస్కర్ పనిని చేయడానికి కూడా వెనుకాడరు అనే విషయాన్ని ప్రతిపక్షపార్టీ నాయకులు గుర్తుంచుకోవాలనే విషయాన్ని కూడా నేను ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అవసరమైతే, పోలవరం ప్రాజెక్టు నిర్మాణం త్వరితగతిన పూర్తిచేయడానికి పోలవరం ప్రాజెక్టు నందు రాళ్లు మోయడానికి కూడా మా ముఖ్యమంత్రి గారు వెనుకాడరనే విషయాన్ని కూడా నేను వాళ్లకు తెలియజేస్తున్నాను.

(ఆ సందర్భంలో సభ్యులు బల్లలు చరిచారు)

MR. SPEAKER: Yes, please conclude.........

శ్రీ ఎస్.వి.మోహన్ రెడ్డి: అధ్యక్షా, రెండు నిమిషాల్లో ప్రసంగాన్ని ముగిస్తాను.

అధ్యక్షా, ఈరోజున గౌరవ ముఖ్యమంత్రి గారు రైతు సంక్షేమం కోసం కష్టపడుతున్నారు. ఒక లస్కర్‌గానే కాకుండా రైతు అభ్యున్నతి కోసం, రైతులను అన్ని రకాలుగా ఆదుకోవడం కోసం, రైతులను ఆదుకోవడమే గాకుండా రైతులను ఆర్థికంగా తీర్చిదిద్దేందుకు గానూ అవసరమైతే ఒక రైతు కూలీగా కూడా పనిచేయడానికి మా ముఖ్యమంత్రి గారు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను.

అంతేగాకుండా, ఈరోజున గౌరవ ముఖ్యమంత్రి గారు కార్మికుల సంక్షేమం కోసం చంద్రన్న బీమా పథకాన్ని ప్రవేశపెట్టి అమలుపరుస్తున్నారు. అలా కార్మిక సంక్షేమం కోసం ఒక కార్మికుడిగా, రాష్ట్రానికి పరిశ్రమలను తీసుకువచ్చే విషయంలో ఒక సి.ఇ.ఓ.గా, విదేశీ పెట్టుబడులను తీసుకువచ్చే విషయంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఒక కన్సల్టెంట్‌గా పనిచేసేందుకు కూడా మా ముఖ్యమంత్రి గారు వెనుకాడరు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం ద్వారా రాష్ట్రం సస్యశ్యామలం అవుతుందనే నమ్మకంతో

గౌరవ ముఖ్యమంత్రి గారు నిరంతరం పనిచేస్తున్నారనే విషయాన్ని తెలియజేస్తూ, మాట్లాడే అవకాశం కల్పించిన మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ ప్రసంగాన్ని ముగిస్తున్నాను. థ్యాంక్యూ అధ్యక్షా.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, one minute............

MR. SPEAKER: O.K. Minister for Irrigation...............

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: అధ్యక్షా..........

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, one minute............

MR .SPEAKER: Please, Vishnukumar Raju garu....... Please cooperate.

Yes, Minister for Irrigation...........

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: అధ్యక్షా............

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా............

మిస్టర్ స్పీకర్: మీ సభ్యులు మాట్లాడారు విష్ణుకుమార్ రాజు గారు....... Please cooperate.........

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టుకు కేంద్రం నుంచి డబ్బులేమో కావాలి గానీ, మాట్లాడడానికి మాత్రం సమయం ఇవ్వరు. ఒక నిమిషం మాట్లాడతాను, అవకాశం ఇవ్వండి.

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, అవకాశం ఉంటే వారిని మాట్లాడనీయండి.

మిస్టర్ స్పీకర్: మీ సభ్యుడు మాట్లాడారు కదా విష్ణుకుమార్‌రాజు గారూ...........

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు: మా సభ్యుడితో టైమ్ అడ్జస్ట్ చేసుకున్నాను. మాట్లాడేందుకు అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ స్పీకర్: ముందే ఇచ్చిన టైమ్‌ను మీరిద్దరూ అడ్జస్ట్ చేసుకోవాలి. మీ సభ్యుడు మాట్లాడారు కదా ! విష్ణుకుమార్‌రాజు గారూ ....

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు: టైమ్ ఇవ్వకపోతే ఎట్లా సార్............

MR.SPEAKER: Yes, Minister for Irrigation.............

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ....

(ఆ సందర్భంగా గౌరవ బి.జె.పి.పక్షనేత, సభ్యులు శ్రీ పి.విష్ణుకుమార్ రాజు గారు తన స్థానం నుంచి లేచి బయటకు వెళ్లసాగారు)

మిస్టర్ స్పీకర్: (గౌరవ సభ్యులు శ్రీ పి.విష్ణుకుమార్ రాజు గారు తన స్థానం నుంచి బయటకు వెళ్లే సమయంలో) మీరు కోఆపరేట్ చేయకపోతే కష్టం విష్ణుకుమార్ రాజు గారూ............. మీ సభ్యులు సభలో ఇద్దరు ఉన్నారు. ఒకరికి మాట్లాడే అవకాశం ఇచ్చాం. సరే, మీకు కూడా మాట్లాడేందుకు అవకాశం ఇస్తున్నాను. ఓ.కె. మాట్లాడండి.. Out of two Members, we have given opportunity to one Member. Every time.. ఇట్లా టైమ్ పెట్టుకుంటే కష్టం కదా!

(గౌరవ సభాపతి గారు మాట్లాడేందుకు అవకాశం ఇచ్చినప్పటికి కూడా, గౌరవ బి.జె.పి.పక్షనేత, సభ్యులు శ్రీ పి.విష్ణుకుమార్ రాజు గారు తన స్థానం నుంచి లేచి బయటకు వెళ్లసాగారు)

Yes, Minister for Irrigation.......

శ్రీ దేవినేని ఉమామహేశ్వరరావు: అధ్యక్షా, పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు జాతీయ ప్రాజెక్టుగా దగ్గర దగ్గరగా 194 టి.ఎం.సి.ల నీటిని నిలబెట్టుకునే అవకాశం, సుమారు 50 లక్షల క్యూసెక్కుల వరద వచ్చినా కూడా గోదావరి జలాలు సముద్రానికి మళ్లించుకునే ప్రాజెక్టు. తెలుగు ప్రజలకు పోలవరం ప్రాజెక్టు రాష్ట్రానికి ఒక వరంగా ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి గారైన శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో జాతీయ ప్రాజెక్టుగా అటు భారత ప్రధానమంత్రి గారైన శ్రీ నరేంద్రమోది గారు, అట్లాగే కేంద్ర జలవనరుల శాఖ మంత్రి శ్రీ నితిన్ గడ్కరి గారు అందరూ కూడా ఈ ప్రాజెక్టు నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం శరవేగంగా పనులను ముందుకు తీసుకువెళ్లడంలో గౌరవ ముఖ్యమంత్రి గారు చూపిస్తున్న చొరవను దగ్గర దగ్గర 66 పర్యాయాలు ప్రాజెక్టు దగ్గరకు వెళ్లి పనులను పర్యవేక్షించడం జరిగింది. అందులో 46 సార్లు virtual inspections నిమిత్తం గానీ, 20 సార్లు క్షేత్రస్థాయి ప్రాజెక్టు సందర్శన నిమిత్తం ప్రాజెక్టు పనులను దగ్గర ఉండి పర్యవేక్షించడం జరిగింది. అంతేకాకుండా ప్రతి సోమవారం కూడా పోలవారం క్రిందకు మార్చుకుని, ఆరోజున అధికారులతో పాటు మమ్మల్నందరినీ కూడా సమన్వయపరిచి సోమవారం రోజున సుమారు ఆరు గంటల సమయం పాటు పోలవరం ప్రాజెక్టు పనులను వేగవంతం చేయడానికి, రాష్ట్రంలో పెండింగ్ ప్రాజెక్టుల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయడానికి గౌరవ ముఖ్యమంత్రి గారు కంకణబద్ధులై ముందుకు వెళ్తున్నారు. పోలవరం డ్యామ్ ప్రాజెక్టు సైట్‌లో ఏవైతే spillway పనులు గానీ, spill channel, approach channel పనులు గానీ అదే విధంగా earth-cum-rock dam పనులు చేయడంలో ఇవాళ చాలా ప్రముఖ సంస్థలన్నీ కూడా క్షేత్ర స్థాయిలో పనిచేస్తున్నాయి. అదే విధంగా earth-cum-rock diaphragm పనులను కూడా ఎల్ అండ్ టి జర్మనీ బవారియా సంస్థ పనిచేస్తోంది. అదే విధంగా క్షేత్రస్థాయిలో కూడా త్రివేణి కంపెనీ, ట్రాన్స్‌స్ట్రాయ్ కంపెనీలు excavation works, spillway concrete works క్రింద 4 లక్షల క్యూబిక్ కాంక్రీట్ పనులను ఆ రెండు కంపెనీలు ఈరోజు వరకు పూర్తిచేయడం జరిగింది. మిగిలిన బ్యాలెన్స్ పనులన్నింటినీ కూడా శరవేగంగా పూర్తిచేయడానికి ట్రాన్స్‌స్ట్రాయ్ కంపెనీకి తోడుగా కొత్త ఏజెన్సీకి సి.టి.సి. కంపెనీ నుంచి కూడా టెండర్లను పిలవడం జరిగింది.

పనులు, earth-cum-rock fill dam పనులు కలిపి ఉదయం 11.00 గంటలకు టెండర్‌ను అప్‌లోడ్ చేశారు.

2.20 PM

ఆరోజు మొదలైంది. ఢిల్లీకి గల్లీకి బేరాలు కుదరకపోవడం వల్లే పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం జరిగింది. గౌరవ ప్రతిపక్షనాయకుడైన జగన్మోహన్ రెడ్డి గారిని ఇదే సభలో ఇదే వాస్తవాన్ని అడిగితే ఆరోజున వారు సభను స్టాల్ చేసి బయటకు వెళ్లిపోయారు. నేను అదే విషయాన్ని బయట పులివెందులకు వెళ్లి అడిగాను, కడప వెళ్లి అడిగాను, అనంతపురం వెళ్లి అడిగాను. ఈ వాస్తవాలపై సమాధానం చెప్పమంటే, అతడి నుంచి ఇంతవరకు సమాధానం రాలేదు.

ఆరోజు పిలిచిన టెండరు నాలుగు సంవత్సరాలు దగ్గర దగ్గర 2013వ సంవత్సరంలో ట్రాన్స్‌స్ట్రాయ్ కంపెనీకి ... మైనస్ పద్నాలుగు (–14 శాతంతో) టెండరు దాఖలు చేయడం జరిగింది. 2014 ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి గారి క్షేత్ర స్థాయి సందర్శనలు గాని virtual Inspections తో పనులు ఎలా పరుగెడుతున్నాయి, దీనికి కూడా .. ఈ వేళ ఎందుకు మాకు ప్రాజెక్టులు ఇచ్చారని కూడా చాలా విమర్శలు వస్తున్నాయి. నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ పట్టిసీమ కాలువ దగ్గరకు వచ్చి .. ఆయన నీరు రాక ముందు వచ్చారు, నీళ్లు వచ్చిన తరువాత కూడా వచ్చారు. ఆయన ఒకటే అన్నారు వారు అన్న మాటలు రాష్ట్ర ప్రభుత్వం చేయగలదు, ఈరోజు 16 జాతీయ ప్రాజెక్టులు నత్తనడకన నడుస్తున్నాయి కాబట్టి ఈ ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకుని ముందుకు తీసుకువెళుతుందని చెప్పి చెప్పడం జరిగింది. మొన్న కూడా పార్లమెంట్‌లో రాజ్యసభ సభ్యులు అడిగిన ప్రశ్నకు కేంద్ర జలవనరుల శాఖ సహాయ మంత్రి సమాధానం చెబుతూ.. సమర్ధవంతంగా, వేగవంతంగా పూర్తి చేసేందుకే జాతీయ ప్రాజెక్టు అయినప్పటికీ పోలవరం నిర్మాణ బాధ్యతను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అప్పగించాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాజెక్టు నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి పనులు అప్పగించాక ప్రాజెక్టు నిర్మాణం వేగంగా జరుగుతుందని కేంద్ర జలవనరుల సహాయ మంత్రి సమాధానం చెప్పారు.

(ఈ దశలో అధికారపక్ష సభ్యులచే చప్పట్లు)

ఇవి రాజ్యసభలో ఆయన మాట్లాడిన మాటలు అధ్యక్షా... పోలవరం ప్రాజెక్టులో మేము త్రవ్విన మట్టి విషపూరితమైనదని ఒక ఛానెల్‌లో పనిచేసే ఒక విలేఖరిని తీసుకెళ్లి నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ ఢిల్లీలో... స్వయంగా జగన్మోహన్‌రెడ్డి గారు ఢిల్లోలో నిర్వాసితుల దగ్గరకు వెళ్లి రెచ్చగొట్టారు. మీకు డబ్బులు తక్కువగా ఇస్తామన్నారు, మీకు డబ్బులు ఇవ్వడం లేదు అని.. ఆ రోజుల్లో వారి ప్రభుత్వ హయాంలో

పనులు, earth-cum-rock fill dam పనులు కలిపి ఉదయం 11.00 గంటలకు టెండర్‌ను అప్‌లోడ్ చేశారు.

2.20 PM

ఆరోజు మొదలైంది. ఢిల్లీకి గల్లీకి బేరాలు కుదరకపోవడం వల్లే పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో జాప్యం జరిగింది. గౌరవ ప్రతిపక్షనాయకుడైన జగన్మోహన్ రెడ్డి గారిని ఇదే సభలో ఇదే వాస్తవాన్ని అడిగితే ఆరోజున వారు సభను స్టాల్ చేసి బయటకు వెళ్లిపోయారు. నేను అదే విషయాన్ని బయట పులివెందులకు వెళ్లి అడిగాను, కడప వెళ్లి అడిగాను, అనంతపురం వెళ్లి అడిగాను. ఈ వాస్తవాలపై సమాధానం చెప్పమంటే, అతడి నుంచి ఇంతవరకు సమాధానం రాలేదు.

ఆరోజు పిలిచిన టెండరు నాలుగు సంవత్సరాలు దగ్గర దగ్గర 2013వ సంవత్సరంలో ట్రాన్స్‌స్ట్రాయ్ కంపెనీకి ... మైనస్ పద్నాలుగు (–14 శాతంతో) టెండరు దాఖలు చేయడం జరిగింది. 2014 ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి గారి క్షేత్ర స్థాయి సందర్శనలు గాని virtual Inspections తో పనులు ఎలా పరుగెడుతున్నాయి, దీనికి కూడా .. ఈ వేళ ఎందుకు మాకు ప్రాజెక్టులు ఇచ్చారని కూడా చాలా విమర్శలు వస్తున్నాయి. నీతి ఆయోగ్ వైస్ ఛైర్మన్ పట్టిసీమ కాలువ దగ్గరకు వచ్చి .. ఆయన నీరు రాక ముందు వచ్చారు, నీళ్లు వచ్చిన తరువాత కూడా వచ్చారు. ఆయన ఒకటే అన్నారు వారు అన్న మాటలు రాష్ట్ర ప్రభుత్వం చేయగలదు, ఈరోజు 16 జాతీయ ప్రాజెక్టులు నత్తనడకన నడుస్తున్నాయి కాబట్టి ఈ ప్రాజెక్టు రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత తీసుకుని ముందుకు తీసుకువెళుతుందని చెప్పి చెప్పడం జరిగింది. మొన్న కూడా పార్లమెంట్‌లో రాజ్యసభ సభ్యులు అడిగిన ప్రశ్నకు కేంద్ర జలవనరుల శాఖ సహాయ మంత్రి సమాధానం చెబుతూ.. సమర్థవంతంగా, వేగవంతంగా పూర్తి చేసేందుకే జాతీయ ప్రాజెక్టు అయినప్పటికీ పోలవరం నిర్మాణ బాధ్యతను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అప్పగించాం. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రాజెక్టు నిర్మాణంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి పనులు అప్పగించాక ప్రాజెక్టు నిర్మాణం వేగంగా జరుగుతుందని కేంద్ర జలవనరుల సహాయ మంత్రి సమాధానం చెప్పారు.

(ఈ దశలో అధికారపక్ష సభ్యులచే చప్పట్లు)

ఇవి రాజ్యసభలో ఆయన మాట్లాడిన మాటలు అధ్యక్షా... పోలవరం ప్రాజెక్టులో మేము త్రవ్విన మట్టి విషపూరితమైనదని ఒక ఛానెల్‌లో పనిచేసే ఒక విలేఖరిని తీసుకెళ్లి నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ ఢిల్లీలో... స్వయంగా జగన్మోహన్‌రెడ్డి గారు ఢిల్లీలో నిర్వాసితుల దగ్గరకు వెళ్లి రెచ్చగొట్టారు. మీకు డబ్బులు తక్కువగా ఇస్తామన్నారు, మీకు డబ్బులు ఇవ్వడం లేదు అని.. ఆ రోజుల్లో వారి ప్రభుత్వ హయాంలో

ఎకరాకు రూ.1.10 లక్షలు, రూ.1.30 లక్షలకే పరిమితమైన డబ్బులు ఈరోజు రూ.10.50 లక్షల చొప్పున నిర్వాసితులకు డబ్బులు చెల్లిస్తుంటే ఆ నిర్వాసితులను రెచ్చగొట్టే ప్రయత్నం చేశారు.

రెండో ప్రక్కన ముంపు మండలాలకు సంబంధించిన నిర్వాసితులను ప్రక్క రాష్ట్రాల నుండి వారందరినీ తీసుకువచ్చి నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్‌లో కేసులు వేయించి ఈ పనులను ఆపాలని విశ్వ ప్రయత్నం చేశారు, అడ్డుకునే ప్రయత్నం చేశారు. మొన్ననే నేషనల్ గ్రీన్ ట్రైబ్యునల్ కూడా సుప్రీం కోర్టులో కేసులు నడుస్తున్నాయి కాబట్టి ఆ కేసులను అన్నీటినీ కూడా అక్కడకు బదలాయించడం జరిగింది. పోలవరం కల సాకారం కావడానికి ముఖ్యమంత్రి గారు, తాను ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయక మునుపే ఢిల్లీ వెళ్లి ప్రధానమంత్రి నరేంద్రమోదీ గారిని ఒప్పించి, మెప్పించి గౌరవ నీయులు ఉపరాష్ట్రపతి శ్రీ ముప్పవరపు వెంకయ్య నాయుడు గారు తీసుకున్న చొరవ కానీయండి, రాజ్‌నాథ్‌సింగ్ గారు కానియ్యండి ఆనాటి భారత రాష్ట్రపతి గారి దగ్గరకు వెళ్లి ఆర్డినెన్స్ తీసుకురావడం వలన కానివ్వండి... రాజ్యసభలో ఆ బిల్లు పాస్ చేయడం వలన ఈరోజు పోలవరం ప్రాజెక్టు కల సాకారం అయింది. తెలుగు ప్రజలు ఎప్పుడూ కూడా మన ముఖ్యమంత్రి గారిని కేంద్ర ప్రభుత్వాన్ని గుర్తు పెట్టుకుంటారని కూడా మీద్వారా రాష్ట్ర ప్రజలకు తెలియజేసుకుంటున్నాను.

(ఈ దశలో అధికారపక్ష సభ్యులచే చప్పట్లు)

ఏది ఏమైనప్పటికీ కూడా ఇన్‌డీటైల్డ్ అన్నీ కూడా సమాధానం చెబుతారు. ముఖ్యమంత్రి గారి సంకల్పానికి అనుగుణంగా జలవనరుల శాఖాధికారులు కాని, మేమందరం కూడా... 2018 గ్రావిటీతో నీళ్లు రావడం కాని, 2019 నాటికి పోలవరం ప్రాజెక్టు పూర్తి చేయడానికి గౌరవ సభ్యులు చేసిన సూచనలన్నింటినీ పరిగణనలోకి తీసుకుని కేంద్ర ప్రభుత్వంతో ఎప్పటికప్పుడు సమాచారాన్ని తెలియజేస్తూ, మనకు రావల్సిన నిధుల విషయంలో కాని, డిజైన్స్ విషయంలో కాని అన్ని విషయాల్లో తగు జాగ్రత్తలు తీసుకుంటామని మీ ద్వారా తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : సి.ఎం. నారా చంద్రబాబు నాయుడు గారు..

శ్రీ నారా చంద్రబాబు నాయుడు (కుప్పం): అధ్యక్షా.. ఈరోజు పోలవరం ప్రాజెక్టు గురించి మనం హౌస్‌లో చర్చించుకోవడం, అదే సందర్భంలో మొట్టమొదిటి సారిగా శాసనసభ్యులందరూ వెళ్లి పోలవరం ప్రాజెక్టు పనిజరిగే విధానాన్ని కూడా చూసి వచ్చారు. ఒక్కొక్కసారి చూసిన తరువాత నమ్మకం వస్తుంది. మనం అందుకే Seeing is Belief అంటాం. అందుకే మొన్న వెళ్లి చూసి వచ్చారు కాబట్టి చాలామంది ఒక నమ్మకంతో మాట్లాడే పరిస్థితి వచ్చింది. అయితే అధ్యక్షా, ఈ ప్రాజెక్టు విషయంలో నేను

2014వ సంవత్సరంలో ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన వెంటనే.. జులై 25వ తేది, 2014న జలవనరులపైన నేనొక శ్వేతపత్రం కూడా ఇచ్చాను.

(ఈ సందర్భంలో ఆర్థిక మరియు శాసనసభ వ్యవహారాల శాఖా మంత్రి శ్రీ యనమల రామకృష్ణుడు సభలోకి వచ్చి తమ స్థానంలో కూర్చున్నారు.)

దానికి కారణం రాష్ట్రంలో ఇరిగేషన్ ప్రాజెక్టులను ప్రారంభించారు, మధ్యలో వదిలేశారు. అస్తవ్యస్తంగా తయారు అయింది. అక్కడక్కడ మట్టిపనులు చేశారు. కాంక్రీట్ పనులు చేయకుండా వదిలిపెట్టారు. ఒక పద్ధతిగా కాకుండా ఇష్టానుసారంగా చేయడం వలన చాలా నష్టం జరిగింది. దానిపై మొదటి సారిగా వైట్‌పేపర్ కూడా పబ్లిష్ చేశాను. అదేవిధంగా జనవరి 1వ తేది 2015న మొదటి సారి నేను పోలవరం సందర్శించడం, అప్పటి నుండి జులై 6వ తేది, 2016 వరకు 9 సార్లు క్షేత్ర స్థాయిలో పోలవరం వెళ్లడం మళ్లీ... తొలి virtual Inspection చేయడం, మొత్తం 20సార్లు ప్రాజెక్టు దగ్గరకు వెళ్లాను. 46 సార్లు virtual Inspection చేశాను. అదే విధంగా ప్రతీ సోమవారం నేను పేరు కూడా మార్చుకుని పోలవారంగా ఫోకస్ చేయాలనే ఉద్దేశంతో ముందుకు పోయే పరిస్థితికి వచ్చాం. దీనికి కారణం ఇదొక చరిత్ర. ఈ పోలవరం ప్రాజెక్టు తెలుగు జాతికి జీవనాడి. ఈ ప్రాజెక్టు పూర్తి చేసుకుంటే ఆంధ్రప్రదేశ్‌కు చాలా ఉపయోగమే కాకుండా ఆనాటి రాష్ట్ర విభజన సమయంలో కూడా మనందరం భయపడింది ఒక ప్రక్క తీర ప్రాంతం ఉంది, తుపాన్లు వస్తాయి, ఇంకొక ప్రక్క రాయలసీమ మొత్తం కరవులు వస్తాయి, ఏవిధంగా ఈ రాష్ట్రాన్ని sustain చేస్తాం? అన్ని ఇబ్బందులున్నా, బాధపడే సమయంలో మనం బోల్డ్‌గా ఈ నిర్ణయం తీసుకోవడం కోసం ముందుకు పోయాం. ఆరోజు ఎన్నికలు అయినాయి, ఇంకా ప్రమాణ స్వీకారం కూడా చేయలేదు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీగారు మే నెల 26వ తారీఖులో ప్రమాణ స్వీకారం చేసే రోజున వెళ్లి నేను ఒకటే రిక్వస్ట్ చేశాను. అప్పటికీ ఇంకా వివరాలకు పోక మునుపే నేను రాజనాథ్‌సింగ్‌ను, వెంకయ్య నాయుడు గారికి చెప్పి మీరు ఏమి చేస్తారో తెలియదు, తెలంగాణాలోని ఏడు మండలాలను తిరిగి ఇక్కడకు ఇవ్వకుండా పోతే ఈ ప్రాజెక్టు సాధ్యం కాదు, మీరు అది చేయకపోతే నేను ప్రమాణ స్వీకారం చేసినా వృథా అవుతుంది. కాబట్టి మీరు ఆ ఏడు మండలాలు ఇస్తే తప్ప నేను ప్రమాణ స్వీకారం చేయను అని కూడా వారికి గట్టిగా చెప్పాను. వారు కూడా చొరవ తీసుకుని ప్రధాన మంత్రి గారికి చెప్పి.. మామూలుగా పార్లమెంట్ సమావేశాలకు ముందుగా కేబినెట్‌ని సమావేశ పరుస్తారు. అలాంటి కేబినెట్‌లో చర్చించి ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా దగ్గరకు వెళ్లి ఆయనను కూడా ఒప్పించి ఒక ఆర్డినెన్స్ ఇప్పించి, ఆ ఆర్డినెన్స్ పాస్ అయిన తరువాతనే పార్లమెంట్ సమావేశం పెట్టారు. ఆ తరువాత దానిని ఒక చట్టంగా తీసుకువచ్చారు. అది అయింది కాబట్టి ఈ రోజు పోలవరం ప్రాజెక్టు

పూర్తి అవుతుంది తప్ప, అది కాకపోయి ఉంటే మన రాష్ట్రం ఇంకా ఎక్కువ ఇబ్బందుల్లో ఉండేదని కూడా నేను మీకు తెలియజేసుకుంటున్నాను. ఈరోజు చెబుతున్నాను ఆ 7 మండలాలు ఇచ్చిన దానికి కేంద్ర ప్రభుత్వాన్ని మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాను.

(అధికారపక్ష సభ్యులచే చప్పట్లు)

ఈ ప్రాజెక్టు చూస్తే ఇది ఇప్పటిది కాదు. 1941వ సంవత్సరంలో అప్పటి మద్రాసు ప్రావిన్సెస్‌కు చెందిన Chief Engineer, Venkata Krishna Iyer, 150 tmc నీళ్లు ఉండేట్లుగా తొలుత ప్రపోజల్ చేశారు. 1942-1944 మధ్య సర్వే జరిపి ఇది ఎక్కడ చేస్తే బాగుంటుందని చెప్పి నలుగురుతో కమిటీ వేశారు. వారు (1) J.L. Savin, Father of Soil Mechanics, (2) Dr. Karl Terzaghi, (3) S.O. Harbar, (4) Sir, MuthaMcdonald. ఈ నలుగురుతో కమిటీ వేసి, ఈ నలుగురు ఇచ్చిన రిపోర్టు ప్రకారం ఇక్కడ అయితే బాగుంటుందని ఆరోజే In principle accept చేశారు.

2.30 PM

1941లో ప్రాథమిక సర్వే చేసిన తర్వాత, 1951లో సమగ్ర సర్వే అనంతరం ఆరోజు రూ.129కోట్లతో పూర్తవుతుంది అనుకున్నారు. ఆరోజు పూర్తి చేసి ఉంటే రూ.129 కోట్లతో పూర్తయ్యేది. రాష్ట్రం సస్యశ్యామలం అయ్యేది. అది postpone అవ్వటం వల్ల ఈరోజు చూస్తే, ఇప్పుడు 2014వ సంవత్సరపు డిపిఆర్ ప్రకారం సవరించిన అంచనాల ప్రకారం రూ.58,000 కోట్లు అవుతుంది. అంటే రూ.129 కోట్లు ఎక్కడ, రూ.58,000 కోట్లు ఎక్కడ అనేది మనం ఆలోచించుకోవలసిన అవసరం ఉంది.

అదేవిధంగా 1953వ సంవత్సరంలో వరదలు రావడం, విశాఖపట్నం స్టీల్ ప్లాంటు రావడం, 1990 లో కంబైండ్ ఆంధ్రప్రదేశ్‌లో ఒక రిపోర్టును తయారుచేశారు. 1976లో Project Investigation నిమిత్తం ఒక సర్కిల్ కూడా ఏర్పాటుచేశారు. First report 1972లో ఫైనలైజ్ అయింది. 1980 లో గోదావరి ట్రైబ్యునల్ ప్రాజెక్టు నిర్వహణకు అనుమతి కూడా ఇచ్చారు. అయినా కూడా ఇది ఎక్కడికక్కడ కాలయాపన జరిగింది. దానివల్ల అనుకున్న ప్రకారం పనులు కాకుండా పెండింగ్ పడే పరిస్థితి వచ్చింది. ఈ ప్రాజెక్టులు అధ్యక్షా, ఈరోజు మీరు చూస్తే, మెంబర్స్ అంతా కూడా మానిటరింగ్ కమిటి R&R, PIP Polavaram Project వీళ్లు కూడా వచ్చారు. Ms. Leena nair, Secretary, Tribal Welfare, Government of India, Ms. Latha Krishna Rau G, Secretary, Social Welfare, Government of India, R.K. Pachauri, Chief Engineer, Central Water Commission and S.K. Srivastava,

Member Secretary, Polavaram Project, ఇంకోపక్క Sanjay Singh, Deputy Director, CWC, వీళ్లు కూడా ఒక కమిటీగా ఈరోజు వచ్చి వెళ్లారు. ఈ ప్రాజెక్టు యొక్క ప్రాధాన్యత గురించి వారికి కూడా నేను చాలా స్పష్టంగా చెప్పాను. దీనిని తొందర్లో పూర్తి చేయాలని చెప్పడం జరిగింది. దీని పూర్వాపరాలు ఎందుకు చెబుతున్నానంటే, రాష్ట్రంలో ప్రతీ ఒక్కరూ కూడా పోలవరం ప్రాజెక్టు చరిత్ర తెలుసుకోవలసిన అవసరం ఉంది. అదే సందర్భంలో, ఈ పోలవరం ప్రాజెక్టు పూర్తయ్యే లోపల.. ఒకప్పుడు నాగార్జునసాగర్ ప్రాజెక్టు పూర్తి చేశాము. బాక్రానంగల్ పూర్తయింది. నిన్నా, మొన్న ప్రధానమంత్రిగారు చాలాసార్లు చెప్పారు. ఆ ప్రాజెక్టు నర్మదా నది పైన సర్దార్ సరోవర్ డ్యామ్. ఈ ప్రాజెక్టు అయితే 1961, ఏప్రిల్‌లో ఆనాటి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ గారు foundation వేస్తే, సెప్టెంబరు 2017లో ప్రధానమంత్రి శ్రీ నరేంద్రమోదీగారు ఇది పూర్తి చేశారు. ఈ ప్రాజెక్టు పూర్తి కావడానికి 56 సంవత్సరాలు అయింది. 56 సంవత్సరాల 5 నెలలు అయింది. అంత కాలయాపన జరిగింది. ఈరోజు కొంతమంది మాట్లాడుతున్నారు. ఎందుకు ఈ ప్రాజెక్టు కేంద్రం చేయకూడదని మాట్లాడుతున్నారు. ఆ విషయంలోకి నేను వస్తాను.

ఇక్కడ ఈ ప్రాజెక్టు యొక్క లాభాలు మనం చూసినప్పుడు దగ్గరదగ్గర ఇరిగేషన్ నేరుగా 7.20 లక్షల ఎకరాలకు రావడం, ఇంకో పక్కన 12X80= 960 మెగావాట్లు విద్యుత్ వచ్చే పరిస్థితి వస్తుంది. ఇంకోపక్కన 80 టిఎంసీల గోదావరి నీళ్లు కృష్ణా డెల్టాకు తీసుకొచ్చినప్పుడు 21 టిఎంసీలు కర్నాటకకు, 14 టిఎంసీలు మహారాష్ట్రకు కృష్ణా నదిలో తీసుకునే అవకాశాలు ఉంటాయి. అదేమారుగా, విశాఖపట్టణానికి నీళ్లు తాగడానికి గాని, స్టీలు ప్లాంటుకు ఇవ్వడానికి 23.44 టిఎంసీలు, 540 విలేజెస్‌లో 29 లక్షల జనాభాకు డ్రింకింగ్ వాటర్ enroute లో కవర్ చేయడం జరుగుతోంది.

ఇంకోవైపు ఈ ప్రాజెక్టు గురించి చూస్తే, ఒడిశా, చత్తీస్‌ఘడ్ ఉన్నాయి. దీంట్లో నుంచి 5 ఎటింసీల నీళ్లు లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా ఒడిశాకు, 1.5 టిఎంసీ చత్తీస్‌ఘడ్ వాళ్లు తీసుకోవడానికి అవకాశం ఉంది. ఇంకోపక్క రెండు రాష్ట్రాల్లో కూడా వాళ్లకు అవసరమైతే చేపలు పట్టుకునేందుకు బోట్లు అవన్నీ పెట్టుకుని వాళ్లు కూడా తీసుకునే అవకాశం వస్తుంది. ఇలాంటి ఇంటర్ స్టేట్‌లో మొన్న కూడా మనం చూశాం. National Green Tribunal కు వెళ్లారు. అక్కడ అడ్డం పెట్టారు. కోర్టుకు వెళ్లారు. అనేక సందర్భాల్లో అనేక విధాలుగా ప్రాజెక్టులకు అడ్డంపడటానికి ప్రయత్నం చేసినా ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకుపోయే పరిస్థితి వచ్చింది. నిన్న, మొన్న మళ్లీ ఒకసారి... ఎందుకంటే వాస్తవాలు అన్నీ తెలిస్తే మనం దీనిని ఏవిధంగా సమర్థించుకోవాలో సమర్థించుకునే పరిస్థితి వస్తుంది. మొన్ననే ఒడిశా వాళ్లు మళ్లీ సుప్రీం కోర్టులో దీనిపై రెయిజ్ చేసే పరిస్థితికి వచ్చారు.

అయితే పోలవరం ప్రాజెక్టు వరకు మనం ఒకసారి చూస్తే, హెడ్‌వర్క్స్ అంతా కూడా... ఒక పక్క హెడ్‌వర్క్స్ ఉన్నాయి. ఇంకోపక్క రైట్ మెయిన్ కెనాల్, లెఫ్ట్ మెయిన్ కెనాల్ ఉన్నాయి. Spillway with radial gates ఉన్నాయి. Earth-cum-rock-fill dam, main dam, Hydro-electric Power House ఉన్నాయి. ఇలాంటి కాంపోనెంట్స్ అన్నీ కూడా చూస్తే, ఇప్పటికి రైట్ మెయిన్ కెనాల్ అయితే 177.8 కిలోమీటర్లు దీనిపైన మనం ఆలోచించాము. ఆరోజు నేను చేసిన నిర్ణయం గురించి మీరు ఒకసారి ఆలోచిస్తే, low hanging fruit క్రింద ఈ ప్రాజెక్టు రావాలంటే రెండు, మూడు సంవత్సరాలు అవుతుంది. రెండు, మూడు సంవత్సరాలు వెయిట్ చేస్తే మనం నష్టపోతాము. కాబట్టి, ఎట్టి పరిస్థితిలో కూడా రైట్ మెయిన్ కెనాల్ పూర్తి చేసి, ఒక లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టి నీళ్లు తీసుకొస్తే బాగుంటుందని పట్టిసీమతో శ్రీకారం చుట్టాము. సంవత్సరం కంటే ముందు 10 నెలల్లోనే పట్టిసీమను పూర్తి చేసి ఈరోజు కృష్ణా డెల్టా సస్యశ్యామలంగా ఉందంటే ఆరోజు చూపించిన చొరవ.

(ఈ సందర్భంలో సభ్యులంతా బల్లలు చరిచారు)

ధృడసంకల్పంతో ముందుకుపోయే విధానం అని చెప్పి నేను మీకు తెలియజేస్తున్నాను. అదేమారుగా చాలావరకు దీనిమీద పనులన్నీ పూర్తయ్యే పరిస్థితి వచ్చింది. దీనివల్ల 1,29,259 హెక్టార్లు పశ్చిమ గోదావరి, కృష్ణా జిల్లాల్లో అదనంగా ఆయకట్టు ఇచ్చే పరిస్థితి వస్తుంది. ఇంకోపక్క 80 టింఎంసీల నీళ్లు మనం కృష్ణాడెల్టాకు ఇచ్చే పరిస్థితి వస్తుంది. ఇంకోపక్కన లెఫ్ట్ మెయిన్ కెనాల్. దీనిపైన 181 కిలోమీటర్లు తీసుకెళ్లాల్సిన అవసరం ఉంది. తూర్పు గోదావరి, విశాఖపట్నం జిల్లాల్లో 1,61,875 హెక్టార్లకు నీళ్లు ఇచ్చే పరిస్థితి వస్తుంది. తాగునీరు 24 టిఎంసీల నీళ్లు విశాఖపట్నానికి ఇచ్చే పరిస్థితి వస్తుంది. ఇది కూడా ఆలస్యం అవుతుందనే ఉద్దేశంతోనే ఈ సంవత్సరమే విశాఖపట్నంలో పురుషోత్తపట్నం లిఫ్ట్ ఇరిగేషన్ పెట్టాము.

(ఈ సందర్భంలో సభ్యులంతా బల్లలు చరిచారు)

ఏలేరుకు నీళ్లు తీసుకెళ్తున్నాము. దాని వల్ల ఏలేరు ఆయకట్టు స్టెబిలైజ్ అవుతుంది. విశాఖపట్టణానికి తాగునీరు సమస్య కూడా పరిష్కారమయ్యే పరిస్థితి వచ్చింది. ఇంకోపక్కన ఫైనాన్షియల్‌గా ఇప్పటివరకు ఈ ప్రాజెక్టుకు రూ.12,567 కోట్లు ఖర్చు పెట్టాము. పనులు చూస్తే 51.44 శాతం పూర్తయ్యాయి. హెడ్‌వర్క్స్ అయితే 36.41 శాతం, అదేవిధంగా లెఫ్ట్ మెయిన్ కెనాల్ 59.90శాతం, రైట్ మెయిన్ కెనాల్ 91 శాతం పూర్తయింది. మొత్తం overall గా చూస్తే, 51.44 శాతం పనులన్నీ పూర్తయ్యాయి. ఈ ప్రాజెక్టు హెడ్‌వర్క్స్‌కు మొత్తం spillway, spill channel execution అంతా కూడా 72.08 శాతం

పూర్తయింది. Spillway, spill channel concrete మాత్రం 11.43 శాతంగా ఉంది. ఇక్కడే సమస్య ఉంది. అందుకనే 60 (సి) ఆ వివరాలు కూడా నేను ఇస్తాను. దానిపైన కూడా ఉపయోగించుకుని ఏవిధంగా పూర్తిచేయాలనో 60 (సి) కింద వేరే సర్వీసు ప్రొవైడర్ ద్వారా, కాంట్రాక్టరు ద్వారా పనిచేయడానికి కూడా ముందుకు పోతున్నాం. ఇది ఒకటి, నేను ఎన్ని ప్రయత్నాలు చేసినా వీలు కాకుండా ఉంటే, ఇప్పుడు ఒక కాంట్రాక్టరుని కూడా పిలిచి అదనంగా అప్పజెప్పాలని కూడా ఆలోచిస్తున్నాము. Diaphragm wall 47.99 శాతం అయింది, Radial gates కూడా 50 శాతం పూర్తయ్యాయి. అదేవిధంగా మొత్తం హెడ్‌వర్క్స్ చూస్తే... ఏదైతే అక్కడ మట్టి పని 1055 లక్షల క్యూబిక్ మీటర్లు పూర్తిచేయాల్సి ఉండగా దగ్గరదగ్గర 760.45 లక్షల క్యూబిక్ మీటర్ల పని అయింది. అంటే 72 శాతం పూర్తయింది. మిగిలిన 28 శాతం ఇంకా పూర్తి కావలసిన అవసరం ఉంది. కాంక్రీట్ వర్క్‌కు సంబంధించి ఇంతకుముందుపే చెప్పాను. ఇది 16 లక్షలు కావలసి ఉంటే 3.89 లక్షలు మాత్రమే ఇప్పటికి పూర్తయింది. Diaphragm wall మొత్తం 1427 మీటర్లు పూర్తి కావలసి ఉంటే 685 మీటర్లు పూర్తయింది. అదేవిధంగా skin plate assembly of radial gates 48 పూర్తయ్యాయి. ఇవి 100 శాతం పూర్తయ్యాయి. Trunnion casting మొత్తం 96 చేయాల్సి వస్తే 55 పూర్తయ్యాయి. అంటే 57 శాతం పూర్తయ్యాయి. Gutters కూడా మొత్తం 384 పూర్తయ్యాయి. Horizontal gutters 192 కు గాను 120 పూర్తయ్యాయి. ఇంకోపక్కన 174 కిలోమీటర్లు రైట్ మెయిన్ కెనాల్ పూర్తయింది. లెఫ్ట్ మెయిన్ కెనాల్ 181 కిలోమీటర్లకు గాను 161 కిలోమీటర్లు పూర్తయింది. అంటే ఇవన్నీ ఎక్కడికక్కడ మనం పూర్తిచేసుకునే పరిస్థితికి వచ్చాము.

2.40 PM

దీనిపై పదహారు వేల పదికోట్ల నలభై ఐదు లక్షల రూపాయలు అవుతుందని ఆరోజు ఎస్టిమేట్ చేశారు. ఇప్పటివరకు మనం చేసిన పనులను చూస్తే రూ.12,294.40 కోట్ల పనులను పూర్తి చేశాం. I am sorry. 2010-11 ఎస్టిమేట్ల ప్రకారం Irrigation Compound Rs.12,294.40 అవుతుంది. ఇప్పటివరకు మనం రూ.12,567.22 పనులు పూర్తి చేశాం. అంటే National Project declare కాకముందు అది. మనకు అప్పజెప్పి, మనం వారికి అప్పజెప్పే ముందు చూస్తే రూ.5,135 కోట్లు మనం ఖర్చు పెట్టాం. దానిని మన వాటా క్రింద తీసుకొని మిగిలింది మేము పూర్తిగా తీసుకుంటామని కేంద్ర ప్రభుత్వం చెప్పారు. ఆ వివరాలు కూడా అందరికీ వివరిస్తాను. ఏవిధంగా వచ్చిందో సభ్యులకు ఒక ఐడియా వస్తుంది. రూ.5,135 కోట్లు పోతే, మనం చేసిన పనులు మొత్తం రూ.7,431 కోట్లు కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలి. వాళ్లు ఇప్పటివరకు వివిధ దఫాల్లో రూ.4,329 కోట్లు ఇచ్చారు. ఇంకా రావలిసింది

రూ.3,102 కోట్లు రావాలి. ఇందులో రూ.318 కోట్లు నిన్నా, మొన్న మంజూరు చేశామన్నారు. అది కూడా రావల్సిన అవసరం ఉందని తెలియజేస్తున్నాను.

రివైజ్డ్ ఎస్టిమేట్స్ ఇంకా పంపలేదని చాలామందికి అనుమానం ఉంది, లేనిపోనివి పేపర్లో వస్తున్నాయి. ఇది కరెక్ట్ కాదు, వీటిని కూడా మనం పంపించాం. ఈ రివైజ్డ్ ఎస్టిమేట్స్ కూడా 16-08-2017 తేదీన రూ.58,319.06 కోట్లకు పంపించాం. ఇందులో స్థూలంగా చూస్తే Right Main Canal Rs.2,135 Crores అవుతుందని అనుకున్నాం, అది రూ.3,656 కోట్లకు వచ్చింది. అదేవిధంగా Left Main Canal Rs.1,474 Crores అవుతుందని అనుకున్నాం, కానీ అది రూ.4,960 కోట్లు అయ్యింది. హెడ్ వర్క్స్ రూ.6,600 కోట్లు అనుకున్నాం, కానీ అది రూ.11,637 కోట్లు అయ్యింది. పవర్ హౌస్‌ను మనమే చేసుకుంటున్నాం, ఇది రూ.2,568 కోట్లు అనుకుంటే రూ.4,205 కోట్లు అవుతుంది.

ఇంకోపక్క, Land Acquisition, Relief and Rehabilitation (R&R) కు రూ.2,934 కోట్లు అవుతుందని అనుకుంటే రూ.33,852 కోట్లు అయ్యింది. Major component is R&R దానికి కారణం 2013వ సంవత్సరంలో Land Acquisition Act రావడం, అంతకుముందు ఇంట్లో ఒకరికే పరిహారం ఇచ్చే పరిస్థితి నుంచి కుటుంబంలో అందరికి ఇవ్వాలని చట్టాన్ని తీసుకురావడం వల్ల వ్యయం పెరిగే పరిస్థితి వచ్చింది.

ఇందులో 222 గ్రామాలు, 371 హ్యాబిటేషన్స్, 98,818 కుటుంబాలు ఉన్నాయి, మొత్తం 1,92,259 మందికి Re-habitation చేయాల్సిన అవసరం ఉంది. 1,62,739.53 ఎకరాలు మనం భూసేకరణ చేయాలి. ఇప్పటివరకు 1,02,481 ఎకరాలు చేశాం, ఇంకా 60,258 ఎకరాలు భూసేకరణ చేయాల్సిన అవసరం ఉంది.

ఈ ప్రాజెక్ట్ ఎనిమిది మండలాలు, 371 గ్రామాలకు రిహబిలేషన్ చేయాల్సినవి ఉన్నాయి. ఇప్పటికి చేసింది 14 గ్రామాలు, R&R Centres complete చేసింది 14, Total families rehabilitate చేయాల్సింది 98,818, ఇంతవరకు చేసింది 3341 కుటుంబాలు, Total persons ను rehabilitate చేయాల్సింది 1,92,259, ఇప్పటివరకు మనం చేసింది 8,727, ఎస్సీ కుటుంబాలను రిహాబిలిటేట్ చేయాల్సి ఉంది, ఇందులో మరలా బ్రేక్‌అప్ చేస్తే 25,782, ఎస్టీ కుటుంబాలకు 94,370. ఇప్పటివరకు

దీనిపై ఖర్చు పెట్టింది రూ.3,957 కోట్లు. దీనిపై ఇంకా రూ.29,000 కోట్లు ఖర్చు పెట్టాల్సి ఉంది. దీనిని ప్రతి ఒక్కరూ అర్థం చేసుకోవాల్సిన అవసరం ఉంది.

ఇది ఒక పెద్ద ప్రాజెక్ట్, ఈ ప్రాజెక్టులో చాలా డైమెన్షన్స్ ఉన్నాయి. కొన్ని లక్షల మంది గిరిజనులను రిహాబిలిటేట్ చేయాలి. కొన్ని వందల గ్రామాలను అక్కడి నుంచి తరలించి వారందరికీ పునరావాసం కల్పించాలి. ఇంకోపక్క ప్రాజెక్ట్ పూర్తి కావాలి. ఇంకోపక్క ఇంటర్‌స్టేట్ సమస్యలున్నాయి. మనకు మన రాష్ట్రామే కాకుండా పక్క రాష్ట్రాలు ఒడిశా, చత్తీస్‌గఢ్ రిహాబిలిటేషన్ ఉంది. అక్కడ protection wall కడుతున్నాం. దానివల్ల వారి ప్రాంతాలు ముంపుకు గురి కావు గానీ వాళ్లదానిలో కొద్దిగా వస్తుంది. ఇలాంటి డైమెన్షన్స్ ఉండే ఈ ప్రాజెక్ట్ పూర్తి చేయడం కోసం అందరూ సీరియస్‌గా తీసుకుంటే తప్ప ఇది సాధ్యం కాదనేది నా ఉద్దేశం.

ఈ ప్రాజెక్ట్ గురించి ఇప్పుడే మినిష్టర్ గారు చెప్పారు. పూర్వోపరాలకుపోతే సమస్యలను చూస్తే spillway tenders 28-12-2004 తేదీన పిలిచారు, Date of receipt of tender 10-02-2005 ఇచ్చారు, Date of Agreement 23-03-2005 లో చేశారు. ECRF Dam tenders invite dt:10-12-2005 లో చేశారు. Receipt of tender 12-01-2006, Date of Agreement 11-08-2006 చేశారు. ఈ రెండు కూడా 28-08-2009 లో రద్దు చేశారు. ఎందుకు క్యాన్సిల్ చేశారో తెలియదు. ఏ కారణం వల్ల రద్దు చేశారో అప్పట్లో మనమందరం పోరాడాం. టెండర్లను పిలవడం, కావాలని క్యాన్సిల్ చేయడం, వారికి కావలసిన వ్యక్తులు రాలేదని, ఏదో ఒక నెపం పెట్టుకొని రద్దు చేయడం జరిగాయి. అక్కడ నుంచి ప్రారంభమైతే కడాన అన్ని ప్రాసెస్‌లు పూర్తి చేసి తేదీః 02-03-2013 న టెండర్ అవార్డ్ చేశారు. తేదీః28-08-2009 లో రద్దు చేస్తే తేదీః 02-03-2013 లో టెండర్లను పిలిచి కన్‌ఫామ్ చేశారు. ఆ తర్వాత జూన్ 2, 2014లో రాష్ట్ర విభజన చట్టం రావడం, రెండు రాష్ట్రాలు విభజింపబడడం, విభజన చట్టంలో పెట్టే పరిస్థితి వచ్చింది.

ఇందులో కొన్ని ముఖ్య ఘట్టాలు చూస్తే, మొదట 26-12-2016 లో రూ.1,981 కోట్లు కేంద్ర ప్రభుత్వం రిలీజ్ చేసింది. అదే సమయంలో నాబార్డ్‌లో ఇస్తామని కేంద్రప్రభుత్వం చెప్పింది, రాబోయే రోజుల్లో నాబార్డు క్రింద ఈ నిధులన్నీ ఇవ్వడానికి ప్రయత్నం చేస్తాం, దీనిని ఒక Special Project క్రింద నేషనల్ లెవెల్‌లో ఇస్తామని ఆరోజు చెప్పారు.

తేదీః 30-12-2016న Spillway concrete works start చేయడం, diaphragm wall commenced in January 2017, ఆరోజే radial gates sanction చేయడం, ఇప్పుడు మళ్లీ Down

stream side coffer dam నిన్నే ప్రారంభించడం, jet grouting 23-11-2014 లో చేయడం, Power House Tenders పిలిపించి ఫైనలైజ్ చేశాం.

ప్రతి సభ్యునికి ఒక ఐడియా ఉండాల్సిన అవసరం ఉంది. ఇది చరిత్ర, ఇప్పుడు మనం చేసిన పనులు. అదే సమయంలో ఈ ప్రాజెక్ట్ రెండుసార్లు చర్చకు వచ్చింది. రెండుసార్లు కాదు, చాలాసార్లు చర్చకు వచ్చింది. రేపు ఎప్పుడైనా చర్చకు వస్తే అందరికీ ఐడియా ఉండాలి. మొన్న కేంద్ర ప్రభుత్వంలో గడ్కరీ, అరుణ్ జైట్లీ గార్లను కలిసినపుడు, చాలా స్పష్టంగా నేను ఇవన్నీ తయారుచేసి, కేబినెట్ నిర్ణయాలు ఏమేమి జరిగాయి.. ఒక్కొక్కసారి వారికి అవగాహన కూడా ఉండకపోవచ్చు, ఎందుకంటే గడ్కరీ గారు నిన్నటివరకు Surface Transport చూశారు, ఇప్పుడు ఆయనకు Water Resources వచ్చింది. అదేమారు, మనం ఇన్నిసార్లు ఫోకస్ చేసినా ఇంకా కొన్ని missing links కూడా ఉంటాయి.

2.50 PM

నేను ఎందుకు ఫోకస్ చేస్తున్నానంటే, మన రాష్ట్రానికి అతి ముఖ్యమైన ప్రాజెక్టు, నేను అందుకే ఒకే మాట చెప్పాను, పోలవరం ప్రాజెక్టుని ఎట్టి పరిస్థితిలోనూ పూర్తి చేయాలి, ఇది నా జీవితాశయంగా నిర్ణయించుకున్నాను. (సభ్యులు బల్లలు చరిచారు) ఎంత కష్టమైనా, ఎంత శ్రమ అయినా సరే ఫర్వాలేదు, ఈప్రాజెక్టు పూర్తి కావాలి. ఈ ప్రాజెక్టు పూర్తి చేస్తే, ఈరాష్ట్రంలో కరవుని పూర్తిగా నివారించే పరిస్థితికి వస్తుంది. వ్యవసాయాన్ని ఆదుకునే పరిస్థితికి వస్తుంది. ఒకసారి నీళ్లు వచ్చిన తరువాత పంటలు వేసుకోవడం పెద్ద కష్టమేమికాదు. వ్యవసాయంలోగనుక sustainability వస్తే మనం అనుకున్న దానికంటే 15శాతం గ్రోత్ రేటు రావడం చాలా సులభం అవుతుంది. నేను ఒక రైతు కుటుంబంలో పుట్టిన వ్యక్తిని, రైతుకి రాబోయే రోజుల్లో ఇబ్బందులు లేకుండా చేస్తాను. పట్టిసీమని ఏవిధంగా అయితే పూర్తి చేశామో, అదే స్ఫూర్తితో పోలవరం ప్రాజెక్టుని కూడా తప్పకుండా పూర్తి చేస్తానని నేను మీకు తెలియజేస్తున్నాను. (సభ్యులు బల్లలు చరిచారు) ఇంతకుముందు కొంతమంది సభ్యులు కొన్ని విషయాలు చెప్పారు. నేను దానికి పోవడం లేదు, ఇది సమయం, సందర్భం కాదు.

మొట్టమొదటిగా ఆంధ్రప్రదేశ్ రిఆర్గనైజేషన్ యాక్ట్ 2014 ఇందులో మీరు చూసినప్పుడు "As per section 90 of Andhra Pradesh Re-organisation Act 2014, the project was declared as a National Project. As per section 94 of Andhra Pradesh Re-organisation Act 2014, the Central Government shall execute the Project and obtain all the requisite clearances like Environment, Forest and Rehabilitation and resettlement norms". అన్నీ వాళ్లే బాధ్యత తీసుకున్నారు.. మేమే ఇవన్నీ క్లియర్ చేయిస్తామని, చట్టంలో చాలా

స్పష్టంగా చెప్పారు. అదే సమయంలో మీరు చూస్తే, last Cabinet of Sri Manmohan Singh. ఇదే లాస్ట్ కేబినేట్. ఈ కేబినేట్‌లో ఇది చర్చకి వచ్చింది. వీళ్లు రాసినటువంటి కేబినేట్ నోట్ మీరు చూస్తే తేదీః 29.04.2014 దీన్ని తేదీః 01.05.2014లో ఆమోదించారు. Under Sub section 5.3 of Para 5 Financial implications of the Cabinet note dated 29.04.2014, it is stated as follows:

" 5.3 The existing guidelines of AIBP envisage execution of the project by the State Government whereas in the instant case, the Central Government is mandated to execute the project. As such, with a view to expeditiously complete the project, it is requested that a dispensation may kindly be considered to include the expenditure that has already been incurred of the Project by the State Government as the State share in relaxation of AIBP and National Project Guidelines. It is proposed that all further expenditure on Polavaram Project and that of the Authority may be borne by the Central Government out of Grant in Aid under the schemes for the National Project. The Project estimate cost. ఇది ఇంపార్టెంట్. The present estimation cost is Rs.16,010.45crore at 10-11 price level which is likely to increase considering time and cost over runs, including of command area development works and increased compensation under the right to fair compensation and transparency in land acquisition, Rehabilitation & Resettlement Act 2013, No. 30 of 2013".

ఏదైతే rehabilitation ట్రైబల్‌లో compensation కి గానీ ల్యాండ్ అక్విజిషన్ యాక్ట్‌ని కొత్తగా 2014వ సంవత్సరంలో తీసుకువచ్చారో అది కూడా వీళ్లే పెట్టుకొని, మొత్తం ఈ ప్రాజెక్టు అయ్యే ఖర్చు ఇప్పటివరకు అయితే రూ.16,010కోట్ల రూపాయలు ఉంది. దీనివల్ల పెరిగే అవకాశం ఉంది. పెరిగేది కూడా గవర్నమెంట్ ఆఫ్ ఇండియా భరిస్తామని, ఇది నేషనల్ ప్రాజెక్టు అని ఆరోజు మన్మోహన్ సింగ్ గవర్నమెంట్ క్లియర్‌గా చెప్పారు.

"The Union Cabinet had approved on 01.05.2014, the Cabinet note dated 29.04.2014 circulated by the MOWR.RD&GR where in constitution of PPA was approved along with the creation of PPA fund to which the sums as may be paid by the Central Government or any other sum shall be credited. The Cabinet had also approved bearing of all further expenses on Polavaram Project and that of the Authority by the Central Government out of grant in aid under the scheme for National Project as special dispensation" అని చాలా క్లియర్‌గా ఇచ్చారు. అంటే ఆరోజు గవర్నమెంట్ ఆఫ్ ఇండియాలో ల్యాండ్ ఎక్విజిషన్ కూడా ఇస్తామని క్లారిటీ ఇచ్చి ఎంతైతే అంత ఇస్తామని ఆరోజు చెప్పారు. ఇంకొక పక్కన చూస్తే వీళ్లు ఆ ఏడు మండలాలు ఇవ్వలేదు. ఆ ఏడు మండలాలు ఇవ్వకుండా, ఇది పేపర్ మీద పెట్టకపోతే ప్రాజెక్టు ఏవిధంగా పూర్తి అవుతుంది. ఆరోజు నేను అందుకే భయపడి అది intuition అంటారా దూరదృష్టి అంటారని నాకు ఎవ్వరూ చెప్పలేదు... నేను పోలవరంకి

సంబంధించి డిటేయిల్స్ అప్పుడే తీసుకుంటున్నాను. ఎన్నికలు అయ్యాయి. ఎన్నికలు అయిన తరువాత దిల్లీకి ప్రమాణ స్వీకారానికి వెళ్లాను. మన దగ్గర ప్రమాణ స్వీకారం జూన్ రెండు తర్వాత చేయాలి. టైమ్ కూడా ఉంది. అప్పుడే రాష్ట్రం రెండుగా విభజించబడింది. నేను జూన్ 8వ తారీఖున ప్రమాణ స్వీకారం చేశాను. 26న దిల్లీకి వెళ్లినప్పుడు నేను ఒక్కటే అడిగాను. నాకు ఉన్న నాలెడ్జ్‌తో, మీరు ఆ ఏడు మండలాలు మాకు ఇవ్వకపోతే, నేను ప్రమాణ స్వీకారం చేసినా లాభం లేదు, నేను చేయనూ అని చెప్పాను. అప్పుడు కేంద్రప్రభుత్వం ఆ ఏడు మండలాలకి సంబంధించి ఒక స్పెషల్ ఆర్డినెన్స్‌ని తీసుకువచ్చి మనకు ఇచ్చారు. అది ఇవ్వకపోతే ముందు కేబినేట్ నిర్ణయం కూడా ఊరికే పేపర్ మీద ఉంటుంది తప్ప దానిని కూడా అమలు చేసే పరిస్థితి లేదని మీకు తెలియజేస్తున్నాను. అయితే మొదటి కేబినేట్ మీరు చూస్తే ఏదైతే ఏడు మండలాలు తేదిః 29.05.2014న ఒక ప్రత్యేక ఆర్డినెన్స్ తీసుకువచ్చారు. కేబినేట్ సమావేశం అయిన వెంటనే, దీనిని చట్టం కూడా చేశారు. తరువాత కొన్ని డెవలప్‌మెంట్‌లు వచ్చాయి. కొంత మన దగ్గర ఈ స్పెషల్ స్టేటస్, స్పెషల్ ప్యాకేజీ ఇంకా ప్రొవిజన్స్ పెట్టినవి కూడా డిస్కషన్స్‌కి వచ్చాయి. ఆ సమయంలో కొంత ఇబ్బందులు వస్తే, నేను ప్రధానమంత్రిగారికి ఫోన్ చేసి ఇక్కడ చాలా alarming గా ఉంది. మాకు చాలా ఇబ్బందులు ఉన్నాయి. మీరు ఇమ్మీడియట్‌గా పరిష్కారం చేయాలని అడిగితే, రమ్మన్నారు. నేను వెళ్లాను. అక్కడికి వెళ్లినప్పుడు ఒక గంట సమయం ఇచ్చారు, మొత్తం వివరించాను. నేను మెమోరాండం ఇస్తే, ఆరోజు నీతి ఆయోగ్ చైర్మన్‌ని, వాళ్ల మెంబర్స్‌ని రమ్మన్నారు. వాళ్లకి ఇచ్చి, వాళ్లని కూడా దీనిని examine చేసి ఇమ్మీడియట్‌గా put up చేయమన్నారు. వారు ఇచ్చిన దాని పైన ఈ ప్రాజెక్టు State interest project ఇది. ఇంతవరకు నేషనల్ ప్రాజెక్టులు ఎక్కడా కూడా అనుకున్నంత టైంలో పూర్తి కాలేదు. ఒకవేళ ఇది అనుకున్న సమయంలో పూర్తి కావాలంటే రాష్ట్రం అయితేనే సమర్థవంతంగా చేస్తారు కాబట్టి ఈ ప్రాజెక్టు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి ఇవ్వాలని చెప్పి నీతి ఆయోగ్‌కి రికమెండ్ చేయడం, వాళ్లు రికమెండ్ చేసిన దానిపైన, కేంద్ర ప్రభుత్వం కూడా ఇది కరెక్టుగా ఉంటుందని కేబినేట్‌లో పెట్టి, ఈ ప్రాజెక్టు ఒకప్పుడు మన్మోహన్‌సింగ్ నేషనల్ ప్రాజెక్టు కింద తీసుకున్న ప్రాజెక్టుని, తిరిగి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని కేంద్ర కేబినేట్ నిర్ణయించారు. కాబట్టి మనం కోరుకున్నది కాదు, అయితే మనకు కావల్సిన ప్రాజెక్టు. ఈరోజు మనం ఈప్రాజెక్టుని execute చేసే అవకాశం ఇచ్చారు కాబట్టి ఎట్టి పరిస్థితిలో ఈ ప్రాజెక్టుని పూర్తి చేయవలసిన బాధ్యత ఈ రాష్ట్ర ప్రభుత్వంపైన ఉంది. ఆ బాధ్యతను నిర్వహిస్తామని తెలియజేస్తున్నాను.

ఇదేమారిగా ఒకసారి స్పెషల్ స్టేటస్ విషయం వచ్చినప్పుడు, నేను గట్టిగా Jaitley గారిని అడగడం జరిగింది. తేదీ 08.09.2016లో ఒక Special Assistance Measures కింద ఆయన అనౌన్స్ చేశారు. Series of incentives ఏవైతే ఇస్తామని చెప్పి అన్నారో, ఆయన అవన్నీ రాత్రి 11,12గంటలకు మరుసటి రోజు మనకు అసెంబ్లీ ఉంటే ఆయన అనౌన్స్ చేయడం జరిగింది. తేదిః 08.09.2016లో ఇది అనౌన్స్ చేస్తూ, స్పెషల్ స్టేటస్ ఇవ్వలేము గానీ, Special Assistance Measure కింద ఏవైతే స్పెషల్ స్టేటస్‌లో వస్తాయో అవన్నీ కూడా External Aided Projects కింద డబ్బులు ఇస్తామని అనౌన్స్ చేశారు. మళ్లీ ఆయన సెంట్రల్ గవర్నమెంట్‌కి ఒక నోట్ పెట్టి కేబినెట్‌కి కూడా పంపించారు. అవన్నీ పంపించినప్పుడు సెంట్రల్ కేబినెట్ దీని మీద కొన్ని డిస్కషన్స్ అయిన తరువాత చూస్తే కొన్ని డిపార్ట్‌మెంట్‌కి వెళ్లాయి, అన్నీ కూడా చేశారు. చేసిన తరువాత వాళ్లు కొన్ని నిర్ణయాలు చేసినప్పుడు, under section 57 of the Cabinet note, the funding of the Polavaram Project is proposed in the following manner.

3.00 PM

In view of the recommendations of the Vice Chairman, Niti Ayog that it will be appropriate for the state of Andhra Pradesh to execute this project. As it is an important project and the State Government is keen to complete it at the earliest. The Government of India may agree to the State's request for the execution of the project by the State Government on behalf of the Central Government of India. The Government of India will provide 100 percent of the remaining cost of the irrigation component only of the project for the period starting from 01.04.2014 to the extent of the cost of irrigation component on the date. No central funding will be provided beyond that already released for cost incurred before 01.04.2014. Cost escalation beyond the cost as on 01.04.2014 due to change in scope or price will not be funded by the Centre. The Union Cabinet has given its approval for the special assistance measure for Andhra Pradesh State by way of special dispensation of funds of EAPs and funding of irrigation component of Polavaram Project. ఈ విధంగా చాలా స్పష్టంగా ఆరోజు నిర్ణయం తీసుకున్నారు. దీనిప్రకారం, ఏదైతే మీరు రూ. 5 వేలకోట్లు తేది. 01.04.2014 కంటే ముందు ఖర్చు పెట్టుకున్నారో ఆ డబ్బులు మేము ఇవ్వము, మిగిలిన మొత్తం నూరుశాతం ఇస్తాము కానీ తేది. 01.04.2014 ఎస్టిమేట్ల ప్రకారం ఇస్తామని వారు ఒప్పుకున్నారు. కానీ, 2010-11 సంవత్సరంలో ప్రాజెక్టు అంచనా వ్యయంగా రూ. 16 వేలకోట్లు ఉంది. తేదిః01.04.2014 ఎస్టిమేట్లు చూస్తే, రూ. 58 వేలకోట్లు. అదే మనం డి.పి.ఆర్.కు పంపించాము. అది ఇంకా ఫైనలైజ్ కావలసిన అవసరముంది. నేను చెప్పినట్లు నిధులు కూడా రావలసిన అవసరముంది. మరొక కేబినెట్‌లో తేదిః 16.08.2017న నాబార్డుకు రికమెండ్ చేస్తూ, కేంద్రప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం జరిగింది.

2016-17 సంవత్సరానికి రూ.2414 కోట్లు, 2017-18 సంవత్సరానికి రూ.3400 కోట్లు, 2018-19 సంవత్సరానికి రూ. 9000 కోట్లు, 2019-2020 సంవత్సరానికి రూ. 9000కోట్లు నాబార్డు ఇచ్చేవిధంగా కేంద్ర కేబినెట్ అప్రూవల్ చేసి రూ. 23814 కోట్లు ఇవ్వడానికి కూడా ఒప్పుకున్నారు. ఇది చరిత్ర. అయితే, మన ముందు ఉన్నది ఏమిటంటే, ప్రాజెక్టు ఆలస్యం అవుతోంది. దానికి కారణం ఇప్పుడే సత్యనారాయణగారు చెప్పినపుడు నేను విన్నాను. మనం ఎన్ని ప్రయత్నాలు చేద్దామన్నా ఇటువంటి పెద్ద ప్రాజెక్టులో కొన్ని సమస్యలు వస్తాయి. ఈ ప్రాజెక్టు కోసం సుమారు 4 వేలమంది మరియు కొన్ని వందల యంత్రాలు పనిచేస్తున్నాయి. ఇటీవల మేము చాలాసార్లు అక్కడకు వెళ్లి ఈమాత్రం కదలిక తీసుకువచ్చి చివరివరకూ తీసుకుని రాగలిగాము. ఇంతవరకూ 52 శాతం పనులు పూర్తయ్యాయి. ఇప్పటికే దాదాపు రూ. 12,500 కోట్లు ఖర్చుచేశాము. మనం ఇంతవరకూ ఖర్చుపెట్టిన మొత్తంలో కేంద్రప్రభుత్వం నుంచి ఇంకా దాదాపు రూ. 4 వేలకోట్లు మనకు రావాలి. పాత ప్రాజెక్టు ప్రకారం ఇచ్చినా రూ. 3100 కోట్లు పెండింగ్ మొత్తం ఇంకా రావాలి.

అధ్యక్షా, ల్యాండ్ అక్విజిషన్‌పై మన సభ్యులు కూడా మాట్లాడారు. పోలవరం ప్రాజెక్టును ఈ మధ్యనే కేంద్రం నుంచి వచ్చిన ఒక అఫీషియల్ కమిటీ సందర్శించింది. వారు మాతో మాట్లాడుతూ, మేము వెళ్లి చూశాము, నేడు పనులు నిలిచిపోయాయి. ల్యాండ్ అక్విజిషన్ విషయంలో కూడా వేగం తగ్గింది. టెంపో తగ్గిపోతే చాలా కష్టమవుతుంది. పనులు వేగవంతం చేసి అదే టెంపోతో పనులు పూర్తిచేయాలని అఫీషియల్ కమిటీ మాకు చెప్పడం జరిగింది. నేను వారికి ఏమి చెప్పానంటే, మీరు చెప్పింది వాస్తవం, మేము కూడా వీలైనంత త్వరగా పూర్తిచేయాలని అనుకుంటున్నామని, ఇప్పటికే రూ. 4 వేలకోట్లు ఖర్చుచేశామని, కొత్త రాష్ట్రం వల్ల చాలా సమస్యలున్నాయని, మీరు కూడా కేంద్రప్రభుత్వానికి నిధులకోసం సిఫారసు చేయాలని మేము వారితో చెప్పాము. ఎంత త్వరగా నిధులు వస్తే, మేము అంత త్వరగా పనులు పూర్తిచేయడానికి అవకాశముంటుంది. డి.పి.ఆర్.ను కూడా ఇచ్చాము. వారు కూడా కొన్ని సలహాలు ఇచ్చారు. వాటన్నింటినీ కూడా మేము అమలుచేస్తున్నాము. దయచేసి చేయాలని కూడా ఇప్పుడే నేను వారికి చెప్పాను. మనం ఎన్నిసార్లు రెవ్యూచేసి ముందుకు వెళ్లాలనుకున్నా, అదే మాదిరిగా అనుకున్న పనులు కూడా పూర్తయితే తప్ప, మనకు సమస్యలు వస్తూ ఉంటాయి. అందుకే, నేను చాలాసార్లు ప్రయత్నం చేశాను. ఇటీవల నేను అనేక ప్రయత్నాలు చేసిన తర్వాత ఆ పనులు ఆలస్యం అవుతుండడంతో ముందుకు వెళ్లడానికి ఏమేమి మార్గాలున్నాయో వాటన్నింటి గురించి నేను ఆలోచించాను. కేంద్రప్రభుత్వం నుంచి శ్రీ నితిన్ గడ్కరీ గారు వచ్చిన తర్వాత మేము ప్రాజెక్టు పనులను చూపించాము. ఆయన కూడా వచ్చి పట్టిసీమ ప్రాజెక్టును చూసి చాలా ఆనందంగా ఫీలయ్యారు.

ఇప్పుడు అక్కడ నుంచి వచ్చిన కమిటీ సభ్యులు కూడా చెబుతున్నారు. మీరు పట్టిసీమ ప్రాజెక్టును ఎటువంటి స్ఫూర్తితో పూర్తిచేశారో అదే స్ఫూర్తితో పోలవరం ప్రాజెక్టును కూడా పూర్తిచేయండి, ఇది తప్పకుండా చరిత్రలో నిలిచిపోతుందని వారు నాతో చెప్పినపుడు తప్పకుండా పూర్తిచేస్తామని నేను వారికి చెప్పాను. ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్లడానికి ఒకప్రక్క మనకు రూ.58 వేలకోట్లు ఖర్చవుతుంది. ఆ మొత్తంలో రూ. 4 వేలకోట్లు మన రాష్ట్రప్రభుత్వం తరపున, ఇంకా రూ. 54 వేలకోట్లు కేంద్రం నుంచి మనకు రావాలి. కేంద్రప్రభుత్వం మనకు ఇచ్చిన మొత్తం గురించి నేను ఇంతకుముందే చెప్పాను. కేంద్రం మనకు ఇవ్వవలసిన మొత్తం విడుదల చేస్తూ ఉంటే, ల్యాండ్ అక్విజిషన్ వంటి పనులన్నీ కూడా పూర్తికావడానికి అవకాశముంటుంది.

అధ్యక్షా, ఈరోజు మేము కొన్ని నిర్ణయాలు కూడా తీసుకున్నాము. ఆ నిర్ణయాలు ప్రకారం మీరు చూస్తే, 60 'సి' క్రింద part work from spill way, part work from spill channel ఈ రెండూ తప్పించి వేరేవాళ్లను పిలవాలని టెండర్ నోటీసును కూడా జారీచేయడం జరిగింది. మరొక పక్క డైరక్టు పేమెంట్, ఎవరైతే ట్రాన్స్‌స్ట్రాయ్ మేనేజర్లు ఉన్నారో వారి అనుమతితో డైరక్టు పేమెంట్ ఇవ్వడానికి కూడా వారు ఒప్పుకున్నారు. మేము డైరక్టుగా పేమెంట్ ఇస్తున్నాము. చీటికీమాటికీ నిధులు లేవని ప్రాజెక్టు పనులు నిలిచిపోకుండా రూ. 150 కోట్లు స్పెషల్ ఇంప్రెస్ట్ అమౌంట్‌గా రిలీజ్ చేసి, ఈ మొత్తంతో ఒక ఏజెన్సీ ఫెయిల్ అయితే, అక్కడుండే మన ఎస్.ఇ., సి.ఇ.లు ఈ ఇంప్రెస్ట్ నిధులను ఖర్చుచేసి పనులు ముందుకు తీసుకెళ్లడం జరుగుతుంది. ఇప్పుడు మొత్తం మొబిలైజేషన్ అడ్వాన్సంతా రికవరీ చేస్తే, మరలా ప్రాజెక్టు పనులకు నిధులుండవు. మేము చాలాసార్లు రెవ్యూ చేసిన తర్వాత మాకు తెలిసింది ఏమిటంటే, 14 శాతం తక్కువకు కోట్ చేశారు. అదే సమయంలో మనం ఇచ్చే నిధులు ఆ ఖర్చులకు సరిపోవడం లేదు. ఎంత నిధులు మనం ఇస్తున్నామో, అక్కడున్న ఏజెన్సీలకు ఆ నిధులను వారు చెల్లించకపోతే కొన్ని ఏజెన్సీలు ముందుకు రావడం లేదు. అందుకే, డైరక్టుగా పేమెంటు చెల్లిస్తామని చెప్పడంతో 50 శాతం డయాఫ్రమ్ వాల్ పనులు పూర్తయ్యే పరిస్థితి వచ్చింది. ఇది జరగకపోతే సమస్య వస్తుందనే ఉద్దేశంతో వీరికి ఇవ్వవలసిన రికవరీ మొబిలైజేషన్ అడ్వాన్సు మొత్తం కూడా మళ్లీ వస్తుంది కాబట్టి, మనవద్ద నిధులున్నాయి కాబట్టి దానికి కూడా డేట్ ఎక్స్‌టెన్షన్ చేసి కేబినెట్ అప్రూవల్ తీసుకుని వారికి ఆ సమయాన్ని కూడా ఎక్స్‌టెండ్ చేద్దామని అనుకుంటున్నాము. మరొకప్రక్క బ్యాంక్ ఆఫ్ బరోడాతో మాట్లాడి లెటర్ ఆఫ్ కంఫర్ట్ ఇష్యూ చేసి మీరు వారికి వర్కింగ్ క్యాపిటెల్ ఇవ్వండి, దాని తర్వాత మా డబ్బులు కూడా వారి ద్వారానే మేము ప్రాసెస్ చేస్తాము, వచ్చినపుడు మీరు అడ్జస్ట్ చేసుకోవాలని వారికి కూడా మేము ఒక లెటర్‌ను పంపించాము. ఈ అన్ని పనులు సెటిల్ కావాలంటే, ప్రధాన ఏజెన్సీ ట్రాన్స్‌స్ట్రాయ్ కోసం appointment of Arbitration

Tribunal Dispute Adjudication Board ను నియమించాలని పరిశీలిస్తున్నాము. అది డిస్కషన్‌లో ఉంది. ఇది కాకుండా jet grouting cut off under upstream side and downstream side, coffer dam ను కూడా పూర్తిచేయాలి. మొన్ననే టెక్నికల్ టీమ్ కూడా వచ్చింది. ఆ టీము వచ్చి ఈ రెండూ అవసరమా లేక ఒకటి అవసరమా లేకుంటే ఏది చేయాలని మొన్న డిస్కస్ చేశారు. డౌన్‌స్ట్రీమ్ కోసం వారు మొన్న క్లియరెన్స్ ఇచ్చారు. ఈరోజే వాటి పనులు కూడా ప్రారంభమయ్యాయి. కాఫర్ డ్యామును, ఎస్.సి.ఆర్.ఎఫ్. డ్యామును పూర్తిచేయడానికి స్పెషలిస్ట్ కాంట్రాక్టర్ల కోసం డిస్కస్ చేసుకోమని ప్రధాన ఏజెన్సీతో చెప్పాము. అది కూడా డిస్కస్ చేసుకుని వారు వస్తే, ఆ డ్యాము పనులు కూడా పూర్తిచేసుకునే పరిస్థితి వస్తుంది.

అధ్యక్షా, పోలవరం ప్రాజెక్టు కోసం ఎన్ని రకాలుగా ప్రయత్నాలు చేయాలో అన్ని రకాలుగా మా ప్రయత్నాలు మేము చేస్తున్నాము. దేశంలో ఉన్న అన్ని ప్రాజెక్టుల గురించి మీకు తెలుసు. ఈ ప్రాజెక్టును మీరు ఎందుకు తీసుకున్నారని కొంతమంది మాతో అంటున్నారు. ఇంతవరకూ దేశంలో 16 ప్రాజెక్టులు ఉన్నాయి. ఈ 16 ప్రాజెక్టులు ఎప్పటినుంచో డిఫరెంట్ తేదీల నుంచి ఉన్నాయి. వాటిలో కొన్ని ప్రాజెక్టుల తేదీలు కూడా నావద్ద లేవు. ఈ సంవత్సరంలో అస్సాంలోని కుల్సీ డ్యామ్ ప్రాజెక్టు పనుల కోసం ఒక్కపైసా కూడా ఖర్చుచేయలేదు. ఆంధ్రప్రదేశ్‌లో మనం పోలవరం ప్రాజెక్టుకు రూ.4,329.06 కోట్లు ఇంతవరకూ ఖర్చు చేశాము. అరుణాచల్‌ప్రదేశ్‌లో ఉన్న రెండు ప్రాజెక్టులు నయొ డిహింగ్ డ్యామ్ ప్రాజెక్టు మరియు అప్పర్ సియాంగ్ ప్రాజెక్టు కోసం నిధులేమీ ఖర్చుచేయలేదు. హిమాచల్‌ప్రదేశ్‌లో ఉన్న రేణుకా డ్యామ్ ప్రాజెక్టుకోసం రూ. 446 కోట్లు ఖర్చుచేశారు.

3.10 PM

జిస్పా హెచ్‌పీ ప్రాజెక్టుకు ఖర్చు పెట్టలేదు. హిమాచల్‌ప్రదేశ్‌లో, ఉత్తరాఖండ్ ప్రాజెక్టులలో ఏమీ ఖర్చు పెట్టలేదు. జమ్ము కశ్మీర్‌లో ఉజ్ మల్టీపర్పస్ ప్రాజెక్ట్‌కు, బుర్సార్ హెచ్‌ఈ ప్రాజెక్టుకు కూడా ఏమీ ఖర్చు పెట్టలేదు. మహారాష్ట్రలో కోసీ ఇరిగేషన్ ప్రాజెక్ట్‌కు రూ.2497కోట్లు ఖర్చు పెట్టారు. మధ్యప్రదేశ్, ఉత్తరప్రదేశ్‌లో కీన్ బెత్వాల్ లింక్ ప్రాజెక్టుకు కూడా ఖర్చు పెట్టలేదు. పంజాబ్‌లో షాపర్‌కుండి డ్యాం ప్రాజెక్ట్‌కు కేవలం రూ.26కోట్లు మాత్రమే ఖర్చు చేశారు. పంజాబ్‌లో సెకండ్ రావి లింకేజ్ ప్రాజెక్ట్‌కు ఖర్చేమీ పెట్టలేదు. ఉత్తరప్రదేశ్‌లో సరయూ నది పరియోజన ప్రాజెక్టుకు రూ.1159కోట్లు ఖర్చు పెట్టారు. ఉత్తరాఖండ్‌లో లఖ్వార్ మల్టీపర్పస్ ప్రాజెక్టుకు ఏమీ ఖర్చు పెట్టలేదు. పశ్చిమ బంగలో తీస్తా ప్రాజెక్టుకు రూ.179కోట్లు ఖర్చు పెట్టారు. కేంద్ర ప్రభుత్వం సకాలంలో నిధులు అందిస్తే రెండు

సంవత్సరాలలో రూ.56వేల కోట్లు ఖర్చు పెట్టి భారతదేశంలో ఏ ప్రాజెక్టు కూడా పూర్తిచేయని పరిస్థితులలో పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసే భాధ్యత రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటుంది.

(అధికార పక్ష సభ్యులు బల్లలు చరిచారు)

ఈ ప్రాజెక్టుల విషయంలో ఎవరికీ ఎటువంటి అపోహాలు ఉండడానికి వీలులేదు. ఈ ప్రాజెక్టుల విషయంలో చాలా లోతుగా అధ్యయనం చేశాను. వివరాలన్నీ నా దగ్గరున్నాయి. ఎలా చేస్తే బాగుంటుందో అన్ని చాలా డీటైల్డ్‌గా అధ్యయనం చేస్తున్నాం. గత వారంలో సభ్యులందరూ పోలవరం ప్రాజెక్టును సందర్శించారు. ఇంటర్‌లింకింగ్ గురించి కూడా మీ అందరికీ స్పష్టత ఇచ్చాను. ఈ ప్రాజెక్టు పూర్తి అయితే రాష్ట్ర భవిష్యత్తు మారిపోతుంది. ఎవరికి ఎలాంటి అనుమానం ఉన్నా తెలియజేయండి. నిన్న కేంద్ర జలవనరుల శాఖ మంత్రి శ్రీ గడ్కరీతో కూడా మాట్లాడినపుడు వారిని ఒకటే కోరాను. మాకు వేరే మార్గంలేదు కాబట్టి 60సి కింద కొన్ని పనులు తీసివేసి వేరే కాంట్రాక్టరుకు పని అప్పగించమని కోరాను. అవన్నీ పూర్తయితే డిసెంబర్ 15లోపు కొత్త కాంట్రాక్టరు వస్తారు. కాంక్రీట్ వర్కుకు మనకు ఆరేడు నెలల సమయం ఉంటుంది. ఇది పనులు జరగడానికి మంచి సమయం.

నేను మొన్న కేంద్ర జలవనరులశాఖ మంత్రితో మాట్లాడినపుడు మేం పనులలో ముందుకు వెళుతున్నాం, మీ సహకారం కావాలని కోరాను. త్వరలోనే ఒక సమావేశం నిర్వహించి అన్ని సమస్యలూ పరిష్కరిస్తానని చెప్పారు. ఏది ఏమైనప్పటికీ ఈ ప్రాజెక్టును పూర్తిచేసుకోవాల్సిన అవసరముంది. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం అందించిన సహాయ సహకారాలకు ధన్యవాదాలు తెలియజేస్తూ మనకున్న ఇబ్బందులను తెలియజేయకపోతే మనకు మరలా సమస్యలు వస్తాయి. ఈ సభద్వారా రాష్ట్ర ప్రజలకు ఈ వివరాలన్నీ తెలియజేస్తున్నాను. ఇంకా అవసరమైతే ఆరు నెలలకొకసారి, మూడు నెలలకొకసారి చర్చించుకుందాం, ఏమి జరుగుతున్నదో అని అధ్యయనం కూడా చేసుకుందాం. ప్రాజెక్టుల నిర్మాణంలో ఒక్క పైసా కూడా అవినీతి లేకుండా చేస్తున్నాం. ఎవరైనా వచ్చినపుడు వారితో ఒకే మాట చెబుతున్నాను. రాష్ట్ర ప్రయోజనాల రీత్యా త్యాగం చేశామనుకోండి, శ్రమ అనుకోండి, లాభాలు ఆశించకుండి, ఈ ప్రాజెక్టులు పూర్తయితే బాగుంటుందని అందరినీ కోరుతున్నాను. ఎవరికైనా సందేహాలుంటే అడిగితే క్లారిఫై చేయడానికి నేను సిద్ధంగా ఉన్నాను. ప్రతి ఒక్కరికీ ఈ ప్రాజెక్టుపైన స్పష్టత ఉండాలి. రాష్ట్ర ప్రజానీకానికంతటికీ స్పష్టత ఉంటేనే ఈ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లగలుగుతాం. ఈ ప్రాజెక్టు విషయపై కొందరు కోర్టుకు కూడా వెళ్లారు. నేనెవరినీ ఈ విషయంలో నిందించదలచుకోలేదు. గతంలో కాంగ్రెస్ పార్టీ చక్కగా చేసి ఉంటే ఈ సమస్య వచ్చి ఉండేది కాదు. అప్పుడు సరిగా చేయలేదు.

ఈ ప్రాజెక్టు పూర్తయ్యేవరకు మనం అప్రమత్తంగా ఉండాలి. ఒక పక్క నిధులు తీసుకొస్తూ పనులు చేయాలి. ప్రాజెక్టులో క్వాలిటీ సరిగా లేదని, కేంద్ర ప్రభుత్వం అడిగిందని పేపర్లలో వార్తలొస్తున్నాయి. నాణ్యతలో రాజీపడవద్దని నేను ఇంజనీర్లకు గట్టిగా చెప్పాను. ఇది చాలా పెద్ద ప్రాజెక్టు

కావడంతో యజ్ఞంలా చేయమని చెప్పాను. దీనిలో భారత ప్రభుత్వం కూడా ఇన్‌వాల్వ్ అయింది. సిడబ్ల్యుసి ఇంజనీర్లు టైం టు టైం వచ్చి సూపర్‌వైజ్ చేస్తున్నారు. దేశంలోని నిపుణులైన వారి సేవలను వినియోగించుకున్నాం. అవసరమైతే అంతర్జాతీయ ఏజెన్సీల సహకారం కూడా తీసుకున్నాం. ప్రాజెక్టు నిర్మాణంలో ఎలాంటి రాజీ పడడంలేదు. ప్రాజెక్టును అనుకున్న సమయం లోపు పూర్తి చేయడానికి అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. ప్రతి వారం ఈ ప్రాజెక్టుపై చర్చించి వివరాలన్నీ ప్రజల ముందు ఉంచుతున్నాం. మనం రెండు సంవత్సరాలు కష్టపడితే ఈ ప్రాజెక్టు పూర్తవుతుంది. ఇక్కడున్న సభ్యులే గాక మీమీ నియోజకవర్గాల ప్రజలను కూడా వచ్చి చూడమని చెప్పండి. మరలా అలాంటి ప్రాజెక్టును చూసే అవకాశం ప్రజలకు, అలాగే విద్యార్థులకు కూడా రాదు. దేశంలో ఇలాంటి పెద్ద ప్రాజెక్టు వచ్చే పరిస్థితి లేదు, అలాంటి స్థలం కూడా లేదు. This is the biggest project. This is one of the important project. 50వేల క్యూసెక్కులు విడుదలయ్యే ప్రాజెక్టు లేదు. ఇంత పెద్ద స్పిల్‌వే గానీ, స్పిల్ ఛానల్‌గానీ, ఇంత డిశ్చార్జ్ గానీ లేదు.

పర్యటకంగా కూడా చూస్తే పాపికొండలలో చాలా బాగుంటుంది. రాజమండ్రి విమానాశ్రయం నుంచి ఒక గంటలో నేషనల్ హైవే ద్వారా వెళ్లవచ్చు. అలాంటి అనుకూలమైన ప్రాజెక్టు ఎక్కడా కూడా లేదని తెలియజేస్తున్నాను. భారత ప్రభుత్వం కూడా సహకరించేలా మనం చూసుకోవాల్సి ఉంది. ఈ ప్రాజెక్టు పూర్తయ్యేందుకు ఎవరికి తోచిన సహాయం వారు చేయండి. ఎవరూ అడ్డుపుల్లలు వేయకండి. చేతనైతే సహకరించండి. రాళ్లు వేయడం మానుకుంటే ఈ ప్రాజెక్టును పూర్తిచేసే బాధ్యత ఈ ప్రభుత్వం తీసుకుంటుదని తెలియజేస్తున్నాను. అందరూ సహకరించాలని కోరుకుంటున్నాను.

శ్రీ పి.విష్ణుకుమార్ రాజు: అధ్యక్షా, అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఆంధ్రప్రదేశ్ ప్రజల కోరిక పోలవరం ప్రాజెక్టు. అది కేవలం కలల ప్రాజెక్టుగా గాకుండా నిజంగా ఆ కలను నిజం చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రిగారికి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీగారికి ధన్యవాదాలు తెలియజేయాలి. పోలవరం ప్రాజెక్టును సందర్శించాలని ముఖ్యమంత్రి గారు చెప్పిన తరవాత చాలా మంది శాసనసభ్యులు, శాసనపరిషత్తు సభ్యులు ఆ ప్రాజెక్టును సందర్శించారు. జలవనరులశాఖ మంత్రిగారితోబాటు పంచాయతీరాజ్ శాఖ మంత్రి లోకేశ్ గారు కూడా ప్రాజెక్టును సందర్శించారు. ఆ సమయంలో మాకు మంచి ఆతిథ్యం ఇచ్చిన విప్ చింతమనేని ప్రభాకర్‌గారు, ఎంపీ మాగంటి బాబుగారికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఈ ప్రాజెక్టులో ఇన్‌వాల్వ్ అయినవారు ఆంధ్ర రాష్ట్ర చరిత్రలో మిగిలిపోతారు. ప్రాజెక్టు నిర్మాణంలో ఉన్న ఇంజనీర్లు, అధికారులు, సాంకేతిక సిబ్బంది, కాంట్రాక్టర్లు, శాసనసభ్యులు, శాసనపరిషత్తు సభ్యులు, పార్లమెంటు సభ్యులు చరిత్రలో మిగిలిపోతారు. ఇదొక చిన్న భవనం, వంతెన కట్టడం కాదు. కొన్ని వేల పరికరాలు అక్కడ పనిచేస్తున్నాయి. ప్రాజెక్టు నిర్మాణంలో చిన్న ఆలస్యం జరిగినా బాగా ఆలస్యం జరిగినట్లు మనం భావించకూడదు. ఇదేమీ చిన్న ప్రాజెక్టు కాదు, మెగా ప్రాజెక్ట్. ప్రాజెక్టు నిర్మాణం సమయంలో ప్రజలు వచ్చి చూడాలనుకుంటే వారిని అనుమతిస్తే బాగుంటుంది. ఎందుకంటే అటువంటి ప్రాజెక్టును నిర్మాణ సమయంలో చూడాలంటే మరలా అవకాశం రాదు. ఒకటి

రెండు సంవత్సరాలలో ఆ ప్రాజెక్టు నిర్మాణం పూర్తయితే అటువంటి ప్రాజెక్ట్ చూద్దామన్నా చూడలేం. అటువంటి పెద్ద ప్రాజెక్ట్ ప్రపంచంలోనే లేదు కాబట్టి ఆంధ్ర రాష్ట్ర ప్రజలందరూ గర్వపడే ప్రాజెక్ట్. రాజకీయంగా విమర్శలు చేయడం వేరు. రాజకీయ పార్టీలకు అతీతంగా తెలుగువారై ఉండి ఆంధ్ర రాష్ట్రం అభివృద్ధి కోరుకునేవారై ఉంటే పోలవరం ప్రాజెక్టును మామూలుగా రాళ్లు వేయడమే గాకుండా పత్రికల్లో కూడా తప్పుడు ప్రచారం చేయడం చాలా దురదృష్టకరం.

3.20 PM

అధ్యక్షా, ఈ మధ్య కాలంలో నేను చూస్తున్నాను. టి.విల్లో చూస్తున్నాం, కొన్ని పేపర్లలో కూడా చూస్తున్నాం. ఏదో కేంద్ర ప్రభుత్వం అడ్డు పెట్టింది, కేంద్ర ప్రభుత్వం నిధులు ఇవ్వడం లేదు, కేంద్ర ప్రభుత్వం చాలా క్వొరీలు వేసింది, క్వాలిటీ మీద అనుమానాలున్నాయి అంటున్నారు. ఇవన్నీ నిరాధారమైన ఆరోపణలు. టెక్నికల్‌గా ఏమైనా ఇష్యూస్ ఉన్నప్పుడు ఆ ఇష్యూస్‌కి క్లారిఫికేషన్స్ అడగటమనేది సర్వ సాధారణమైన విషయం. గౌరవ ముఖ్యమంత్రి గారు ఎన్నోసార్లు కేంద్ర ప్రభుత్వంలో ఉన్న మంత్రివర్యులను కూడా కలుస్తున్నారు. నితిన్ గడ్కరీ గారు కూడా క్రిస్టల్ క్లియర్‌గా ఇండికేషన్స్ ఇవ్వడం జరిగింది, కమిట్‌మెంటు ఇవ్వడం జరిగింది. కేంద్ర ప్రభుత్వం ఎట్టి పరిస్థితుల్లోనూ ఆంధ్ర రాష్ట్ర ప్రజలకు అన్యాయం చేయదు, అన్యాయం చేయకుండా చూడవలసిన బాధ్యత ప్రతీ ఒక్క పార్టీ మీదా, ప్రతీ ఒక్కరి మీదా ఉంది. ముఖ్యంగా భారతీయ జనతాపార్టీ శాసనసభ్యుల మీద ఉంది. ఇది ఆంధ్రరాష్ట్ర ప్రజల కోరిక, అట్లాగే గౌరవ ముఖ్యమంత్రి గారి జీవితాశయం. అది తప్పనిసరిగా నెరవేర్చడానికి కేంద్ర ప్రభుత్వం దీనిని జాతీయ ప్రాజెక్టుగా నిర్ణయించింది కాబట్టి ఎట్టి పరిస్థితుల్లోనూ ఈ ప్రాజెక్టు పూర్తి అవుతుంది. అప్పుడు మనమందరం ఆనందించాల్సిన సమయమొస్తుంది. ఈ ప్రాజెక్టు తొందరగా పూర్తి చేసేందుకు పూర్తి సహాయ, సహకారాలు భారతీయ జనతాపార్టీ తరపున మేము కూడా అందిస్తూ కేంద్రంలో కూడా ఏదైనా అవసరముంటే తప్పనిసరిగా కేంద్రంతో మాట్లాడి తగిన విధంగా చర్యలు తీసుకుంటాము. ప్రతీ ఒక్కరూ ఈ ప్రాజెక్టు పైన ఎంతో గర్వంతో, ఆత్మాభిమానం ఉంచుకుని తప్పనిసరిగా త్వరితగతిన ఈ ప్రాజెక్టు పూర్తి చేసేందుకు అందరూ సహకరిస్తారని భావిస్తూ నాకు ఈ అవకాశం ఇచ్చిన మీకు మరొక్కసారి ధన్యవాదాలు తెలియచేసుకుంటున్నాను.

శ్రీ తోట త్రిమూర్తులుః అధ్యక్షా, చాలా సంతోషం. నేను మరలా మాట్లాడేందుకు అవకాశం ఎందుకు తీసుకున్నానంటే 2002 లో చంద్రబాబు నాయుడు గారు ముఖ్యమంత్రిగా ఉన్న రోజుల్లో మేము ఆరుగురు ఎంఎల్ఏలం కలిసి నేను, జ్యోతుల నెహ్రు గారు, పెద్దలు బుచ్చయ్య చౌదరి గారు మేమంతా ముఖ్యమంత్రి గారిని కలిసి పోలవరం ప్రాజెక్టు గురించి మీరు దీనిమీద ప్రత్యేకమైన దృష్టి పెట్టవలసిన అవసరముంది. ఇదొక చారిత్రాత్మకమైన ప్రాజెక్టు అని అడగటానికి వెళ్లాము. చంద్రబాబు నాయుడు గారు చాలా అదృష్టవంతులు. ఈ మాట ఎందుకు చెబుతున్నానంటే ఆరోజున మేము అడిగితే మాతో ఆయన మాట్లాడింది, తప్పనిసరిగా టేకప్ చేద్దాం, నేను ఇంత కాలం ముఖ్యమంత్రిగా

ఉండి, ఒక హిస్టరీని క్రియేట్ చేసుకోవాలనే అభిప్రాయం నాకు కూడా ఉంటుంది కదా, ఈ ప్రాజెక్టు తప్పనిసరిగా టేకప్ చేసి పూర్తి చేస్తామనే ఆశ ఉందని మా అందరితో అన్న మాటలు ఈరోజు గుర్తు వస్తున్నాయి. అందుకనే అదృష్టవంతులు అని చెబుతున్నాను. అటువంటి అవకాశం 10 సంవత్సరాల తరువాత మరలా చరిత్రలో నిలిచిపోయే ప్రాజెక్టును చంద్రబాబు నాయుడు గారి చేతుల మీదుగా పూర్తి చేసే అదృష్టం అనేది ఎంతో మందిలో ఒక్కరికి దక్కుతుంది. అటువంటి గొప్ప అవకాశం మన ముఖ్యమంత్రి గారికి దక్కినందుకు అదృష్టవంతులన్నాను. ఈ సందర్భంగా మేమందరం శాసనసభలో వారితో పనిచేయడమనేది చాలా సంతోషం. ఇటువంటి ప్రాజెక్టును నిర్మించే దానిలో అందరూ సహకరించండని చెప్పారు. సహకరించిన వాళ్లు, బాధ్యత తీసుకున్న వాళ్లు చరిత్రలో నిలిచిపోతారు. దీనిని వ్యతిరేకించే వాళ్లు ఎవరైనా ఉంటే వాళ్లు చరిత్రహీనులుగా మిగిలిపోతారని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

శ్రీ నారా చంద్రబాబు నాయుడుః అధ్యక్షా, ఈరోజు టెక్నాలజీ ఎంతగా పెరిగిపోయిందంటే, ఈ సభలో కూర్చునే, మీ కళ్ల ముందరనే పోలవరం ప్రాజెక్టు చూసే పరిస్థితి ఉంది. ప్రస్తుతం రమేష్ గారు పోలవరం ప్రాజెక్టు వద్ద ఉన్నారు. ఇప్పుడు మ.3.25 గం.ల సమయమైంది. సభలోని సభ్యులందరూ సభలో కూర్చునే ప్రత్యక్షంగా ఏ ప్రాజెక్టునైనా మానిటర్ చేసే పరిస్థితి ఉంది. పోలవరంలో ఏమి జరుగుతుందో సభలో కూర్చుని మానిటర్ చేస్తున్నాం. It is a unique opportunity for all of us. అందుకనే అప్పుడప్పుడు ఆ ప్రాజెక్టుని చూస్తే సభ్యులకు కూడా అర్థమవుతుంది. నేను అందుకనే గడ్కరీ గారికి కూడా చెప్పాను. మీరు ఢిల్లీలో సమీక్షా సమావేశంలో కూర్చుని ఎప్పుడు చూడాలంటే అప్పుడు ప్రత్యక్షంగా పోలవరం ప్రాజెక్టు పనులను చూడవచ్చు, మీరే నేరుగా సూపర్‌వైజ్ చేయండి అని చెప్పాను. వర్చ్యువల్‌గా సూపర్‌వైజ్ చేయవచ్చని చెప్పాను. రమేష్ గారూ ఒకసారి పోలవరం ప్రాజెక్టును చూపించండి.

(గౌరవ శాసనసభ సభాపతి అనుమతితో, శాసనసభలో అమర్చిన ఎల్.ఇ.డి.లో, దృశ్య రూప ప్రదర్శన ద్వారా ప్రత్యక్షంగా పోలవరం ప్రాజెక్టు పనుల తీరుతెన్నును గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశం మేరకు ప్రాజెక్టు సూపరింటెండింగ్ ఇంజనీర్, శ్రీ రమేష్ బాబు వివరిస్తుండగా గౌరవ శాసనసభ్యులందరూ వీక్షించారు)

గౌరవ ముఖ్యమంత్రి గారి ఆదేశం మేరకు పోలవరం ప్రాజెక్టు తీరు తెన్నులను ప్రాజెక్టు సూపరింటెండింగ్ ఇంజనీర్, శ్రీ రమేష్ బాబు, పోలవరం నుంచి ప్రత్యక్ష ప్రసారం ద్వారా ఈ క్రింది విధంగా వివరించారు.

("సర్, ప్రస్తుతం స్పిల్‌వే ప్రాంతంలో కుడివైపు కాంక్రీటు పనులు మొదలయ్యాయి. స్పిల్‌వే ప్రత్యేకత ఏమిటంటే 48 గేట్లు కలిగిన స్పిల్‌వే ద్వారా 50 లక్షల క్యూసెక్కుల వరదను కూడా సులభంగా సముద్రంలోకి పంపించగలిగే అవకాశం ఉంది. స్పిల్‌వే ఛానల్ ఒక కిలోమీటరు విడ్త్, రెండు కిలోమీటర్ల లెంగ్త్ కలిగిన ఈ స్పిల్ ఛానల్ ద్వారా 50 లక్షల క్యూసెక్కుల నీటిని చాలా సులభంగా పంపింగ్ చేయడానికి డిజైను చేయడం జరిగింది. స్పిల్ ఛానల్‌ను 90 సెంటీమీటర్ల థిక్‌నెస్ కాంక్రీటు మందంతో లైనింగ్ చేసే ప్రొవిజన్ కూడా ఈ ప్రాజెక్టులో ఉంది. సర్, ఇది మొత్తం మ్యాన్‌మేడ్ ఛానల్. 10 కోట్ల 55 లక్షల ఎర్త్ వర్క్ ఇప్పటి దాకా దీనిలో ఇన్వాల్వ్ అయింది. 7 కోట్ల 60 లక్షల ఎర్త్ వర్క్ ఎస్కవేట్ చేశాం. మిగిలిన ఎర్త్ వర్క్ కూడా మార్చి, ఏప్రిల్‌లోగా పూర్తి చేసేందుకు ప్రణాళిక పెట్టుకున్నాం. ఈ ప్రాజెక్టులో చాలా ముఖ్యమైన పని ఎర్త్ కమ్ ర్యాక్‌ఫిల్ డ్యాము. సార్, ఎర్త్ కమ్ ర్యాక్‌ఫిల్ డ్యాము దిగువున ఫౌండేషన్ ట్రీట్‌మెంటు చేయవలసిన డయాఫ్రమ్ వాల్‌ను జర్మనీ కంపెనీకి, వాళ్లు ప్రపంచంలోనే అత్యుత్తమ సాంకేతిక నైపుణ్యం కలిగిన కంపెనీ వారికిచ్చి వారిచేత చేయిస్తున్నాం. మొత్తం 1.4 కిలోమీటర్ల లెంగ్త్ ఉండే ఈ డయాఫ్రం వాల్ గత సీజనులో 688 రన్నింగ్ మీటర్లు పూర్తి చేశాం. మిగతా 800 మీటర్లను ఈ సీజనులో పూర్తి చేస్తాం సార్. ప్రస్తుతం ఫ్లడ్ తగ్గిపోయింది కాబట్టి దానికి అనుగుణంగా పనులు జరుగుతున్నాయి. ఈ డయాఫ్రం వాల్‌కు ఎగువున ఒక కాఫర్ డ్యాము, దిగువున ఒక కాఫర్ డ్యాము ప్రపోజల్ ఉంది. ఎగువున క్యాఫర్ డ్యాముకు ఇంకా సాంకేతిక అనుమతులు రావలసి ఉంది. దిగువున క్యాఫర్ డ్యాము పనులను ఈ రోజు మ.12.00 గం.లకు మొదలుపెట్టాము. సర్, 45 రోజుల్లో మొత్తం Jet grouting పూర్తి చేస్తాం. ఆలోపల ఎగువున ఉన్న క్యాఫర్ డ్యాము యొక్క సాంకేతిక అనుమతులు రాగానే దానికి కూడా jet grouting చేసే విధంగా అన్ని యంత్రాలు సమకూర్చుకున్నాం. ఈ ప్రాజెక్టులో ఉండే అప్రోచ్ ఛానల్ అంటే నది నుండి మ్యాన్‌మేడ్ ఛానల్ ద్వారా నదిని డైవర్ట్ చేసే అప్రోచ్ ఛానల్ ప్రస్తుం ఫ్లడ్ వాటర్ ఉన్నందు వలన పనులు జరగట్లేదు. ఈ నెలలో మొత్తం వాటర్‌ని డీవాటర్ చేసి దీనిని కూడా పూర్తి చేస్తాం. పూర్తి చేసే ఎర్త్‌వర్క్ మొత్తాన్ని డయాఫ్రం వాల్ మరియు కాఫర్ డ్యాములో ఉపయోగించే విధంగా మనం ప్రణాళిక తయారు చేసుకున్నాం. మొత్తం 16 లక్షల క్యూబిక్ మీటర్ల కాంక్రీటు పనులుండగా నిన్నటి దాకా 4 లక్షల క్యూబిక్ మీటర్లు పూర్తి చేశాం, సర్. ఈ స్పిల్ ఛానల్‌లో 18 లక్షల కాంక్రీటు పనులు ఇన్వాల్వ్ అయ్యాయి. ఈ కాంక్రీటు పనులన్నీ ఈ సీజనులో పూర్తి చేయాలంటే ప్రస్తుతం ఉన్న ఏజెన్సీ యొక్క సామర్థ్యం ప్రకారం పూర్తి చేయలేము కాబట్టి ఇందులో కొంత భాగాన్ని డిలీట్ చేసి వేరే ఏజెన్సీకి ఇచ్చే విధంగా క్లాజ్ 60సి ని అమలు చేశాం. వాటికి టెండర్లు కూడా పిలిచాము. డిసెంబరు రెండవ వారం నాటికి కొత్త ఏజెన్సీని ఫిక్స్ చేసి ఈ స్పిల్ ఛానల్‌లో ఉండే కాంక్రీటు పనులన్నీ పూర్తి చేస్తాం. స్పిల్‌వేలో ఎడమవైపు భాగం నుంచి 35 బ్లాకులను కూడా ప్రస్తుత ఏజెన్సీ నుంచి డిలీట్ చేసి దానిని కూడా 60సి క్లాజు కింద టెండర్లు పిలిచాం. వాటిని కూడా ఒక సమర్ధవంతమైన ఏజెన్సీకిచ్చి అనుకున్న విధంగా ఈ పనులన్నీ జూన్‌లో పూర్తి చేయడానికి ప్రణాళిక తయారు చేసుకున్నాం, సర్.".)

అధ్యక్షా, మీ అనుమతితో సభలో పోలవరం ప్రాజెక్టు పనులు చూసే అవకాశం అందరు సభ్యులకు వచ్చింది. It is a great opportunity. ఎందుకంటే సభ్యులందరూ మొన్నవెళ్లి చూసారు గానీ, at a glance చూడటానికి ఇదొక అవకాశం. సభలో నుంచి ప్రత్యక్షంగా వీక్షించే అవకాశం కల్పించినందుకు మీకు ధన్యవాదాలు. అధ్యక్షా, ఈ ప్రాజెక్టుకి కొన్ని యూనిక్ ఫీచర్లున్నాయి. ఇందులో భారత దేశంలోనే లోతైన డయాఫ్రం వాల్ ఉంది. 100 మీటర్ల లోతు ఉంది. మరే ఇతర ప్రాజెక్టులోనూ 100 మీటర్ల లోతుకు వెళ్లలేదు. లోతైన డయాఫ్రం వాల్ దీనికే ఉంది. Spill way with highest discharge capacity in India, 50 లక్షల క్యూసెక్కుల నీటిని ఒకేసారి బయటకు పంపుతుంది. దానికి కూడా ప్రొవిజన్ పెట్టుకున్నాం. Highest gate size in India. ఏ ప్రాజెక్టు గేట్లు కూడా ఇంత సైజు లేవు. 16 metres X 20 metres, these are highest gates. One of the major river diversions in the Country. దేశంలో ఎక్కడా లేనంతగా ఈ రివర్‌ను డైవర్ట్ చేస్తున్నాం. మేజర్ డైవర్షన్ ఇది.

3.30 PM

Spill way located in flank portion earth cum rock filled dam located in river portion. ఇది డైవర్ట్ చేసి, is how we are bringing అంటే spill way located in flank portion. ఈ ప్రక్కకు తీసుకొస్తాము. earth cum filled dam located in river portion రివర్ పోర్షన్‌కి వస్తుంది. అక్కడ నీళ్లొస్తాయి. ఇది డైవర్షన్‌లో వస్తుంది. అదే మాదిరిగా ఈరోజు చూస్తే దగ్గర దగ్గర 3,424 మంది పని చేస్తున్నారు. 860 మంది టెక్నికల్ పీపుల్ పని చేస్తున్నారు. అలాగే 2,564 మంది నాన్-టెక్నికల్ పీపుల్ పని చేస్తున్నారు. చాలా వరకు ఆల్‌మోస్ట్ ఆల్ క్లియరెన్స్‌లను కూడా తీసుకోవడం జరిగింది. CWC clearance, site clearance from MOEF, environment clearance from MOEF, Wild Life Clearance from National Board of Wild Life, RR Clearance from Ministry of Tribal Welfare, Forest Clearance from MOEF, Forest Clearance-2 from MOEF, TAC Clearance from Central Water Commission, Investment clearance from Planning Commission, Revised TAC Clearance for the updated cause, Investment Clearance from MOWR for Revised Estimates, Revised Estimates on price level as on 1st April, 2014, submitted on 16th August, 2017. ఇది scrutiny లో ఉంది. చాలా వరకు, ఈ ప్రాజెక్టును పూర్తి చేయడానికి అనేక చర్యలను తీసుకున్నాము. తేదీః 28.05.2016లో monthly payments కాకుండా fortnightly పేమెంట్స్ ఇచ్చాము. తేదీః 08.09.2016లో Revised Estimates for Head works క్రింద లేటెస్ట్ 2015-16 ఎస్ఎస్ఆర్ రేట్లు ఇచ్చాము. అప్పట్లో డయాఫ్రం వాల్ నిమిత్తం మొబిలైజేషన్ అడ్వాన్స్‌గా రూ.95 కోట్లను రిలీజ్ చేశాం. తేదీః 01.02.2017 నాడు అవన్నీ అరేంజ్‌మెంట్స్ చేయడానికి, స్టీల్‌ని డైరెక్ట్‌గా పర్చేజ్ చేయడానికి డిపార్ట్‌మెంటుకే పర్మిషన్ ఇచ్చాము.

తేది: 04.04.2017లో Permission for arranging payments towards special tests and studies to the institutions like CWSPRS, Pune, CSMRS, New Delhi, IIT, Roorkee.. వాళ్లందరికీ డైరెక్ట్‌గా ఇచ్చాము. తేది:17.04.2017లో accorded permission to differ the mobilization advance. ఒక డెసిషన్ తీసుకున్నాము. తేది:30.04.2017లో accorded permission for purchase of cement by Department directly తీసుకున్నాము. తేది:29.05.2017లో మళ్లీ accorded permission for arranging payment for Customs Duty and clearance of equipment directly ఇచ్చాము. తేది:29.05.2017లో స్పెషల్ impresst అమౌంటు ఇచ్చాము. ఇంతకు మునుపు నేను చెప్పాను. అడ్వాన్స్ క్రింద ఇంప్రెస్ట్ అమౌంటు అప్పుడు రూ.25 కోట్లు ఇచ్చాము. నిన్న మళ్లీ పర్మిషన్ ఇచ్చి రూ.150 కోట్ల వరకు పెంచాము.

అంటే చాలా నిర్ణయాలను ఎప్పటికప్పుడు కేబినెట్ ముందుకు తీసుకొచ్చి చర్చించి, ప్రాజెక్టు ఎక్కడా డిలే కాకుండా అన్ని నిర్ణయాలను తీసుకున్నాము. కానీ నిన్న మళ్లీ ఇవన్నీ చేసిన తర్వాత, పని పూర్తి కావడం లేదు, పెండింగ్ పడుతుందనే ఉద్దేశంతో 60-సి ని ఉపయోగించి, తద్వారా ఒక ప్రైవేటు కాంట్రాక్టర్‌ని తీసుకొచ్చి, మళ్లా స్పీడప్ చేయడానికి, ఈ వర్కింగ్ సీజన్ ఒక ఆరు నెలలు ఉంటుంది. ఈ ఆరు నెలల్లోనే కాంక్రీటు వేయాల్సిన అవసరం ఉంది. అన్ని పనులు సజావుగా కొంత వరకు ఫాస్ట్‌గా జరుగుతున్నాయి. కానీ కాంక్రీట్ బాగా డిలే అయ్యే పరిస్థితికి వచ్చింది. కాఫర్ డ్యామ్‌ని, మెయిన్ డ్యామ్‌ని కూడా పూర్తి చేయాలి. వాటిని కూడా పూర్తి చేయడానికి చర్యలు తీసుకుంటున్నామని తెలియజేసుకుంటూ, మరొక్కసారి, ఇంత ఆసక్తిని చూపించిన మీకందరికీ, ప్రతి ఒక్కరికీ మనస్ఫూర్తిగా అభినందనలను తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

మిస్టర్ స్పీకర్ : ఒక ప్రకటన గౌరవ శాసన సభ్యుల కోరిక మేరకు 23.11.2017, 24.11.2017 మరియు 25.11.2017 తేదీల్లో జరగాల్సిన శాసనసభ సమావేశాలను సెలవు దినాలుగా ప్రకటించడమైనది. ఆ తేదీలకు బదులుగా ఈ నెల 27వ తేది అంటే వచ్చే సోమవారం నుండి శాసనసభా సమావేశాలు ప్రారంభమై వారాంతం వరకు జరపాలని నిర్ణయించడమైనది.

MR. SPEAKER : Now, the House is adjourned to meet again at 9-00 AM on Monday, the 27th of November, 2017.

(The House then adjourned at 3.45 PM to meet again at 9-00 AM on Monday, the 27th of November, 2017)

“Published under Rule 347 of the Rules Procedure and Conduct of Business in the Andhra Pradesh Legislative Assembly and printed at the AP Legislative Assembly Press, Velagapudi, Amaravati”.